First Edition 1949

[redacted]raswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmana Swamy Naidu
[redacted] Addepally & Co., Educational Publishers
Order No. 5347/1949

అవతారిక



ఈ శుభయోగమును వంగభాషయందు రచించిన కవిచంద్రుఁడు శ్రీ సురేంద్ర మోహన భట్టాచార్యులవారు. ఇది యా కవిశిరోమణి కావ్యమున కాంధ్రానువాదము. సాంసారికంబులగు నవలలలో నిది యుత్తమశ్రేణికి జెందినదని చెప్పనచ్చును.

ఇందుఁ బరస్పరైకమత్యమును బాటింపక స్వార్థపరత్వముచే భిన్నాశాంతస్కులై సహోదరులు వ్యష్టిత్వము నాపాదించుకొనుటవలన గుటుంబము లెట్లు సర్వనాశనము లగుచుండునో విదేశ సాంప్రదాయానుసారంబుగా విద్యాభ్యాసము గావించి యందలిసారమును సంపూర్ణముగ గ్రహింపఁజాలక స్వదేశసదాచారముల నీసడించుటయె నాగరకత యని భావించి కేవల భౌతిక సుఖాభిలాషులై విద్యాధికులుకూడ స్వధర్మమును బరిత్యజించి యెట్లధఃపతితు లగుచుందురో, యన్యోన్య సామంజస్యము గల సమష్టికుటుంబములం దెట్టిస్వర్గసుఖము కరతలామలకమై యుండునో యీ నవలయందుఁ గన్నులఁగట్టినట్లు, మానసముల కద్దినట్లు యథోచితముగ వర్ణింపఁ బడియుండెను.

మానవత్వముం గాంచినందు కైహికాముష్మికసుఖంబుల నందఁ గోరి తమలోఁ దా మన్నదమ్ములును, తల్లిబిడ్డలును, నత్తకోడండ్రును, బంధుమిత్రులు నగు నరనారీమణు లెల్లరు నీ నవలను శ్రద్ధతోఁ బఠించి నేర్చుకొనఁదగిన యుత్తమవిషయములిం దెన్నియో యున్నవని చెప్పుట కెట్టిసంశయమును లేదు. ఈ నవలాపఠనమువలన గొన్ని కుటుంబము లైనను నిందలిపరమార్థమును గ్రహించి భారతవర్షోచితగార్హస్థ్యధర్మముల నవలంబించి పరమసుఖానందపరిపూర్ణములై యనేకసంసారముల కాదర్శస్వరూపములు గాకపోవని విశ్వసించుచున్నాము.

అనువాదకుఁడు.

"నాయనా! నీతో నొకమాట చెప్పవలసి వచ్చితిని" అని తల్లి రసాదేవి కొడుకుచెంతకు వచ్చి కూర్చుండెను.

అప్పటికి జాము రాత్రి యయ్యెను. ఆయింట నింక నెవ్వరును లేరు. దీపము వెలుగుచుండెను. ఒక చిన్న గడియారము టిక్కు టిక్కు మని కొట్టుకొనుచుండెను.

యతీశచంద్రుఁడు తల్లిమొగమువంకఁ జూచి యించుక గంభీర స్వరముతో "ఏమమ్మా!" అనెను.

ఆస్వరముతో కుమారుఁడు బదులు పలుకు నని తల్లి యనుకొనలేదు. తానేమి చెప్పఁదలఁచి వచ్చియుండెనో దానికి విపరీతభావమే కుమారుని హృదయమునందు వర్తిల్లియుండెనని యాస్వరమునుబట్టియే తల్లి గ్రహించుకొనెను. అయినను, ఆమె తన ప్రయత్నము విడువక "అబ్బాయీ! మీరందఱును చిన్న పిల్లలుగా నున్నప్పుడే మీతండ్రిగారు స్వర్గస్థులైనారు. అప్పటినుండి యెన్నికష్టములు, ఎన్నిప్రయత్నములు — ఎంతమందిమనసు కరఁగించి — ఎన్నిదినములు కడుపు గట్టిపెట్టికొని — ఎన్నిరాత్రులు కన్నుమూయకుండఁ గడపి యేవిధముగా మిమ్ములఁ బెంచి యింతవారిని జేసితినో దేవునికే యెఱుక! మీయన్న నవీనచంద్రుఁడు వాగొంతుగోసి కాలగర్భమున మునిఁగిపోయినాఁడు. ఇఁక నున్నవారు మీరు నలుగురును — ఈశ్వరుఁడు మిమ్ము చిరాయుష్మంతులఁ జేయుఁగాత! నేను మివెన్నుకట్టిటియే కోరుచున్నాను. నేను బ్రదికి యున్నంతవఱకు మీరు వేఱుపడవలదు.

యతీ — ఎవ్వరు వేఱుపడఁ దలఁచినారమ్మా! నీకొడుకు అం[illegible]ను బంగ్లాడెందుమానసములును దిని కూర్చుండుటయే గదా! ఈ [illegible]

యొక్కమాట యన్నంతమాత్రమున నగ్గిలోసిగుగ్గిలమువలె నీకోడంత్ర మండిపడుచుందురు. ఇది యెంతమాత్రమును బాగుగ లేదు.

రమాదేవి కరుణకంపిత స్వరముతో "బాబూ! ఇప్పుడు నీవే యందఱి కంటెను పెద్దవాఁడవు. నీవే అందఱికంటెను శక్తిమంతుఁడవు — నీవే బాధ్యత గలవాఁడవు. ఇట్టినీవే యోర్చుకొనలేనప్పుడు కుఱ్ఱవాండ్రా ఊరక నుండుట? కాని, ఒక్కనిచేతిమీఁద సంసారభార మంతయుఁ బడుట కష్టమే. ఆదాయమును మించినవ్యయము కుటుంబమున కగు చున్నది. తమ్ముఁడు క్షితీశచంద్రునితోఁ బొలముపనులు చూచుకొను చుండు మని చెప్పితిని. అట్లే చేయుచున్నాఁడు. అదృష్టము ఫలించినచో వాఁడు నీకించుక చేదోడు కాఁగలఁడు.

దానీశచంద్రుఁ డింతవఱకు మనసాయము లేకుండఁ జదువుకొను చున్నాఁడుగదా! వాఁడు కృతకృత్యుఁడై వచ్చినట్లుగనే మనకడగం డ్లన్నియుఁ దప్పిపోవును — ఇఁక నందఱికంటెను జిన్నవాఁడు పాంచకడీ — నీవే వానిని గారాబముతోఁ జూచుచు వానికిఁ జదువునందెలు నేర్పిం చితివి కావు. అందుచేత వాఁడెందుకును గొరగానివాఁడై తిరుగు చున్నాఁడు — నాయనా! ఇంతకాలము సహించితివిగదా! ఇఁకఁ గొన్నాళ్లోర్చి యుండుము. నీతమ్ములందఱును నీచేతి కందివచ్చెదరు" అని యుత్సాహపఱచెను.

యతీశచంద్రుఁడు శాంతస్వరముతో "కాదమ్మా! నేనుధనము కొఱకు లోచించుట లేదు. మనకులభించినంతవఱ కందఱును దినవచ్చును. అదృష్ట మెట్లుండునో యట్లగును. కాని యూరక మాటలు పుట్టుట యెందుకు? ఒక్కదానినిగుఱించి యింతగొడవ యెందు?" కనియెను.

"ఒక్కదానినిగుఱించి" అనుమాట యతీశచంద్రునిభార్య యగు గౌరాంగిని గూర్చియే యని రమాదేవి సులభముగనే గ్రహించెను. ఆమె మెల్లగా "ఔనుబాబూ! పెద్దకోడలికి కొంచెము వడితనమున్న మాట

నిజమే. ఆమె యందఱిని ధిక్కరించి చిన్నబుచ్చుచుండును. ఈకాలపు తోడికోడండ్రు దానికి సహించి యూరకుండఁగలరా?" అనియెను.

యతీ — అమ్మా! సహింపకున్నచో జరగుట యెట్లో చెప్పు! అది యించుక వడిదే యనుకొందము. తక్కినవారు దానియిష్టమువచ్చినట్లే పోయినచో దోష మేమి?

రమా — అది యెట్లు నాయనా! ఒక్కరుగనుకనా! నలుగురును నాలుగుముఖములఁ బోవుచుందురు. ఏమైన నేమి — నీవుమాత్రము తొందరపడవలదు. ఆఁడువాండ్రెన్నియో యనుకొందురు. అందువలన నెన్నియో యగుచుండును. ఈ సంసార సముద్రమున సుఖసుధను బుట్టించుటకై వాసుకివలె మంధరమువంటి మమ్ముఁ ద్రిప్పుచున్నవాఁడవు నీవు — ఇట్టినీ వించుక చెదరినచో సర్వస్వమును రసాతలపతితమైపోవును.

యతీశచంద్రుఁ డించుకసేపేమేమియో యాలోచించుకొనియెను. పిమ్మట నించుక విసుఁగుతో "అమ్మా! నే నెప్పుడు నింట నుండుటయే లేదు. ఎప్పుడో యొకప్పు డింటికి వచ్చినంతనే మీమీగొడవ లన్నియు ననేకవిధములుగా నా చెవులఁ బడుచుండును. అదియే నాకుఁ గష్టముగా నున్నది" అనియెను.

రమా — బాబూ! ఆ సంగతి నేనెఱుఁగుదును! కాని నేను జీవించి యున్నంతవఱ కీయింటిలో నెవ్వరికి నెట్టి యన్యాయముగాని, యనాదరము గాని జరుగఁగూడదని నీవును దెలిసి యుండవలయును. ఆభారమంతయును నాపైనుంచి మీరు కుటుంబపోషణకై విద్యాధనసంపాదనమునకు మాత్రమే ప్రయత్నము చేయుచుండుఁడు. ఇంటిగొడవ లన్నియు మీకెందుకు?

యతీ — మఱఁదలు శివమోహిని చాల గందరగోళము చేయుటకారంభించిన దఁట గాదా?

రమా — ఔను. నేను దానిని తగినట్లు మందలించుచున్నాను. ఇట్టి విషయము లన్నియు నీమనసునఁ బెట్టుకొనవలదు.

యతీ — ఇట్టివి నాచెవిని బడుచున్నప్పుడు కోపము రాదా ?

రమా — ఆఁడువాండ్రమాట లన్నియును సత్యములు కావు. అవి విని కోపము పెట్టుకొనుటయును గూడదు.

యతీ — అదేమో నాకుఁ దెలియుట లేదు. మనము మనుష్యులము. వ్యవసాయము చేసికొని జీవించుట తప్పా ?

రమా — తప్పు లేదు నాయనా! పదిమందిలోను మనగౌరవము నిలుచునట్లు చేయుము. నీవు బుద్ధిమంతుఁడవు. ఈభార మంతయు నీపైనుంచి నేను ధైర్యముతో నున్నాను.

యతీ — కాదు. కాదు. ఈగొడవ యంతయు సామాన్యముగా నగపడుట లేదు. ఏమో! నేను రేపే యిల్లు విడిచి పోవలయును. చంటిబిడ్డ కేమికష్టము కలుగునో యని భయపడుచున్నాను.

రమా — అదేమిమాట? చిన్నబాబునకుఁ గష్టమా? మనవంశాంకురము! కులదీపము! నేను బ్రదికియుండఁగా వాని కేమి భయము? వలదు బాబూ! నీవాబెంగ పెట్టుకొనవలదు. పెద్దకోడ లింటిపనులలో నంతగా కలుగఁజేసికొనుట లేదు. బిడ్డసంరక్షణమే యామెకు నిత్యకృత్యము. అదిగాక చిన్ని తండ్రియే మాయుందఱికిని సర్వస్వమై యున్నాఁడు. విశేషించి పాంచకడీకి వాఁడు కంఠహారమే — వాఁడొకనిమిషమైన నాబిడ్డను జంకనుండి దింపఁడు. నాయనా! నీవు రేపటి కాఁగగూడదా ?

యతీ — కూడదు. ఇతరులకు శరీర మమ్ముకొన్నవాని కిష్టమువచ్చినట్లుండుట కేమియవకాశ మున్నది? విశేషించి యిప్పుడు కిస్తీల సమయము - తప్పక పన్నులు రాబట్టుటకై పోవలయును.

ఇట్లు మాతాపుత్రులు మాట్లాడుకొనుచుండఁగా పెద్దకోడలు

గౌరాంగి గదిలోఁ బ్రవేశించి నిదురించుచున్న కుమారుని మంచముపైఁ బరుండఁబెట్టి దీపమును బాగుగ వెలిగించి చాటుననుండి వారి సంభాషణ మును వినుచుండెను. పిమ్మట నామాటలవలనఁ దనకుఁ గలిగిన కోపమును దన గర్వగమనరూపమున సూచించుచు వారిపార్శ్వము నుండియే వెడలిపోయెను.

౨

బాలకుఁ డగు శచీశచంద్రుఁడు నిద్ర లేచి "బుల్లినాన్న కావల యును" అని పోరుపెట్టఁ దొడంగెను.

అప్పటికిఁ జాలరాత్రియయ్యెను. వెన్నెలవెలుఁగులో నిశ్శబ్దముగ నున్న యాపల్లెటూరు మెల్లని నిశానమీరముచే సుశీతలమై యుండెను. ప్రతిగృహమునను స్త్రీపురుషు లందఱును నిద్రించుచుండిరి.

శచీశుని మంకుతనము వదలలేదు. యతీశుఁడు గౌరాంగియు నెన్నియోరీతుల బోధించిరి. మఱపింపఁ జూచిరి — బుజ్జగించిరి — భీషించిరి — తినుబండములఁ బెట్టిరి — కాని, యేమిచేసినను బిడ్డపట్టినపట్టు విడువలేదు. తుద కేడ్చుట కారంభించెను.

యతీ — అబ్బా! ఇటువంటిపిల్లవాని నెక్కడను జూడలేదు. అప్పు డప్పుడు వీఁడిట్లే పీడించుచుండునా! యేమి?

గౌరాం — (విరక్తస్వరముతో) అప్పుడప్పు డేమి! ప్రతిదినమును రాత్రి యిట్లే యేడ్చుచుండును. ఒక్కొక్కరాత్రి యతనియొద్దనే పడియుండును.

యతీ — సరే — ఇప్పుడు చేయవలసిన దేమి?

గౌరాం — ఏమున్నది? తమ్ముని బిలిచి బిడ్డ నాతని కొప్పగింప వలయును.

యతీ — పాంచకడీ యిప్పుడు చండీమండపమున నిద్రించు చున్నాఁడు కాఁబోలును.

గౌరాం — ఔను.

యతీశచంద్రుఁడు తలుపు దీసికొని వీధిలోనికిఁ బోయి పాంచకడీని గేకవైచి పిలిచెను. పాంచకడీ గాఢనిద్రయందుండియు నన్నగారి కేక విని లేచి కన్నులు నులిమి కొనుచు వచ్చి యన్న వెనువెంటనే లోపలఁ బ్రవేశించెను. బుల్లినాన్న మొగము చూచినంతనే బాలుని యేడుపు మొగమునఁ జిఱునవ్వు రేక త్రుళుకువారెను. శచీశుఁడు చటాలున లేచి పాంచకడీ కంఠమును గౌఁగిలించుకొని యాతనిభుజముపైఁ దన మొగము బోరగిలనుంచి యేడుపుమాని పరుండెను. పాంచకడీ యట్లే యాబిడ్డ నెత్తుకొని వెలుపలికిఁ బోయెను.

యతీశచంద్రుఁడు మంచముపైఁ గూరుచుండి మందహాసము చేయుచు "చంటిబా బీరాత్రి యిఁక నిక్కడకు రాఁడా ?" అనెను.

గౌరాం — రాఁడు.

యతీ — సరే — అదే మంచిది. పాంచకడీకిని చంటిబాబనిన నెంతో ప్రేమ !

గౌరాం — కాకేమి ? పినతండ్రిగదా !

యతీ — ఇంకను పాంచకడీకి పెండ్లి చేయకుండుట బాగుగ లేదు. పదునెనిమదేండ్లవయసు వచ్చినది.

గౌరాం — అట్లే చేయుఁడు !

యతీశుఁడు గౌరాంగి వ్యంగ్యస్వరమును గ్రహించెను. ఆతఁడు మెల్లగా "ఏమి ? అట్లనియెద వేమి" అనియెను.

గౌరాం — ఎట్లన్నాను ? మీకు ధన మున్నది. తమ్మునిపెండ్లి చేయుదురు. ఇందు నేననుట కేమున్నది ?

యతీ — నాకింకను వేఱుగా ధన మెక్కడ నున్నది ?

గౌరాం — లేకున్నచో నప్పుచేయుదురు !

యతీ — ఆవశ్యక మైనచో నట్లే చేయవలయును. వధువునకు

నగలనిమిత్తమే సగము డబ్బు కావలసి యుండును. తరువాత లభించిన కట్నసొమ్ములలో దక్కిన కర్చులన్నియును సరిపెట్టుకొనవలయును.

గౌరాంగి యేమియు మాఱుపలుకలేదు. ఆషాఢమేఘము నలమికొన్న యాకాశమువలె నానాభరణశోభితమైన యామె ముఖమండలము మిగుల భారాక్రాంతమైయుండెను. ఆమె యట్టిభావముతోనే "చేయక తప్పనిపని చేసియే తీరవలయును. అట్లు చేయకున్నచో నిక నేపనియును జరుగదు — కాని — మన కీ బిడ్డలంకె యొకటి వచ్చిపడెనుగదా! వాని పోషణ కుపాయమేమైన నాలోచించితిరా?" అని గంభీరముఖ భంగితోఁ బలికెను.

యతీశచంద్రుఁడు నవ్వుచు "చంటిబాబుపోషణ కుపాయమా! అరసోలెడు పాలు — అప్పచ్చులు రెండుమూఁడు — ఇంతేకాదా?"

గౌరాం — అది యందఱికిని దెలియును! కుఱ్ఱవాని కింకను మూఁడేండ్లు నిండలేదు. ఇప్పటికంతే చాలును. కాని ముందుసంగతి యాలోచించి, జాగ్రత్తపడనిచోఁ దుద కంతయును విషమింపఁగలదు. మంచియో చెడ్డయో నేనొక్కమాట చెప్పుచున్నాను —

శచీశునికొఱకిప్పటినుండియు కొంచెము కొంచెము ధనము సేకరించి యుంచవలయును. చావుబ్రదుకులు మనుజులచేతిలోనివి కావుగదా! ఏమో — మన మెప్పు డేమగుదుమో! మనయనంతరమున మనపిల్లవాఁడు బిచ్చ మెత్తుకొని బ్రదుకవలసినదా?

యతీ — బిచ్చ మెత్తుకొనుటయేమి! నేను మరణించినచో, వాని పినతండ్రులే భారమంతయునువహించి వానిని బెద్దవానిగాఁ జేయుదురు!

గౌరాంగి ముక్కుముంగర తులకించునట్లు మొగము ద్రిప్పుచు "చూచుచున్నాము గదా! పినతండ్రు లెంతగాఁ బెంచెదరో యెవ్వరికిని దెలియక పోలేదు — దాని కేమి — నేను మీపాదములు పట్టుకొని ప్రార్థించుచున్నాను. నే నెన్నఁడును మిమ్ము నగలను గోరలేదు. మంచి

మంచిదుస్తులను వాంఛింపలేదు — కాని యిప్పుడు — నాకొకకోరికఁగలదు — మీరు ప్రాణముగాఁ బ్రేమించుచున్న మీముద్దుకుమారునికొఱకు వేఁడుకొనుచున్నాను. మీరింతటినుండి నెలనెలకు మనచిన్నబిడ్డకని కొంత సొమ్ము కూడఁబెట్టి యుంచవలయును. నాకోరిక తీర్చెదనని నాతలపైఁ జేయుంచి ప్రమాణము చేయుఁడు" అని ప్రార్థించెను.

యతీశుఁడు తెల్లపోయెను. కొంచెముసేపాలోచించి "అట్లే చేసెదను. నాకు నెలనెలకు వచ్చునాదాయమునందు సగము శచీశున కుంచి మిగిలినది కుటుంబమునకు వినియోగించెదను" అని చెప్పెను.

గౌరాం — ఇంకొకకోరికయున్నది.

యతీ — అది యేమి ?

గౌరాం — ఎన్నడును ఋణము చేయవలదు. "ఋణకర్తా పితా శత్రుః" అని చెప్పుదురు. మన కెన్నఁటికిని గన్నబిడ్డకు శత్రువులము కాఁగూడదు.

యతీ — సరే. అప్పు చేయను.

ఆకాశము మేఘముక్తమయ్యెను. గౌరాంగిముఖమండలమునఁ బ్రసన్నతయు, నధరమున హాసరేఖయు వికసించెను.

3

వారి యింటికి సమీపమందే రైలుస్టేషను ఎనిమిదిగంటలకు యతీశుఁడు భోజనము చేసి తన యుద్యోగపుటూరికిఁ బోవ సిద్ధపడుచుండెను. ఆతఁడొకపంచదారడబ్బాయును, రెండుపనసపండ్లను, ఒక తోలుపెట్టెను ఆయూరికిఁ దీసికొని పోవలయును.

పాంచకడీ యొకకూలివానిని వేళకు రమ్మని పిలిచివచ్చెను. బండివేళ యైనను కూలివాఁ డింకనురాలేదు.

యతీ — పాంచకడీ ! కూలివాఁడేఁడీ ? వేళ యెంతో లేదు.

పాంచ — నేను మత్తిమత్తి చెప్పి వచ్చితిని. వచ్చుచుండు ననుకొనెదను.

యతీ — (వినుఁగుఁజో) ఇంకను వచ్చుట యెక్కడ ? చప్పుడగు చున్నది. రైలప్పుడే స్టేషనునకు వచ్చినది కాఁబోలును.

పాంచ — కాదు. అది సామానుబండి.

అప్పుడు గౌరాంగి మొగము త్రిప్పుకొనుచు వికారస్వరముతో "తప్పనిపని మీఁదఁ బోవఁదలఁచినమీరు స్వయముగనే పోయి కూలి వానిని దెచ్చుకొనవలసినది. అన్నిపనులకును నౌకరులమీఁదనే యాధార పడి యుండుటా ?" అనియెను.

యతీశుఁడు బండి దొరకదేమో యని తల్లడపడుచుండెను. అట్టి స్థితిలో నాతనికి గౌరాంగిమాటలవలనఁ దనపొరపాటును, పాంచకడీ యపరాధమును సంపూర్ణముగా ననుభవమునకువచ్చెను. ఆతఁడు విరక్త స్వరముతో "ఇంతటిపెద్దమనుష్యుఁ డొకకూలివాసని దేలేకపోవు నని యెవ్వరనుకొందురు ? కాని — ఇప్పుడేమి చేయుదును — చాల చిక్కు వచ్చినది. మఱేమియును లేదు ఈ వస్తువులను దీసికొనకుండఁ బోవల యును. పరులను గొలిచి బ్రదుకువాఁ డెన్నివిధముల నెంతమంది యుద్యోగులమనసు కరఁగించి మెప్పుందవలయునో యితరుల కెట్లు తెలియును ? నేను వచ్చునప్పుడు మా మేనేజరు పంచదారమాట ప్రస్తావించెను. ఇది పట్టుకొని పోయి యిచ్చినచో సంతోషింపఁడా ?" అని పణఁగుకొనుచుండెను.

అప్పు డతని తమ్ముఁ డగు క్షితీశచంద్రుఁడు పొలమునుండి వచ్చి యంతయును విని చిఱునవ్వు నవ్వుచు "ఏమిరా పాంచకడీ ! ఈ మాత్రపుఁ బనికి కూలివానిని రమ్మంటివా ? నన్నుఁ బిలువలేక పోయితివా ?" అనియెను.

పాంచకడీకి దుఃఖము వచ్చెను. ఆతఁడు చేసినతప్పేమున్నది ? కూలి వాఁడు రాలేదు. ఆతఁ డేమి చేయఁగలఁడు ? వాఁడు నెలజీతము తీసికొను

భృత్యుఁడు గాఁడుగదా! పాంచకడీ దుఃఖక్షోభముచే నప్రతిభుఁడై సంకుచితస్వరముతో. "పద! ఈ పంచదారడబ్బా నేను తీసికొని వచ్చెదను" అనియెను.

యతీశుఁడు కోపముతో "ఈ యొకపంచదార నీవు తీసికొని వచ్చిన నేమగును?" అని కసరెను.

అప్పుడు పాంచకడీ క్షితీశునిం గాంచి "చిన్నన్నయ్యా! నీవును రమ్ము. నే నీపంచదారను ఒక పనసపండును బట్టుకొందును. రెండవ పండు నీవుపట్టుకొనుము. పెద్దన్నయ్య తనచేతిపెట్టెను దీసికొని వచ్చును" అనియెను.

యతీ — సరే — ఇఁక గత్యంతరము లేదు. బండివేళ యైనది.

పాంచకడీ పంచదారడబ్బా భుజముపైఁ బెట్టుకొని, పనసపండు చేతఁ బట్టుకొని, నడచుచుండఁగా శచీశుఁడువచ్చి యాతనికాళ్ళకు నడ్డపడి "నేనును వచ్చెదను!" అనియెను.

అప్పుడు నాయనమ్మ రమాదేవి వలదని యాతనిఁ బట్టుకొనియెను. శచీశుఁడు క్రిందఁబడి దొరలుచు నేడువఁదొడంగెను. అది చూచి పాంచకడీ పనసపండు క్రిందికి దింపుకొని, శచీశు నెత్తికొని "నడువుఁడు! నేను తిరిగి వచ్చి యీపండు తెచ్చెదను" అనియెను.

క్షితీశుఁడు నవ్వుచు రెండవపండుకూడ తానే పట్టుకొనియెను. అనంతర మాముగ్గు రన్నదమ్ములును స్టేషనునకుఁ బోయిరి. పాంచు... చెప్పినట్లప్పటికి సామానుబండియే వచ్చియుండెను. యతీశుఁడుపోవు బండి యింకొక యరగంటవఱకును రాదు. అందుచే వారు సామానుదింపుకొని బండి కెదురుచూచు చుండిరి. అప్పుడు కూలివాఁ డగపడి పాంచకడీకి నమస్కరించి "బాబూ! సామా నంతయును మీరే తెచ్చినారా? బండికి వేళ యుండుటచే రాలేదు. ఇప్పుడు మీయింటికి రావలె నను కొనుచున్నాను" అనియెను.

పాంచకడీ యేమియును బదులు చెప్పలేదు. చెప్పుట కాతనికి శక్తియునులేదు. నాలుగు వీసెలపంచదార బుజమునం దుంచుకొని శచీశు నెత్తికొని యంతదూరము నడచుటచే నాయాస మధికమయ్యెను. అతని శరీరమంతయును జెమటపట్టెను. మొగము వాడిపోయెను. శచీశుం డప్పుడుగూడ నాతనిచంక విడువలేదు. కూలివాఁడు వెడలిపోయెను.

తాను తొందరపడినందుకు యతీశుఁడు చింతించెను. సోదరప్రేమ సంపూర్ణముగఁ బొంగి యాతని హృదయమును ముంచివైచెను. అతఁడు మెల్లగా "తొందరపడి నేనే యింతగోలపెట్టితిని. పాంచకడీ యన్ని పనులును సరిగనే చేసెను" అనియెను.

క్షితీశుఁ డన్నపక్షమును సమర్థించుచు "రైలుప్రయాణము పెట్టుకొన్నప్పుడు తొందరపడక తప్పదు" అనియెను. ఆమాత్రపుమాట యతీశుని తప్పును సవరింపలేదు. యతీశుఁడు తనతప్పును బునర్విమర్శించు కొనవలసిన యావశ్యకముకూడ నప్పుడంతగా నగపడలేదు. అతఁడు పాంచకడీని జూచి "తమ్ముఁడూ! నీవు పెద్దవాఁడ వగుచున్నావు. ఇంటి పనుల నింకను జూచుకొనకుండుట నీకుఁ దగదు" అనియెను.

పాంచకడీ మొగముమీఁది చెమటను దుడుచుకొనుచు "చిన్న న్నయ్య యేపని చెప్పిన నాపని చేసెదను" అనియెను.

యతీశుఁడు క్షితీశునివంకఁ జూచెను. క్షితీశుఁడు వక్రముగా నవ్వెను. యతీశుఁడు "క్షితీశా! ఏమైననేమి! చెప్పిచూడుము! వీఁడు తనచేత నైనంతచేయును. కొన్నాళ్లు పోయినతరువాత వీనిని పొలముపనిలోఁ బెట్టవలయును. ఇప్పుడు వీని నేమియు ననకు" మనియెను.

క్షితీ — నేనేమందును! ఊరిలో నంటురోగములు వచ్చినప్పుడు వీఁ డింటింటికిని బోయి రోగుల కుపచారములు చేయును. సాధువు లగుపడినంతనే వారివెంటఁబడి తిరుగుచుండును. సంసారులపిల్లలలో నందఱు నిట్లే చేయుదురా? ఇంతేకాక వీఁడు నిత్యమును శ్మానలను

బిగించి ప్రాణాయామమును నభ్యసించుచుండును. వీని కెప్పు డెట్టిజబ్బు చేయునో యనియే భయము. అందుచే నిట్టిపనులు చేయవల దనియే నేను వీనిని వారించుచుందును.

ఇంతలో రైలుబండి వచ్చెను. యతీశుఁడు బండినెక్కెను. శచీశు నఱ్ఱెత్తుకొని పాంచకడీ సామానులను బండిలోఁ బడవైచెను. యతీశుఁడు బండికిటికీనుండి తల దూర్చి శచీశు నొకసారి ముద్దుపెట్టుకొనియెను. అందువలన శచీశుఁడు పినతండ్రిమెడను గట్టిగఁ గౌఁగిలించుకొనియెను. అప్పుడు పాంచకడీ "పెద్దన్నయ్యా! మార్చిన డబ్బు లేమైన నున్నవా?" అని యడిగెను.

యతీ — ఉన్నవి. ఎందుకు?

పాంచ — నాకు రెండు డబ్బులు కావలయును.

యతీశుఁడు డబ్బుల నిచ్చెను. ఇంతలో గంట మ్రోగెను. బండి కోయని కూసి పొగ చిమ్ముకొనుచు బయలువేఱి పోయెను.

పాంచకడీ రెండుడబ్బులకును మిఠాయిలను గొని శచీశుని రెండుచేతులను బెట్టి యాబాలునికిఁ జిన్నికథలను జెప్పుచు నింటికిఁ దీసికొని పోయెను.

౪

యశోరజిల్లాయందు శోణపుర మొక పల్లెటూరు. అందు రాయ వంశమువారు చిరకాలమునుండియుఁ బ్రసిద్ధులైయుండిరి. దేశమునం దే కారణముచేఁ జాలమంది గొప్పయింటివారు క్రమముగా దరిద్రులగుచుండిరో యాకారణముచేతనే యీరాయవంశము కూడ హీనస్థితికి వచ్చెను. కారణము కోర్టుతగవులు. — కొలఁదిపాటు భూమికి జమీదారులతోఁ దగవు పెట్టుకొని హైకోర్టువఱకును బోరి యదునాథ

రాయలు క్రమముగా నిర్ధనుఁడై ఋణగ్రస్తుఁడై పోయెను. ఆతనికిఁ గల భూసంపత్తి యంతయు విక్రయమై పోయెను. ఇఁక మిగిలిన కొలఁది పాటి భూమివలన లభించు నాదాయముతో యదునాధరాయలు సంసారము గడపుకొనవలసివచ్చెను. సుఖదుఃఖములు పరివర్తనశీలములు. ఒకప్పుడు రాజరాజుగా నున్నవాఁడు మఱియొకప్పుడు వీథిలో భిక్షుకుఁడై తిరుగు చుండును.

పూర్వము యదునాధుఁడు గొప్పభాగ్యవంతుఁడై యుండెను. అప్పు డాతని యింటఁ బంద్రెండు నెలలకు నిరువదినాలుగుసంతర్పణ లగు చుండెను. అతిథులకు నభ్యాగతులకు నర్చనలు జరుగుచుండెను. వాహనములపైఁ బయనము లగుచుండెను. దాస దాసీజన వైభవము పూర్ణముగ నుండెను. ఆ భాగ్యమంతయు నిప్పుడు డబ్బాలోని కర్పూరమువలెఁ గ్రమముగా నంతరించిపోయెను. ఇప్పు డాతఁడు సాధారణగృహస్థునివలె నిడుమలఁ బడుచు జీవింపవలసి వచ్చెను. ఆ కష్టములను భరింపఁజాలక యదునాధరాయలు రోగియై మంచము పట్టెను. ఆతనిచికిత్సకొఱకు మఱింతఋణ మయ్యెను. ఇట్లాతఁ డొక వత్సరము వ్యాధిగ్రస్తుఁడై భార్యను, తెలివిరాని యైదుగురు బిడ్డలను విడిచి స్వర్గారోహి యయ్యెను.

ఆతనిభార్య రమాదేవి ముక్కుపచ్చలారని యైదుగురుబిడ్డలతోడను దిక్కుమాలినదయ్యెను. కాని, యప్పులవాం డ్రామెకష్టములను బరి గణింపలేదు. లేమియను వృశ్చికవిషజ్వాల వారియనుభవమునకు రాలేదు. వారా దిక్కుమాలినబిడ్డల మొగమైనఁ జూడలేదు. గొప్పయింటికుల వధువుదీనాలాపములు వారిచెవుల కెక్కలేదు. వారందఱును వ్యాజ్యె ములువేసి డిక్రీలనుబొంది కొన్నిభూములనువిక్రయించి తమసొమ్ము రాఁ బట్టుకొనిరి. విధవ, నిర్భాగ్యురాలు నగురమాదేవి తనదుఃస్థితిని గ్రామము లోనిపెద్దల కందఱకును దెలియపఱచుకొనెను.

ప్రతిగృహద్వారమును దిరిగి తిరిగి మొఱ్ఱపెట్టుకొనెను. కాని స్వార్థపరత గల యీపల్లెయందు కేవలము పాటమాత్రముచేతనే సానుభూతిం జూపువారేకాని దుఃఖార్తులనయనజలము నపనయించుటకు ముందడుగు వేయువా రొక్కరు నుండరు. అట్లే యాగ్రామమందును దీనురాలగు నాపేదరాలికష్టమును నివారించుట కొక్కరును సాయపడలేదు.

రమాదేవిసంతానమునందు నవీనచంద్రుం డొక్కఁడే యించుక పెద్దవాఁడు. ఆతనికిఁ జిన్నతనమునందే రాయగ్రామమునందలి మాధవ ఘోషు తనకూమరిత యగు జయంతి నిచ్చి పెండ్లి గావించెను. ఆతఁడే కుటుంబావస్థను విని శోణపురమునకు వచ్చి యందఱిని జూచి చాల విచారించెను. ఆతఁ డూరిలోని పెద్దమనుష్యులసాయమునఁ విక్రయమై పోయినభూములను గొన్నవారికి లాభముతోఁ గూడ సొమ్ము చెల్లించి మరలఁ గైకొనియెను. ఆభూములను వ్యవసాయము చేసికొనుటకును, కుటుంబవ్యయమునకును గొంతడబ్బు కూడ నిచ్చెను. ఆతని యార్థికావస్థ కూడ నంత యున్నతమైనది కాదు. అయినను నాతఁడు నెలనెలకును వారికిఁ గొంతసొమ్ము కూడఁ బంపుచుండెను.

నవీనచంద్రుని కప్పటికిఁ బదునై దేండ్లవయసుకంటె హెచ్చు లేదు. యతీశుఁడు, క్షితీశుడు, దానేశుఁడును చిన్నపిల్లలు. అప్పటికి పాంచకడీ మూఁడునెలలగ్రుడ్డు. అందుచేత నవీనుఁడే పొలముపనులు నిర్వహింపఁ బ్రయత్నించుచుండె. ఆతఁడొక్కఁడే గృహకృత్యముల నన్నిటిని జక్కఁ బెట్టుచుండెను. క్రమముగాఁ గొన్నాళ్ళకు యతీశుఁ డాతనికి సాయపడఁ దొడఁగెను. బాలకు లగుక్షితీశ, దానేశు లాడుకొనుటయే గాని యేమియు నెఱుంగరు. అన్నలయాజ్ఞ ననుసరించి వారొక్కొక్కప్పుడు పొలమున కన్నములను దీసికొనిపోవుచుండిరి. పుట్టినప్పటినుండియుఁ బితృవిహీనుఁ డగుపాంచకడీ తన యన్నల పవిత్రప్రేమపూర్ణములగు నొడులలో నల్లారుముద్దుగఁ బెరుగుచుండెను.

ఒకసంవత్సర మీవిధముగాఁ గడచిపోయెను. క్రమక్రమముగా నదృష్టచక్ర మపసవ్యముగాఁ దిరిగిపోవుచుండెను. ఆదినములలో సింటిలోఁ జాలమంది శీతజ్వరగ్రస్తులై మంచముపట్టిరి. నవీనచంద్రుఁడును జ్వరా క్రాంతుఁ డయ్యెను. వంగదేశమం దనేకగ్రామములను ధ్వంసము చేయు చున్న మృత్యుస్వరూపమగు నట్టివ్యాధినుండి యనేకులు కష్టపడి బ్రదికి బయటఁ బడుచుండిరి. అనేకులు కాలగర్భమున జీర్ణితులై పోవు చుండిరి. నవీనుఁ డట్టి తనవారి నందఱిని దుఃఖసముద్రమున ముంచి నిస్సహాయకుటుంబమును కష్ట వాహినియందుఁ ద్రోసి మరణపథమునకుఁ బథికుండై పోయెను.

కొన్ని దినము లాయింట నంతులేని హాహాకారములు మిన్నుముట్టు చుండెను. క్రమముగాఁ గొన్నాళ్ళ కందఱును గొంచెము నెమ్మది పడుట కారంభించిరి. కాని వారి దారిద్ర్యముమాత్రము దినదినమును మఱింతయై బాధించు చుండెను. నవీనుఁడు సాధ్యాతీతమైన శ్రమకోర్చి, ధనమార్జించి కుటుంబపోషణము చేయుచుండెను. ఇప్పుడాత్రోవ కట్టువడి పోయినది. ఇంతేకాక యతని మామగారు ప్రతిమాసమును బంపు సాయముకూడ లేకుండఁబోయెను. మఱియు నాతఁడు తనకుమారి యగు జయంతి నత్తవారింటినుండి తనవెంటఁ దీసికొని పోయెను.

౫

గత్యంతరములేక యతీశచంద్రుఁడే గృహభార మంతయు వహింప వలసి వచ్చెను. కాని ధనాభావముచేఁ గేవలశరీర పరిశ్రమ మాత్రమున సర్వకార్యములను చక్కఁబెట్టుకొనఁ జాలకుండెను. ఆతఁడు నిరాశుఁడై తల్లితో నాలోచించెను. రమాదేవి యాఁడుదియైనను సంతానమునకు మంచిమార్గమును బోధించుటకుఁ దగిన విజ్ఞానమును గలిగి యుండెను.

మాతాపుత్రు లిరువురును బాగుగ నాలోచించి నిశ్చయించుకొనిరి. తుదకు యతీశచంద్రుఁ డూరువిడిచి ధనసంగ్రహము చేయుటకుఁ

బోవలసివచ్చెను. ఇఁకఁ దల్లియాజ్ఞచొప్పున క్షితీశుఁడే సంసారభారము వహించి పని చేయుచుండెను.

అప్పటికి దానేశునికిఁ బంద్రెండవయేఁడు వచ్చి యుండెను. ఆ గ్రామస్థుఁ డగు భజహారిదత్తు కలకత్తాలో నొక గొప్పవర్తకునియొద్ద మేనేజరుగా నుండెను. ఆతఁ డిప్పుడు విజయదశమిపండుగకు స్వగ్రామము నకువచ్చియుండెను. రమాదేవి యాతనిదర్శనముచేసి యతిదీనస్వరముతో "అయ్యా! మా దానేశుని నీవెంటఁ దీసికొనిపొమ్ము. నీ యింటఁ గంచ ములక్రింద బారవైచినయన్న మెన్నిపిల్లులు, కుక్కలును దినుచుండుట లేదు. మా యబ్బాయికిఁ బట్టెఁడన్నము పెట్టుట నీకొక లెక్కలోనిది గాదు. నేను నిన్నుఁ బ్రార్థించున దేమనిన — ఈకుఱ్ఱవాని కెట్లయిన రెండక్షరపుముక్కలు వచ్చునట్టి యేర్పాటు చేయుభారము నీవు వహింపవలెను'' అని ప్రార్థించెను.

అంతగొప్పయింటి రమాదేవి యిట్టియవస్థకు వచ్చి వేఁడుకొనుటం గాంచి భజహారి జాలిపడి దానేశుని దనవెంటఁ దీసికొని పోయెను. తరు వాత నాతఁడు విద్యాధికారి నాశ్రయించి జీతము లేకుండఁ జదువుచెప్పు నట్టి యేర్పాటు చేయించి దానేశుని బడిలోఁ బ్రవేశపెట్టెను.

క్షితీశుఁడు యథాశక్తిని గృహకార్యముల నిర్వహించుచుండెను. పాంచకడీ యూరిలోని వీధిబడిలోఁ జదువుకొనుటకు బంపఁబడియెను. ఆతఁ డిష్టమువచ్చినప్పుడు బడికిఁ బోవుచుండెను. తఱచుగా నాతఁ డాటలతోనే కాలక్షేపము చేయుచుండెను.

యతీశచంద్రుఁ డొకజమీందారుని గొన్నాళ్లాశ్రయించి నెల కాఱు రూపాయల వేతనముగల లెక్కలవ్రాయు గుమస్తాపనిని సంపాదించెను. ఆతఁడు నెలనెలకు నైదురూపాయలచొప్పున నప్పటినుండి యింటికిఁ బంపుచుండెను. ఆ యైదురూపాయల నాధారము చేసికొని క్షితీశుఁడు పొలము పనులను జేయించుచుండెను.

గుణవంతుఁడును, బుద్ధిమంతుఁడు నగుయతీశుఁడు క్రమముగాఁ జమీందారునొద్ద నేఁబదిరూపాయల మాసవేతనము గైకొను [illegible] కాఁగలిగెను. క్రమముగా నాతఁడు పెండ్లి చేసికొనియెను. [illegible] తమ్ముఁడగు క్షితీశునకును వివాహము గావించెను. [illegible] పెండ్లి కాతఁ డిబ్బందిపడ నక్కఱ లేదు. [illegible] వగీరు యుండుఁ గృతార్థుఁడై వైద్యశాస్త్రాలయమందు [illegible] జదువు చుండెను. శంభునగరము నందలి కృష్ణహరిమిశ్రుఁడను [illegible] యనంతరమునఁ దన తనయ యగుశాంతిని [illegible] పెండ్లి చేయుచుఁ దనసర్వస్వము నాతనికిఁ గట్నముగా నొసంగెను.

యతీశచంద్రునికుటుంబ మిప్పుడు కేవల దరిద్రకుటుంబము గాదు. ఆతని కిప్పుడు పొలములోని ధాన్యము, తోఁటలోని పండ్లు కాయగూరలు, నెల కేఁబదిరూపాయల జీతమును లభించుచున్నవి. ఇప్పు డాతని యిల్లు రాయవంశమువారి గౌరవమునకుఁ దగినరీతిని విరాజిల్లు చున్నది. ఈ సమయమునందుఁ బుట్టినింటి కిదివఱకుఁ గొనిపోఁబడిన సతీశ చంద్రుని భార్య జయంతి మరల నత్తవారింటఁ బ్రవేశించెను. ఆమెతండ్రి మొట్టమొదట నామె పోవుట కంగీకరింపలేదు. కాని జయంతి తండ్రి మాటను లక్ష్యము చేయలేదు. ఆమె తండ్రితో "ఈ యౌవనమున్న వృథాగా గడచిపోవుచున్నది. అత్తగారు జీవించియున్నంతకాలమైన నామెసేవ చేయవలదా?" అని చెప్పి బయలు దేరెను. వచ్చినది మొదలుగ నామె సకలగృహకృత్యములను నిర్వహించు భారమును దనపైఁ బెట్టికొనియెను.

క్షితీశుఁడు పొలముపనులను జూచుచుండెను. పంటలుసరిగా లేకుండుటచే నతఁడు కొన్నియేండ్లు భూములను సగముపాలుకు నమర్చివేసెను. అందుచేత బాగుగఁ బండిన యేండ్లలోఁగూడ రాఁబడి తగ్గిపోయెను. అందుచే నిప్పుడు సంసారనిర్వహణమున కించుక

గుబ్బుండిపోవుచుండెను.

వస్త్రము చినుఁగుట కారంభించినప్పుడు దాని నొకచో సంస్కరించి నచో నది మఱియొకచోటఁ జినుఁగుచుండును. డబ్బులేనికష్టము నేనో యొకవిధముగా దూరీభూతము చేయకుండ నున్నప్పుడును — కుమారులు పెద్దవారై కష్టసహకారముగా ధనసంపాదనము చేయునప్పుడును — న సోదరులుండ శాంతి కలహాగ్నులు బయలుదేఱి బాధింపక మానవు.

నెల కేబది రూపాయలు సంపాదించుభర్తను బడసిన గౌరాంగి తన వంటి సౌభాగ్యవతి యగురమణీమణి యువతీకులమందు దుర్లభ యని భావించుకొనుచుండెను. అందుచేతనే ముత్యములు కెంపులు మెఱయుచున్న యనేకాభరణములతో మెఱుగుబుడ్డి ముంగర నము మానవమాత్రులను పాటింపక యింటిలోనివారందఱిమీఁదనుగూడ నెగసిపడుచు, మూఁగు లాడుచుండును.

శివమోహిని క్షితీశునిభార్య. ఆమెకు సంతానము లేదు. "మా రెండుపొట్టల కెంతకావలయును? మే మెందు కితరులకు లొంగి యుండవలెను? నా మగఁడు తెలివితక్కువవాఁడు! నెత్తిమీఁది చెమట నేలమీఁదకి వచ్చువఱకు పొలమునఁ బాటుపడి పండించుచుండును. ఆయనభార్యనైనా కీయింట నించుకంతగౌరవ మున్నదా? — నా మాట యెవ్వరైన లెక్క చేయుదురా? ఇట్టి స్థితిలో వేఱుపడుట మంచిది కాదా? ఇందు తప్పేమున్నది? వేఱుగా నింతపని చేసికొన్నచో నీపాటి కెన్నివస్తువులు చేయించుకొందును!" అని భావించుకొనుచుండెను.

దానేశునిభార్య యప్పటికింకను సంసారపుగొడవలలోఁ బ్రవేశింప లేదు. ఆమె నవయౌవనసుధా వాహినిలోఁ దేలియాడుచున్న పదియారేండ్ల పడుచు! విధవ యగుపెద్దకోడ లామెకు సర్వమును బోధించుచుండెను.

పాంచకడీ కింకను బుద్ధి రాలేదు. అతఁడు కుటుంబపోషణాదులం దెంతమాత్రమును జేయి చేసికొనుట లేదు. రోగశోకములును, వ్యాధాజ్వాలలును, ఆర్తకరుణాక్రందనములును, మృత్యుహాహాకారములును నెచ్చట విజృంభించి యుండునో యచ్చట జాతిమతములను లక్షింపక, స్వపరభేదములను బాటింపక తోడుపడి నిద్రాహారములు లేకుండ వారి కుపచారములను గావించుటయందే యాతఁడు తన శక్తియంతయు వినియోగించుచుండెను. ఊరిలోని కెవ్వరైన సాధువులు వచ్చినచో వారిని దర్శించి వారివెంబడినుండి సేవించు చుండును. ఇది గాక యాతని కింకొకపనియు నున్నది. ప్రాతః కాలమునఁ బద్మాసనాసీనుఁడై ప్రాణాయామము నభ్యసించుచుండును. ఇన్ని పనులలోను దీరుబడి చేసికొని శచీశు నెత్తికొని యనేకవిధముల నాతని నాడించుచు నానందించుచుండును. ఎక్కడ బువ్వలు దొరకినను, పండ్లు లభించినను మిఠాయిలు కొన్నను వాని నన్నిఁటిని శచీశుని కర్పించి పరమానందము నందుచుండును. ఈవిధముగా దినకృత్యములఁ దీర్చుచు నాతఁడు నిత్యసంతుష్టుఁడై యుండును. ఇంటివారిలోఁ జాలమంది యాతని యెడల నెంతయనాదరము చూపుచున్నారో యాసంగతి యాతఁ డెఱుఁగనే యెఱుఁగఁడు.

గృహిణియగు రమాబాయి తనకొడుకులు, కోడండ్రు నిట్టి యశాంతి జ్వాలలఁబడి వేఁగిపోవుచుండఁగాఁ దెలిసియుండియు వారిని మందలించి సవరించుటకు సమర్థురాలు గాకుండెను. ఆమె యించుక స్వాతిశయము గలది. సంసారము దిద్దుకొనుటయం దామెకు నైపుణ్యము లేదు. ఈకష్టదినములలో నెవ్వారేమనుకొందురో యని యామె యభిమానముచేఁ గొట్టుకొని పోవుచుండెను. ఎవ్వరేమిచేయుచున్నారో, యెవరి మన సెట్లు మాఱిపోవుచున్నదో, యెవ్వరెవరికి దుర్బోధలు చేయుచున్నారో యామె యించుకంతయును గనిపెట్టఁజాలకుండెను. అందుచే

నామె సంసారమునందుఁ దగినయేర్పాటులను జేయఁజాలకుండును.

వ్రాయుట కేమి! మన దేశమునందు కుటుంబవివాదముల మూలముననే పల్లెటూళ్ళయందలి సుఖసంపదలు దూరములై పోవుచున్నవి.

౬

ఆశ్వయుజమాసము. ప్రకృతి కాంత శేఫాలికా కుసుమ మాలికలను ధరించి యెంతటను మధురసౌరభములను వెదజల్లుచుండెను. నిర్జలములగు మేఘములు విఫలగర్జనములుచేయుచు దిరిగిపోవుచుండెను. శిశిరసిక్తములగు వాయువాహినులు హేమంతాగమస్మృతి దేశమున జాగరితముగఁ జేయుచుండెను. వనోపవనములయందలి కుసుమములచేతను, సమీపక్షేత్రములలోని సస్యములచేతను, సరోవరములయందలి కమలేందీవరములచేతను గ్రామ్యపథములు సర్వామోదకరములై యుండెను.

దేశమునందలి పల్లెలన్నియును శరన్మహోత్సవములచే మత్తిల్లి శుభ్రశ్రీసంపన్నములై యుండెను. విజయదశమిపండుగలకుఁ దప్పకుండఁ బొరుగూరికిఁ బోయినవారందఱు నిండ్లకుఁ జేరుకొనుచుండిరి. నూతనవస్త్రములు, నూతనాలంకారములు, నూతన విలాసములు, నూతన సమాగమములు మున్నగువానిచేఁ బల్లెలన్నియును మనోహరములై యుండెను.

ఆశ్వయుజశుద్ధషష్ఠినాఁటి సాయంకాలమునకు దాసేశుఁ డింటికివచ్చెను. నాఁటి మధ్యాహ్నమునకే యతీశచంద్రుఁ డుద్యోగపుటూరినుండి యిల్లు చేరుకొనియెను.

దాసేశుఁడు వైద్యశాలయందు డాక్టరుపరీక్ష యుత్తమతరగతిలోఁ గృతార్థుఁడయ్యెను. మఱియు మజఫర్‌పురమునందలి చికిత్సాలయములో నూటయేఁబదిరూప్యముల మాసవేతనముగల సర్కారుద్యోగమును గూడ సంపాదించి వచ్చెను. పండుగ వెళ్ళినతరువాత నాతఁ డక్కడకుఁ బోయి, పనిలోఁ బ్రవేశింపవలయును. విదేశమునకుఁ బోయి యందుండు

టకుఁ గావలసినవస్తువు లన్నియు నాతఁడు కొని తీసికొని వచ్చెను. వచ్చునప్పుడు వినోదార్థమై యొకస్నేహితు నడిగి హార్మోనియము నుగూడఁ దెచ్చెను.

సాయంకాలము దాటిపోవుచుండెను. ఊరిలోని దేవాలయమునందు పూజాసమయసూచకముగా మంగళవాద్యములు మ్రోగుచుండెను. శరచ్చంద్రుఁడు కుందకర్పూరధవళంబు లగుకౌముదీప్రభలచే బ్రకృతియందలి సాంధ్యధూసర మాలిన్యమును దూరీభూతముగఁ జేయుచుండెను.

దానేశుఁడు కాలుసేతులు కడిగికొనుచుండెను. తల్లి యగు రమాదేవి యచ్చటి కంతకుముందే వచ్చెను. క్రమముగా యతీశుఁడు, క్షితీశుఁడును నట కేతెంచిరి. వారి వెనువెంటనే పాంచకడీ శచీశుని జంకఁ బెట్టుకొని వచ్చి చిట్టియన్నకుఁ బ్రణామముఁ గావించెను. దానేశుఁడు శచీశు నెత్తికొని యొకసంచినుండి వానికై తెచ్చిన దుస్తులను, జోళ్లను, ఆటవస్తువులను దీసి శచీశునిచేతి కందించెను. బాలకుఁడు వాని నన్నిటిని గైకొని మరల బుల్లినాన్నయొద్దకుఁ బోవఁజూచెను. దానేశుఁడు వాని నాపుట కెంతయో యత్నించెను గాని, శచి యొక్కనిముస మాఁగక పాంచకడీప్రక్కకుఁ బోయి నిలువంబడియెను.

పాంచకడీ యాబాలకుని క్రొత్తదుస్తులతో నలంకరింప నారంభించెను. అప్పుడు యతీశుఁడు దానేశుంగాంచి "అబ్బాయీ! నీకారోగ్యముగ నున్నదా?" అని ప్రశ్నించెను.

దానే — ఆ! బాగుగనే యున్నది. నాకొకయుద్యోగముకూడనైనది.

యతీ — అలాగా! ఎక్కడ?

దానే — మజఃఫరుపురమందు.

యతీ — చాలదూరమే!

దానే — ఔను. నే నిష్టపడియే యక్కడ వేయించుకొన్నాను.

యతీ — ఏమి?

దానే — అది మంచి యారోగ్యమైన ప్రదేశము.

పాంచకడీ శచీశునకు జోళ్ళు తొడుగుచుఁ దొడుగుచునే పులకితస్వరముతో "చిట్టన్నయ్యా! మీరచ్చటికెప్పుడు పోయెదరు?" అనియెను.

దానే — పండుగ వెడలినతరువాత — ఏమి?

పాంచ — నేనుకూడ వచ్చెదను. క్షితీశుఁడు నవ్వుచు "ఎందుకు? అచ్చట సాధువులును సన్యాసులును జాలమంది యున్నారాయేమి?" అనియెను.

పాంచకడీ యించుక సిగ్గుపడియెను. అప్పుడు యతీశుఁ "డబ్బాయీ! వానిమాట కొట్టివేయవలదు. నీ యుద్యోగము స్థిరపడిన తరువాత పాంచకడీ నచ్చటికిఁ దీసికొని పొమ్ము" అనియెను.

క్షితీ — అక్కడకుఁ బోయి వాఁడేమి చేయును?

యతీ — అచ్చట నున్నచోఁ గొంచెము కొంచెము వైద్యపుపనులు నేర్చుకొనవచ్చును. అట్లయినచో నేపల్లెటూరిలోనైన నాలుగుడబ్బులు సంపాదించుకొనవచ్చును.

క్షితీశుఁడు నవ్వుచు "అన్నయ్యా! అన్నివిద్యలలోను వైద్యవిద్య యెంతకఠిన మనుకొన్నారు?" అనియెను.

యతీ — ఆమాట నిజమే — కాని యేమియుఁ జదువుకొనక, ఏ డాక్టరునొద్దను నేర్చుకొనకుండ వైద్యము చేసి డబ్బుసంపాదించు వైద్యు లెందఱు లేరు! వారు రోగములను గుదుర్చుట లేదా? ధనము సంపాదించుట లేదా?

ఆవిషయమై ప్రస్తావ మింక నాఁగిపోయెను. ఇంతలో శచీశునకు జోడుదొడుగుట పూర్తి యయ్యెను. పాంచకడీదృష్టి వస్త్రావృతమైయున్న హార్మోనియముపైఁబడియెను. ఆతఁడు సంతోషముతో "చిట్టన్నయ్యా! ఇది హార్మోనియమా?" అని ప్రశ్నించెను.

క్షితీశుఁడు వినోదముగ నవ్వుచు "ఔను — డాక్టరీ చేయుటకుఁ బోవుచుంటివి. దీనితోఁ బాడి రోగులకు వినుపింతువుగాని వెంటఁబెట్టు

కొనిపొమ్ము!" అనియెను.

దానేశుఁడు మృదుస్వరముతో "కొమ్ము నాయనా! అది హార్మోనియమే" అనెను.

పాంచకడీ యాక్షణమునందే దానిబురఖాను దీసివైచి దీపపువెలుఁగున బాగుగఁ బరీక్షించి "నాయనా! చాలబాగుగ నున్నది" అనెను.

బాలకుఁ డగునతీశుఁడు "ఖల్లివాన్నా! అప్పో పాయువ్యయము!" అని తొందరపెట్టెను.

పాంచకడీ నవ్వుచు నెత్తికొని, హార్మోనియము చంకఁబెట్టుకొని మాటాడకుండ వీసఁగమ్ముగనై పునకుఁ బోవుచుండెను. దానేశుఁడు తత్తరముతో "ఒరే! ఇది మనది కాదు; పాడు చేయకుండ నిప్పుడే మరలఁ దీసికొని రమ్ము" అని హెచ్చరించెను.

పాంచకడీ యప్పుడే సభలోనికిఁ బోయెను. "పాడు చేయను! ఇప్పుడే తీసికొని వచ్చెదను" అని వెడలిపోయెను.

అక్కడనే కూర్చుండియున్న తల్లియగు రమాదేవి మెల్లగా "వీనికిఁ బదియారేండ్లు వచ్చినవి. ఇంతవఱకు విద్యాబుద్ధులు లేవు. వీని బ్రదుకు తెఱవును గూర్చియే నా విచారము!" అనెను.

యతీశుఁడు సత్యముగా పాంచకడీని బ్రేమించి యుండెను. తండ్రి పోయినప్పటినుండియు వాని నాతఁ డల్లారముద్దుగాఁ బెంచి పెద్దవానిని జేసెను. ఆతఁడు ప్రేమసూచకస్వరముతో "వాఁడు మాయందఱికంటెను జిన్నవాఁడుగదా! అందుచేతనే యింతగారము. పెద్దవాఁడైనకొలఁది వానికే యన్నిబుద్ధులును రాఁగలవు. ఇప్పుడే వానిని దానేశునితోఁ బంపుదును గాని, యుద్యోగమునఁ బ్రవేశించి స్థిరపడినతరువాత బంపుట మంచి దనుకొనుచున్నాను" అనెను.

రమా — మజఫరపురము మనరాజధానిలోనిది గాదా?

యతీశుఁడు చిఱునవ్వుతో "కాదమ్మా" అనెను.

రమా — అలాగా! అది విదేశము కాదుగద! అక్కడకుఁ బోయిన మనజాతి మతములు నిలుచునా?

యతీ — ఆభయము లేదమ్మా! అది మనదేశమునకుఁ బశ్చిమముగా నున్నది. అంత దూరమునుగాదు. అయిదునూరూపాయలు [illegible] కర్చు! రెండుదినములలోఁ బోవచ్చును.

రమా — దానేశునకు జీతమెంత?

యతీ — నెలకు నూటయేఁబది — ఇంకను వృద్ధికావచ్చును.

రమా — నెలకు నూటయేఁబది రూపాయలా?

దానే — ఏమమ్మా యట్లడుగుచున్నావు?

రమా — నీవింత చిన్నవాఁడవుగదా! నీకంతజీత మిచ్చెదరా?

దానేశుఁడు నవ్వెను — కాని యామాట కేమియు బదులు చెప్ప లేదు. అప్పుడు యతీశుఁడు "అమ్మా! అంత చదివినవాని కంతజీత మెందు కియ్యరు?" అనెను.

తల్లి సంతోషముతో "నాయనా! మీరందఱును చిరాయుష్మంతులై యెవరికిఁ దగినట్లువారు సంపాదించుకొనుచు నేకముగాఁ గలసి మెలసి యుండుఁడు. మీసుఖసౌభాగ్యములను జూచుకొనుచు నే నానందముగాఁ బరమపదమునకుఁ బోయెదను. నాయనా! రేపు మనయింట సత్యనారాయణ వ్రతము చేయవలయును. దేవుఁడు మనకుటుంబము నెల్లవిధముల రక్షించు చుండుఁగాత!" అని యాశీర్వదించెను.

౭

శరత్కాలశుక్లషష్ఠీరజనియందలి శశాంకుఁ డప్పుడే యస్తంగతుఁ డగుచుండెను. పూజాగృహమునందలి యుత్సవకోలాహలము శాంతించెను. ఆనందోత్సాహములచే నింతవఱకును నిండియున్న జనులసందడి యుడఁగి యూరంతయు సుఖసుప్తమై యుండెను. జనసంచారము [illegible] విధు

లన్నియు నిశ్శబ్దరజనీవక్షమున శయనించి యుండెను. ఎచ్చటను నెట్టి శబ్దమును లేదు. దానేశునిశయనమందిరమునుండిమాత్రము హార్మోనియుమునుండి బేహాగ్ రాగాలాప మా నిశ్శబ్దాంతరాళమున మృదుమధుర స్వరతరంగిత మగుచుండెను. దూరమునుండి కుసుమగంధసమీరములు వీచుచుండెను.

ఆమందిరమునఁ గాచదీపకాంతులు వెల్లివిరియుచుండెను. దానేశుఁడు శయ్యాప్రాంతమున గూరుచుండి హార్మోనియుము వాయించుచు బేహాగ్ రాగముతో —

“ఓరచూపు చూచెదేల

యో మోహనరమణీమణీ” అనిపాడుచుండెను.

ఆతనిప్రక్కనే యకలంకరూపవతియగు శాంతిదేవి యొక తెల్లనిసన్న దుప్పటముచే నాపాదమస్తకమును గప్పుకొని సాంధ్యవికసిత మగు గులాబికుసుమమువలె శయనించి యుండెను.

దానేశుఁ డెంతసేపు సంగీతముపాడినను భార్యకడనుండి వహవా ప్రశంసావాక్యము గాని, యాహా యను సుఖానుభవము గాని వడయఁజాలకుండెను. అప్పు డాతఁడు సంగీతము కట్టిపెట్టి శాంతినెమ్మొగము నాక్రమించిన మేలిముసుఁగును దొలఁగించివైచెను. అనుకూలపవనవశమున నీలమేఘము చెదరిపోవుటచే వసంతసమయ పూర్ణచంద్రమండలము సాక్షాత్కృత మయ్యెను. కాని, యంతమాత్రముచే దానేశునకు సంతుష్టి గలుగలేదు. ఆతఁ డారమణీమణి కప్పుకొన్నదుప్పటము నంతను లాగివైచెను. అప్పుడు సుందరీరత్న మగుశాంతి నవ్వుచుఁ జటాలున లేచికూరుచుండెను. ఆనవ్వునం దనుపమాన స్వర్గసౌందర్యమును, సునిశితమును, సుతీవ్రమును, మనోహరమునునగు సౌందర్యవిలాసము పొంగిపొరలుచుండెను. పైమెఱుంగులు లేని శాంతిదేవి నవయౌవనలావణ్యరసము నిలువెల్ల నలమికొని సగర్వముగా నామెసర్వావయవములఁ దులకించుచుఁ

పొంగిపొరలుచున్న సౌందర్యరసముతో సమ్మిశ్రితమై పరిస్ఫూర్తి సంపూర్ణ పరిపూర్ణ వేగముతో నుచ్ఛ్వసిత మగుచుండెను.

దానేశుఁ డా త్రిలోకమోహనరూపముం గాంచి ముగ్ధుఁడైపోయెను. కాని, యాసౌందర్య మాతనిహృదయమును గరఁగింపఁజాలక పోయెను. అతఁ డా రూపమును గాంచి క్షణమాత్రము సంతృప్తిఁగాంచెను. కాని, యాతనిహృదయాంతరాళమున నతినిగూఢస్థానమున [illegible] చున్న యాతనియాత్మ యత్యంతము నతృప్తిజ్వాలచే వేఁగిపోవుచుండెను. అతఁడు తనలోఁ దానే "ఇంతయందమా! ఈయందమునం దణుమాత్రమైనను గుణ మగపడుట లేదు. బ్రహ్మదేవుఁడు నేరుపెఱుంగనిచేతితో బూరుగుపూవును సృష్టించినట్లే యీ శాంతిదేవినిగూడ సృజించెను." అని యనుకొనెను. దానేశునిపక్షమున గుణ మనుమాట కర్థ మేమనిన — నవలలు చదువుట, కవిత కట్టుట, ఉన్ని యల్లుట, హార్మోనియము వాయించుట, ప్రేమలేఖలు వ్రాయుట, నిద్రాజాగరములయందు ప్రేమమయస్వప్నములను గాంచుట — ఇట్టివానిలో నుత్తమస్థానమును వహించుట యనియే — పల్లెటూరి యాఁడుపడుచుల కివి యేవియును దెలియవు. నేర్చుకొనుటకైనను సిగ్గుగా నుండుటచే వా రట్టిప్రయత్నములను జేయరు.

శాంతిదేవి లేచి కూర్చుండెను. దానేశచంద్రుఁడు కుసుమశోభిత మగునామె వేణీబంధమును బట్టి నెమ్మిగమునించుక పైకెత్తెను. ఆ నిటి వేణి విడిపోయెను. పూవులు జలజల రాలెను. ఆ కేశపాశము నీల భుజంగమువలె వెన్నున వ్రేలాడుచుండెను. శాంతిదేవి మందహాసము చేయుచు "ఇదేమిపని" అనెను.

దానేశుఁడును నవ్వెను. అట్లాతఁడు నవ్వుచునే "నీవు నాగానమును వినుట లేదేమి?" అనెను.

శాంతిదేవి ప్రేమావేశముచేఁ గంపించుచున్న కంఠస్వరముతో

"నీవు మొదటనే పుస్తకములలో చూచి నేర్చుకొంటివా యేమి?" అనియెను.

గాయకుఁడు గంభీరస్వరముతో "నీవు నాపాట యంతయును వింటివా?" అని ప్రశ్నించెను.

శాంతి నవ్వెను. ఆనవ్వు చిఱునవ్వుకంటె నింపుకే యధికమైనది. ఆమె యట్లే నవ్వుచు "అంతగా వినలేదు" అనియెను.

దానే — అందుచేతనే నామనసునకు కష్టముగా నున్నది. మానవులైనందుకు సకలమానసిక వృత్తులను పరిపుష్టములుగాఁ జేసికొనుట యావశ్యకము!

శాంతి — అందువలన నేమగును?

దానే — ఆనంద మగును.

శాంతి — ఎట్లు?

దానే — ఎట్లనిన నేమని చెప్పఁగలను? సంగీతగానమునందును, కావ్యవిచారమునందును, విజ్ఞానచర్చయందును నెట్టియానంద మున్నదో చదువెఱుంగని పల్లెటూరిదానికి నీకెట్లనుభవమునకు వచ్చును?

శాంతి — గృహసమ్మార్జనము, గృహాలంకరణము, శాకాన్నపాకనిర్వహణము, దేవాతిథిపూజ, ప్రాణేశ్వరపాదసేవ, గురుజనసన్మానము, బంధుజనాభినందనము ఇట్టి వన్నియు నాఁడువారల కెట్టియానందదాయకములో మీ రెట్లెఱుంగఁగలరు? మీరు స్త్రీలు కాఁగలిగినచో నట్టి యానందమును ననుభవమునకుఁ దెచ్చుకొనఁగలరు.

దానే — స్త్రీ కేవలము మూఢురాలవు గావున నిట్లంటివి.

శాంతి — మీరు చదివినచదువు విపరీతమైనది గావున, నిట్టి సర్వసమ్మతమైనపవిత్రవిషయమును గ్రహింపఁజాలకున్నారు.

దానే — ఏమి? ఆఁడువారుమాత్రము మానవులు గారా? వారికి మానవోచితము లగుమనోవృత్తు లుండవా? స్త్రీ పురుషు లిరువురును సమాన జీవమనోవృత్తులు గలవారు గారా? విద్య యున్నచో నిరువు

నస నమానులే యగుదురు.

శాంతి యీసారి పక్కునసవ్వెను. ఆ నవ్వాగుటలేదు. విద్యాగర్వితుఁ డగుదానేశుఁ డానవ్వువలన మిగుల విరక్తుఁడయ్యెను. ఊరక నవ్వు! అట్లు నవ్వుచునే శాంతి "కాదుకాదు! ఏమనోవృత్తిచే మానవుఁ డన్నిటికంటె నధికముగ విలాససుఖమునందు నిమగ్నుఁ డైపోవునో యట్టివృత్తి రమణీమణుల కుచితమైనది గాదు" అనెను.

దానేశుఁడు మఱింతవిశృతస్వరముతో "నీయుద్దేశమునం దున్న యీవృత్తియేది?" అనియెను.

శాంతినవ్వింకను నాఁగలేదు. ఆమె నవ్వుచునే "మానము" అనెను.

దానేశుఁడు మిగులవిరక్తుఁడయ్యెను. ఇదియే విద్య లేనందువలనఁ గలిగినదుష్ఫలము! "మానము, అనునది యొకవృత్తియా?" అనెను.

శాంతియింకను నవ్వుచునే "మాశాస్త్రములనుబట్టి యది యొకవృత్తి కాకపోయినను స్త్రీల కది లేకపోవుటచేతనే వారికి మగవారివలె విలాస వాసనయును లేదు" అనెను.

దానే — నీమాట కేమియు నర్థములేదు. పురుషుఁ డైనంతమాత్రము చేతనే విద్వాంసుఁ డగునా?

శాంతి — మన దేశమునందలి బ్రాహ్మణపండితులు కలదానితో తృప్తి పడి, విలాసములను త్యజించుటను మీరు చూడలేదా?

దానేశుఁ డాప్రసంగముచే మిగుల విసుఁగు చెందెను. అతఁ డాసంభాషణ మును మార్చి "నేను పండుగదినము లైనతరువాత నుద్యోగమునకై పోయెదను. నీవేమిచేయుదువు?" అని ప్రశ్నించెను.

జలజల ప్రవహించిపోవుచున్న సెలయే రడ్డకట్టచే బంధింపఁబడినట్లు శాంతిదేవిహాసప్రవాహము చటాలున నాఁగిపోయెను. ఆమె దీర్ఘాయత నయనములనుండి స్థిరదృష్టి ప్రాణేశ్వరుని ముఖమండలమున నిలిపి "పండుగ లైనవెంటనే పోయెదరా!" అనెను.

దానే — ఆఁ !

శాంతి — ఇదివఱకు పండుగలకు వచ్చినప్పుడు మఱికొన్ని దినము లుండి పోయెడువారుగాదా ?

దానె — అప్పుడు చదువుకొనువాఁడను గావున గళాశాలఁ దెఱచు వఱకు నిట నుండెడివాఁడను. ఇప్పు డట్లు కాదు. ఉద్యోగము చేయఁ బోవలయును. నీవుకూడ నాతో వచ్చెదవా ?

శాంతి — అడుగవలెనా ? మీరు వెంటఁబెట్టుకొని పోయినచో నేనేల రాకుందును ?

ఆమాట దానేశున కంతతృప్తిగా లేదు. తనవిదేశగమనవార్త విన్నంతనే విరహమును శంకించి యెంతయో మహానాటకాభినయ మగు ననియు, ఎన్నియో దీర్ఘనిశ్వాసములు బయలువెడలు ననియు, ఎంతయో హృదయవేదన యెన్నియోవిధముల వెలువఱింపబడు ననియు, ఎన్నియోవిచార కథలుప్రసంగింపఁబడు ననియు, ప్రవాసగమననిరోధముగా నెన్నియో పాదప్రణామప్రార్థన లగు ననియు, ఉద్బంధనములు, విషపానములు, ఆత్మహత్యలు మొదలగున వెన్నియో నిరాశారోదనములు పుట్టు ననియు దానేశు డాసించి యుండెను. కాని యట్లుజరగి యుండలేదు. శాంతిదేవి కేవలమును "మీరు రమ్మన్నచో వచ్చెదను. ఇటనేయుండుమన్న నుండెదను. మీకేది సుఖముగ నుండునో, యిష్టముగ నుండునో యదియే నాకు సుఖము — అదియే నాకిష్టము" అని మాత్రమే చెప్పెను.

దానేశుఁడా హృదయమును, ఆప్రేమను దెలిసికొనలేకపోయెను. అది పరిమితమును హీనవేగమును గల యల్పనదీజలము గాదు — అనంతమును, అపరిమితమును, ప్రశాంతమును, గంభీరమునునగు సాగరవారి ! శాలోచ్ఛ్వాసముచే నది కంపించునది కాదు — సామాన్యరవి కిరణములచే దపించునదియునుగాదు. అది సామాన్యవాయు చాలనముచే

గౌతమ [illegible] ధారావాహిక [illegible]
[illegible] ముల్లిపినయుల
సాయమున [illegible] శాంతిదేవి
బాగుగ నెఱింగియుండెను. స్వామిప్రేమ [illegible] — స్వామి
ప్రేమ [illegible] — స్వామిప్రేమ కేవలము నోటి
మాటలతోఁ జెప్పవలసినది కాదని యామె యెఱుంగును.

దానేశున కాసంగతి తెలియదు. విద్యావిహీన యగునన్నాటపూరి పడుచు సర్వవిద్యావిశారదుఁడగు తనవంటివానికిఁ దగినది కాదని మాత్రమే యాతఁడు గ్రహింపఁగలిగెను. ఇట్టి భ్రాంతి చేతనే యనేకులకు సర్వనాశన మయ్యెను. దానేశునకు మాత్రమట్లు గాదని యెవ్వారు చెప్పఁగలరు ?

సాంధ్యాలోక చిత్రితంబగు నాఁటి పడమటి దినమున గోధూళి వేళకు గోచరించు స్వప్నావసాన సమీరముపలె శాంతిదేవి నిర్మల హృదయము ప్రేమభరముచే మృదుకంపిత మగు చున్న దనియు, ఆ స్వప్నరంజిత నేత్రయుగళమునం దనిర్వాచ్యమగు కరుణారసమాధుర్యము విరాజిల్లుచుండెననియు దానేశుఁ డించుక యాలోచింపఁగలిగినచో, గ్రహింపఁ బ్రయత్నించినచోఁ దప్పక తెలిసికొనఁ గలిగియేయుండును.

౪

సప్తమి నాఁటి ప్రభాతము నందు దేవాలయమునందలి మంగళవాద్య కోలాహలముతో నూరంతయు జాగరిత మయ్యెను. పల్లెలోని బాల బాలిక లందఱును నూతనవస్త్రములను ధరించి గుంపులుగుంపులుగా దేవీదర్శనమునకై పూజామందిరమునకుఁ బోవుచుండిరి.

శచీశుని ముస్తాబు చేసి యెత్తికొని పాంచకడీ దేవీమందిరమునకుఁ దీసికొని పోవుచుండెను. అది చూచి, యతీశుఁడు సంతోషముతో

భార్యం [illegible]
ష్యుఁడే [illegible]

[illegible] దేమి ?" [illegible]

యతీశ్వరుఁడు [illegible] యులు సంసారి [illegible]

గౌరాం [illegible] లభించును. ఏమైన నేమి! [illegible] యుండఁగూడదు. [illegible] మన చిన్న బిడ్డ [illegible] వాని బ్రదుకుఁదెరువు చూపవలయును. [illegible] యెవ్వరు చెప్పఁగలరు ?" అనెను.

యతీశ్వరుఁడు తల గోకికొనుచు "నేను తెచ్చిన ధనమంతయు నీచేతికే యిచ్చివైచితిని. నా చేత [illegible]

గౌరాం — మీకు డబ్బెందుకు ?

యతీ — అక్కఱలేదా తల్లీ! బట్టలు పాతలు కొనవలయును.

గౌరాం — కావలసినన్ని బట్టలు లింటిలో నున్నవి.

యతీ — దాసిదానికి [illegible] సియనక్కఱలేదా ?

గౌరాం — ఏమో! ఆసంగతి నాకుఁ దెలియదు. నాచేతిలోఁ బడినది మరల నేనీయను. అది నా [illegible] తండ్రిలెక్కలో జమపడిపోయినది.

యతీ — అట్లనినచో [illegible] నేనిచ్చినవి మూడువందలుగదా! అందు రెండువందలు [illegible] యొక వందరూపాయలు నాకిమ్ము!

గౌరాం — నేనొక్క దమ్మిడీయైన నీయను.

యతీ — కావలసినన్ని కర్చు లున్నవి. అంగడివానికి, నూనెవానికి, నేతిమజ్జిగలవారికి - సరిపెట్టవలెను. దొరతనమువారికి, జమీందారునకు పన్నులు చెల్లింపవలయును. ఇవి గాక పండుగ దినములు. ఎన్నికర్చు లున్నవనుకొన్నావు. మూడువందలునుగూడఁ జాలవు.

గౌరాం — అట్లయినచో డబ్బంతయు నాకెందు కిచ్చితిరి ?

యతీ — అదియు నొక యపరాధమేనా ?

గౌరాం — మీరు నన్ను బాధింపవలదు. దీనిలో నొకపైసయైనఁ దిరిగి మీకియ్యను! ఇయ్యను, ముమ్మాటికి నియ్యను.

యతీ — కర్చులకో ?

గౌరాం — ఎవరికర్చులు! పొలములో ధాన్యము పండినవి కావా! వానిని విక్రయించి కర్చులు పెట్టుకొనుఁడు!

యతీ — ఇఁక నేఁడాదిపొడుగునఁ దినుట యెట్లు ?

గౌరాం — రెండవ పంటధాన్యము రావా ?

యతీ — అది యెంతపంట ? సంసారమునకుఁ జాలదు.

గౌరాం — మిమ్మొక్కమాట యడుగఁ దలఁచితిని! ఇంటి యందలి కర్చులను మీరొక్కరే పెట్టుటయేమి? పంట పండించుకొని యమ్ముకొని కుటుంబము గడుపుకొనవలయును. మీచిట్టితమ్మునకు నూట యేఁబదిరూపాయలపని దొరకినది గాదా ? ధాన్యము చాలకపోయినచో నతఁడుపంపు డబ్బుతో బియ్యము కొనవచ్చును.

యతీశునిమనసు కలఁగిపోయెను. ఆతఁ డింకను నేమో చెప్పఁ బోవుచుండఁగనే శ్రీమతి గౌరాంగిదేవి నిశ్శంకముగా నటనుండి వెడలిపోయెను. తరువాత మఱియొకప్పుడు సమయము చూచి యతీశుఁడు గౌరాంగిని ప్రార్థించెను గాని, యెంతబ్రతిమాలినను ఆమె యొకచిల్లిగవ్వయైన నియ్యలేదు.

ఇంటికి దినదినమును వెచ్చము నిచ్చుచున్న కోమటి, గొల్ల, చాకలి వాఁడు, కూరలవాఁడు మున్నగువారు వచ్చి తామీయవలసినసొమ్ము నిచ్చి యతీశచంద్రునకుఁ దమతమ లెక్కలను దెలుపుచును "బాబూ! ఈ పండుగ కొఱ్ఱల కేమైన నిప్పింపవలయు" నని కోరిరి. రేపు మాపు నిచ్చెద నని యతీశుఁడు వారి నందఱి నప్పటికిఁ బంపివైచెను.

పంపించెను గాని, తరువాతపని యాతనికిఁ దోఁచకుండెను. మూఁడు దినములలో నెవరిడబ్బు వారి కియ్యకుండుట మర్యాద కాదు. తాను దెచ్చిన దంతయును గౌరాంగిచేతిలోఁ బడిపోయినది. ఆమె పై నట్టిదైన మరల నిచ్చునను నాశలేదు. ఇఁక నేమి చేయవలెనో ప్రొద్దుపోవుచున్నది. యతీశుఁడు తనగదిలోఁ గూర్చుండి పర్యా-లోచించుచుండెను. ఒక్కొక్కమా ఱాతనికి గౌరాంగిపైఁ గోపము కలుగుచుండెను. కాని యంతలోనే వచింపరాని, తెలియరాని మోహమదిరామత్తత యాతని నావేశించి క్రోధమును నామ మాయము చేయుచుండెను.

ఆసమయమునందు క్షితీశచంద్రుఁ డేదోపనిమీఁద నన్నగారి యొద్దకు వచ్చెను. అన్నముఖము విషణ్ణమై యుండుటం గాంచి యాతఁడు "అన్నయ్యా! మీ కేమైన ననారోగ్యముగా నున్నదా?" అని ప్రశ్నించెను.

యతీశుఁడు మృదుగంభీర స్వరముతో "లేదు" అనియెను.

క్షితీ — లేకున్నచో నొంటిగా నిట్లు కూరుచుంటి రేమి ?

యతీ — చాలచిక్కుగానున్నది. ఈసారి యొక కానియైనను దీసికొని రాఁజాలకపోయితిని. కాని, ఇప్పు డప్పులవాళ్ళ కీయవలసిన సొమ్మీయ కున్నచో మాటదక్కదు. రే పిచ్చెదనని యందఱిని బంపించితిని.

వివిధముగా సేయుఁగలనో తోఁచుటలేదు.

క్షితీ — అవును. గొప్పవి క్కే — పండుగ దినములలో వారి కీయక తప్పదు. ఇఁక నుపాయ మేమి ?

యతీ — తేపిచ్చి తీరవలయును. ఈదినములలో నెవ్వరు నప్పు గూడ నీయరు.

క్షితీ — ఔను నిజమే. కాని యిఁక ధనమెట్లు లభించును ?

యతీ — ధాన్య మింకను నిలువ యెన్ని యున్నవి ?

క్షితీ — విక్రయించెదరా ?

యతీ — గత్యంతరము లేనప్పు డేమి చేయుదుము ?

క్షితీ — ఇప్పటికి మిగిలియున్న ధాన్య మమ్మినచో నూఱురూప్యములు రావచ్చును.

యతీ — రెండవపంట యున్నదా ?

క్షితీ — కాలము సరిగనున్నచో నాలుగైదునెలల తిండికి సరిపడిన ధాన్యము పండవచ్చును.

యతీ — అదృష్ట మెట్లున్నదో తరువాతఁ జూచుకొందము. రేపటి లోపున మనకు ధాన్యము కొనువారు దొరకుదురా ?

క్షితీ — దొరక కేమి ? సెలవైనచో నీసాయంకాలమునకే విక్రయ మగునట్లు ప్రయత్నించెదను.

యతీ — అట్లే చేయుము. రేపు ఇయ్యవలసినవా రందఱికి నిచ్చి వేయుదము.

౧౦

మహాష్టమిూదినమున బంధుగృహమున కాయింటివారి నందఱిని భోజనమునకుఁ బిలిచిరి. ముందుగా మగవారందఱు నటకుఁ బోయిరి. పెద్దకోడలు గౌరాంగియు, బుల్లికోడలు శాంతిదేవియు దుస్తులనలంక

రించుకొని బయలు దేఱిరి. చిన్నకోడలు శివమోహిని మాత్రము గదిలో నుండి కదలలేదు. దానికిఁ గారణమేమో యూహించి నిశ్చయించుట కెవ్వరికిని సాధ్యము కాకపోయెను. అత్తగారు రమాదేవి యామెకు కొన్ని యోగ్యవిధముల బోధించెను. బుజ్జగించెను. ఘనశాస్త్రులు దేవి మహాష్టమీప్రసాదమును గైకొనకుండుట శ్రేయము కాదనికూడఁ దెలియఁజెప్పెను. ఏమైనను చిన్నకోడలు శివమోహిని యొప్పుకొనలేదు. తరువాత విధవ యగుపెద్దకోడలు జయంతికూడ నెంతో ప్రయత్నము చేసి చూచెను. లాభము లేకపోయెను.

ఇంతలో దాసియగు నిస్తారిణివచ్చి మూలకారణమును బయటఁ బెట్టెను. అదిమెల్లగా "మంచిచీరయును మంచినగలును లేనిదే బయలు దేఱదు" అనిచెప్పెను.

ఆమాటవిని పెద్దకోడలు జయంతి "అయ్యో! అదేమిమాట? మంచి నగలును చీరలును లేనివారు దేవీప్రసాదమును స్వీకరింపఁగూడదా? సోదరీ! కాలమెప్పుడు నిట్లేయుండునా! కాని మనకు నగలును నాణె ములును వచ్చువఱకు నీపుణ్యసమయ ముండదు. అమ్మా! నామాట విని బయలుదేఱుము!" అనియెను.

తోకద్రొక్కిన త్రాచువలె బుసకొట్టుచు శివమోహిని చటాలున లేచి దాసింగాంచి "ఓసీ! నగలు కావలె నని నీతో నెవరు చెప్పినారే? క్రమక్రమముగా నీనోరు రెగసి పోవుచున్నది!" అని యదలించెను.

నిస్తారిణి యచ్చట నిఁక మాటాడుట మంచిది కాదని యూరకుండెను. అప్పుడు గౌరాంగి "అట్లయినచో నీవిప్పుడు రాకుండుటకుఁ గారణ మేమి?" అని ప్రశ్నించెను.

శివ — నాకిష్టములేదు.

గౌరాం — నీయిష్టమా? ఒకయింటికోడలవై యుండి యిష్టము వచ్చినట్లుండుట తగునా?

శివ — నాకెవ్వని నుపదేశింప నక్కఱలేదు.

జయం — అదేమి చెల్లెలా! నీవుమాకుఁ బరాయిదానవా? నీ మంచిచెడుగుల విషయమును మేము నీకు బోధింపవలసి యుండును. నీ కన్యాయముజరిగినచో దీర్చవలసి యుండును. నీవొకటియు చిన్న కోడలు శాంతి దేవి యొకటియునా?

శివ — నాకన్నియును దెలియును.

జయం — తెలిసినదాన విట్లు చేయు టెందుకు?

శివ — ఏమి చేసితిని?

జయం — పిచ్చిపని —

శివ — పిచ్చిదానను గనుక పిచ్చిపనిచేసితిని.

జయం — దానికేమిలే! త్వరగా చీరఁ గట్టుకొనుము. వారందఱు సిద్ధమై వేచి యున్నారు.

శివ — నేనెవ్వరినిగూడ నుండు మని చెప్పలేదు.

జయం — నీవు చెప్పకపోయినను వారు నిన్ను విడిచి పోవుట యెట్లు?

శివ — పాదములతో నడచి —

అప్పుడు బుల్లికోడలు శాంతి పక్కున నవ్వెను. ఆ నవ్వామె స్వభావము నుల్లంఘించినది. ఆమె యానవ్వుతోనే "అక్కా నీబుజముపై నెక్కిపోవలెనని శాంబోలును బెద్దయక్క నిలువఁ బడియున్నది" అనియెను.

ఆమాట కటనున్నవారందఱును నవ్వ నారంభించిరి. క్రోధోద్ధిత యగు సింహానివలె శివమోహిని యెగసిపడుచు "ఓసికులముతక్కువదానా! నీకింత గర్వమా? ఇంతటియహంకారము కూడ దే? మగని యుద్యోగమును జూచుకొనియేనా యింత యెగసిపాటు!" అని గద్దించెను.

ఆ మాటలు విని జయంతి యదరిపడి "చాలు చాలు!" ఇదేమి మాటలు సోదరీ! ఆ చిన్నదీపపు వెలుఁగుకొఱకిన్నాళ్ళనుండియు గన్నులు దెఱచుకొని యున్నాము. ఒక్కపెద్దమఱఁదిగా రెంతకాలము

కష్టపడి సంసార మీఁదఁగలరు? దుర్గాదేవికటాక్షమువలన మన మందఱము నింక సుఖపడఁగలము!" అనెను.

శివ — ఏమైనఁ గానిమ్ము! నేనెవ్వరి యెత్తిపొడుపుమాటలను సహించుదానను గాను.

ఆసమయమునకు సరిగా శచీశునిఁగూడ వెంటఁబెట్టుకొనిపోయిన నలుగు రన్నదమ్ములును దేవీప్రసాదమును గ్రహించి యింటికివచ్చిరి. అప్పుడు యతీశుఁడు దాసింగాంచి "అందఱు నట్లు నిలువఁబడి యున్నారేమి? బయలుదేఱుఁడు!" అనియెను.

దాసి — చిన్నకోడలుగారు రాకుండుటచే నెవ్వరును బోలేకున్నారు.

యతీ — ఆమె యెందుకు బయలుదేఱలేదు?

దాసి — ఏమో బాబూ! అల్పురాలను నాకాసంగతి యేమి తెలియును?

యతీ — అబ్బా! ఈ కాలపుఁగోడండ్రయొక్కయు, దాసీలయొక్కయు, మనసులు దెలిసికొనుట చాలఁగష్టము.

ఆక్షణమందే క్షితీశుఁడు గృహమధ్యమునఁ బ్రవేశించెను. అది చూచి శివమోహినియు గదిలోనికిఁ బోయెను. యతీశుఁడు వెలుపలికిఁ బోయెను. అప్పుడు పాంచకడీ చంకనున్న శచీశునిం గాంచి పెద్దకోడలు జయంతి యానందముతో "మా తండ్రీ! మానాయనా! దేవీదర్శనము చేసితివా? ప్రసాదము తీసికొంటివా! నాయనా! దేవి యెట్లున్నదో చెప్పుము!" అనియెను.

శచీశుఁడు మల్లెమొగ్గలవంటి దంతములతో నధరమును బిగించి కన్నులను వికసింపఁజేసెను. అందఱును జూచి యానందముతో నవ్వఁదొడంగిరి.

అనంతరము జయంతి వెలుపలనే యుండి లోపలనున్న క్షితీశు నుద్దేశించి "శివమోహినిని మీరైనఁ జెప్పిపంపుఁడు; వేళ యైపోవుచున్నది" అనియెను.

ఉత్సాహము లేనట్టి ముఖముతో "అక్కఱలేదు; ఆమె పోదు" అనెను.

జయంతి — అదెట్లు చెల్లు! మహాపుణ్యకాలము — సధవ లగువారందఱు మహాప్రసాదము దీసికొనవలదా?

క్షితి — సధవలా? విధవరాలైననే నేను బ్రదికిపోవుదును. ఈమెయును సుఖపడి యుండును.

"సరి సరి" అని జయంతి యటనుండి వెడలిపోయెను. రమాదేవి యంతకు ముందే లోపలికిం బోయెను.

గత్యంతరము లేక దాసీపిల్లవెంటంబెట్టుకొని గౌరాంగియు, శాంతి దేవియు దేవప్రసాదమును గ్రహింపంబోయిరి. జయంతి గృహకృత్య ములలోం బ్రవేశించెను. పాంచకడు శచీశునెత్తికొని యవ్వలికిం బోయెను. దానేశయతీశు లొకచోం గూర్చుండి పాంచకడీ శచీశులం గూర్చి యనేక కథలను జెప్పుకొనుచుండిరి.

౧౧

క్షితీశచంద్రుండు భార్యయగు శివమోహినిం గాంచి "ఎంత చెప్పి నను నీపద్ధతి బాగుగ లేదు" అనెను.

శివమోహిని యారక్తవదనముతోం, గంపితకంఠముతో, నించుక దుఃఖస్వరముతో, "బాగుగ లేదు గావుననే నేను నట్లే యున్నాను. నన్నింకం బుట్టినింటికిం బంపివేయుండు! మీ కష్టములన్నియుం గడ తేరి పోవును" అని యేడువం దొడంగెను.

క్షితీ — నీయిష్టము వచ్చినప్పుడెల్ల నిన్ను నేనెక్కడకుం దీసికొని పోంగలుగుదును?

శివ — నేను నిర్భాగ్యురాలను. అందుచేతనే నన్నందఱును విష దృష్టితోం జూచెదరు. నాకుం జావైనను రాదు! ఓ యమధర్మరాజా ఈ నిర్భాగ్యురాలిని దీసికొని పోం గూడదా?

శివనాగాహిని [illegible] చుండెను. ఆ జుబ్బాలవలన [illegible] దుఃఖస్వరముతో "[illegible] కావు!" అనెను.

శివ — అదృష్టము లేనివానికి [illegible] మింతే — ఏమి చేయుదును?

క్షితీ — దేవి ప్రాణాపంధర్మ [illegible] పోలేము?

శివ — నేను దాని నిస్తారిణికింకాను అదృష్టరాలను.

క్షితీ — అదేమి! అట్లనియెదవేమి?

శివ — దాని నిస్తారిణికూడ [illegible] పుష్పములచీర కట్టుకొని వచ్చినది. నా కట్టిచీరనైనను లేకపోయినది.

క్షితీ — దానిది విదేశపుబట్ట — నీ వన్నియును స్వదేశపు చీరలు.

శివ — గౌరాంగియు, శాంతిదేవియు నొక్కొకరకపు మంచిచీరలు కట్టుకున్నారు. ఔను. ఎవరికి దగినవి వారికే!

క్షితీ — అన్నయ్య యీవిషయమున నే పొరపాటు చేసినాడు. నీకును శాంతికిని, ఒకరకపు బట్టలను పనిచెను మఱియొకరకపు చీరను దేవలసి నది. ఏమైననేమి? అంచుభేదమే గాని యన్నియును సమానమైన విలువగలవే —

శివ — అది యెట్లు! నాచేతులనున్న మూడుగాజులు నలిగిపోయి యసహ్యముగా నున్నవి — ఎవరైన వీనివంక జూచినారా! శాంతికి రెండుచేతులను గ్రొత్తగాజు లున్నవి. అయినను మఱి రెండుకూడ లభించనవి.

క్షితీ — అవి యన్నయ్య చేయించినవి కావు. పెద్దవదిన యామె కిచ్చినది.

శివ — ఎవరిచ్చినారేమి? వారికేమైన నిచ్చినదా?

క్షితి — లేదు.

శివ — ఆమె మగఁడు గుణవంతుఁడు! ఆమె స్వామి నూటనోఁబది రూపాయల జీతగాఁడు!

క్షితి — అట్లగుట మనకును లాభమే కాదా?

శివ — ఆహా! ఎంతయు వివేకము! మనకు లాభ మెట్లు?

క్షితి — వాఁడు నెలనెలకును గావలసినంతసొమ్ము మనకుఁ బంపుచుండును. అందువలన మనకష్టములు దూరమైపోవును.

శివ — ఎంతటివెఱ్ఱిబాగులవారండీ! విధిలేక యాతఁ డేమైనఁ బంపినను అది పొట్టలకే పెట్టవలయును. మీపొలముపాటంతయు నెప్పుడును వృథాగాఁ బోవుటలేదా?

క్షితి — ఏమి? ఈయేఁడు తక్కువపండినదా? లెక్కచూచినాను. అన్నికర్చులును బోఁగా నూటనూపాయలు లాభము వచ్చినది!

శివ — కాని యందువలన మీకేమి కలిగినది? ఇంతకష్టపడుచున్న మీమొదల నింట నెవ్వరికైన మెప్పున్నదా? రక్త మంతయు నీరు చేసికొని పండించినధాన్య మన్నియు నిన్ననొక్కనిమిషములో విక్రయ మైపోయినవి. ఒక్కపైసయైన మీచేతిలోఁ బడినదా! అంతయు నన్నగారి యధికారము! ఆయన కెంతడబ్బు వచ్చినదో, యెంతకర్చయినదో, యెంత పెట్టెలోఁ బడినదో యెవ్వరెఱుఁగుదురు? అడుగువారెవ్వరు? మీకుఁ గావలసినచో నొకదమ్మిడియైనఁ దీసుకొనుమార్గ మున్నదా? కష్టపడినందుకు పొట్ట నింపుకొనుట మాత్రమే గాదా? ఈ యింటికి మీరొక సేవకమాత్రులు! నేనొక దాసిని! ఇంతకంటె మన కేమి గౌరవ మున్నది?

మేఘశూన్యమగు వసంతనిర్మలాకాశమునం దప్పు డాకస్మికముగా మేఘధూసరచ్ఛాయ యలముకొనియెను. కుటుంబపోషణమాత్రముననే

పరితృప్తి నందియున్నయాతని చిత్తమప్పుడేయమున ప్రశాంతమై సొం తము గోచరించెను. ఎఱ్ఱగా పండినచెక్కిళ్లలో సంతృప్తిభావము పొడకట్టుచుండెను. కాని యాసంగతి శివమోహిని కనుపెట్టలేదు. అది శ్రీశునకుఁ గూడ నంతగా ననుభవమునకు రాని యనుభవ మొకటి. ఏ ప్రతికూలవాయువశముననైన నా మేఘచ్ఛాయ మాయము గాకయున్నచో నది నిర్మలాకాశ మంతట నాక్రమించి విజృంభించి మెఱు పుల ప్రళయకోలాహలము పుట్టించునో యెవ్వరు చెప్పఁగలరు?

శ్రీశుఁ డించుక నమ్రగంభీరస్వరముతో "అంతయు నాకుఁ దెలి యును. కాని సంసారమం దెప్పుడును దరిద్రావస్థయే. డబ్బు నిలువ చేసికొనుట కవకాశ మేమున్నది? దేవునిదయవలన సత్క్రియకవకాశము లభించినచో నించుక ప్రయత్నించి చూచెదను" అనియెను.

శివమోహిని మొగము ముడుచుకొని "ముక్కుముచ్చులకెప్పుడును దరిద్రము గాక భాగ్య మెక్కడిది?" అనెను.

౧౨

"ఇంకను దెల్లవారలేదు. అప్పుడే మీరు లేచితి రేమి?" అని శాంతి దేవి తనవిశాలనయనయుగళములనుండి ప్రణయవీక్షణములను స్వామి వదన మండలమువంకఁ బరగించుచుఁ బ్రశ్నించెను. దానేశచంద్రుఁడు "నీవెందుకు లేచితివి?" అని మరలఁ బ్రశ్నించెను.

శేషరాత్రియందలి చలిగాలిచే నింటియందలి దీప మించుక వెలుఁగు దరిగి యుండెను. వెలుపలినుండి పుష్పసుగంధమును, విహంగకూజిత ములును ప్రభాతసమాగమమును సూచించుచుండెను.

శాంతిదేవి గృహకృత్యనిర్వహణమునకై తొందరపడి లేచెను. కాని యేమిచేయవలయునో యామెకుఁ దోఁచుటలేదు. ఉదయపుబండిమీఁద దానేశుఁ డూరికిఁబోవును. నిన్న సాయంకాలమే యాతఁడు తనవస్తువులను

బట్టలను సర్దికొని సిద్ధముగా నుంచుకొనెను. అయినను శాంతిదేవి చేయు పనుల కవధి లేకయుండెను. ఆమె యెంతరాత్రి యుండఁగా లేచినదో దానేశుఁడెఱుఁగనే యెఱుఁగడు. ఆమెలేచి నాథుని పెట్టెనిక్కడనుండి యక్కడ బెట్టుచుండెను. మూటల నొకచోటనుండి యొకచోటికి మార్చుచుండెను. మగనిపాదరక్షల నెన్నియోసారులు శుభ్ర పఱచెను. కోటును నెన్నియోసారులు దులిపి చక్కగా జిలుకకొయ్యకు దగిలించి యుంచెను. భర్తకొఱకు గావించిన పిండివంటలు మొదలగు భక్ష్యములకుఁ జీమలు పట్టకుండ నెన్నియోసారులు పరిశీలించెను. గది యంతయును దిరుగుచు జప్పుడుగాకుండ నామె యీవిధముగా జేసిన పనులనే మరలఁ జేయుచు స్వామికెక్కడ నిద్రాభంగమగునో యని చూచుచుండెను. ఇట్లుచేసినను దెల్లవారకముందే మగనికి మెలఁకువ కలుగుటచే శాంతిమనసునకు గష్టముగా నుండెను. తన యజాగ్రత్త వలన జప్పుడగుటచే నాతనికి నిద్రాభంగ మయ్యెనేమో యని యామె యనుకొనెను. అందుచే నామెమగనికి బ్రత్యుత్తరముగా "నేను మేల్కాంచిన నేమి? నిద్రలేమిచే శ్రమపడుటకు నేను విదేశప్రయాణము చేయుట లేదుగదా!" అనియెను.

దానేశుఁడు లేచి కూర్చుండి నవ్వుచు "నిద్రకు భంగము కలుగ లేదు. పెందలకడ లేచుట సుఖముగనే యున్నది. బంధుల నందఱినివిడిచి బండిలో నొంటిగా బోవుచున్నప్పుడు నాకు నిద్రకంటె దోడెవ్వ రుందురు!" అనెను.

ఆమాటవిన్నంతనే శాంతిహృదయము జల్లుమనియెను. ఆమె మన సంతయు గలఁగిపోయెను. కన్నీరు జలజలఁబ్రవహింపఁ దొడంగెను. చటాలున నిట్టూర్పుతో నామె వెలుపలికిఁబోయి పయ్యెదచెంగుతోఁ గన్నులు దుడిచికొని మరల వచ్చెను.

వేడినిట్టూర్పుతోడి యొకవిరహగీతము నాలకింపవలయు నని దానే

శుని హృదయ మూళించియుండెను. అప్పుడామె హృదయమందే విలీనమై పోయెను. అయ్యో!— ఆతనిభార్య కేవలమును విద్యావిహీనురాలు!

దానేశచంద్రుఁడు చేతిగడియారము చూచుకొనియెను. "తెల్లవారినది; ఇఁక నొకగంటలో బండి వచ్చును" అనియెను.

ఒక్కగంటమాత్రము శాంతి హృదయము కంపించిపోయెను. దానేశుఁడు లేచి వెలుపలికిఁ బోయి ప్రాతఃకృత్యములను దీర్చుకొని తేనీటి కొఱకు గూర్చుండియుండెను. అప్పటికి రాత్రి యంతయుపోయి పగటి వెలుఁగు ప్రస్ఫుటమగుచుండెను. కాని యింకను సూర్యోదయము కాలేదు. పుష్పసుగంధ వాసితములగు శీతలవాయువులు మెల్ల మెల్లగ వీతెంచుచుండెను.

బండివచ్చువేళ యగుటచే శ్రీశశిచంద్రుఁడు తన పెద్దకుమారుని వెంటఁబెట్టుకొని నడవలోనికి వచ్చి "దానేశా! వేళ యయ్యెను. నీవు సిద్ధముగా నుంటివా?" అనెను.

దానేశుఁడు లోపలనుండియే "నాభోజన మైనది. అన్నియును సిద్ధముగా నున్నవి!" అనెను.

అంతలో శాంతి యేదో తేఁబోయి ప్రక్కనున్న పిట్ట గోడకుఁ దగిలి పడి యంతలోనే లేచి పోవుచుండఁగా దానేశుఁ డామెను బట్టుకొని యాపి వికృతస్వరముతో "ఏమి యీ వెఱ్ఱితొందర!" అనియెను.

శాంతికనుదమ్ములు బాష్పపూర్ణము లయ్యెను. ఆమె తనలో "వెఱ్ఱితొందర నాదియా మీదియా? ఇంతతొందరగాఁ బొమ్మని మీకెవ్వరు చెప్పినారు — ముందుగా నెంతయో యాశపెట్టి డాక్టరీపరీక్షయిచ్చి దేశమందుండి పని చేయుట యిప్పుడు విదేశమునకుఁ బోవుట యేమి?" అని యనుకొనియెను. కాని నోరెత్తి యేమియు ననలేదు. ఏమనును! సిగ్గు కాదా!

దానేశుఁడు భుజించి వచ్చి తన సామానంతయును వెలుపలనుంచెను. దానిని క్షితీశుఁడు కూలివారినెత్తి కెక్కించెను. ఇంతలో దానేశుఁడు దుస్తులఁ దొడిగికొనెను. పిమ్మట గులాబిపూవువంటి శాంతి తళుకుఁ జెక్కును దనకోమలాంగుళితో స్పృశించుచు "పోవుదునా?" అనియెను.

వర్షాకాలపుగులాబికుసుమములవలె నెఱ్ఱనై జలభారాక్రాంతములై యున్న నయనద్వయమును నాథుని వదనకమలమున స్థాపించి, నెమ్మొగమునఁ జెమటలు గ్రమ్ముకొనుచుండ — పట్టు పట్టినకంఠముతో, మెల్లని స్వరముతో శాంతిదేవి "మరల నెప్పుడు వచ్చెదరు?" అనిప్రశ్నించెను.

ఛీ! ఛీ! ఈప్రశ్న కిదియా ప్రత్యుత్తరము! ఆనన్నవిరహ సంబంధమగు దుఃఖవేదనతోఁ గూడిన మర్మభేది యగు కవితాకథాలాప మేమి! దర్శనస్పర్శనాభావముచే నిరాశా సంజనితంబగు నార్తనాదముతో గూడిన హృదయవిదారకం బగుప్రణయసంప్రార్థన మిందెక్కడ నున్నది!

దానేశుఁడు తిరస్కారసూచకస్వరముతో "ఇష్టమువచ్చునప్పుడు వచ్చెదను" అనియెను.

కాని — అయ్యో! అప్పుడైనను శాంతిదేవి "నేను కేయింబవలు మీ శుభసందర్శనమునకై యాశతో నెదురుచూచుచుండఁగా మీరు మీయిష్టమువచ్చినప్పుడు వత్తురా?" అని వరాళిరాగముతో విప్రలంభ శోకగీతము నాలాపింపలేదు!!!

దానేశుఁడు కేవలమును క్షుణ్ణహృదయముతో వెడలిపోయెను. ప్రాంగణమందు రమాదేవి జయంతి యతీశుఁడు మఱికొందఱును నిలిచి యుండిరి. దానేశుఁడు పెద్దలపాదధూళిని శిరమునఁ దాల్చెను. అందఱును బాష్పరుద్ధనయనములతో నాతని నాశీర్వదించిరి. దానేశుఁడు బయలుదేఱెను. క్షితీశుఁ డాతనివెంటనే స్టేషనువఱకును బోయెను.

శాంతిదేవి గదియందే కూర్చుండి యుండెను. అప్పు డామెకు రహస్యముగా నెవ్వరో వచ్చి తన హృదయాంతరాళమునం దజ్ఞాతకుహ

రముసంజలి జీవనజ్యోతిని బలవంతముగ దీసికొనిపోవుచున్న ట్లనుభవమగుచుండెను.

అందఱును దమతమపనులలోఁ బ్రవేశించిరి. పెద్దకోడలు జయంతి మాత్రము శాంతిగదిలోనికిఁ బోయి చూచెను — పూర్ణచంద్రమండలము రాహుగ్రస్తమైయుండెను. ప్రభాతనళిని పసివాడియుండెను. శాంతిదేవి సుందరమందహాసవదనము విచారచ్ఛాయావృత మయ్యెను. నిత్యప్రఫుల్లములగు నామె నయనేందీవరములు జలప్రపూర్ణము లయ్యెను.

జయంతి యామె నెమ్మొగము నించుకపైకెత్తి "ఇదేమి! తల్లీ! పురుషులైనవారు విదేశములకుఁ బోరా? ఇదివఱకుమాత్రము దానేమిఁ డెప్పుడు నీచెఱఁగుపట్టుకొని నీచుట్టును దిరుగుచు నింట నున్నాఁడా! చాలకాలమునుండి యాతఁడు విదేశమందే యున్నాఁడు గాదా?

గులాబికుసుమమునఁ జేరిన జలమంతయు వాయువశమున నొక్కసారిగా నిర్గళిత మయ్యెను. శాంతి యతికష్టముతోఁ దనకన్నీరు కన్నులందె నిలిపి యుంచెను. ఇఁక నామె యాపఁజాలకపోయెను. ఇప్పుడా బాష్పజలము ధారారూపమునఁ బ్రవహింపఁదొడంగెను. శాంతి చీరచెఱఁగుతోఁ గన్నీటి నొత్తుకొనుచు "అక్కా! చాలదూరమమ్మా!" అనియెను.

జయం — అమ్మా! రైలుపయనమునకు దూరాదూరములన నేమి? ఒకటిరెండు దినములప్రయాణమేనా? — రమ్మా! మనము పని చేసికొందము" అని చెప్పి శాంతిని వంటయింటిలోనికిఁ దీసికొనిపోయెను.

కాని, యానాఁటి శాంతిదేవి పను లన్నియు నస్తవ్యస్తముగనే యుండెను. మూఁకుండలు పగిలిపోయినవి. బియ్యములో నుప్పు పడిపోయినది. మంచినీళ్ళలో నూనె యొలికినది. ఈసంగతులు గౌరాంగికిఁ దెలిసినచోఁ గురుక్షేత్రకలహమే జరిగియుండును. కాని, జయంతి యాపనులు బయటఁ బడనీయ లేదు.

దానేశుఁడు యజ్ఞోపవీతమునం దారోగ్యమునను ప్రతిభచేతను. వయ సునఁ జిన్నవాఁడైనను, సంచితస్వభావములచే, బుద్ధిచే ... గలవాఁ డగుటచే నాఁడే కందుకూరికి ప్రేమపాత్రుండగుచు వహించియుండు నయ్యెను. ఆయుమానమునాఁ నాఁటికే దానేశునిపేరు ప్రసిద్ధికెక్కెను. ఆతని కెంద ఱెందఱో స్నేహితులైరి.

కాని, యసంతుష్టుఁ డగు నాతనిహృదయమునఁ బ్రేమతృష్ణ నేయిం బవ లాతని ప్రాణములను బీల్చివైచుచుండెను. దానేశుని ప్రాణము విద్యావతియగు ప్రణయిని సాహచర్యమునకొఱకు క్షోభించి పోవుచు నుండెను. రూపగుణముల మిశ్రసౌభాగ్యమునందలి యాసక్తి యతివేల ముగఁ బరిపుష్టమై ప్రబలవేగముతో నాతని హృదయమును వేధించు చుండెను.

అది శ్రావణ మాసము. ఉదయకాలమునుండియుఁ జినుకులు పడు చుండుటచే ధరణీవక్షమంతయు నార్ద్రమును సిక్తమును గంధవిలసితము నై యుండెను. మధ్యాహ్న మయ్యెను. నాఁడు ప్రొద్దగపడుట లేదు. సూర్యగమనము మేఘముల చాటుననే సాగిపోవు చుండెను.

అట్టి వర్షాసమయమున, నిశ్శబ్దమగు మధ్యాహ్నమునందు నిస్సం గుఁడై యున్న యాతనిహృదయము స్నేహలాభమునకై తల్లడిల్లిపోవు చుండెను. దానేశుఁడు తనయింట నేకాకియై యుండెను. అభావవిహ్వాల మగు నాతనిమనసునం దప్పు డెన్నియో యూహలు పుట్టుచుండెను. అప్పు డాతనికి దూరమందున్న తన పల్లెటూరియందలి నిశ్శబ్దశయన మందిరమును, అందలి నిశ్శబ్ద ప్రేమపూర్ణమగు నిశ్శబ్ద కథాలాపమును, వియోగకాలమునందలి బాష్పపూర్ణములైన యావిశాలదీర్ఘతరళనయన ద్వయమును, వాయుతాడిత నవమృదుపల్లవ సదృశంబగు నాకంపిత శుష్కాధరమును మనసునకుఁ దట్టెను. ఇట్టి సమయమం దట నున్నచోఁ

[illegible]

[illegible] ఖమా!
ఆమె కేమియును దెలియదు. [illegible]
చాసి యెట్టిదో [illegible] కడ [illegible] ప్రీ సమ్మో[illegible] దురభిమానము దూర మగుట యెన్నఁ!" అని యనుకొనియెను.

అప్పుడు దానేసునకు హిందూసమాజముపైఁ గోపము కలిగెను. స్త్రీ విద్య, యువతీవివాహము, వివాహపూర్వ సమ్మో[illegible] మున్నగు విషయముల ప్రాశస్త్యముం గూర్చి [illegible] లకు [illegible]యనలయు నని యాతఁ డనుకొనియెను. కాని, యటువంటివాని యుద్యమమువలన హిందూ సంఘము [illegible] లాగ [illegible]నియు, నట్టివాని యూరక [illegible] చుట [illegible] యనియుఁ బాపము దానేసుఁడు [illegible] యెను. హిందూసమాజమును విశాల భూరుహ [illegible] లయు వఱకును మహాబలసంపన్నమై నిలువఁబడఁ [illegible] — నట్టివాని స్వార్థపరులగువారు [illegible] జేవిధముగా [illegible]?

"ఈ యసంస్కృత [illegible]నందలి యాశ యీవిధముగాఁ జిరకాలము వఱకును [illegible]వలసినదేనా? ఈ కోరికకు నివృత్తి లేదా? ఈ యాకాంక్షకు ఫలసిద్ధి [illegible]గాదా?" అని యాతఁ డనుకొనెను.

అట్టివిచారముచే [illegible]హృదయుఁ డగు దానేసుఁ డప్పుడు హార్మోనియము నందుకొని వాయించుట కారంభించెను. అంతలో సేవకుఁడు వచ్చి "వాఁకిట నెవ్వరో బిచ్చకాఁడు వేచి యున్నారు!" అని చెప్పెను.

దానే — పెద్దమనుష్యుఁడా?

సేవ — కాడు. చీటియిచ్చి [illegible] వచ్చినాఁడు.

దానే — ఆచీటిని దీసికొనిరమ్ము!

అని చెప్పి దానేశుఁడు హార్మోనియమును మరలఁ బెట్టెలో నుంచెను. ఎవ్వఁడో రోగియింటికిఁ బోవలసియుండు నని యాతఁ డనుకొనెను.

ఇంతలో సేవకుఁడు చీటినిదెచ్చి యిచ్చెను. అది యొకయందమైన విలువగలకవరునం దున్నది. ఆకవరుపై నొకవంక విదేశీయసుందరీమూర్తి చిత్రింపఁబడి యుండెను. మఱియొకవంక చక్కని యాంగ్లాక్షరములతో దానేశుని పేరు లిఖింపఁబడి యుండెను.

దానేశుఁ డాకవరును విప్పి యుత్తరమును బైకిఁ దీసెను. ఆకాగితము గాఢమైన సీమసెంటుపరిమళమును నలుదెసల నెలువరించుచుండెను. ఆ యుత్తరమునం దిట్లున్నది —

"ప్రియమైన డాక్టరుబాబూ!

నేను మీ కపరిచితురాలను. కాని, యాపత్కాలమున సిగ్గుపడుట వలనఁ బ్రయోజనము లేదు. కలకత్తానుండి మా తల్లి వారముదినములైవచ్చినది. ఆమె యిప్పుడు జ్వరముతో స్మృతితప్పి పడియున్నది. ఈ సమయమున మీరు సాయపడినఁగాని నా కష్టము తీరదు. పల్లకిని బోయలను బంపెదను. దయయుంచి యీవిధేయురాలి యింటికి విచ్చేసి చిరకృతజ్ఞురాలిగాఁ జేయఁ గోరెదను.

ఇట్లు మీ యధీనురాలు

యూధికాదాసి. బి; ఏ.

మిషనరీ బాలికా విద్యాలయ సూపరింటెండెంటు.

మఱియు

"స్త్రీశిక్షా" పత్రికాసంపాదకురాలు.

దానేశుఁ డాయుత్తరమును మరల మరలఁ జదువుకొని "భావగర్భితములగు నింతటిమృదు మధుర భాషణములతో జాబువ్రాయగలిగిన విద్యావతి యగు యువతిహృదయము గభీరప్రేమాధారము నెఱుఁగనిదై

యుండునా?" అని యనుకొనుచు బహిర్గమనోద్యుక్తుడై [illegible] దొడిగికొని పోయి పల్లకి నధిరోహించెను. బోయీలు పల్లకిని [illegible] తీసికొనిపోయిరి.

౧౪

నగరోపాంతమునం దొక చక్కని చిన్న మేడయింటిలో [illegible] నివసించియుండెను. ఆ యింటికి ముందుభాగమున [illegible] తెరులతో విలసిల్లు నొకసుందరోద్యానము గలదు. ఉద్యానమధ్యమున జలయంత్రమును, దానిచుట్టును జలువరాతిన్నెలును గూర్పంబడియుండెను. ఆయుపవనమునుండియే మేడలోనికిఁ బోవుమార్గ మున్నది. ఆ సోపానమంతయు నెఱ్ఱనిగచ్చుతో నిర్మింపఁబడెను. దాని కిరువంకలను [illegible] పూలమొక్కలతోఁ గూడిన కుండికలు వరుసగ నమర్పంబడియుండెను.

ఆత్రోవ పల్లకి పోవునంతటి విశాలమైనది గాదు. అందుచే బోయీలు గేటునొద్దనే పల్లకిని దించిరి. దానేశుఁడు పల్లకిదిగి టోపి పట్టుకొని బోయవాఁడు ముందునడచుచుండ నాపూదోఁట త్రోవను బోవుచుండెను. మేడయెక్కినంతనే యొకవిశాలమైన హాలున్నది. దానియిరువంకలను రెండుద్వారములుండెను. ఆద్వారములు చక్కనిరంగుల చిత్రవస్త్రములతో నావృతములైయుండెను. అందు దక్షిణద్వారము నొద్దకుఁజేరి బోయవాఁడు "అమ్మా! డాక్టరుబాబు దయచేసినారు" అని చెప్పెను.

అప్పుడొక విచిత్రవసనభూషణాలంకృతయు, యువతియు నగు నొక సుందరీరమణి ద్వారావకుంఠనము నొత్తిగించుకొని మదగజేంద్ర మందగమనముతో బయటికి వచ్చెను. పరిమళకుసుమశోభితమును, నీల ఫణిశోభితమునగు నామెవాలుజడ వెన్నున వ్రేలాడుచుండెను. ఆమె విలువగల సన్ననిపట్టుచీరను ధరించియుండెను. పయ్యెదనుండి చిత్రవర్ణములుగల జాకెట్టు తళుకులు మిలమిలలాడుచుండెను. పాదముల

సౌరాంగాలునను వేసి పాదరక్షలును దర్శనీయములై యుండెను.

ఇఁక రూపవర్ణనమా! అది చాల విషమసమస్య — ఆసౌందర్యమును యథారూపముగ వర్ణించుట మాలేఖినికి సాధ్యము గాదు. హావభావ విలాసమయియు, సుస్థిరయౌవనయు, తపోవిఘ్నకారిణియునగు మాయావినికథ నెవ్వరైనఁ జదివియున్నచో — అట్లుకాదేని — ఏసౌందర్యమునఁ గని విశ్వామిత్రతపమంతయు దగ్ధమైపోయెనో యట్టిమదనమదోన్మాదకారిణియు, స్వేచ్ఛాచారిణియు నగు భువనమోహినికథ నెవ్వరైన వినియున్నచో నట్టిబాలాయువతి యతిలోకసౌందర్యమును గల్పించుకొనఁ గలరు! ఇట్లు చేయుటకసమర్థులగువారి కింకొకమార్గము చూపెదము. చుక్కల నవ్వులును, మెఱపుల తళుకులును, పువ్వుల పరిమళములును, వసంతచిత్రములును, బొమ్మలచక్కఁదనములును, కావ్యములర్థములును నొక్కచోఁ జేర్చి చంచలహృదయులు గాక యొకమూర్తిగాఁ జేసి యాయపూర్వసౌందర్యమున కనంతమోహావరణమును గల్పింపుఁడు. అట్లు చేయఁగలిగినచో నామెసౌందర్యతత్త్వము స్పష్టముగా బోధపడఁగలదు! మొత్తముమీఁదఁ జెప్పవలసిన దేమనఁగా—ఆయువతీలలామ సౌందర్యమనంతమైనది. అత్యుత్కృష్టమైనది — అపూర్వమైనది!!! ఆరూపమును గాంచువారందఱును ముగ్ధులుకాక మానరు. దానేశుఁ డాసుందరి సౌందర్యముం గాంచి కంపితుఁడై పోయెను.

ఇట్టిస్వాధీనలును, కామసులభలును, లజ్జావిహీనలును, స్వేచ్ఛావిహారిణులు నగుసుందరయువతీమణులరూపాగ్నిజ్వాలలయం దెన్నిపురుషశలభములు భస్మీభూతములు కాలేదు! ఎందఱుమునుల యమోఘతపస్సులాహుతి కాలేదు! — రూపమోహ మెన్నఁటికిని సుఖకారణము గాదు. రూపమే దుఃఖమునకుమూలము. రూపము గలవారును రూపముచే నాకర్షితులగువారును గూడ దుఃఖమునే పొందుదురు — కఠోరహృదయులును, విషయలంపటులును నగుకాముకుల దృష్టిపథమునఁబడి రూపసౌంద

ర్యంము [illegible]
[illegible] స్మృత్తులు
పాపపాపికులయం దాత్మార్పణము చేసికొని గర్వాంధులైరి. దంభో
ద్ధతమునగు రూపసౌందర్యపదాఘాతములచే నామరూపము లుకేకుండ
నశించిపోయిరి —

మొట్టమొదట యూథికయే మాటాడెను. మోహనమురళీవినిర్గత మగు కోమలగాంధారమువలె నాకంఠస్వర మతిమాధుర్యముతో నుండెను. యూథిక వృద్ధమధురముగా "మీదయ యపారమైనది. చిరకాలము పడు చున్న యీసమయమున మీరు దయతో విచ్చేసితిరి. ఇందువలన మీకు నే నెన్నటికిని ఋణపడి యుండవలసినది! అమ్మ గదిలో నున్నది. దయచేయుఁడు" అనెను.

ఆమాటల కేమి చెప్పవలయునో డాక్టరుకుఁ దోఁచలేదు. ఎట్లో మరియాదగా సంభాషించి రోగిని జూడవలయునను ముఖ్యవిషయమును సూచించెను. యూథిక యాతని లోనికిఁ దీసికొనిపోయెను. రోగిణి యగునొకవృద్ధురాలు మంచముపైఁ బరుండి పొరలుచుండెను. చుట్టు ప్రక్కల నెవ్వరును లేరు.

డాక్టరు రోగిణిని బలుకరించెను. ఆమె మెల్లగాఁ గన్నులను విప్పి "దాహమగుచున్నది! చాలసేపటినుండి యడుగుచున్నాను జలమిచ్చు వారెవ్వరు? దగ్గఱ నెవ్వరును లేరు! — ఎవ్వరు నుండరు!" అనియెను.

డాక్టరు యూథికవంకఁ దిలకించి "ఈమెచెంత నెప్పుడు నొక మనుష్యుని నుంచవలయును" అనియెను.

యూథి — ఏమి సేయుదును! ఇచ్చట నట్టివారు దొరకరు. నాయొద్ద నొకసేవకుఁడును, వంటవాఁడును మాత్రమే యున్నారు. పని చాలగ నున్నది. అప్పుడప్పుడు సేవకుఁడు వచ్చి చూచుచునే యుండును. ముట్టుకొనుటకు నాకు భయము! అమ్మ కలకత్తానుండి వచ్చినది. అచ్చట

నెప్పుడు సంటురోగములు వ్యాపించి యుండును. అందుచేత నేనీగదిలోనికి దిగుచుగా వచ్చుటకు సాహసింపఁ జాలకున్నాను. ఈమెను ముట్టుకొనుట యైన లేదు. జాగ్రత్తగా నుండుట మంచిది కాదా? ఏమందురు డాక్టరు బాబూ! మీ యభిప్రాయ మేమి?

డాక్ట — నీవన్నమాట తెలివిగలవారెవ్వరును గాదనఁజాలరు. అందుచేతనే రోగులయుపచారములకై నర్సులు కావలసివచ్చినది.

రోగిణిబాధాసూచకస్వరముతో "మంచినీళ్ళేవీ!" అనియెను.

సేవకుఁడు నీరు తెచ్చి యామెనోటఁ బోసెను. డాక్ట రామెను బరీక్షించుట కారంభించెను. యూధిక "ఎట్లున్నది!" అని ప్రశ్నించెను.

డాక్ట — భయకారణ మేదియునులేదు. కొంచె మూపిరితిత్తులలో శ్లేష్మము చేరినది.

యూధి — ఆరోగ్య మెన్నాళ్ళ కగును?

డాక్ట — ఏడెనిమిదినములు — కాని యుపచారములకు మంచి యేర్పాటు చేయవలయును.

యూధి — సేవకులు దొరకరు డాక్టరుబాబు! చాలచిక్కుగానున్నది.

డాక్ట — అక్కఱలేదు. నే నన్ని యేర్పాటులను జేయుదును.

యూధి — ధన్యురాలను. భూతదయాపరు లగుమీకు శుభ మగుగాక! నిష్కామకర్ము లగుమీకు ధన్యవాదములు. కాని మీకు నర్సు లెక్కడ దొరకుదురు!

డాక్ట — సర్కారువైద్యాలయమునఁ జాలమందియున్నారు. వారికి గొంచె మేమైన నిచ్చినచోఁ బనిచేసి పోవుచుందురు. నేనుచెప్పినచో డబ్బుతీసికొనకుండఁగనే వారు పని చేయవచ్చును.

యూధి — మీ రాదర్శపురుషులు! నేఁటినుండి నేను మీ పవిత్రమూర్తిని హృదయమున నిలుపుకొని ధ్యానించుచుందును.

డాక్టరు హృదయఃగోళ మతివేగముగఁ గొట్టుకొనఁ దొడంగెను.

అశోకుఁడు మెల్లగా "మందునకుఁ జీటినిచ్చెదను. సేవకుఁడు వైద్యాలయము నకుఁ బోయి మందు తీసికొనవచ్చును" అనియెను.

యూథి — ఔషధమూల్య మెంత చెల్లింపవలయును ?

డాక్టరు — అక్కఱలేదు. నేను సర్కారు వైద్యాలయమునకుఁ జీటి నిచ్చెదను.

యూథి — ఈ ప్రేమకుఁ బ్రతిదాన మేదియును లేదు. నా గదిలోనికి దయచేయుఁడు. అచ్చట వ్రాఁతపరికరములన్నియు నున్నవి.

అప్పుడు దానేశుఁడు యూథికతోఁగూడ నాహాలు విడిచి యూథిక గదిలోనికిఁ బోయెను.

౧౫

ఆ గది యంతయు బాగుగ నలంకృతమై యుండెను. క్రింద తివాసి పఱుపఁబడి యుండెను. మధ్యభాగమున నొక గుండ్రని బల్లయు, దాని చుట్టును, చిత్రవస్త్రావృతము లగునాలుగుకుర్చీలు నుండెను. గోడలయందు నలువంకల నాలు గద్దపుటలమారు లుండెను. అవి యన్నియును దళ తళ మెఱయుచుండు చక్కని బైండ్లుగల పుస్తకములతో నిండి యుం డెను. గోడలన్నియును మనోహర చిత్రపటములతో నలరారుచుండెను. టేబిలుపార్శ్వమున నొకబల్లపై హార్మోనియము, పియానో, వీణ మొదలుగు వాద్యయంత్రములు చేర్పఁబడి యుండెను. టేబిలుపై పుస్తక ములు, పత్రికలు, కాగితములు, సిరాబుడ్లు, కలములు సుసజ్జితములై యుండెను. ఇల్లంతయును సెంటుపరిమళములచే ఘుమ ఘుమ లాడు చుండెను.

యూథిక లోపలఁ బ్రవేశించి కోమలకరపల్లవముతో నొకకుర్చీని లాగి "డాక్టరుబాబూ ! దయచేయుఁడు. మీకు శ్రమ కలిగించితిని. క్షమింపుఁడు" అనియెను.

దానేశుఁడు ఉత్తరముపైఁ జిఱునవ్వు చిందులుపడ మృదుమధురస్వరముతో “మిమ్మును గూర్చియుందుము!” అనెను. ఇరుప్రక్కల రెండుకుర్చీలమీఁదను గూర్చుండిరి. పిమ్మట డాక్టరు మందునకుఁ జీటిని వ్రాసి భృత్యున కిచ్చి యాతనికిఁ జెప్పవలసిన మాటలు చెప్పి పంపివైచెను. పిమ్మట దానేశుఁడు ప్రస్తావ మెత్తి “మీమాసపత్రికకుఁ జందాదారు లెంద అన్నారు?” అని ప్రశ్నించెను.

యూధిక గంభీరస్వరముతో “చాల తక్కువ. నూఱుమందికిఁ బోవు!” అందుఁ జందా చెల్లించువారు కొంతమందియే— దీనినిబట్టి దేశాభివృద్ధిమార్గ మెంతదూరమై యున్నదో బోధపడఁగలదు! ఈవిషయము మీరంగీకరింతురా? కళావతులగు స్త్రీలచేఁ బ్రకటింపఁబడుమాసపత్రికలే దేశమున నింటింటను బఠింపఁబడకుండునో, యా దేశ మంధకారబంధురమైనదనియు, ఆజాతి దూరభవిష్యద్గర్భమున మునిఁగియున్నదనియుఁ దెలివిగల ప్రతివ్యక్తియు నంగీకరింపవలసినదే!” అనెను.

దానే — సత్యము! సత్యము!

యూధి — మీరెప్పుడైన నాపత్రికను జూచితిరా?

దానే — నాకట్టిభాగ్య మింతవఱకును గలుగలేదు.

యూధి — మీకు జూపుటకిట నొకపత్రికయును లేదు. కాని ప్రకృతమాన పత్రికలోని యొకవ్యాసము మాత్ర మున్నది. మంచి విషయము. మీరు వచ్చుటకుముందే దానిని వ్రాసి పూర్తిచేసితిని. అందుచేతనే మిమ్మెదుర్కొనఁ జాలకపోయితిని. క్షమింపుఁడు. కవి భావప్రపంచమున నెట్లు మగ్నుఁడై యుండునో యా సంగతి విద్వాంసులగు మీ కెఱుంగనిది గాదు. ఇదియే యాకాగితము! చదివి చూడుఁడు! మీకుఁ జూపఁదగనిది నాకేమియును లేదు.

దానే — మీరిట్లు గౌరవించుటచే నేను ధన్యుఁడను.

యూథికి కౌగిలియిచ్చుటకు ఉపక్రమించెను. ఇంతలో [illegible] దంపుకొని [illegible] [illegible].

"జిలుగువెన్నెలలో ఆ నదితోడఁ ♦ గలయుచున్న
దరియుచున్నది నదియు సా ♦ గరము దరిని
నింగిఁ జుంబించుచున్నది ♦ నీలశిఖరి
తరగలొండొంటిఁ జుంబించి ♦ కరఁగుచుండె
అవనిఁ జుంబించుచున్నవి ♦ రవికరములు
జలధిఁ జుంబించుచున్నవి ♦ శశికరములు
హాయిగా నీవు నాకు ము ♦ ద్దీయవేని
నిన్ని ముద్దులకును ఫల ♦ మేమి ప్రియుఁడ!

* * * * *

ప్రణయసౌరభమూనిన నాకు ♦ పవనవీచిఁ
గవియుచున్నది వాఁడెవ్వఁడో ♦ గంధవహము
విశ్వవిధానమున్ ప్రేమ ♦ విస్మృతిచేత
నొకటి నొంటిగా నుండదే ♦ దొక్కటియును
కాంత! నాతోడొంటి పటు నీ ♦ కడ నిఁకేల?
కలయికలు లేక జీవులు ♦ నిలువఁగలరె?—

* * * * *

నింగిఁ జుంబించుచున్నది ♦ నీలశిఖరి
తరగలొండొంటిఁ జుంబించి ♦ కరఁగుచుండె
అవనిఁ జుంబించుచున్నవి ♦ రవికరములు
జలధిఁ జుంబించుచున్నవి ♦ శశికరములు
హాయి నీవు నాకొక్కము ♦ ద్దీయవేని
నిన్ని ముద్దులకును ఫల ♦ మేమి సఖుఁడ!

ఆ కవిత యూథిక మహారసపుత్రిక కాదు. దత్తపుత్రికా మాత్రమే.

ఆసంగతి దానేశునకుఁ దెలియదు. అతఁ డాగీతములను బఠించి తన్మయుఁడైపోయెను. ఎట్టయెదుట నీలకనీనికావిలసితంబులును, మీనసన్నిభంబులును, దీర్ఘాయతంబులు నగు తరళనయనంబులతోడను, కమ్మ తెమ్మెరలచేఁ గదలియాడు గులాబీరేకవలెఁ గంపించుచున్న మృదులాధరముతోడను గవయిత్రి సాక్షాత్కరించి యుండెను. హృదయమునందు ముద్దులు మూటగట్టుచున్న ప్రణయకవితాగానము ప్రతిధ్వనించుచుండెను. దానేశుఁ డప్పు డున్మత్తునివలె సుఖస్వప్నరాజ్యమున ప్రణయవీధులలో బరిభ్రమించి పోవుచుండెను. పాపమప్పుడాతని కెవ్వరు నే కవితారూపమునను ఆ గానమునకుఁ బ్రతివచనముగ :—

"దోరమంకెనపూవంటి ♦ తొగరుమోవి
మనసు దీరఁగ నిబిడచుం ♦ బనముఁ జేసి
మెలమిఁ గసిగాటుపలుగంటు ♦ లలవరించి
చిట్టకము లాడ నసివాడఁ ♦ జేయరాదె !"

అనుగీతమును స్ఫురింపఁ జేయలేదు.

యూధి — కవిత్వమెట్లున్నది? మీరు రసభావజ్ఞులు గావున మిమ్మడుగుటకు సాహసించితిని.

దానే — మనభాషలో నింతటి యుత్తమకవిత యున్నట్లు నాయనుభవమునందు లేదు. ఇందలి భావములు నాహృదయమును గరఁగించి యనిర్వచనీయం బగు సమ్మోహనావేశముచే సర్వేంద్రియముల నాకర్షించు చున్నవి.

యూధి — ఇప్పటికి నేను చరితార్థ నైతిని. నాకవిత సార్థక మైనది. సామాన్యరాల నగునేను మీ కేమి చేయఁగలను? ఆజ్ఞ యైనచో హార్మోనియముతో నొకటిరెండు గీతములను బాడి మీకోమలహృదయ రంజనము గావింపఁ బ్రయత్నించెదను.

దానే – నేనిప్పుడు [illegible] సర్వ రమణీమణి దివ్యసౌందర్యాకారము [illegible] త్రినే. ఈ సమావేశము జీవితమునందు మఱవరానిది [illegible] కి వన్నెమూల్గు చెల్లించుకొనుము!

[illegible] స్వరములతోఁ [illegible] యాక్రింది గీతిని గానము సేయఁ దొడంగెను.

శాశ్వతసుఖ మెటు వరించునో – జీవితసౌఖ్య
సారము నా కెట లభించునో.

(1) విశ్వమెల్లఁ దిరిగి తిరిగి – వెదకి వెదకి విసిగి తుదకు
నిశ్వాసము విడుచుకంటి – నేనేమియు నెఱుఁగనైతి ॥శాశ్వ॥

(2) ప్రణయమథిత హృదయముతో – ప్రమదనయన జలములతో
నణువణువును శోధించితి – నగపడలే దాపెన్నిధి ॥శాశ్వ॥

(3) సుప్రభాతపవనములో – చుక్కలచిఱునవ్వులలో
దీప్రకౌముదీప్రభలో – తెలియరాద దెందున్నదో! ॥శాశ్వ॥

(4) ఎడఁదనైన నెదుటనైన – నెటువంటిదో యూహాపము
కడ లన్నిటఁ గన్నులుంచి – గాలించియుఁ గానన్నైతి ॥శాశ్వ

(5) ఆసీరవ మగునిశీథ – మందే కాంతముగ వచ్చి
నానిలయమునందుఁ జేరి – నవమోహనరాగ మెత్తి
ప్రాణము జలుజల్లుమనఁగ – పాడఁదొడఁగు నాప్రేమ ని
ధానముఁగను నిమిషమందె – తనువు, జగము మఱచితినే ॥శాశ్వ॥

సురభిళ కుసుమతైల సువాసితంబును, సుఖసందర్శనీయంబును, సుందర వస్తు నిస్తులంబును, సుసజ్జితంబును. సుమనోహరంబు నగు నామందిర మప్పుడు సుస్వరామృతధారలచే శుభసంపన్నమై యుండెను. ఆరోహణావరోహణముల మధురస్వరలహరులు పొంగి పొరలుచుండెను. ప్రఫుల్ల రక్తకుసుమ శోభితంబులగు గాయికయధరోష్ఠములు మృదుకంపితము

లగుచుండెను. తళుకు చెక్కిలపై స్వేదబిందువు లాణిముత్తెములం బోలి మిలమిలలాడుచుండెను. పవన చాలన వశంబున గపోలపతితంబు లగు ముంగురులు గండుతుమ్మెదలంబోలి మోముదమ్మిపైఁ దుంపెన లాడుచుండెను. సంపెగ మొగ్గలవంటి యామెత రాంగుళులు హార్మో నియముపు మెట్లపై నానందనటనము గావించుచుండెను. యామాధిక సము న్నతవిశాల క్షను ప్రసారితమును సంకుచితము నగుచుండెను. మోహా ముగ్ధనయనములతో దానేశుఁ డాదృశ్యమును గాంచుచుండెను. మోహా ముగ్ధకర్ణములతో నాగానము నాలకించుచుండెను. ఆగానమునందలి భావగర్భితపదము లాతని యంతశ్శ్రవణములఁ బ్రతిరవించి ప్రాణమును బులకింపఁ జేయుచుండెను.

చాల సేపటికి గానము ముగిసెను. గంధతైలసువాసితమగునొక చక్కనిచౌకముతో నెమ్మొగమ్మునఁ గ్రమ్మినచెమ్మటను దుడిచికొని యామాధిక మధురస్వరముతో "మీకు విసుగు పుట్టించుచుంటిని గాఁబోలును!" అనెను.

దానేశుఁడు దీర్ఘశ్వాసమును విడిచి "నా జీవితమునం దిట్టి యానందా నుభవమున కిదియే శుభారంభము! ఇదియే తుదిముహూర్త మని కూడ ననుకొనుచున్నాను" అనెను.

యామాధిక యదరిపడి "ఇట్టి యమంగళవాక్యములు పలుకకుఁడు! మీమనోహరసందర్శనము నాజీవితమునం దెన్నఁడును లేని భావా వేశమును గల్పించినది. డాక్టరుబాబూ! అప్పుడప్పు డీయధీనరాలి యావాసమునకు దయయుంచి వచ్చుచుందురా? రాకున్నచో నాకుఁ జాలఁ గష్టముగా నుండును!" అనెను.

దానే — అభ్యంతరము లేకున్నచోఁ బ్రతిదినమును వచ్చుచునే యుందును.

యామాధి — ఏమంటిరి? అభ్యంతరమా? నేటి పరిచయబంధుత్వముల

చెలి నీకు నెట్టివిధంబుల [illegible] ప్రభాస పదయుగము గొలచితిని. మీకు ఫీజెంత యియ్యవలయును?

దానే — ఫీజా? నన్ను నీబంధువులలో నొకనిగా నెంచుకొన్నచో నేను ధన్యుఁడ నగుదును — నాకిక సెలవిమ్ము!

యమూఢిక లేచి నిలువఁబడి "మరల దర్శన మెప్పుడు? సెలవిచ్చినచో నప్పటికే బల్లకి పంపెదను. అమ్మనుగూర్చిన కష్టము [illegible]. అకష్ట నివారణమునకు మీరే కారకులై యున్నారు."

దానే — పల్లకి నంపనక్కఱలేదు. రేపు ప్రాతఃకాలమునకు మఱల నేనే నాబండిపై వచ్చెదను.

యమూఢి — మీ యమ్యాపకారుణ్యము పరమామృతధారలవలె నాహృదయమును జల్లఁజేసినది. నర్సునుగూర్చికూడ నేర్పాటు చేయుఁడు

దానేశుఁడు సరే యని సెలవు గైకొని మేడనుండి దిగుచు సోపానముల నుండి తిరిగి చూచెను — ద్వారమునొద్ద నిలువఁబడి యా భువనమోహన మూర్తి యతృప్తనయనములతో నాతనివంకనే చూచుచుండెను!!

దానేశున కిఁక నడుగు కదలలేదు — ఇంతటియమృతభోగవిలాసములు గలయామె మానవియా దేవతయా యని యాతఁ డనుకొనియెను. అప్పుడు సమీపవృక్షాంతరాళమునుండి వాయసము కఠోరకంఠముతో "కాకా" యని యరచెను. దానేశుఁడు వైద్యశాస్త్రము నెఱిగినవాఁడు గాని కాకభాష నించుకంతయుఁ దెలిసినవాఁడు గాఁడు. అట్లే తెలిసి యున్నచో నప్పుడా కాకి "ఓయువకుఁడా! ఇది యమృతధారగాదు — దాహజ్వాలను మఱింతవర్ధిల్లఁజేయుచు నాశచే నడలింపఁజేయుగభీరమరు మరీచికామూర్తి! యువజనచిత్తములందు విచిత్రవేదనల నుదయింపఁజేసి జీవితాంతమువఱకును వేధింపఁజాలిన క్ష్వేదవిషధార!" అని ప్రబోధించి నట్లు గ్రహించియే యుండును!

కొన్నాళ్లకు యూథికతల్లి కారోగ్యము కలిగెను. దానేశుఁడు దినదినమును బోవుచుఁ దనసమస్తమును యూథికాచరణ కమలార్పణము గావించుకొని యుండెను. ఇప్పు డాతనిప్రాణము వియోగజ్వాలచే నుడికిపోవుచుండెను. ఈదురంతజ్వాలను దానేశుఁడే స్వయముగఁ బిలిచి తెచ్చుకొనియెను. యూథికకడకుఁ బోకున్నచో దానేశునకు శాంతి లేదు. అటకుఁబోయినను బాధ వర్ధిల్లుటే గాని శాంతి యగపడుటలేదు. ఈ బాధానివారణమున కుపాయ మేమున్నది?

ఉపాయము లేకేమి? సతీమణియగు శాంతి యెట్టి నిస్తరంగ ప్రేమామృతవాహినియం దాతని సర్వాంగకములను బవిత్రములుగాఁ జేయఁ జాలియుండెనో యాసంగతి నాతఁ డెఱుంగఁడు. ఆతని పాశ్చాత్య విద్యాగర్విత ప్రాణము పావన గంగాజలముచేఁ బవిత్రము కాఁజాలదు. ఆతఁడు విద్యామదముచే గంగామృతమును దుచ్ఛముగఁ జేసి థేమ్సు జీవనప్రార్థి యయ్యెను. ప్రాచ్యప్రేమను బదదళితముగఁ జేసి ప్రతీచీ ప్రేమార్థమై పరుగు లెత్తుచుండెను. ఆప్రేమయందలి స్వాధీనతయు, దానివిశ్వవ్యాపకత్వమును క్షుద్రమగు దేశీయ హృదయమున భరించుటకుఁ జోటెక్కడ నున్నది? — యెచ్చట సంయమము లేదో యచ్చట శాంతి యెట్లుండును?

ఒకనాఁ డుదయముననే లేచి యాతఁడు తేనీరు ద్రాగుచుండఁగా సేవకుఁడు మూఁడుత్తరములను దెచ్చి బల్లపై నుంచెను.

దానేశుఁడు పానానంతర మాయుత్తరములను జదువుకొనెను. అందొకటి సర్కారుజాబు. రెండవది యూథిక లేఖ — అ దిట్లున్నది —

"ఉత్తరము చేరఁగానే వచ్చి దర్శన మీయవలెను! చాల పని యున్నది. మధ్యాహ్నము వచ్చినచో నేను మీకగపడను. కలకత్తా

పోవుచున్నాను" అని —

మూఁడవ యుత్తరము శాంతి వ్రాసినది. ఇంతకుపూర్వములు నిష్ఫల ములై యుండెను. అం దిట్లుండెను —

"శ్రీ పాదపద్మముల సన్నిధికి —

మీరుత్తరమైన వ్రాయుట లేదేమి? నేను వరుసగా నాలుగు జాబులు వ్రాసి పంపితిని. ఒక దానికిని ప్రత్యుత్తరము లేదు నన్నుఁ గేవలము మఱచియేపోయితిరా? నన్ను మఱవవచ్చును — మీయమ్మ గారి నెట్లు మఱచిపోగలిగితిరి? మీయన్నలను, దమ్మునిఁగూడ మఱచి పోయితిరా? చిన్నికుమారుని శచీశు నెట్లు మఱచి యుండఁగలిగితిరి! మీరు పెద్దయుద్యోగము చేయుచున్నారు. కాని మేమందఱమును గడుపునిండ నన్నమైన లేక మాడి చచ్చుచున్నాము. మీజీత మంత యును గర్చయిపోవుచున్నదా? ఉద్యోగము చేయువా రెవ్వరైన మీవలె నిల్లేమఱచిపోవుచున్నారా? మనయూరివా రెంద ఱుద్యోగ మున లేరు! వారందఱు నిండ్లకువచ్చుట లేదా? ప్రతిదినమును మీజాబున కెదురుచూచుచుంటిని. పోస్టుజవాను వచ్చి యిరుగు పొరుగువారి కుత్తరముల నిచ్చి పోవుచుండెను. నాకుఁగూడ నుత్తర మిచ్చు నని యాసించుటయే కాని యెన్నఁడు నొకజాబైన నీయలేదు. ప్రతిదినమును నాకాతనిపై నెంతకోపము గలుగుచుండెనో యెట్లు చెప్పు దును? నన్నుఁ జంపుకొని తినుఁడు! కాని — నా యేడుపుమొగము చూచినమైనఁ జాలిపడి యొకజాబు వ్రాయుఁడు —

ఈయేఁ డాశ్వీజమాసమున వర్షములు లేక పంటలు బాగుగలేవు. బావగారి యుద్యోగమునఁ గూడ రాఁబడి తగ్గిపోయినది. సంసారము గడచుట కష్టముగా నున్నది —

చిరంజీవి శచీశుఁడు సుఖముగా నున్నాఁడు. మఱఁదిగారి కింకను బెండ్లి చేయకుండుట బాగుగలేదు. కాని దబ్బెక్కడిది? పొట్టకూటికే

యిదువరకే బహుమానముగా నాకు పెండ్లికొట్లు చేయించారు. చిన్నయన్న శివ మోహిని బాగా [illegible] పెట్టుచున్నది. అమ్మగారు క్షేమముగా నున్నారు — మీరింటి కెప్పుడు వచ్చెదరు ?—

సేవకురాలు
శ్రీ శాంతి—"

ఆయుత్తరము చదివినంతనే దానేశుని ప్రాణములు చలించిపోయెను. ఆతని హృదయాకాశమున రాత్రులను సంధ్యాసమయ ధూసరచ్ఛాయం బోలిన యొక పలుచనయంధకారచ్ఛాయ యావరించుకొనియెను. ఆకస్మికముగా శాంతిదేవి నిర్మలమూర్తియును, దూరమందున్న జన్మస్థానమగు పల్లెటూరును, అంజలి తన నింటిలోగిలియు నాతని తలంపునకు వచ్చెను. మాతృప్రేమ, భ్రాతృస్నేహము, భ్రాతృవధువుల యాదరము — అన్నిటికంటెం జిన్నకుమారుండగు శచీశుని ముద్దుమొగమును — ఆతని మనసునం దోంచెను. వారందఱును ధనాభావముచేం దల్లడిల్లిపోవుచున్నారు. వారికి సేనొకపైసయైనం బంపక విలాసవ్యసనముచే జీతమంతయును ఖర్చు చేయుచున్నాను. ఇది యెంతటి యపచారము !. నాయొద్ద నిప్పుడు రెండువందల రూప్యము లున్నవి. వాని నీ దినమందే యింటికిం బంపెదను." అని జాలిపడి నిశ్చయించుకొనెను. తరువాత నాతండు యూథికను దర్శించుటకై బయలుదేఱి పోయెను.

అప్పుడు యూథిక పయనమునకై సామానంతయు సరుదుకొని గదిలో గూర్చుండి వీణ వాయించుకొనుచుండెను. దానేశుండు లోపల బ్రవేశించెను. యూథిక వాయించుచున్న వీణను గ్రిందనుంచి నవ్వుచు "ఇప్పటి మీరాకవలన నాకు పూర్వ్యకవిగీత మొకటి స్ఫురణకు వచ్చుచున్నది. ఆగీత మిది :—

"సర్వమోహనుండైన వ ♦ సంతురాజ
నఖిలవిఘ్నంచి సహస్ర వి ♦ వాంగములు

పిలుచుచునే కాని, నోటి [illegible]

నిలుచు [illegible]

దానేశ్వరు డొకకుర్చీపై కూర్చుండి [illegible] చెప్పి విడి చినప్పుడు నేను రాకుంటిని [illegible]

యూధి — ఏమి డాక్టరుబాబూ! నేను మీయాశ్రితురాలను! పేదరాలి దానను! కేవలము [illegible] స్త్రీ మాత్రమునే కదా! [illegible] సుప్రసిద్ధ పురుషులను విడిచి [illegible] నేను [illegible]?

దానే — యూధికా! నేనిట్లు [illegible] వచ్చితినో నాకే తెలియదు. ఒక గ్రహము మఱియొక గ్రహము ననుసరించి యెందుకు తిరుగుచున్నదో, ఒక యణువు వేఱొక యణువుచే నెందు కాకర్షింపఁబడుచున్నదో యెందు కొఱకే యట్లే నేను వచ్చితినో తెలియజాలను!

యూధి — తెలిసినది — మీ మాటలనుబట్టి [illegible] వృత్తమును సమరూప గుణవిశిష్టులమైనను, సమానధర్ములమైనను మీరు భావించుచున్నట్లున్నది. కాని యది సరికాదు డాక్టరుబాబూ! ఆకాశ మండలి సూర్యునకును భూమండలి మిణుగురుపురుగునకు నెంత యంతర మున్నదో మీకు నాకు నంత యంతరమున్నది. ఏగుణమును బట్టి మీరు నాయెడల దయ చూపుచున్నారో — నన్ను ప్రేమించు చున్నారో — నాకు బోధపడుటలేదు — కాని యవ్యాజముగ నిట్లు ప్రేమించుచున్న మీరు ఏదుర్ముహూర్తమున నన్ను మఱచిపోవు దురో యని నాకు భయము కలుగుచున్నది. డాక్టరుబాబూ! మీపాద ములుపట్టి ప్రార్థించుచున్నాను—అట్లు నన్నెన్నటికిని మఱచి పోవలదు — స్త్రీహత్య కొడిగట్టుకొనవలదు.

యూధిక రుమాలుతోఁ గన్నుల నొత్తుకొనుచుండెను. దానేశుఁడు తత్తరముతో "యూధికా! అదేమి! ఏడ్చుచుంటివా? సరిసరి— నేనా! నిన్ను మఱచిపోవుట?" అనెను.

యూధిక రుమాలు బల్లపై నుంచి "ఏకమును, అద్వితీయమును, నిరాకారము నగుబ్రహ్మ మన్నే యనుగ్రహించుఁగాక! కాని, నేనందుకొఱకు దుఃఖించుట లేదు. అందుకొఱకే నీసఖురాలి నయనజలము విగళిత మగుటలేదు!" అనెను.

దానే -- అట్లయినచో నీవిఁక నెందుకొఱకు యూధికా! ఆసంగతి నేను వినవచ్చునా?

యూధి — మీకడ దాఁచఁదగినవిషయము నాకేమున్నది? నే నీ రాత్రియే కలకత్తాకుఁ బోవలయును. అచ్చటఁ బదిదినము లుండవలసి యున్నది. ఆ పదిదినములును మీదర్శనభాగ్యము లభింపదుగదా!

దా — నీదర్శనము లేక యాదినములు నేనుమాత్ర మెట్లు గడపఁగలను?

యూధి — ఏమిచేయుదును! జీవితసంఘటనముల నతిక్రమించుట కవకాశము లేదు. పోక తప్పదు.

దానే — నేఁడే పోయెదవా?

యూధి — ఔఁ — నాదొక ప్రార్థన! నేఁడు బయలుదేఱుట కొకగంట ముందుగా వచ్చి మీరు మరల దర్శనమీయవలెను.

దానే — తప్పక వచ్చెదను.

యూధి — ఇంకొక సామాన్యవిషయము — ఆకస్మికముగఁ బోవలసి వచ్చుటచే నీమాట మీతోఁ జెప్పవలసివచ్చినది. మీయొద్ద నున్నచో నాకొక యైదువందలరూపాయలు చేబదులుగ నిప్పింపవలెను. నేను వచ్చినంతనే తిరిగి యిచ్చెదను.

దానే — అయిదువందలా? నేఁడే కావలయునా?

యూధి — మధ్యాహ్నము లోపలనే యిక్కడి గొడవలన్నియును దీర్చి వేయఁదలఁచితిని. సాయంకాలము మరల మీరువచ్చునప్పటికి నిశ్చలముగా నుండవచ్చును.

దానేశునికడ నెండువందలకంటె హెచ్చుగాలేదు. కాని [illegible]
కోరిక తీర్చకున్న చో నాతని ప్రాణమెట్లుండును. [illegible]
బంపెద నని యాతఁ డంగీకరించెను. యాత్రికు డాతని [illegible]
ధన్యవాదములను గావించెను. దానేశుఁ డింక నాలస్యము సేయక [illegible]
పోయెను. వైద్యాలయమునకుఁ బోవువేళకూడ నగుచున్నది. [illegible]
మూఁడువందలు సొమ్ము కూర్చవలయును. విదేశమునం దప్పు [illegible]
యాతని కిదే ప్రథమము. దానేశుఁ డాయాలోచనతో వెడలిపోయెను.

ఆతఁ డట్లు వైద్యాలయమునకుఁ బోయి కాంపౌండరు [illegible]
లాలును రహస్యముగఁ బిలిచి, "ఆకస్మికముగా నాకు మూఁడువంద
రూపాయలు కావలసివచ్చినది. మధ్యాహ్నములోపల నాకు [illegible]
ఎచ్చటనైన నప్పుతీసికొని రాఁగలవా ?" అని యడిగెను.

పన్నా — మీకు పెద్దబజారునందలి మార్వాడీ [illegible]
పరిచయమున్నదా ?

దానే — ఉన్నది. నేనాతనియింటి కొకటిరెండుసార్లు వైద్యము
నకై పోయితిని.

పన్నా — ఆతఁడు చాలమందికి వడ్డీకి బదులిచ్చుచుండును. మీకుఁ
గూడ నిచ్చుననుకొందును.

దానే — సరే — నీవొకసారి పోయి యడిగిరమ్ము !

పన్నాలా లట్లే యని వెడలిపోయెను. దానేశుఁడు వైద్యాలయపుఁ
బనులు నిర్వర్తించుచుండెను. కాని పన్నాలాలు వచ్చి యేమాటఁజెప్పునో
చెప్పునేమో యని తనలోఁ దానే యులికిపడుచుండెను. కొంతసేపటికి
పన్నాలాలు వచ్చి "ఇచ్చెద నన్నాఁడు. కాని రెండుచిక్కులున్నవి.
మొదటిది వడ్డీ కొంచెమెక్కువ !" అనుచుండఁగనే దానేశుఁడు "ఎంత?"
అని ప్రశ్నించెను.

పన్నా — ఆతఁడెవ్వరికిని నెలకు నూటికి మూఁడురూపాయలకంటెఁ

దక్కువడ్డీకి బదులిచ్చుట లేదట! డాక్టరుబాబుగారు రెండురూపాయలవడ్డీ కిచ్చెదనని చెప్పినాఁడు.

దానే — సరే — ఇఁక రెండవసంశయ మేమి?

పన్నా — మీరాతనికొట్టునకుఁ బోయి స్వయముగా నోటు వ్రాసి యిచ్చి సొమ్ము తీసికొనవలెనట!

దానే — మనకు డబ్బుకావలసియున్నప్పు డాతఁడు చెప్పినట్లే చేయవలయును — ఎప్పుడు రమ్మన్నాఁడు?

పన్నా — మీయిష్టము. పండ్రెండుగంటలవఱకు నాతనికొట్టు తెఱచి యుండును. సాయంకాలము మూఁడుగంటలనుండి రాత్రి పదిగంటల వఱకును దెఱచి యుండును.

దానే — మనము పదిగంటలలోపలఁ బని ముగించుకొని యటకుఁ బోదము.

పన్నా — చిత్తము.

పదిగంటలకు సరిగా దానేశుఁడును, పన్నాలాలును గుఱ్ఱపుబండిపై మార్వాడీకొట్టునకుఁ బోయిరి. భికాజీ డాక్టరుబాబున కుచితగౌరవము గావించెను. ఆతఁడు దానేశునిచే నోటు వ్రాయించుకొని రూపాయల నిచ్చెను. దానేశుఁడు రూపాయలఁ దీసికొని యింటికి వచ్చి భోజనముఁజేసి దుస్తులు ధరించి యైదువందల రూపాయలనోట్లను జేబునం దుంచుకొను నప్పుడాతని గుండెలు కొట్టుకొనిపోయెను. అంతసొమ్మెందుకొఱకు — ఎవ్వరికొఱ కియ్యఁబోవుచున్నాఁడు?

స్వదేశమం దతనితల్లియు, నిల్లాలును, అన్నలును, వదినెలును డబ్బు లేక తల్లడిల్లిపోవుచున్నారు. చిన్నికుమారుఁ డగుశచీశుని పాలకుఁగూడ నిబ్బందిపడుచున్నారు. అట్టివారికి దమ్మిడీయైనఁ బంపక యిప్పుడేమి చేయుచున్నాఁడు. ఎన్నఁడునెఱుఁగని కల్పితసంబంధిని కింతసొమ్మును సమర్పించుటా? యూధికకు ధన మెందుకియ్యవలయును? ఆమె

యెవ్వతె? ఆమెతో సంబంధ మేమి? — అసహ్యద ... యమున — ఆనిర్జనగృహంబున డానేశునిహృదయమున నీ ప్రశ్నలన్నియు నుదయించెను —

అనుకూల దేవతాశీర్వాదముచే సిట్టియూహలే ప్రతిమానవునకును బుట్టుచుండును. కాని యిట్టియాశీర్వాదము కొలందిస్థలములలో మాత్రమే విజయలాభములను గల్పించుటకు సమర్థమైనదై యుండును.

డానేశుఁ డాకోలందినారిలో జేరలేదు. తీవ్రవాహిని యగు నదీవేగమునఁబడి క్షుద్రోపలఖండము లెట్లు గొట్టుకొనిపోవునో, యట్లే యూధికాప్రణయాశారూపకప్రబల ప్రవాహమునఁబడి దూరమందున్న యాత్మీయుల ప్రేమమూర్తులన్నియు నెక్కడకో కొట్టుకొనిపోయెను. డానేశుఁ డైదువందలను బట్టుకొని యూధికామందిర మార్గమును బట్టిపోయెను.

౧౭

"వచ్చితిరా! — నేనినిర్జనమందిరమునఁ దోడెవ్వరును లేక, యేకాకినై యుండి కేవలము మిమ్ముఁగూర్చియే భావించుకొనుచున్నాను" అని యీ విధముగా మర్మభేద్యంబు లగువిలోలకటాక్షములతో డానేశుని హృదయమును గలఁచివైచుచు యూధిక పలుకరించెను.

డానేశుఁ డాకటాక్షవిషశరాఘాతములను సహింపకఁజాలక "నీవు రమ్మని చెప్పినప్పుడు రాకుండ నెట్లుండఁగలను?" అనెను.

యూధి — డాక్టరుబాబూ! మీకు నాయందుఁ బ్రేమ యున్నదా?

డానే — ప్రేమ నేవిధముగాఁ బ్రదర్శింపవలయునో నాకుఁ దెలియదు. తెలిసినచో నోటితోఁ జెప్పఁగల్గియే యుందును — యూధికా! నేను నిన్నంతఁగా బ్రేమించితిని.

యూధి — అయ్యో! నేను నిర్భాగ్యురాలను! మీప్రేమకుఁ బ్రతిదానమేమియుఁ జేయఁజాలకున్నాను. అందుచే నే నవిశ్వాసిని నని

ద్రోహము భావించుచున్నారా ?

డానే — అదేమి యూధికా! యట్లనుచున్నావు ?

యూధి — ప్రేమకుఁ బ్రతిదానము చేయకుండుటయే యవిశ్వాసము. ఇది యొక మహాకవి వ్రాసిన మహావాక్యము!—

డానే — అట్లుకాదు యూధికా! నేను నానిశ్శబ్దప్రేమకుఁ బ్రతిదానము నీతరళనయనాంచలములనుండియే పడయఁగలుగుచున్నాను.

యూధి — తెలిసినది డాక్టరుబాబూ! నీవు నిజముగాఁ బ్రేమమూర్తివి. నీవంటిప్రేమమూర్తు లీలోకమున దుర్లభులు!

డానే — యూధికా! ఇదిగో సొమ్ముతీసికొనుము.

యూధి — సొమ్మా! ఏమి డాక్టరుబాబు! ఇట్టియానందసమయమున నీచధనవిషయమును ప్రస్తావించి స్వర్గసుఖదాయక మగు ప్రేమధ్యానమునకు భంగము కలిగించితిరి! హృదయమునఁ బొంగిపొరలుచున్న ప్రేమభరంబున సుఖస్వప్నమున మునిఁగి యొడలు మఱచి యున్నాను. నన్నేల మేల్కొల్పితిరి? — తెచ్చినచో నాసొమ్ము బల్లపై నుంచుఁడు!

డానేశుఁడైదు వందలనోట్లను లెక్కపెట్టి బల్లపై నుంచెను. ఇంచుక విలోలదృష్టితో నోట్లవంక నొకసారి చూచి యూధిక "ఐదువందలా ?" అనియెను.

డానే — ఐదువందలే కావలె నంటివి. అంతే తెచ్చితిని.

యూధి — ఇఁక వట్టిమాటలెందుకు? రండు ఈవియోగ దివసమునం దొక పాటపాడెదను.

అంతలో హార్మోనియమునుండి మధురస్వరములు వెలువడెను. మధురమధువుతో మధురాసవము మిళితమైన ట్లాస్వర సముదాయముతో యూధికకంఠస్వరము సమ్మేళనమయ్యెను. యూధిక యిట్లు పాడెను.

"కాంత ! నన్నీవియోగ సా ♦ గరమునందు
విడిచి యేహృదయంబుతో ♦ వెడలెదోయి !

ఓ చిన్ని సెలయేటఁ దులకించు ◆ బెళుకుమీను
నిలుచుచుఁబోవోయి క్షణమైన ◆ నీవు విడిచి !
కమలబిందైన నవసుధా ◆ కరుని మోహముఁ
గాన కలయనఁటోయి చెం ◆ గలువకన్నె !
సరసపల్లవమైన సహకార ◆ తరువుఁ బాసి
కమ్మప్రాఁదిగ విలసిల్లఁ ◆ గలదఁటోయి !
పాఁపపదమైన యినకర ◆ స్పర్శలేక
సొమ్మసిలిపోదఁటోయి ◆ నెత్తమ్మిపూవు
కాంత ! నన్నీ వియోగ సా ◆ గరమునందు
విడిచి యేహృదయంబుతో ◆ వెడలెదోయి ! ”

సంగీతము, కవిత, ప్రేమస్వప్నము వీనితో రాత్రి యొనిమిదిగంటలు గడచిపోయెను. దానేశుఁడప్పు డింటికి వచ్చెను. అప్పు డాతనిహృదయమును శరీరమునుగూడ వివశములై యుండెను. రాత్రి యంతయు హృదయమునయనానందముగా నుత్సవమును దర్శించినవాఁడు తెల్లవారి యింటికి వచ్చినతరువాత నెట్లుండునో దానేశుఁ డిప్పు డట్లుండెను. అప్పుడాతఁ డొకనవలను జదువ నారంభించెను, కాని మనసు కుదుర లేదు. తరువాత నాతఁడు శాంతి దేవికిక్రిందిరీతిగా నుత్తరము వ్రాసెను.

“నీయుత్తర మందినది. ఉద్యోగపుబనిలో నాకెంతమాత్రమును దీరికలేదు. జాబు వ్రాయుట కవకాశ మెక్కడిది? డబ్బు పంపు మని వ్రాసితివి. ఇంతస్వల్పజీతములో నావంటివానికి దిననిర్వాహణమే కష్టముగా నున్నది. ఇందులో మీకుఁగూడఁ బంపుట కేమున్నది? ఇంటికి రమ్మని వ్రాసితివి. ఉద్యోగములు చేయువా రిండ్లకు వచ్చుట లేదా యని కూడ వ్రాసితివి. నాపని యందరిపనివంటిదిగాదు. నా యుద్యోగమునం దెంతబాధ్యత యున్నదో నీకెట్లు తెలియును? ఎందఱోమనుజుల మరణజీవనములభారము నాచేతిలో నుండును. అవ

కాశము లభించినప్పు డింటికి వచ్చుటకు బ్రయత్నించెదను. ”

ఇట్లువ్రాసి దానేశుఁ డాయుత్తరమును పోస్టుబాక్సులో వేయించెను.

౧౭

ఆయుత్తరము యథా సమయముననే శాంతిదేవికిఁ జేరెను. ఆలేఖ యామెకుఁ గష్టము కలిగించెను. తత్క్షణమే యామె యొక కాగితమును దీసికొని జాబు వ్రాయుట కారంభించెను. ఆమెకు మనసులో దోఁచు చున్నమాటలు వ్రాయులోపల మఱపగుచుండెను. వ్రాయనెంచిన మాటలు వ్రాయకుండగనే విస్మృతము లగుచుండెను. ఆమె యతి కష్టముతో — అతిప్రయత్నముతో నొక పెద్దకాగితమునునిండించి యుత్తరమును ముగించెను. ఆయుత్తరమీ క్రిందిరీతినుండెను.

“శ్రీ పాద పద్మముల సన్నిధికి—

మీయుత్తర మందినది. అదియేనాకుఁ బదివేలు! జాబు రాకుండుటచే నాకెంతకష్టముగా నున్నదో యక్షరములతో నెట్లు వ్రాయఁగలను! దయ యుంచి నెల కొక యుత్తరమైన వ్రాయుచుండుఁడు!” “నూట యేబదిరూపాయలు నాకేచాలవు - మీకెట్లు పంపఁగల” నని వ్రాసితిరి. ఒక్క పెద్దమనుష్యునకే యంతసొమ్ము చాలనప్పు డాతనికుటుంబమున కంతకు నెంత కావలసి యుండునని యడుగుచున్నాను. పెద్దమనుష్యుల పెండ్లాము, బిడ్డలు, నన్నదమ్ములు, తల్లిదండ్రులును పొట్టకు బట్టకును గతిలేక యల్లాడవలయు ననియు పెద్దమనుష్యుఁడు తన నెలజీతమెంత వచ్చినను దానే కర్చుపెట్టుకొనవలయు ననియు నేశాస్త్రమునందున్నది! మాకొక పాతికరూపాయలైనఁ బంపుచుండుఁడు! దానితో మేమెట్లో బ్రదుకుదుము. పనికిఁ దీరిక లేదామె — ఇంటికిఁ బంపుట కొకకాసైన మిగులదామె — అట్టి యుద్యోగము చేయుటవలనఁ బ్రయోజన మేమి? ఇంటనేయుండి సుఖముగా బదిరూపాయలు సంపాదించు

కొనఁగలుగుచున్న నగలన్నియుఁ గొన్నచో చాలవా? పూర్వము వారికా కొరత లేదా? మీరు పెద్దడాక్టరుకంటె పెద్దవారై నిలుచుండి యెక్కువ సంపాదనము సంపాదింపలేరా? . ఇంట నాత్మీయులందఱు నవ్వుచు నీ యుల్లాసము చూడఁగా నీకే సెలవుకొఱకు మీరు పౌరుషమునుండి యుద్యోగము చేయుచున్నారు. కోపము తెచ్చుకొనవలదు. మేమిందఱము నిటు బాధ పడుచుండుటచే నింతగా వ్రాయవలసివచ్చినది. ఇంక సెలవు తీసికొనుచున్నాను. మీయమ్మగారు నీకొఱకు బెంగపెట్టుకొని దుఃఖించుచున్నది—

సేవకురాలు

శ్రీ శాంతి.

ఇట్లుత్తరము వ్రాసి కవరయందుంచి యంటించుచుండఁగా శివమోహిని యటకువచ్చి చిఱునగవుతో "ఏమేశాంతీ! ఉత్తర మిప్పుడే గదా వచ్చినది. ఇంతలోనే ప్రత్యుత్తరము వ్రాసితివా? మాఱదిగారు నీ కేమైన నగలు చేయించుచు కొలతలు పంపు మని వ్రాసిరా యేమి? అందు చేతనా యింతతొందర?" అనియెను.

శాంతికి నవ్వు వచ్చెను. అది సహజమైన యామెయొప్పటినవ్వువలె లేదు ఆమె స్వాభావికహాసము శరత్పూర్ణిమాయామినియందలి దిగంత పరిపూర్ణంబగు నిర్మల జ్యోత్స్నవంటిది. ఇప్పటిహాస మట్లు లేదు. కృష్ణ పక్షము నందలి వెన్నెలవలె నది క్షీణమై యుండెను. శాంతి యట్టి నవ్వుతో "ఔను. ఒకక్రొత్తనగ చేయించుచున్నారట. దానికే కొలత పంపుచున్నాను" అనియెను.

శివ — ఏమినగ?

శాంతి — బంగారుకత్తి.

శివ — అదియొక క్రొత్తనగ కాఁబోలును

శాంతి — తెలియదా? పొలమునకుఁ దీసికొనిపోయి దానితో నన్ని వంటచేలను గోసికొనవచ్చును.

తప్తతైలకటాహమున జలబిందువు పడినంతనే యెట్లు జ్వలించి పోవునో యట్లే శివమోహిని మండిపడుచుఁ గన్నులెఱ్ఱచేసికొని "ఓసి నిర్భాగ్యురాలా! నీకెంతపొగరే! నేననిన నీకెంతలోకువా? నీమొగని పాటు గూలిపోను!" అని ధిక్కరించెను.

శాంతిదేవి యప్రతిభ యైపోయెను. తానన్న మాటకు శివమోహిని వంకఁ దెల్లపోయి చూచుచు నమ్రస్వరముతో "అక్కా! నాపై నింతగాఁ గోపగించుటకు నేనేమన్నా నమ్మా!" అనెను.

శివమోహిని క్రోధముతో మఱింత బిగ్గఱగా "ఏమనిన నందువు; నీమగఁడు విద్యావంతుఁడు! అంతేకాక పెద్దయుద్యోగస్థుఁడు! — నా మగఁడు దుక్కిముచ్చు — మూఢుఁడు — చేను కోసికొనుట, గింజలు నూర్చుకొనుటను ఎత్తిపొడిచి నన్నును నామగనిని బరిహసించు చున్నావా? ఎంతదానవే!" అనియెను.

శాంతిదేవి చటాలున లేచి శివమోహిని పాదములపైఁ బడి గద్గద కంఠముతో "అక్కా! నాకంత తెలియదు. చిన్నబావగారు నాకు గురుస్వరూపులు. నేనాయనను బరిహసింతునా? నీపాదములు పట్టి ప్రార్థించుచున్నాను. క్షమింపుము!" అని వేడుకొనెను.

"అంతపొగరు కూడదే! — ఆపొగరు క్రమముగా రగిలి మండక మానదు!" అని సాధ్యమైనంత బిగ్గఱగా నదలించి పలుకుచు శివమోహిని యటనుండి వెడలిపోయెను. ఆమె యుచ్చకంఠస్వరము పాదతాడన శబ్దమునుగూడ నింటినుండి వీధిలోఁ జాలదూరమువఱకును వ్యాపించెను. శ్రీశైలుఁడుకూడ నప్పుడేయెటనుండియో యటకు వచ్చెను. అప్పుడు పెద్ద కోడలు జయంతి మెల్లగా "సోదరీ! ఏమి జరగిన దమ్మా!" అనియెను.

శివ — మా కేఁ కేమున్నది. నేనింట దాసిదానను — పొలమున పాలికాపుదానను — ఏలాగో చావలేక పొట్టనింపుకొనుచున్నాను. ఆ పాడుయముఁడు నావంకఁ జూచుటలేదు. ఇంతమంది చచ్చుచున్నారు

గాని నాకుఁ జ్ఞాపకములేదు.

జయం—జరిగినదేమో చెప్పఁగూడదా చెల్లీ ! నీవొక్క నిమిషములో నొక్కసారిగా కురుక్షేత్రయుద్ధమును లేవఁదీయుదువు.

శివ — ఔను. మా బ్రదుకటువంటిది. నేను జగడాలమారిని ! నా మగఁడు పొలముకాపు ! మేమీయింటి కెందుకును బనికిరాము.

జయం — ఆమాట యెవరన్నారు ?

శివ — అందఱు ననుచున్నారు. ఆమె మగఁడు నూటయేఁబదిరూపా యలజీతగాఁడు ! మట్టిలోఁ గాలుపెట్టని మహాభాగ్యవంతురాలు ! కావు ననే యంతగర్వము !

జయం — శాంతిదేవిమాటయా ! ఆమె నిన్నేమన్నదమ్మా !

శివ — ఏమన్ననేమి ? దోషము మాది !

క్షితీశుఁడు విసుఁగుతో "ఆమె యేమన్నదో చెప్పగూడదా ? అట్లు కొట్టుకొని పోయెదవేమి ?"

శివ — చెప్పుట కేమున్నది ? ముద్దులచిన్నకోడలిని "మఱఁదిగారి కుత్తరము వ్రాయుట కంత తొందర యేమే ?" అని ప్రశ్నించితిని. దానికి బదులుగా "బంగారపు గొడవలి పంపుమని వ్రాయుచున్నాను" అని చెప్పినది. 'అది యెందుకే' యని యడిగితిని. ఆమె మూతి త్రిప్పు కొనుచు 'చేను కోసుకొనుటకు' కని పరిహసించినది. ఆమాట యెందు కన్నదో బోధపడినదా ?

క్షితీశచంద్రుఁడు క్రోధకంపితస్వరముతో "ఇంత లోకువా ? వ్రేలెఁ డంత లేదు ! పెద్దపెద్దమాటలా ? నేను పొలము కాపునా ? నాకొఱకు బంగారుకొడవలి బంపుమని యుత్తరమా ? ఇట్టిమాట లెవ్వనికైన నెంత కోపము పుట్టింపవు ? రేయింబవలు కష్టపడి వ్యవసాయముచేయుటచేతనే యింటివా రందఱికిని బొట్టకుఁబెట్టేఁడన్నము పుట్టుచున్నది. లేకున్నచో మాడి చావవలసినదే ! ఇంతవఱ కాయుద్యోగస్థుఁ డొకదమ్మిడికైన

నింటికిఁ బంపెదా ?" అని సణఁగుకొనెను.

శివమోహిని యేడ్పుట కారంభించెను. ఆమె పెద్దగొంతుకతో "ఏమీ! పాలములోఁ బాధించినవంట యందఱికిని దెలియుచునే యున్నది. ఎక్కడనుండియో డబ్బు వచ్చి పెట్టెలోఁ బోసికొనుచున్నారి సంగతి యెవ్వరికిని దెలియదు. ఏమైన నన్నచో నేనే దగిదానను. అబ్బా! నాకుఁ జావు వచ్చినచో నీయింట గొడవ లన్నియును జల్లారి పోవునుగదా! నేనీ బాధలు సహింపఁజాలకున్నాను. ఓమృత్యువా! నన్ను దీసికొనిపొమ్ము!" అని యేడువఁదొడంగెను.

క్షితీశచంద్రుఁడు పెద్దవదినె జయంతిం గాంచి "అమ్మా! మావ్యవసాయపుభాగ మామె కసహ్యముగా నున్నచో నామె యుద్యోగపు భిక్షము మాకుఁ బెట్టనక్కఱలే దని బుల్లికోడలుతోఁ జెప్పుము! అంతరముఁ దెలియకుండ నంతటి నీచతిరస్కారములా? నేనీయింటికి గులామును గాను! జాగ్రత్త యని చెప్పుము!" అనియెను.

జయం — అంతకోపమెందుకు నాయనా! శాంతి యెటువంటిదిగా? ఆమె నిన్ని ట్లవమానించు నని నీవు విశ్వసించితివా?

క్షితీ — అట్లయినచో నీతప్పంతయు మాయింటిదానిదే యందువా? ఇంటివారందఱు నిట్లే కాట్లు లగుటచేతనే సంసార మింతగోలగానున్నది!

జయం — మాది యొంటికన్ను గాదు — మేమందఱిని సమానముగనే చూచుచున్నాము. నిజ మేమనిన — శివమోహినికిఁ గోప మెక్కువ. గోరంతలు కొండంతలు చేసి గొడవ పెంచుచుండును.

క్షితీ — అట్లయినచో నందఱునుగలసి దానిని నఱికిపాఱవేయుఁడు!

శివమోహిని రోదనము సప్తమస్థాయి నలంకరించెను. ఆమెరోదనధ్వనితో సదృష్టనింద, యీశ్వర తిరస్కారము, కుటుంబవైరము మున్నగువిషయములం గూర్చిన కటువచనవిన్యాసము గలసి యాగృహావరణను బ్రతిధ్వనితముగ జేయఁదొడంగెను.

క్షితీశుఁడు తనగదిలోనికిఁ బోయి "[illegible] ఇన్ని యంతయు నాకసహ్యముగా నున్నది. [illegible] ఏదో యొకటి తేల్చినగాని [illegible]—

రోజనన్నార [illegible] మించుక తగ్గించి [illegible] బోయి, యవమానదుఃఖముతో క్షితీశునిఁ గాంచి గద్గదకంఠముతో "మీరు నేఁడు స్వాయముగా వింటిరిగదా! అన్ని విషయములందును నాదే తప్పని యనుచుందురు!" అనెను.

క్షితీ -- నాకంతయుఁ దెలియును. నేనిప్పుడు విషమసంకటమునఁ బడియుంటిని. ఈసంసారభరణమే యతిదుర్భరముగా నున్నది. దానిపై నింటిలోని పోరు!

రేవ — అంతేనా [illegible] నన్నన్నది! మిమ్ము గూడ నన్నది! ఏమి? దానియబ్బగారి సొమ్మైన మన తెచ్చినదా? దాని మగని జీతమేమైన మనము దినుచుంటిమా?

ఇట నిట్లు జరుగుచుండఁగా నింటిలో నొకమూలఁ గూర్చి యాలోచన లగుచుండెను. జయంతి యత్తగారియొద్దకుఁ బోయి "ఏమమ్మా! మీరు చిన్నమఱఁదిగారిని గూర్చి యొక్కమాటయైన నన్నారుగా రేమి?" అని ప్రశ్నించెను.

రమా — ఏమన నమ్మా, నేను చెప్పఁదగను [illegible] దైవుఁ డెప్పుడు నన్నుఁ దనపాదపద్మములఁ జేర్చుకొనునో యని వేఁచి యున్నాను. చూచినకొలఁది, వినినకొలఁది — నాకు వాఙ్మ్యంభనమైపోయినది.

అప్పుడు గౌరాంగి ముంతి త్రిప్పుకొనుచు "ఏదో కొంత యున్నది. గాలి లేకుండ నాకు లెట్లు కదలును?" అనెను.

జయంతి కనుబొమలు ముడిచుచుండి "ఆకులు గదలవలె నని గాలి యుద్దేశము గాదు!" అనెను.

అప్పు డెవరికిఁ దోచినట్లు వా రావిషయముంగూర్చి మాటాడు కొనుచుఁ దమతమపనులలోఁ బ్రవేశించిరి. ఇంతగొడవ పుట్టుటకుఁ గారణభూతురాలైన శాంతిదేవి యింట నొకమూలఁగూర్చుండి కుమిలి కుమిలి దుఃఖించుచుండెను — శివమోహిని యామెను దిట్టినది! జగడ మాడినది. అందుకొఱ కామెకు దుఃఖము కలుగలేదు. తన్ను దోషిగ భావించి బావగారు కోపపడినారు. శాంతి యీదుఃఖమును భరింపఁజాలక పోయెను. అందుచేతనే యామె కన్నీరు మున్నీరుగా నేడ్చుచుండెను.

౧౭

జననమరణములును, సుఖదుఃఖములును, శీతగ్రీష్మవర్షాదికాలములును నొకరియాజ్ఞలోనివి కావు. అవి తమయిచ్చవచ్చిన ట్లవిరామగమన ముతో మహాకాలగతి ననుసరించి వచ్చుచుఁ బోవుచునుండును.

శీతాకాలము వచ్చినది. యతీశచంద్రుఁడు జమీందారు పన్నులను రాబట్టి, ఖజానాకుఁ బంపివైచి, తనకు లభించిన సొమ్మును వెంటఁ బెట్టుకొని వచ్చెను.

సాయంకాలమునకుఁ దరువాత భార్యాభర్త లిరువురు గదిలోనుండి మాటలాడుకొనుచుండిరి. కుమారుఁడు శచీశుఁడా యిరువురినడుమను గంతులువైచుచు నయనానందముం గూర్చుచుండెను.

గౌరాం — మీ కారోగ్యముగానున్నదా?

యతీ — ఆఁ. ఈసారి చాలబాగుగ నున్నది.

గౌరాం — డబ్బెంతవచ్చినది?

యతీ — డబ్బు బాగుగనే దొరకినది. కాని యీ యేఁడు పంటలు లేవు. అందుచేత కొంచెము గోలగనున్నది.

గౌరాం — ఎంతసొమ్ము తెచ్చితిరి?

యతీ — ఏఁటేటను దెచ్చుచున్నంతయే — కాని యింకను నధికముగా వచ్చుననుకొన్నాను.

గౌరాం — ఎంత తెచ్చితిరో చెప్పరేమి ?

యతీ — ఆఱువందలు.

గౌరాం — అందులోఁ జిన్నికుమారున కెంత యిచ్చెదరు ?

యతీ — నీవే యాలోచించి చెప్పుము ! తెలివైనదానవు ! నీయాలోచనను బట్టియే యిాకొలఁదికాలములో రెండువేలరూపాయలు అబ్బాయికిఁ గూర్పఁ గల్గితిని.

గౌరాం — అందేఁబదిరూపాయ లింటికర్చుల కిందు ! తక్కినసొమ్ము శచీశునిది !

యతీ — ఏబదియా ? ఈయేఁడు పంటలేదు. ధాన్యముకూడఁ గొనవలయును. వెచ్చపువాళ్లకుఁ గూడఁ జాలవఱ కీయవలయును. మఱల నాకుఁ జైత్రమాసమువఱకు నేమియు దొరకదు.

గౌరాం — దానికి నేనేమి చేయుదును ? పిల్లవాని క్షేమము చూచుకొనవలదా ?

యతీ — రెండువందలుమాత్రము కర్చుల కిచ్చి తక్కినది యుంచుకొనుము !

గౌరాం — రెండు — వందలా ? అబ్బో ! అంతసొమ్ము ! అది యెన్నఁటికిని సాగదు. మీసంసార మెప్పుడు నింతే — శచీశునిగూర్చి మనమే చూడకున్న నెట్లు ? ఈశ్వరుఁ డనుగ్రహించుఁగాక ! ఒకవేళ నేదైనఁ బ్రమాదము కలిగినచో నీచంటిబిడ్డను బెట్టుకొని నేనెక్కడ నిలువఁబడఁ గలనో మీరే చెప్పుఁడు !

యతీ — ఔను నిజమే — కాని సంసారముకూడఁ గడుపుకొనవలయును గాదా ?

గౌరాం — ఎంత యైనను సంసారము గడవదు. ఇఁక వట్టిపొట్టల

కొలఁదికిఁ జూచినఁ లాభములేదు. ఏమి! మీచిన్నవానిసంగ తేమి తలఁపు చున్నారు? నూటయేఁబదిరూపాయలు జీతగాఁడు!

యతి — వానిసపని చెడియుండునని యనుకొనుచున్నాను. నాలుగు జాబులు నేను వ్రాసినతరువాత వాఁడొక్కయుత్తరము వ్రాసినాఁడు. అవ్రాఁత యెంతో వ్యత్యస్తముగా నున్నది. వానిమనసు చెడిపోయినది! వానికి పెద్దపని యగు ననియు, సంసారము బాగుపడు ననియు నెంతో యాశ పడితిమి. కాని యంతయు వృథ యైపోయినది.

గౌరాం — అందులకు మీవంటి వెఱ్ఱిబాఁపఁడేయగునురా? ఆయన యెందుకు పంపవలయును? సంపాదించుకొని యిల్లాలికి నగలు చేయించుకొనును!

యతీ — వానికి మతిపోయిన దనుకొందును. దుస్సహవాసమువలన దుశ్చరిత్రుఁడై దొరకిన దంతయు దుర్వ్యయము చేయుచున్నాఁ డని నావిశ్వాసము.

ఆసమయమున దాసి వచ్చి యతీశునితో — "బాబూ! దేవగ్రామము నుండి యెవ్వరోముగ్గురుపెద్దమనుష్యులు వచ్చి చండీమండపమందు మీకొఱకు వేచి యున్నారు." అని చెప్పెను.

ఆమాట విని యతీశుఁడు వెంటనే చండీమండపమునకుఁ బోయెను. అచ్చట నొకచాపపై దేవగ్రామమునుండి వచ్చిన దేవమహాశయుఁడును, హరిశ్చంద్రవసుఁడును, రామజయమిత్రుఁడును గూర్చుండి యుండిరి. దేవమహాశయుఁడు వారిని యతీశునకుఁ బరిచితులుగాఁ జేసి ఈహరిశ్చంద్రవసుని చెల్లెలిని మీతమ్ముఁడు పాంచకడీ కిచ్చి పెండ్లి చేయు నుద్దేశముతో వచ్చితిమి. కన్య చాల యందమైనది. ఆమెకుఁ దండ్రిలేఁడు. స్థితిగతులుకూడ సామాన్యము లైపోయినవి. ఇచ్చిపుచ్చుకొనుట కేమియును లేవు. ఈసంగతి మీతోఁ జెప్పవలె ననియేవచ్చితిమి" అని చెప్పెను.

యతీ — సరే. కొంచెము విశ్రమింపుఁడు. తరువాత నన్నియు నాలో

చించుకొనవచ్చును.

దేవ — వచ్చినపని నెరవేరు [illegible]. [illegible] కేంటరాదు!

యతీశుడు [illegible] గూప్పుడే వచ్చెద నని చెప్పి యింటికి బయలుదేరెను.

౨౧

యతీశుడు [illegible] భోజనము [illegible] జయంతి వంట చేయుచుండెను. [illegible] పదార్థములను వంటకు సిద్ధముచేసి యుంచుచుండెను. గృహిణి యగు రఘూదేవి గుమ్మములో గూరుచుండి కబురులు చెప్పుచుండెను.

యతీశుడు [illegible]! వంట కొంచెము హెచ్చుగా జేయవలెను. [illegible] పెద్దమనుష్యులు భోజనమునకు వచ్చెదరు" అని చెప్పుచుండగా రఘూదేవి "బాబూ! వారి దేయూరు! ఎందులకు వచ్చినారు?" అని ప్రశ్నించెను.

యతీ — దేవగ్రామమునుండి పాంచకడీ పెండ్లిసంబంధమున వచ్చియున్నారు.

రఘూదేవి మరల మాటాడకుండగనే జయంతి వంట నాపి చేతులు కడిగికొని ద్వారము కడకు వచ్చి "పిల్ల పెద్దదియేనా? చక్కనిదేనా?" అని ప్రశ్నించెను.

యతీ — ఆసంగతి యింకను దెలియదు. వివాహముకొఱకు తొందర పడుచుండుటచే కన్య యీడువచ్చినదే యైయుండును. ఇంక జక్కదనమా? జక్కనిదే యైయుండును.

జయం — ఈనెలలోనే పెండ్లి చేయవలయును. మనపాంచకడీ కప్పుడే పదునేడేండ్లు వచ్చినవి పెండ్లి కాక యుండుట బాగుగలేదు.

యతీ — దేవగ్రామమందలి బోసుకుటుంబము లిప్పుడు చితికిపోయినవి

గాని, గౌరవముమాత్ర మధికముగనే యున్నది.

రమా — బాబూ! నేనేమనిచెప్పుటకు నసమర్థురాలనై యున్నాను. వాఁ డందఱికంటెను జిన్నవాఁడు — విరక్తుఁడై యున్నాఁడు. ఎట్లయిన వానికిఁ బెండ్లి చేయుము! దానేశుఁ డుద్యోగము చేయుచు నీకు సాయ పడగలఁ డని యాసించితిని. ఆయాశ వృథ యైపోయినది.

యతీ — అమ్మా! దినము గడచుటయే కష్టముగానున్నది. పెండ్లి చేయుట యెట్లు? అథమము మూఁడునాలుగువందలు లేకున్నచోఁ బెండ్లి చేయుట కుదురదు. కాని యంతసొమ్ము దొరకుటయెట్లు?

రమాదేవి యొక్కనిట్టూర్పు విడిచి యూరకుండెను. అప్పుడు జయంతి "నాయనా! మూఁడునాలుగువందలెందుకు?" అనియెను.

యతీ — నగలు చేయింపవలయునుగదా - అదిగాక కర్చులకు —

జయం — వారేమియు నీయరా?

యతీ — ఇచ్చినను సామాన్యము!

జయం — ఏమైన నేమి పెండ్లి చేయవలయును. ఆతఁడు పెండ్లి విషయమున విరక్తుఁడై యుండుటచే నందఱికిని భయముగానున్నది. ఆలస్యము వలదు.

యతీ — సాధ్యమైనంతవఱకుఁ బ్రయత్నించెదను. జననము, మ రణము, వివాహము అనునీమూఁడును భగవంతునిచేతిలోపనులు. కాని మన మంగీకరించినచో నీ సంబంధము కుదురవచ్చును.

జయం — అంగీకరింప కేమి? డబ్బు లేకున్నచో బదిరూపాయ లప్పు చేయువచ్చును.

యతీ — ఎవ్వరు తీర్చెదరు!

జయం — నీవే! నీవు గాక మఱెవ్వరు తీర్చెదరు నాయనా!

యతీశుఁడు వెడలిపోయెను. ఆవెంటనే పాంచకడీ వంటయింటికి వచ్చి "పెద్దవదినే! ఆఁకలి యగుచున్నది. నాకేదైనఁ బెట్టుము!" అని

యడిగెను. జయంతి నవ్వుచు "నీకుఁ బెండ్లియఁట[illegible]!" [illegible]

పాంచ — ఇఁక నేమి? [illegible]
ఇఁక నిద్రయే!

జయం — నిజమే బాబూ! పరిహాసము గాదు! పెండ్లివారు వచ్చినారు.

పాంచ — పెద్దన్నయ్య యేమన్నాఁడు?

జయం — పెండ్లి చేయుదు మన్నారు?

పాంచ — వదినే! నీకుఁ జాలకాలము క్రిందటనే చెప్పితిని. ఇప్పుడును జెప్పుచున్నాను. నాకుఁ బెండ్లి వలదు.

జయం. — కాదు నాయనా! నామాట వినుము! నీవు చిన్నవాఁడవు! నీవల్లే యుండి పెద్దలు చెప్పినట్లు నడవవలయును. పెద్ద కబురు లెందుకు?

పాంచ — పెద్దకబురులు గావు. నిజము చెప్పుచున్నాను. నే నెప్పటికిని బెండ్లి చేసికొనను!

జయం — ఏమి? ధర్మకార్యము లెంగలు చేయుటలేదు! నాగరికులును బెండ్లి మానుకున్నారా?

పాంచ — అందుకొఱకుఁ గాదు. పెండ్లియాడి జీవించుట యెట్లు? నేను డబ్బు సంపాదించు టెఱుఁగను. అన్నలయొజ్జలో నుండి గంజో తినుచు భగవన్నామమును స్మరించుకొనుచు దిరుగుచుండుటయే నాకు సుఖము. ఒకబరువు నెత్తిఁ బెట్టుకొని బ్రదికినన్నాళ్లును బాధపడుట యెందుకు?

జయం — ఈపిచ్చిమాటల కేమి? పెండ్లివారియెదుట గూడ నిట్లే గొడవపెట్టకుము! జాగ్రత్తసుమా!

పాంచ — ప్రస్తుతము నాకాకలిగా నున్నది. దాని క్షేమైన నుపాయము చేయుము! ఈపెండ్లిమాటలతో పొట్ట నిండదు.

జయంతి యొక గిన్నెఁడు పిండి జావయుఁ గొంచెము బెల్లము సతినికిఁ బెట్టెను. పాంచకడ్డీ మాటాడకకూర్చుండి యారగించుచుండెను.

౨౧

గౌరాంగి తననాథుఁ డగు యతీశునిగదిలోనికిఁ బిలిచి "మీాతమ్మునికి బెండ్లియఁట గాదా?" అని ప్రశ్నించెను.

యతీ — ఔను. పెండ్లివారు వచ్చినారు?

గౌరాం — కట్న మేమిచ్చెదరు?

యతీ — ఏమియు నియ్యలేరు; పిల్లకుఁ దండ్రి లేఁడు; మామలు పెండ్లి చేయవలయును; వారిస్థితియును బాగుగలేదు.

గౌరాం — ఖర్చులన్నియు మీారే పెట్టుకొనవలసినదా?

యతీ — ఔను.

గౌరాం — డబ్బెక్కడిది?

యతీ — అదియే యాలోచన! ఇఁక బిల్లవానిని బెండ్లి లేకుండ నుంపఁగూడదు; పెండ్లి చేయక తప్పదు; మంచిసంబంధము వచ్చినది. ఇది చేసికొనుట మనకును గౌరవమే—

గౌరాం — ఔను నిజమే! డబ్బుమాట!

యతీ — అందుకే మఱి! చూడుము! నీవిప్పు డొకపని చేయవలెను.

గౌరాం — నేనేపనియును జేయను. నాకేమాటయుఁ జెప్పవలదు.

యతీ — మఱేమియుఁ గాదు. ఒకమాట!

గౌరాం — ఏమది?

యతీ — నేనీసారి తెచ్చిన సొమ్మునొఱకు నీవు లోభింపవలదు. దానితో నింటికర్చులును, బెండ్లికర్చులునుగూడ నైపోవును.

గౌరాం — మీారు నన్ను మఱపించుచున్నారా? నేనెన్నఁడు

నట్లు చేయనీయను ! అందులో నేబదిరూపాయల కంటె నొక్కపైసయైన నేనధికముగ నీయను. పెండ్లి సంబరమే గాని పిల్లవానిమాట యేమైన భావించుచున్నారా ?

యతీ — రేపు చైత్రమాసములో వచ్చు డబ్బంతయు, నీవే తీసికొనుము.

గౌరాం — నాచేతిలోఁబడినది మరల నేనీయను. నాబిడ్డ నెవరు చూచెదరు ?

యతీ — అట్లయినచోఁ బెండ్లివారి కేమని చెప్పుమందువు ?

గౌరాం — మీయిష్టము వచ్చినట్లు—

యతీశుఁడు వికలహృదయముతో చండీమండపమునకుఁ బోయెను. అప్పుడు దేవమహాశయుఁడు "యతీశబాబూ ! ఈవివాహము చేయుట మీయందఱికి నంగీకారమేనా ?" అని ప్రశ్నించెను.

యతీ — పెండ్లి చేయుటకు సమ్మతమే — కాని వైశాఖ మాసమున గాని చేయుట కుదురదు.

దేవ — అదియెట్లు ? ఈడువచ్చినపిల్ల ! ఈనెలలోనే వివాహము కావలెను. అట్లు చేయుటకు మీకభ్యంతర మేమి ?

యతీ — కడసారితమ్ముని పెండ్లి : బంధువు లందఱును రావలయును. మొత్తముమీఁద వైశాఖమునఁ గాని చేయుట కవకాశము లేదు.

దానితో పెండ్లివారియాశ వదలిపోయినది. వారారాత్రి భోజనము చేసి వెడలిపోయిరి.

౨౨

ఆ పల్లెటూరికి బట్టలమ్ముకొను వర్తకుఁ డొకఁడు వచ్చెను. ఆతఁడు చండీమండపమున నంగడి పెట్టి శాలువలు, దుప్పటులు, కోట్లు, బనియనులు మొదలగు శీతకాలపు బట్టలను విక్రయించుచుండెను. గ్రామస్థు

ఎప్పటికిఁ గాఁపలసినవానిని వారు కొని తీసికొనుచుండిరి. పాంచకడికి కప్పుకొనుట కంబళియును లేదు. అందుచే నాతఁడు పదునాల్గురూపాయల విలువగలదొకటి శాలువను దీసికొని తల్లియొద్దకుఁ బోయి యామెకు జూపించి యిట్లు "అమ్మా! నాకుఁ గప్పుకొనుటకు లేదు. అందుచే దీనిని దీసికొని వచ్చితిని" అని చెప్పెను.

రమా — డబ్బుమాట ?

పాంచ — పెద్దన్నయ్య యెక్కడ నున్నాఁడు ?

రమా — వీథిలోనికిఁ బోయినాఁడు.

పాంచ — చిన్నన్నయ్య ?

రమా — ఇంటిలోనే యున్నాఁడు.

పాంచ — ఒకసారి పిలువుము !

రమా — ఎందుకు ? డబ్బిచ్చుననియా ? అయ్యో ! కర్మమా ! డబ్బు వాని కెక్కడనుండి వచ్చును ?

పాంచ — కాదమ్మా! బేరము సరిగా నున్నదో లేదో చూపించెదను.

రమాదేవి క్షితీశుని బిలిచెను. అతఁ డచ్చటికి వచ్చెను. రమాదేవి యాతనిం గాంచి "ఈవెఱ్ఱివాఁ డెట్టిపని చేసినాఁడో చూచితివా ?" అనియెను.

పాంచ — అన్నయ్యా ! కప్పుకొనుటకులేక యీశాలువ తెచ్చినాను. ఇది యెంతవిలువ చేయునో చెప్పుము !

క్షితీశుఁడు శాలువను బాగుగఁ బరీక్షించి "ఎంతసొమ్మని చెప్పినాఁడు ?" అని యడిగెను.

పాంచ — ఎంతకుఁ దీసికొనవచ్చును ?

క్షితీ — ఇరువదిరూపాయలు.

పాంచ — పదునాలుగురూపాయలఁట ! చౌక గాదా ?

క్షితీ — సరే — డబ్బెక్కడిది ?

పాంచ — పెద్దన్నయ్య యిచ్చును.

క్షితీశుఁడామాటకుబదులుచెప్పక వెడలిపోయెను. అప్పుడు రెండవ కోడలగు గౌరాంగి యాత్రోవనే లోనికిఁ బోవుచుండఁగా రమాదేవి యామెను బిలిచి "అమ్మా! నీబుల్లిమఱఁది శాలువ దెచ్చుకొన్నాఁడు. నీ వుంచుమని చెప్పినచో నట్లే యుంచుకొనును" అనియెను.

గౌరాం — (మొగము త్రిప్పుచు) నేను చెప్పుట యేమి?

రమా — మఱేమియు లేదు. నీకిష్టమైనచో వాఁడుదానిని దీసికొనును. నీవు వానిని గన్నబిడ్డవలెఁ జూచుకొనుచున్నావు. నీవు తలఁచుకొన్నచో వానికి శాలువ దొరకును. డబ్బులేకుండ నది యెట్లు వచ్చును! నీవే చెప్పుము?

గౌరాం — డబ్బా? ఎంత వెఱ్ఱిబాగులదానవమ్మా? నాకు డబ్బెక్కడనుండి వచ్చును? మీఅబ్బాయి యింటికి వచ్చినతరువాత నేమైన నున్నచో ఆయనయే యిచ్చును.

పాంచ — వదినే! నీపాదములపైఁ బడియెదను. పదునాలుగు రూపాయలకుఁ జూచుకొనక దయచేయుము. నేను చలిచేఁ జచ్చిపోవుచున్నాను. ఈదరిద్రునకు శీతవస్త్రదానము చేసి యక్షయపుణ్యమును సంపాదించుకొనుము!

గౌరాం — అబ్బాయీ! నీకు దారిద్ర్యమేమి? నాచేతిలో డబ్బు లేదు. ఉన్నచో నియ్యకపోదునా?

పాంచ — చేతిలో డబ్బెవ్వరికి నుండదు — పెట్టెలో నుండును.

గౌరాం — నే నసత్యమాడుట లేదు. నిజముగా నాచేతనొకదమ్మిడియైన లేదు. ఇంతలో నటకు యతీశుఁడు వచ్చుటచే గౌరాంగి వెడలిపోయెను. అతఁడు శాలువను జూచి యంతయును విని "ఇది బాగుగనే యున్నది. కాని డబ్బు చూచుకొనకుండ నూరక తెచ్చితి వేమి? తిరిగి యిచ్చివేయుటయు బాగుగ నుండదు. ఏమి చేయుదును? నాయొద్ద

సొమ్ము లేదు." అని చెప్పుచుఁ దనగదిలోనికిఁ బోయెను. భార్యయగు గౌరాంగి నెట్లయిన బ్రతిమాలి యడిగి రూపాయలు తెచ్చియియ్యవలయునని యాతఁడు తలంచెను. కాని యాయూహ కేవలము నిష్ఫలమైపోయెను.

అప్పుడు పాంచకడీ తల్లిం గాంచి దీనస్వరముతో "అమ్మా! తిరిగి యిచ్చివైచి వచ్చెదను!" అనియెను. తల్లికన్నీరు చిలుకుచు "నేనేమి చెప్పుదును తండ్రీ! నేను వట్టి అమ్మనుమాత్రమే – నీ యెట్టికోరికనైనను దీర్చుటకు నాకీజన్మమున శక్తి లేదు బాబూ" అనియెను.

చాలసేపటినుండి శాంతిదేవి వంటయింటనుండి గృహకృత్యములలో నిమగ్నయై యుండెను. ఆమె పనులు పూర్తియైనవి గాని గుమ్మము నొద్ద నందఱను నిలిచి సంభాషించుచుండుటచే నామె యీవలికి రాఁజాలకపోయెను. కాని యాసంభాషణము లన్నియు నామె చెవులఁబడుచుండెను. ఇప్పుడామె యత్తగారి కన్నీటినిజూచి, మఱఁదిగారి దీనాలాపము నాలించి చాల బాధపడియెను. పాంచకడీ యాశాలువను రెండు మూడుసారులు త్రిప్పిత్రిప్పిచూచి "ఓశాలువా! నీవు నాదానవైతివి కాదు పొమ్మ! ఎవ్వరు ధనవంతులో వారిమీఁదికే యెక్కిపొమ్మ!" అనిపల్కుచు గుమ్మపుమెట్లను దిగెను.

ఆతఁడు పోవుచుండుటం గాంచి శాంతిదేవి తత్తరముతో నత్తగారిం బిలిచి "అమ్మా! ఆయనను బిలువుఁడు" అనియెను.

రమాదేవి శాంతిమొగమువంక జూచి "ఎందుకు?" అనెను."

శాంతి – వెళ్ళిపోవుచున్నారు! ముందుగాఁ బిలువుఁడు.

రమాదేవి పాంచకడీని బిలిచెను. పాంచకడీ తిరిగి వచ్చి యెందు కమ్మా యని యడిగెను. శాంతిదేవి చేతుల నరగిపోయిన రెండు బంగరుగాజు లున్నవి. శాంతి వానిని దీసి గుమ్మముమీఁద నుంచి మరల లోపలికిఁ బోయెను. పాంచకడీ వానింగాంచి "ఈ గాజులెందుకు? చేతికి

దొడుగు కొనుటకా!" అనిప్రశ్నించెను.

రమాదేవి గృహమధ్యమునఁబ్రవేశించి శాంతిదేవింగాంచి "అమ్మా! అవి యెందుకు?" అని ప్రశ్నించెను.

శాంతి — ఆగాజులు కుదువపెట్టి కావలసిన సొమ్ముదీసికొని శాలువును దీసికొమ్మనెను!

రమాదేవికన్నులనీరు నిండిపోయెను. ఆమె దీర్ఘశ్వాసమును విడుచుచు శాంతిచెప్పినమాటను పాంచకడీకి వినిపించెను. పాంచకడీ యట్లు చేయుట కెంతమాత్రము నంగీకరింపక శాలువును వర్తకుని కిచ్చివైచుటకై వెడలిపోయెను.

23

యతీశుఁడిక నుద్యోగమున కూరువిడిచి పోవలసియుండెను. అతఁడట్లు పోవుటకు ముందునాఁడు తల్లిక్షితీశుని బిలిచి కుటుంబవ్యాపారమునుగూర్చి ప్రస్తావించుచుండెను. అప్పుడు క్షితీశుఁడు "వ్యవసాయము వలన నీక ప్రయోజనములేదు. రెండేండ్లు చాల కష్టపడితిని. లాభము లేక పోయినది. వర్షములులేక పండుట లేదు" అనియెను.

యతీ — లాభము లేకున్నచో వ్యవసాయము కట్టిపెట్టి యెవ్వారికైన నిచ్చివేయుము.

క్షితీ — కృషి లేకున్నచో నీసంసారము గడపుటయు, భృత్యులకు జీత మిచ్చుటయు నావలనఁ గానేరదు.

యతీ — అట్లయినచో నీవిప్పు డేమి చేయఁదలఁచితివి?

క్షితీ — ఎక్కడనైకైన బోయి యుద్యోగము సంపాదింపవలె నను కొనుచున్నాను. నాభార్యను అత్తగారు పంపుమన్నారు. ఆమె నక్కడకు బంపెదను.

యతీ — అదేమి? ఉద్యోగమునకై నీ వెటనైన యత్నించుటకుఁ బొమ్ము! కాని యామెను బుట్టినింటికిఁ బంపుటయెందుకు?

క్షితీ — ఇంటిలోనివారి కైకమత్యము కుదురనప్పుడామె నిట నుంచి నేను పోవుట యెట్లు?

యతీ — అది యెవ్వరితప్పో నీవాలోచించితివా?

క్షితీ — ఎవ్వరిదోష మైననేమి? ఆమె యిటనుండుట కవకాశము లేదు.

యతీ — నీ వెప్పుడు పోఁదలఁచితివి?

క్షితీ — ఈనెలలోనే యామెనుబుట్టినింటికి బంపివైచి తరువాత నేను బోయెదను.

యతీ — మఱదలి నిప్పుడు పుట్టినింటికిఁబంపివైచుట బాగుగ లేదు.

క్షితీ — అదృష్టము బాగుగ లేనప్పు డెక్కడకుఁబోయిన నొక్కటే యని నే నెఱుఁగుదును. కాని యేమిచేయుదును? ఈయింటిలో నెవ్వరికి నామెయం దిష్టములేదు. ఇట్టిస్థితిలో నామె నింటనుంచిపోవుట యెట్లు?

యతీ — అమ్మ యున్నంతవఱ కీవిషయమున నట్టి సంశయము పడుటకును గారణము లేదు.

క్షితీ — అమ్మకూడ నీవిషయమునఁ గలుగఁజేసికొనుట లేదు.

యతీశుఁడు తల్లివంకఁ జూచెను. అప్పుడు రమాదేవి "ఏమి చేయుదును బాబూ! ఈముసలితనములో నేనీ గొడవలన్నియును నెత్తిఁ బెట్టుకొనఁ జాలకున్నాను. ఏమైనను శివమోహిని యొకరిమాట విను నట్టిది గాదు" అనెను.

క్షితీ — అమ్మా! నీవుకూడఁ దప్పంతయు నామెదే యనుచున్నావు. నీవించుక ప్రేమ చూపింపఁగలిగి యున్నచో గుటుంబ మింతవఱ కెందుకుఁ జెడిపోవును?

రమా — నేనందఱి నెట్లు ప్రేమించుచున్నానో, శివమోహినినిగూడ నట్లే ప్రేమించుచున్నాను. ఇంకేమిచేయవలెనో నాకుఁ దెలియదు. నా కందఱును సమానమే —

క్షితీ — కాదమ్మా. నేనన్నియును జూచుచునేయున్నాను. నీ

సందఱి నొకకంటితోఁ జూచుటలేదు.

రమా — బాబూ! నీకైదుగురుబిడ్డలు పుట్టిరి. వారిలో నందఱు నెట్టి సమానులగుదురో నీకుఁ దెలియగలదు. చేతికైదువ్రేళ్లును సమానములు గాదా? ఊరక నాపై తప్పు పెట్టెద వెందుకు?

క్షితీ — నీవు తప్పు చేయుచుంటి వనుట లేదమ్మా! అంతయును నాయదృష్టము తప్పు! ఈజీవితమునందు నాకు శాంతి యనునది లేదు. ఏయుపాయముననైన శాంతి గలుగునేమోయని చూచుచున్నాను.

రమా — భగవంతుఁ డందఱికిని గాలుసేతుల నిచ్చియున్నాఁడు. మంచిచెడ్డలను దెలిసికొను బుద్ధినిగూడ నిచ్చియున్నాఁడు. ఎవరిసుఖమున కొఱకు వారు ప్రయత్నించుటలోఁ దప్పేమున్నది?

రమాదేవి యప్పుడు తల్లి చెప్పవలసినట్లుగాఁ జెప్పలేదు. ఆమాటలను బట్టి క్షితీశుడు తల్లి తన్ను వదలుకొనె నని తలంచెను. యతీశ చంద్రుఁడు కూడ "అమ్మ యిట్లనుట బాగుగ లేదు" అని యనుకొనెను. తనమాట యెంతికఠినముగ నుండెనో రమాదేవి గ్రహింపలేదు. తెలిసినచో నట్లనియే యుండదు. ఇట్టిస్థితిలోఁ దల్లినేమైన నన్నచో క్షితీశుని మనసులో ఘనీభవించియున్న యనహ్యాభావము మఱింత యధికమగునేమో యని యతీశుఁడు మఱి మాటాడలేదు.

క్షితీశుఁడుకూడ నభిమానముతోఁ దల్లిమాటనుగూర్చి మఱి యేమియు ననలేదు. అన్నను బ్రయోజనము లేదని యనుకొనెను. తల్లి కొడుకు లిద్దఱు నాలోచించుకొనియే తన్ను వదలుకొని రని యాతఁ డనుమానించెను. ఇంక నా విషయమున మాటాడినచో వాక్కలహము పెరిగి ప్రధానవిషయముంగూర్చి తగిన నిర్ణయము జరగియే యుండును. కాని యట్లు జరుగలేదు. క్షితీశుఁ డభిమానముతో నోడలు మఱచి పోయెను.

ఆమఱునాఁడు యథాసమయమునందు యతీశచంద్రుఁడు తన

యుద్యోగస్థానములకుఁ బోవుచుండి, [illegible] బండి పట్టుటచే [illegible] [illegible] [illegible]

చిత్ర

వైశాఖమాసము వెళ్ళిపోయినది [illegible] డింకేమి [illegible] ఒక [illegible] [illegible] విషయములు బాగుగ సంస్కరించ [illegible] వారియుద్యోగస్థులు, వారి వ్యవహారములు నెప్పటివలెనే జరుగుచుండెను ఆ పూర్వ పద్ధతులలో నణుమాత్రమైనను బదిలీ [illegible]

వారిపన్నులకు లంచములకు నుద్యోగుల నెలజీతములు [illegible] మిగిలినమాత్రమే. అయినను నట్టియుద్యోగియింటఁ దప్పక యొక భృత్యుఁడు, నొకవంటవాఁడు నుందురు. ఆయుద్యోగిజీతమే నెల కిరువదింటికిఁ దక్కువ యుండదు. అట్టిగౌరవము గలవారి యింటికెంత కావలసి యుండునో చెప్పనక్కఱలేదు. అంతసొమ్మెవారి కెట్లు వచ్చుచున్నది? మొత్తముమీఁదఁ జెప్పవలసిన దేమనఁగా:-- పదిరూపాయల జీతముకో పన్నులనుగ్రహించు నుద్యోగికి సంవత్సరాదాయ మధమ మెనిమిది వందలకుఁ దక్కువయుండదు! ఇంతసొమ్మెక్కడనుండి వచ్చుచున్నది? చినిఁగిన మలినవస్త్రములతో, ఎండిన కడుపులతో, ఇంకిన రక్తముతో నిల్లు లేక, యన్నము లేక దుఃఖరోగగ్రస్తులై దేశమునం దల్లాడుచుండు కృషికుల నుండియే వారి కింతసొమ్మును జేరుచున్నది!

రైతు మూఁడురూపాయల పన్ను చెల్లింపవలసి యున్నచో మూఁడు వాయిదాలకు నొక్కొక్క రూపాయ చొప్పున చెల్లింపవలయును. ఆ సమయములం దెల్ల నుద్యోగికి మఱి యెనిమిదణాలు లంచముగా నీయవలెను. మొత్తము మూఁడు రూపాయల పన్నునకు మఱియొక

[illegible] యతీశునిగాను [illegible] పరమాత్మా! పాపము! [illegible] చాయణ పరిరక్షింపుమనుచుండెను [illegible]

యతీశునకు [illegible] వసతియు [illegible] సామ్రాంతయు [illegible] దొరక [illegible] పైనయైన నాతనికి దొరకలేదు. [illegible] యందున్న భూము లన్నియు నెండిపోయినవి. [illegible] జాలమని రయితులు [illegible] జమీందారు [illegible]. అందుచే నిరుపేద [illegible] నకీలుగా నుండెను. ఆతఁడు [illegible] సేయుచుండఁ జేసెను. జమీందారు వానిపై [illegible] వేయించెను.

తెలివితక్కువ [illegible] పెద్దపులిని మేల్కొలిపినట్లయ్యెను. జమీందారు వారిపనికి [illegible] బాధపెట్టఁ దొడంగెను. రైతులందఱును పల్లెవిడిచి పోవుచుండిరి. పెద్ద రయితులకు నకీలు వారి కాశ్రయమిచ్చి దిగులు తీర్చుచు నభియోగమును నడపించుచుండెను. ఆ గొడవల వలన యతీశునకు పట్నము పోవుట లేదు సరిగదా — నిమిషమైన దీరిక లేకుండ న్యాయస్థానముల వెంటఁ దిరుగాడవలసి వచ్చెను. అందుచే నాతని కొక్కనాఁడైన నింటికి వచ్చుట కవకాశము గలుగలేదు.

ఈసారికూడ ధాన్యము పండలేదు. [illegible] డిల్లువిడిచి పోయెను. యతీశుఁ డేమియును బంపలేదు. సంసారయాత్ర చటాలున నాఁగిపోయెను. దినము గడుపుట దుస్తరముగా నుండెను. అప్పుడు తల్లి రమాదేవి యతీశున కొక యుత్తరము వ్రాయించి పంపెను. పోయిన మనుష్యుఁడు యతీశునినుండి ప్రత్యుత్తరమును దీసికొని వచ్చెను. పాంచకడీ యా యుత్తరమును దల్లికిఁ జదివి వినిపించెను. అదియిట్లున్నది —

"నా కిప్పు డొక దమ్మిడీయైనఁ బంపుట కవకాశము లేదు. అప్పు చేసి కుటుంబమును గడుపుకొను చుండుఁడు. దేవునిదయ గలిగినప్పు డెట్లో తీర్చికొన వచ్చును —" అని.

రమాదేవి నెత్తిపైఁ జేతులుంచుకొని కూలఁబడి పోయెను. ఆఁడుదాని కిప్పు డెవ్వ రిచ్చెదరు? ఒకటి రెండు రూపాయలతో సరిపడునా? యతీశుఁ డెప్పటికి డబ్బు పంపునో వ్రాయలేదు. ఎంత తక్కువయైన సంసారమునకు నెలకు నలుబది యేఁబది రూపాయలు కావలెను. రమాదేవి రెండవ కోడలు గౌరాంగిని బిలిచెను. ఆమె వచ్చినంతనే యతీశుఁడు వ్రాసిన సంగతి యామెకు వినిపించెను.

గౌరాం — సరే. అందుకు నేనేమి చేయుదును? మీరే యాలోచింపుఁడు! చూడుఁడు! ఇట్టి సమయమునఁ జిన్నమఱఁది యప్పుడప్పుడు కొంచెము కొంచెముగఁ బంపుచున్నచో నెంత బాగుగ నుండును? ఒక్క మనుష్యుఁడు! ఎంత బరువని మోయఁగలుగును? ఏదో యనర్థము తటస్థించుట చేతనే ఆయన యిట్లు వ్రాసియుందురు. లేకున్నచో నింతకాలము నుండియు నొడలి రక్తమును నీరు చేసికొని సంపాదించి పంపుచుండుట లేదా?

రమాదేవి దీర్ఘశ్వాసమును విడుచుచు "అమ్మా! నా కేమియును దెలియదు. దానేశుఁడు మనకుఁ జేయవలసిన దంతయు బాగుగనే చేసినాఁడు. వాఁడు గొప్పవాఁడై మనల నందఱిని సుఖపెట్టునని యాశపడితిమి! అంతయు నస్తవ్యస్తమై పోయినది. దాని కేమి? ఇప్పుడేమి చేయవలెనో యుపాయము చెప్పుము తల్లీ!" అనియెను.

గౌరాం — నేనేమి చెప్పఁగలను. మీ కంటె బుద్ధిమంతురాల ననియా యడుగు చున్నారు?

రమా — ఇప్పుడు నీ కంటె నితరాధార మేదియు లేదు తల్లీ! తిండి లేక యింటివా రందఱును మాడి చావవలసిన దేనా!

గౌరాం — అదేమమ్మా! మా యమ్మగారు మీ కిప్పటికైన సంకేతమువాట తెచ్చి నాకిచ్చె ననుకొనుచున్నారా?

రమా — వాసిజీత మంతయు సంసారమునకే యగుచున్నది. నీ కెక్కడనుండి తెచ్చియిచ్చు నని నేననుకొందును.

గౌరాం — అట్లయినచో నన్నిప్పు డేమి చేయుమందురు?

రమా — ఆనాడు శాంతిదేవి తనచేతి రెండుగాజుల నిచ్చినది. వానిని దాకట్టుంచి నలువది రూపాయలు దెప్పించితిని. దానితో నెట్లో యీనెల గడచినది.

గౌరాం — అయిన నిప్పు డేమందురు?

రమా — నీవేదియైన నొక వస్తువు నిమ్ము.

గౌరాం — వస్తువా? కావలసినన్ని నగలు! ఈ రెండుగాజులును, మెడలోని యీగొలుసును! ఇంతేనా? ప్రాణముండఁగా నేను విని నియ్యఁజాలను.

రమా — శాంతి చిన్నపిల్లయైనను సంసారవుగష్టము చూడలేక యిచ్చినది.

గౌరాం — ఇయ్యకేమి! ఆవిడకు ధైర్య మున్నది. ఆమెమగఁడు నూటయేఁబదిరూపాయల జీతగాఁడు.

రమా — అయ్యోపాపమా! ఆ గడన దానికేమివచ్చినది. దానేనుఁ డొక రూపాయయైన నామెకుఁ బంపినాఁడా?

గౌరాం — ఇప్పుడుగాకున్న నెప్పటికైన నిచ్చునని యాశ యున్నది. క్రమముగా నాతఁడు గొప్పవాఁ డగును; చాలజీతము సంపాదించును; క్రమముగా నామె సుఖపడఁగలదు!

నిత్యానందమూర్తి యగు పాంచకడీ యప్పుడు నవ్వుచు "ఇన్నిమాట లెందుక మ్మా! ఏమైన నీయఁదలఁచినచో నిచ్చివేయుము. ఇయ్యకున్నచో లోపలికిఁబోయి రామాయణము చదువుకొనుము.

గౌరాంగి ముందుపడుచు రక్తనేత్రములతో, వికృతకంఠముతో

"నా కిప్పు డొక దమ్మిడియైనఁ బంపుట కవకాశము లేదు. అప్పు జేసి కుటుంబమును గడుపుకొను చుండుఁడు. దేవునిదయ గలిగినప్పు డెట్లో తీర్చికొన వచ్చును –" అని.

రమాదేవి నెత్తిపైఁ జేతులుంచుకొని కూలఁబడి పోయెను. అఁడుదాని కప్పివ్వ రిచ్చెదరు? ఒకటి రెండు రూపాయలతో నరిపడునా? యతీశుఁ డెప్పటికి డబ్బు పంపునో వ్రాయలేదు. ఎంత తక్కువయైన సంసారము నకు నెలకు నలుబది యేఁబది రూపాయలు కావలెను. రమాదేవి రెండవ కోడలు గౌరాంగిని బిలిచెను. ఆమె వచ్చినంతనే యతీశుఁడు వ్రాసిన సంగతి యామెకు వినిపించెను.

గౌరాం – సరే. అందుకు నేనేమి చేయుదును? మీరే యాలో చింపుఁడు! చూడుఁడు! ఇట్టి సమయమునఁ జిన్నమఱఁది యప్పు డప్పుడు కొంచెము కొంచెముగఁ బంపుచున్నచో నెంత బాగుగ నుండును? ఒక్క మనుష్యుఁడు! ఎంత బరువని మోయఁగలుగును? ఏదో యనర్థము తటస్థించుట చేతనే ఆయన యిట్లు వ్రాసియుందురు. లేకున్నచో నింతకాలము నుండియు నొడలి రక్తమును నీరు చేసికొని సంపాదించి పంపుచుండుట లేదా!

రమాదేవి దీర్ఘశ్వాసమును విడుచుచు "అమ్మా! నా కేమియును దెలియదు. దానేశుఁడు మనకుఁ జేయవలసిన దంతయు బాగుగనే చేసి నాఁడు. వాఁడు గొప్పవాఁడై మనల నందఱిని సుఖపెట్టునని యాశ పడితిమి! అంతయు నస్తవ్యస్తమై పోయినది. దాని కేమి? ఇప్పుడేమి చేయవలెనో యుపాయము చెప్పుము తల్లీ!" అనియెను.

గౌరాం – నేనేమి చెప్పఁగలను. మీకంటె బుద్ధిమంతురాల ననియా, యడుగు చున్నారు?

రమా – ఇప్పుడు నీ కంటె నితరాధార మేదియు లేదు తల్లీ! తిండి [illegible] యింటివా రందఱును మాడి చావవలసిన దేనా!

గౌరాం — అదేమన్నా? మీరాయణ్ణెయి యెప్పుడైన నింతమూట తెచ్చి నాకిచ్చె ననుకొనుచున్నారా?

రమా — వానిజీత మంతయు సంసారమునకే యగుచున్నది. నీ కెక్కడనుండి తెచ్చియిచ్చు నని నేననుకొందును?

గౌరాం — అట్లయినచో నన్నిప్పు డేమి చేయుమందురు?

రమా — ఆనాఁడు శాంతిదేవి తనచేతి రెండుగాజుల నిచ్చినది. వానిని దాకట్టుంచి నలువది రూపాయలు దెప్పించితిని. దానితో నెట్లో యీనెల గడచినది.

గౌరాం — అయిన నిప్పు డేమందురు?

రమా — నీవేదియైన నొక వస్తువు నిమ్ము.

గౌరాం — వస్తువా? కావలసినన్ని నగలు! ఈ రెండుగాజులును, మెడలోని యీగొలుసును! ఇంతేనా? ప్రాణముండఁగా నేను విని నీయఁజాలను.

రమా — శాంతి చిన్నపిల్లయైనను సంసారపుగష్టము చూడలేక యిచ్చినది.

గౌరాం — ఇయ్యకేమి! ఆవిడకు ధైర్య మున్నది. ఆమెమగఁడు నూటయేఁబదిరూపాయల జీతగాఁడు.

రమా — అయ్యోపాపమా! ఆ గడన దానికేమివచ్చినది. దానేఁడొక రూపాయయైన నామెకుఁ బంపినాఁడా?

గౌరాం — ఇప్పుడుగాకున్న నెప్పటికైన నిచ్చునని యాశ యున్నది. క్రమముగా నాతఁడు గొప్పవాఁ డగును; చాలజీతము సంపాదించును; క్రమముగా నామె సుఖపడఁగలదు!

నిత్యానందమూర్తి యగు పాంచకడీ యప్పుడు నవ్వుచు "ఇన్ని మాట లెందుకమ్మా! ఏమైన నీయఁదలఁచినచో నిచ్చివేయుము. ఇయ్యకున్నచో లోపలికిఁబోయి రామాయణము చదువుకొనుము.

గౌరాంగి మండుపడుచు రక్తనేత్రములతో, వికృతకంఠముతో

“ఏమంటివి? నన్నింత నీచముగ నధిక్షేపించుటా! నేను యింటిదాసినిగాను! నన్నిట్లవమానించెదవా! ఛీఛీ! ఇఁక నేనీయింటనుండను. ఈబిడ్డను జంకఁ బెట్టుకొని పుట్టినింటికిఁ బోయెదను. తల్లిదండ్రులు లేకపోయినను నా యన్నకొడుకున్నాఁడు. వాఁడుమాకుఁబట్టెడన్నము పెట్టలేకపోఁడు! వారంత దరిద్రులుగారు. అబ్బా, నాకీ గొడవెందుకు? రామాయణము చదువుకొనుచుఁ గూర్చుండును” అనెను.

రమా — ఈవెఱ్ఱివానిమాట కింతకోపమెందుకమ్మా! నీయొడిలోని బిడ్డవంటి వాఁడు గాఁడా?

అప్పటికిని పాంచకడీ యూరకుండలేదు. ఆతఁడట్లే నవ్వుచు “రామాయణము గాకున్న మహాభారతము చదువుకొనుము” అనెను.

రాంగి క్రోధముతో గర్జించుచు “ఏమిపాంచకడీ! నోటికి వచ్చిన ట్లెల్ల మాటాడుచున్నావు! నీకు నాతోఁ బరిహాసమా?” అని యదలించెను.

పాంచకడీ యేమియుఁ జలింపక “ఎందు కా కేకలు! పాంచకడీ యెవ్వ రనుకొన్నావు? గొంతుచించుకొని గోలపెట్టువారి పాలిఁటికి కాల యముఁడు” అనియెను.

గౌరాంగి కన్ను లెఱ్ఱజేసికొని “ఓరీ! నాబిడ్డను దిట్టుచున్నావా! వానిపాలిటియముఁడ వయ్యెదవా? కూరుచుండి తినువానికిఁ బిల్లలను జంపుటకంటెఁ బని యేమున్నది! మీయందఱకిని శచీశుఁడు చావ వలయు నని యున్నది. వాఁడు చచ్చినచో మీకు వచ్చినలాభ మేమి?” అనియెను.

స్వచ్ఛనిర్మలదర్పణము ధూమాచ్ఛన్న మయ్యెను! నిత్యానంద ప్రఫుల్ల మగుపాంచకడీవదనకమలము వాఁడిపోయెను. ఆతని నయన ద్వయము శోకజలప్రపూరిత మైపోయెను. ఆతఁడు దుఃఖకంపితస్వరముతో “నేను శచీశుని జంపుదునా? వదినే! ఏల నన్నిట్టిమాటలతో వేధించె

దవు ? '' అనెను.

గౌరాం — ఓహూ ! తమభిప్రాయము లన్నియు నాకుఁ దెలియకపో లేదు. ఇఁక నీప్రేమనటనములవలనఁ బ్రయోజనము లేదు. ఒక్కపూట భోజనము తెచ్చి పెట్టినపాపమునఁ బోనివారే యిన్ని మాట లనుచున్నారు. నిజముగఁ బెట్టిపోషించువారే యైనచో మీ రింకను నేమి చేయుదురో !

రమా — అమ్మా ! వారేమన్నారు తల్లీ ! అకారణముగా నిన్ని యమంగళవాక్యము లెందుకమ్మా ?

గౌరాం — ఇంకేమనవలయును ? నేనూరక గోల పెట్టుచుంటినా ? తెలిసిపోయినది ! ఒకటిరెండు నెలలు నామగఁడు డబ్బు పంపనంతమాత్రమున మీకు నేనును నాబిడ్డయుఁ గంఠపాశముల మైపోయితిమి ! మీ కిష్టములేనప్పుడు నేను మీతోఁ గలసి యుండు టెందుకు ? ఏదో విధముగా దినమున నొక్కపూటయే తినుచుఁ బ్రత్యేకముగఁ గాలక్షేపము చేసికొనుచుందును.

రమా — అమ్మా ! అట్లయినచో పాంచకడీని వేఱుచేసివైచెదవా ?

గౌరాం — నేనెవ్వరిని వేఱుచేయఁగలను ? మీకు బరువై యుంటిని గావున, నేనే వేఱుగ నుండెదను !

౧౫

గౌరాంగి యిఁక నచ్చట నిలువలేదు. వివిధవాక్యోపవాక్యములచే విజృంభించుచున్న యప్పటికలహము నుపసంహరించి వెడలిపోయెను. "పాంచకడీ యొకదమ్మిడీనైన సంపాదించుట లేదు ! కేవలము నన్నగారు రక్తము నీరుచేసికొని గడించిన సొమ్మును కూర్చుండి హాయిగ దినుటయే యాతనిపని ! అందఱిపై నధికారమును జూపుచు నిష్టము వచ్చినట్లదలించి యధిక్షేపించుచుండును. ఎవ్వరైన నెదురు చెప్పినచో దిరుగఁబడి కొట్టవచ్చును !..! వాని కంత పొగరు, అంతమొగసిపాటు ! ఇది యీ యుపసంహారభాగమునందలి సారాంశము !!

పాంచకడీ యామాటలన్నియును వినెను. అశ్రుసిక్తనయనములతో శోకతప్తగృష్టులతో నాతఁడు తల్లివంకజూచి "అమ్మా! నేను పడకనుండి లేచుటలోపనే యెవరిని చూచితినో! ఇంతపని జరగినది. ఏమోనమ్మా! నాకిఁక యింతయు బాగుగ లేదు. ఇంటఁ గూర్చుండి యీగొడవ లన్నియు దెచ్చుకొనుటకంటె నొంటిగాఁబోయి యుండుట మంచిది. విజనస్థానమందుండి ప్రాణాయామసాధనము చేసికొనుచు మాతృచరణచింతచే శాంతిసుఖమును బడయఁదలచితిని!" అనియెను.

ఇట్లు చెప్పి పాంచకడీ వాకిటినుండి వెడలిపోవుచుండెను. వానిని జూచి తల్లికడ నున్నశచీశుఁడు "నేనును బుల్లినాన్నతోఁ బోయెదను" అనుచు గునగున నవ్వుచుండెను. పాంచకడీ దుఃఖ మంతయును మాయమైపోయెను. ఆతఁడు చేతులు చాచి యెత్తుకొనుటకై రమ్మని శచీశుని బిలుచుచుండెను. కాని యాపని జరుగలేదు — ఇంతలో గౌరాంగి చటాలున డేగవలె వచ్చి యాబాలకు నెత్తుకొని తీసుకొనిపోవుచుండెను. తల్లిచంకనుండి శచీశుఁడు నేనుపోయెద నని యేడువఁ దొడంగెను. అప్పు డామె కుమారుని పాలబుగ్గపైఁ జెంపకాయ వైచి "ఇఁక నీవెఱ్ఱి గారాములు పనికిరావు. నీచావు గోగువారితోఁ బోవుట కింత తత్తర మెందుకు! చచ్చిన నా యొడియందే చావుము!" అని యదలించుచు నామె గదిలోనికి బిడ్డను దీసికొని పోయెను.

పినతండ్రి యెత్తుకొనుటకై యేడ్చుచున్న శచీశున కా చపేటాఘాతము మరింత దుఃఖమునకుఁ గారణమయ్యెను. అప్పుడు శచీశుని యేడ్పుతో నిల్లంతయును బ్రతిధ్వనించెను. లోపలినుండి వదినె బిడ్డను బంపు నేమో యని పాంచకడీ యింకను నటనిలువఁబడి యెదురుచూచుచుండెను. కాని, గౌరాంగి దబాలునఁ దలుపు మూసి వైచికొనెను. ఇఁకఁ బాంచకడీ నిలువఁజాలక దుఃఖవిదీర్ణ హృదయముతోఁ దల్లియగు రమాదేవిచెంతకుఁ దిరిగి వచ్చుచుండెను.

రమాదేవి పైఁటచెంగుతోఁ గన్నీరు దుడిచికొనుచుఁ గూర్చుండి యుండెను. శాంతిదేవి యామె చెంతకు వచ్చి "అమ్మా! ఏడిచి యేమి చేయుదుము! రండు లోనికిఁ బోదము!" అని యూఱడించెను.

రమాదేవి నిట్టూర్పు విడిచి "దుఃఖము గాక యేమున్నది? నిర్భాగ్యులకు గత్యంతరము లేదు. అబ్బా! నిర్భాగ్యుఁడును, మూర్ఖుఁడు నగు పాంచకడీని దలఁచినంతనే గుండె పగిలిపోవుచున్నది! ఆకుఱ్ఱవానికి దిక్కేఁ-మున్నదమ్మా!" అని విలపింపఁదొడఁగెను.

శాంతి యామె కన్నీరుఁదుడుచుచు "అమ్మా! ఆయన మగవాఁడు. ఆయనకొఱకు విచార మెందుకు? మన మాఁడువాళ్ళము. ఇల్లు దాటి వెలుపలికిఁ బోఁజాలము! ఎన్నికష్టములైనను సహించి యింటఁ గూర్చుండుట మనకుఁ గాని మగవారి కేమమ్మా?" అని బోధించెను.

ఇంతలో విషణ్ణవదనముతో వగర్చుకొనుచుఁ బాంచకడీ యటకు వచ్చెను. శాంతిదేవి యటనుండి కొంచెమెడముగఁ బోయెను. రమాదేవి పాంచకడీ మొగము చూచి యుద్విగ్నస్వరముతో "ఏమిబాబూ! ఏమైనది?" అని ప్రశ్నించెను.

పాంచ — ఏమియును లేదు. నేనిఁక నీ యింటిలో నుండఁజాలనమ్మా!

రమా — ఏమి? ఇంతయాకస్మికముగానేమి జరగినది? ఎక్కడకుఁ బోయెదవు?

పాంచకడీ బాలకునివలె నేడువ నారంభించెను. జన్మమెత్తిన తరువాత నింతటి హృదయవిదారకంబగు దీనస్వరముతో నాతఁడింతగా నేడ్చుట కిదియే ప్రథమపర్యాయము! ఆతఁ డక్లే యేడ్చుచు "వదినె — నాగుండెలమీఁది బంగారు బొమ్మను — నాశచీశుని నాకడకు రానీయకుండ తీసికొని పోయినది." అని చెప్పెను.

రమా — దానిబిడ్డ నది తీసికొన్నది. అందుకు నీవేడ్చుట ల్యేమి?

పాంచ — కాదు! శచీశుఁ నాప్రాణమునకుఁ బ్రాణము! వదినె

నా ప్రాణబంధమును గుంజివైచి తీసికొనిపోయినది. ఇక నేనీయింట నుండఁజాలను.

రమాదేవి కేడువసాగెను. ఆమె దుఃఖించుచునే "నాయనా! నే ననేకకష్టములకుఁ బాలుపడి యున్నాను. ఇక నీవుకూడ విడిచిపోయి నాకు మఱియొకదుఃఖమును గల్పింపకుము తండ్రీ! నేను బ్రదికియున్నంత వఱకును నీవు నాకన్నులయెదుట నుండుము! తరువాత నీయిష్ట మేమి చేయుచునో యట్లు చేయవచ్చును.

పాంచకడీ మఱి మాటాడక నిశ్శబ్దముగా నాలోచించెను. పిమ్మట నాతఁడొకనిట్టూర్పు విడిచి "కడుపునకుఁ దిండి లేకుండ నీ కన్నుల యెదుట నిలిచియుండు టెట్లు? వదినె మాసతిండి కేమియు నిచ్చుట లేదు. ఆమె యన్నయ్య కుత్తరము వ్రాసి వేఱుపెట్టించినచో మనకేక జీవనోపాయ మేమున్నది?" అని ప్రశ్నించెను.

రమా — ఉపాయమేమున్నది నాయెత్తి!

పాంచ — బుల్లి యన్నయ్య యేమి చేయుచున్నాఁడో యింతవఱ కెవ్వరికిని దెలియుట లేదు. ఆతఁ డిల్లు మఱచిపోవుట కేదియో నున్నం ఘటన ముండియుండునని యందఱు ననుకొనుచున్నారు — నేనొక మాట చెప్పఁదలఁచితిని.

రమా — ఏమది?

పాంచ — రేపటిదినమున నేను మజఫరపురమునకుఁ బోయెదను. అన్న వ్యాపార మెట్లున్నదో తెలిసికొని వచ్చెదను. ఏమైన నిచ్చినఁ దీసికొని వచ్చెదను.

రమా — నాయనా ఈవని మాటలతోనగునా? ప్రయాణమునకు ఖర్చో?

అప్పుడు పెద్దకోడలు జయంతి యామాట విని "అత్తయ్యా! నా యొద్ద వెండిచంద్రహారపు గొలుసున్నది. దానిని విక్రయించి కొంత

సాంయంత్రము మనయింటికప్పుక్రింద నచ్చి తిక్కినది పాంచకడీ రైలుకప్పునకు దీసికొనవచ్చును" అని చెప్పి యండటి నొప్పించెను. పాంచకడీ యా హారమును దీసికొని విక్రయించుటకై పోయెను.

౨౬

తొమ్మిదిగంటలకు పాంచకడీ ప్రయాణము. పెద్దవదినె జయంతి యెనిమిదిగంటలకే వంట సిద్ధముగావించెను. పాంచకడీ స్నానము చేసి వచ్చెను గాని భోజనముచేయుట కాతనికి మనసుపుట్టుట లేదు. ఆతని యాకాంక్షిత నయనములు ప్రేమోచ్ఛ్వాసముతో శచీశునికొఱకు నలుదెసలను వెదకుచుండెను. శచీశకుమారుఁడు దగ్గఱ లేకున్నచో నాతని కన్నము రుచింపదు. విశేషించి తనకంఠహారమైన బిడ్డనువిడిచి చాలదూరము పోవలసి యుండెను. మరల నెన్నాళ్లకు ముద్దుబిడ్డ మొుగ మగపడునో! నిన్నటినుండి యాతఁడు శచీశు నెత్తికొనలేదు. ఆతఁడు చంకను లేకుండ పాంచకడీ యింతసే పెప్పుడైన నున్నాఁడా?

"బండివేళ యైనది. భోజనమునకు రమ్ము!" అని జయంతి పిలుచు చుండెను.

పాంచకడీ యిటు నటు చూచుచుండెను. కాని శచీశుఁ డగపడుట లేదు. ఇఁక వేళ లేదని యెంచి యెట్లో వికలహృదయముతో, విషణ్ణ వదనముతో భోజనమునకుఁ బోయెను. "నేను బుల్లినాన్నయొద్ద బువ్వ దిననదను" అను శచీశునిమాట యాతనిచెవులఁ బడెను.

గౌరాంగి శచీశు నెత్తుకొని పినతండ్రికడకుఁ బోనిచ్చుట లేదు. అందుచే నాతఁ డేడువ నారంభించెను. శచీశుని మొదటిమాట విన వచ్చి నప్పటినుండియు పాంచకడీ తలయెత్తి యావంకఁ జూచుచుండెను. తల్లి నెల్లయినఁ దప్పించుకొని పిల్లవాఁడు తనయొద్దకు వచ్చునని యాతని యాశ! కాని గౌరాంగి యాబిడ్డ నెంతమాత్రమును విడువలేదు.

అప్పుడు పాంచకడీ జాలిపడి "వదినే! అబ్బాయిని విడిచిపెట్టుము! వాఁడు లేకున్న నాకు భోజనముసాగదు!" అని ప్రార్థించెను.

గౌరాంగి యేమియు మాటాడ లేదు. వర్షాంధకారాచ్ఛన్నమగు నాకాశమువలె నున్న యామె మొగము చూచి పాంచకడీ యదరిపడెను. గౌరాంగి యేడ్చుచు గోలపెట్టుచున్న యాబాలుని బలవంతముగ గది లోనికిఁ దీసికొని పోవుచుండెను. అందువలన పాంచకడీ హృదయము సంక్షుభిత మైపోయెను. కరుణదృష్టులతో నాతఁడు పెద్దవదినె వంకకుఁ జూచెను. ఆ దృష్టిలో నాతని హృదయమునందలి యవ్యక్త వేదన తల్లి యొడిలో మూర్ఛిల్లుచున్న కుమారుని శూన్యదృష్టివలె జయంతి హృదయమును గరఁగించి వైచెను. అప్పు డామె సకరుణముగా "ఏమి చేయుదుము బాబూ! ఆ గౌరాంగి శరీమం దున్నది మానవరక్తము గాదు! భోజనము చేసి దుర్గాదేవిని స్మరించుకొనుచు నీపనిమీఁద నీవు పొమ్ము! మరల వచ్చినతరువాత నీ శచీశుని నీ వెత్తుకొనవచ్చు" ననెను.

పాంచకడీ మఱి మాటాడక యెట్లో భోజనము చేసి దుస్తులను ధరించి తల్లిపాదములకు నమస్కరించెను. తరువాత వదినెలకుఁ బ్రణామములు చేసి గౌరాంగి రాకకొఱ కెదురుచూచుచుండెను. పోవునప్పు డైన నొక్కసారి శచీశుని మొగము చూడఁగలిగినచో నాతని ప్రాణము చల్లగా నుండియుండును. కాని గౌరాంగి తన గదిలోనుండి బిడ్డను వెలుపలికిఁ బోనీయలేదు.

బండి కిఁక వేళ లేకుండుటచే పాంచకడీ బయలుదేఱెను. కాని యాతఁడు మాటిమాటికిఁ దిరిగితిరిగి వెనుకకుఁ జూచుచునే పోవుచుండెను. "బుల్లినాన్నా! ఆఁగుము! నేనును వచ్చెదను!" అని శచీశుఁ డేడ్చుచుఁ బిలుచుచున్నట్లే యాతనికి వినవచ్చెను. ఆతఁడు మరలఁ దిరిగి చూచెను. కాని యేమున్నది! ఎవ రున్నారు! కేవలము దేవదారు వృక్షములనుండి గాలి రిక్కున వీచెంచుచుండెను.

పొంచకడీ స్టేషనునకుఁ బోవునప్పటికి బండి వచ్చియుండెను.

ఆతఁడు తొందరగా టిక్కెట్టుకొని పోయి బండి నెక్కెను. అచ్చట నుండియే యాతఁడు వీధివైపు చూచెను. అప్పు డాతఁడు తన హృదయమునందు "ఈపాటికి మాపదినె శచీశుని విడిచిపెట్టి యుండును. వాఁ డొంటిగా నాకొఱకు వీధినిబడి వచ్చుచున్నాఁడేమో! అయ్యో! త్రోవలోఁ బశువులు దిరుగుచుండును. దేనికాలిక్రిందనైన వాఁడు పడినచోఁ జూచువా రెవ్వరు? "అమ్మా! సర్వమంగళా! మా శచీశునకు రక్షకురాలవు నీవే!" అని యనుకొనుచుండెను. ప్రబలాశ్రుధారలచే నాతనికి దృష్టివిభ్రమము గలిగెను. ఆ సమయమున భీషణశబ్దముతో బండి పశ్చిమముగా వెడలిపోయెను.

౨౭

రఘునాథపురము చిన్నపల్లెటూరు. అప్పుడు సంధ్యాధూసరచ్ఛాయలు గ్రామ మంతట నావరించి యుండెను. కొబ్బరి, అరటి, మామిడి, పనస మొదలగు ఫలవృక్షములచేఁ బరివేష్టితములగు గ్రామములోని యిండ్లన్నియు నంధకారమున మునిఁగి యుండెను. పశ్చిమాకాశమున మెఱయుచున్న సాంధ్యతారకలు తమ కిరణములచేఁ దమఃపటలమును ఛేదింపవలె నని వ్యర్థప్రయత్నమును గావించుచుండెను.

అప్పుడు చినిఁగిన యొక గొడుగును బుజముపైఁ బెట్టుకొని, పాదరక్షలను జేతఁ బట్టుకొని క్షితీశుఁ డాయాసపడుచు రఘునాథపురమునఁ బ్రవేశించెను. ఆతని మొగము శుష్కించి యుండెను. సర్వాంగములును స్వేదసిక్తములై యుండెను. శరీరము శ్రమక్లిన్నమై యుండెను. రఘునాథపురము క్షితీశుని యత్తవారి యూరు. ఊరినడుమనే వారి యిల్లున్నది. క్షితీశునకు మామగారు లేరు. అత్తగారును, ఇరువురు బావలును, ఇరువురు వదినెలును గలరు. క్షితీశుని మామ కృష్ణదాసు

తన మూడవ తనయ శివమోహినిని క్షితీశున కిచ్చి పెండ్లి గావించెను.

క్షితీశుఁ డాయూరఁ బ్రవేశించినంతనే యూతని కొక రైతు తగపడెను. అతఁడు తన పశువులను బొలమునుండి యింటికిఁ దోలుకొని వచ్చుచుండెను. అతఁడు క్షితీశుఁ గాంచి హర్షోత్ఫుల్లస్వరముతో "అల్లుఁడుగారెక్కడనుండి వచ్చుచున్నారు! ఇంటియొద్ద నందఱును క్షేమమా?" అని ప్రశ్నించెను.

క్షితీశుఁడు పథశ్రమచే నూర్పుచు "నే నింటియొద్దనుండి వచ్చుట లేదు. ఇల్లు వదలి రెండు మాసములైనది. చాలచోటులఁ దిరిగితిని. ఇక్కడ నందఱును క్షేమమా?" అని యడిగెను.

రైతు — ఆఁ. బాగుగనే యున్నారు. చిన్నమ్మాయికి మాత్రము కొంచెము జబ్బుగా నున్నది.

ఆ కృషికుని యిల్లు క్షితీశుని యత్తవారింటిప్రక్కనే యున్నది. అతనికిని క్షితీశుని మామగారికిని జాతి వేఱైనను అన్నదమ్ముల వరుస! అందుచేతనే యా రైతు కృష్ణదాసుని తనయుల నమ్మాయి లని పిలుచుచుండెను. ఇప్పు డా రైతు చెప్పిన చిన్నమ్మాయి యనఁగా క్షితీశుని భార్యయే —

గుండెలు దడదడ గొట్టుకొనిపోవుచుండ క్షితీశుఁడు "ఏమిజబ్బు?" అని ప్రశ్నించెను.

రైతు — జ్వరము కొంచెము హెచ్చుగనే వచ్చుచున్నది.

క్షితీ — ఎన్నాళ్ళనుండి?

రైతు — పది పండ్రెండు దినములనుండి — లేడీడాక్టరు చికిత్స చేయుచున్నది.

క్షితీ — కొంచెము గుణముగనున్నదా?

రైతు — రెండుజాములవేళ పొలములోనుండియే విన్నాను. నేఁడు కొంచెము జ్వరము హెచ్చినదఁట! భయము లేదు. తగ్గిపోవును.

కాలిపోవుచున్న యింటిలో నివసించుచున్నవానివలె తోఁచి, యగ్ని జ్వాలలంగాంచి యెట్లుతల్లడిల్లిపోవునో యట్లే యతఁడును క్షితీశుఁడు ప్రాణము గొట్టుకొని పోవుచుండెను. ఆతఁడు ఢిల్లీ వదలి పోయి రెండు మాసము లయ్యెను. ఎన్ని చోట్లనో తిరిగెను. ఎన్ని ద్వారములయొద్దనో నేచి యుండెను — ఎందఱినో యాశ్రయించెను. ఎన్ని రోగావిఘాతముల సహించెను. కాని యొక చిన్నయుద్యోగమైన నాతఁడు సంపాదింపఁజాలక పోయెను. నెల కొక పదిరూపాయల యుద్యోగమైన నిచ్చి యాతని హృదయజ్వాలను శాంతింపఁజేయుట కెవ్వరు నంగీకరించినవారు లేరైరి.

నిరాశతో నూపిరి బిగఁబట్టుకొని యాతఁడు శిప్రా దత్తవారింటికి వచ్చుచుండెను. అచ్చట నేమైన మనశ్శాంతి యగు నని యాతఁడు డాసించి యుండెను. కాని యిప్పటిమాట విన్నంతనే యాతఁడు — తన జీవితమంతయుఁ గష్టానుభవమునకే యనియు, తన నుదుట సుఖము గాని, శాంతి గాని వ్రాయఁబడ లేదనియు నిశ్చయించుకొనియెను.

ఓమూఢుఁడా! ఈ వికృతమగు నశాంతిజ్వాలను నీవే చేతులార దెచ్చుకొని రగిలించుకొనుచున్నావు! అన్నదమ్ములు గలిసి తమ భార్యలను మంచిమార్గమున నడపించుకొనుచు నేకమైయుండుటకుఁ బ్రయత్నించినచో నింతటి విచ్ఛిన్న వేదనాసంబంధమగు దండనములచే మొత్తుకొని యేడువవలసిన యవస్థ పుట్టదుగద! ఇంతటి శోకదావానలమునఁ బడి రేయింబవలు మండి మసిగావలసి యుండదుగదా! తీవ్ర ప్రవాహమునఁ బడిపోయిన నిరాలంబమగు శూన్యఘటముం బోలి దిగ్దిగంతములకుఁ దేలిపోవుట గలుగదు గదా.

క్షితీశుఁ డదరుగుండెలతో, శుష్కవదనముతో నత్తవారియిల్లు చేరెను. గృహద్వారమునఁ బాదరక్షలను విడిచి గొడుగును గోడకుఁ దగిలించి "హరిచరణా!" అని పిలిచెను. హరిచరణుఁడు క్షితీశుని పెద్ద బావమఱఁది.

హరిచరణుం డింటియందు లేఁడు. వంటయింటినుండి రమణీకంఠముతో "ఎవరు వారు? అన్నయింట లేఁడు. డాక్టరుకొఱకుఁ బోయినాఁడు!" అనుమాటలు వినవచ్చెను. ఆమాట లాడినది క్షితీశుని చిన్నవదినె విరాజమోహిని.

"నేను క్షితీశుఁడను" అని, క్షితీశుఁడు మరలఁ బలుకరించెను. విరాజమోహిని చటాలున లేచి వచ్చి, తలుపు దీసి "రాయమహాశయా! ఎక్కడనుండి వచ్చితిరి? మంచిపనిచేసితిరి. శివమోహినికి జ్వరము వచ్చినది." అనిచెప్పెను.

క్షితీ — వచ్చితిని. రాకున్నచో నీబాధానుభవ మట్లే యుండిపోదా?

విరాజమోహిని యా మాట యర్థమును గ్రహింపలేదు. ఆమె యింటిలోనుండి యొక చాపను దెచ్చి పఱచి పాదప్రక్షాళనమునకు జలము దెమ్మని తనయున్నకొమార్తెతోఁ జెప్పెను.

క్షితీ — అత్తగా రెక్కడ నున్నారు?

విరా — పడమటింటిలో శివమోహినియొద్ద నున్నది.

క్షితీ — జ్వరము హెచ్చుగానున్నదా?

విరా — నేఁడు చాల హెచ్చుగనే యున్నది. పరాకుమాట లాడుచున్నది. కన్నులెఱ్ఱగా నున్నవి. బాగుగ లేదని యన్నయ్య డాక్టరును దీసికొని వచ్చుటకుఁ బోయెను.

క్షితీశుఁడు తలవంచుకొని వేఁడియూర్పులు వక్షమున విడుచుచుఁ దనలో "అన్ని బాధలునుదీరిపోవునట్లు ప్రాణేశ్వరి స్వర్గయాత్ర గావించును గాబోలును. ఒకపైసయైన నిలువలేక యీవిశాల ప్రపంచమున నొక కాసైన సంపాదించుత్రోవ లేక తల్లడిల్లుచుండువారికి మరణమే మంగళప్రద మైనది" అనియనుకొనెను. అప్పుడు క్షితీశునికన్ను లశ్రుపూర్ణము లయ్యెను. ఆతఁడు విరాజమోహినికిఁ దెలియకుండఁ గన్నులు దుడిచికొనుచు "పద! ఒకసారి చూచివత్తము" అనియెను. విరాజమోహిని యాతని లోనికిఁ దీసికొనిపోయెను.

ఆయింట నొకశయ్యపై శివమోహిని యొడ లెఱుంగక పడియుండి యిటునటు పొరలుచుఁ దప్పుతప్పుమాటలాడుచుండెను. తల్లి యామె యొద్దఁ గూర్చుండి యుండెను. దీపము వెలుఁగుచుండెను. ఇల్లంతయు మృత్యుగంధముతోఁ గూడినవాయువుతో స్తంభించి యుండెను. ఇరుగు పొరుగుల పెద్దయాఁడువాండ్రు వచ్చి యాగదిలో గోడకుఁ జేరఁగిలఁబడి నిశ్శబ్దముగా నిలిచి చూచుచుండిరి.

అప్పుడు విరాజమోహిని "అమ్మా! రాయమహాశయుఁడు వచ్చి నాఁడు!" అని చెప్పెను. చండిక యించుక వెనుదిరిగి చూచి మేలి ముసుఁగును సవరించుకొని యేడ్చుచు "నాతల్లి యొక్కనాఁడైనను సుఖపడి యెఱుఁగదుగదా! ఇట్టియల్లుని చేతిలోఁ బెట్టితిని. ఒకదమ్మిడీ వస్తువైన నెఱుఁగదు. సంసారపు బాధలు, అత్తగారి తిట్లు, తోడికోడండ్ర యీసడింపులు వీనితోనే మాతల్లిశరీర మంతయుఁ జిల్లులు పడిపోయినది. అభిమానవతి యగు మాయమ్మ యభిమానముతోనే చచ్చిపోవు చున్నది!" అని యనేకవిధముల దుఃఖింప నారంభించెను.

అప్పుడు పొరుగింటియామె మృదుస్వరముతో "చాలు లేవమ్మా! ఏదేశమునుండియో శ్రమపడి యల్లుఁ డింటికి వచ్చినాఁడు. ఇంకను నొడలి చెమట యారలేదు. ఇంకను కాళ్లధూళి కడుగుకొనలేదు. అతనిభార్య యీయవస్థలో నున్నది. ఇప్పు డాయనంగూర్చి నీ వనవలసిన మాట లేనా యివి? —

బాబూ! కూర్చుండుము. భయములేదు. జ్వరము వచ్చినది. తగ్గి పోవును!" అనియెను.

అత్తగారినిందావాక్యములుగాని, పొరుగింటియామె యాశ్వాసవచనములు గాని యప్పుడాతనిచెవులఁ బడుట లేదు. క్షితీశుఁడు భార్య యొద్దకుఁ బోయి యామెచేయి పట్టుకొని యొకటి రెండుసారులు పరీక్షించి చూచెను. తరువాత నాతఁ డత్తగారైన చండికనుద్దేశించి "అమ్మా!

ఇంతలో నేమియును ప్రాణభయము లేదు. నాడి యంత పాడుగ లేదు. మంచి చికిత్స చేసినచో బ్రదుకు నని యాశయున్నది" అనియెను.

"రెండుమూఁడుదినములనుండి నే నామాటయే చెప్పుచున్నాను. మానవపురమునం దొక మంచిడాక్టరున్నాఁడు. చాల తెలివైనవాఁడు. ఛత్రపురములోకూడ నొకఁ డున్నాఁడట! ఆతఁ డెందఱిజబ్బులోకుదిర్చి ప్రసిద్ధిగాంచినట్లు విన్నాను" అని పొరుగింటియామె తెలియఁజెప్పెను.

చండిక కనుబొమలు ముడివైచి "ఓ! ఇవి యన్నియును డబ్బుతోఁ గావలసినవన్నులు. ఒకపూట తిండిలేసి, బట్టకును జాలని సంసారమునందు డాక్టరునకు సొమ్మెట్లు వచ్చును? మాహారిచరణున కంతశక్తిలేదు. ఆమె మగఁడు వచ్చినాఁడుగదా! డబ్బున్నచో డాక్టరును బిలుచుకొనవచ్చును!" అని సణుఁగుకొనియెను.

౨౭

రాత్రి యెనిమిదిగంటలకు హారిచరణుఁడు కాళీడాక్టరును దీసికొని వచ్చెను. అతఁడు క్షితీశునిం గాంచి "ఎప్పుడువచ్చితిరి? బరంపురము నుండి యిక్కడకు వచ్చితిరా?" అని ప్రశ్నించెను.

క్షితీశుఁడు హీనస్వరముతో "ఒకబరంపుర మన్నమాట యేమి? కలకత్తా, వర్ధమానము, కృష్ణనగరము, రాణాఘాట్, మైమన్‌సింగు, దినాజపురము, ఆసాము ఇన్నియును దిరిగి చావకుండ నేమైనది?" అనియెను.

హారి — అట్లు తిరుగుట యెందుకొఱకు?

క్షితీ — ఉద్యోగముకొఱకు.

హారి — దొరకినదా?

క్షితీ — లేదు.

హారిచరణుఁడు, క్షితీశునకు డాక్టరు పరిచయమును గలిగించెను.

డాక్టరు క్షితీశుం గాంచి "రాయమహాశయా! మీరామెను బరీక్షించి తిరా?" అనియెను.

క్షితీ — చూచితిని. అంతమాత్రమున నాకేమి తెలియును? మీరు చూడుడు!

కాళీడాక్టరు జాతిచే మంగలి. అతఁడు వీధిబడిపంతులునొద్ద బాల శిక్ష రెండవభాగమునందలి కొన్ని పత్రములవఱకును జదువుకొనెను. తరువాత నాతఁడు వైద్యవృత్తియందుఁ బ్రవేశించి యేవో కొన్ని జబ్బులను నివారించుటచేఁ బ్రసిద్ధుఁడై క్రమముగా సంపాదకుఁ డయ్యెను. ఆతఁడు సమీప గ్రామములందలి డాక్టరులయొద్ద మందులను గొని రోగుల కుపయోగించుచుండును. కాని పాప మాతనికి రోగనిదానము తెలియదు. మందులనామములనుగూడ సరిగా నుచ్చరింపఁజాలఁడు. ఆతనివైద్యమువలన నదృష్టమున్నవారు బాగుపడుదురు, లేనివారు లేకపోవుదురు.

కాళీడాక్టరు హరిచరణునితోఁ గలసి గర్వితపదవిక్షేపముతో లోనికిఁ బోయి, రోగిణిని బరీక్షించి యీవలికి వచ్చెను. అపరాధివలె క్షితీశుఁ డాతనివెనువెంటనే వచ్చి "ఎట్లున్నది?" అని ప్రశ్నించెను.

డాక్టరు తానెంతయో తెలిసినవానివలె నటించుచు "ఏమున్నది! క్రిమిబాధ!" అనియెను — ఇంతటిదుఃఖసమయమునంగూడ క్షితీశుని కామాటవలన నవ్వు వచ్చెను. ఆతఁడు నవ్వాగపడకుండ నాఁపికొని "నాడి యెట్లున్నది?" అని యడిగెను.

కాళీ — క్రిమివికారముచేతనే నాడి యట్లున్నది.

క్షితీ — నేనామాట యడుగుటలేదు. జీవితాశ యున్నదా?

కాళీ — అది చెప్పుటకు నేనేమి భీష్మదేవుఁడనా?

పాపము డాక్టరు తెలియక బ్రహ్మదేవుఁ డనుటకు మాఱుగ భీష్మదేవుఁ డనెను. క్షితీశుఁ డాతనిం గాంచి "అందుకు గాదు నే

నడుగుట ! ఈజ్వరము తగ్గఁగానే నాడి వదలిపోవు నని కొందఱు చెప్పుచున్నారు లెండు ! అదియెంతవఱకు నిజమో యని –" అనెను.

కాళీ – అట్లుచెప్పిన మూర్ఖుఁ డెవఁడు ? నే నెంతమందిడాక్టరులనో చూచితిని. అట్లుచెప్పఁగలసమర్థు లొక్కరును నా కగపడలేదు.

క్షితీ – డాక్టరుబాబూ ! కోపపడియెద వేమి ? ఆత్మీయులము కావున భయముచే నేవో యడుగుచుందుము.

కాళీ – నాకుఁ గోపములేదండీ ! మీరు నన్నుఁ బరీక్షింపఁదలఁచినచోఁ గానిండు !

క్షితీ – పరీక్షించుటకు మా కేమి తెలియును ? చేయఁదగిన చికిత్స మీరే చేయవలయును. మామాటలతో మీకు నిమిత్తము లేదు.

కాళీ డాక్టరేదో మందిచ్చి మూఁడుగంటలలో నాలుగుసారు లీయవలయు నని చెప్పెను. ఆవైద్యునియవస్థయంతయుం గాంచి క్షితీశుని మనసు చలించిపోయెను. చికిత్స లేకపోవుటచేతను, ఇట్టి చికిత్సచేతనే తన భార్యరోగమింతవఱకు వచ్చినదని యాతఁ డనుకొనెను. కాని యేమనుటకు నాతఁడు సాహసింపఁజాలకపోయెను. కాళీడాక్టరు తనపని ముగించుకొని యొకదీపమును, సేవకుని వెంటఁబెట్టుకొని వెడలిపోయెను.

క్షితీశుఁడు కాలుసేతులు గడిగికొని మఱియొకసారి పోయి భార్యఁ జేయి చూచెను. జ్వరముతగ్గుచున్నది గాని, నాడి యేమియును జెదరుట లేదు. జ్వరముతో నాడి దిగిపోదని యాతనికి ధైర్యముగలిగెను.

యథాసమయమున హరిచరణునితోఁ గలసి క్షితీశుఁడు భోజనము నకుఁ బోయెను. ఇష్టము లేక పోయినను బగ లెల్ల దిండి లేకపోవుటచే నాతఁ డేదోయొకవిధముగా భోజనముగావించెను. తరువాత నాతఁడు మఱల లోనికిఁబోయి చేయి చూచెను. జ్వర మింకను దగ్గినది. నాడి బాగుగనే యుండెను.

అప్పుడు వి ధాజమోహిని “ రాయమహాశయా ! మీరు మాటిమాటికి

వచ్చినను బాధ్రుమనుటచే అమ్మ కూర్చుండఁజాలకున్నది. నీవు చండీ మండపమునకుఁ బోయి పరుండుము. ఆవశ్యకమైనప్పుడు పిలిచెదము!” అని చెప్పెను.

ఇంత మాత్రపుమాట చెప్పక క్షితీశుఁడు వీథిలోనికిఁ బోయెను. చండీ మండపము మూఁడువైపులను మంటిగోడలతోఁ గట్టఁబడి యుండెను. ఆ గృహమధ్యమున నొకచిన్నదీపము వెలుఁగుచుండెను. క్రింద నొక చాపయు, దానిపై నొక మాసినబాలీసు నుండెను. దానిప్రక్క నొక చాపపై నింటిసేవకుఁడు రతికాంతుఁడు పరుండి యుండెను. ఆ శూన్య శయ్య తనకొఱకే సిద్ధపరుపఁబడె నని గ్రహించి క్షితీశుఁడు దానిపై శయనించెను.

కాని యతనికి నిద్రపట్టలేదు. అతఁడు చండీమండప ద్వారము నొద్దకుఁబోయి కూర్చుండి యింటిలోనుండి యేమైన మాటలు విన వచ్చు నేమో యని యెదురుచూచుచుండెను. నిశ్శబ్దముగా నుండుటచే నొడలువిరుచుకొనుచు శూన్యదృష్టితో నాకసమువంకఁ జూచుచు నుండెను. ఊరంతయును నిద్రావశమున నిశ్చలమై యుండెను. శుక్లపక్ష చంద్రిక సర్వత్ర రజతసుషుప్తిని వ్యాపింపఁ జేయుచుండెను. అప్పుడు ప్రకృతి యంతయు సర్వసౌందర్యశాలినియై యున్నను క్షితీశునికన్నులు మాత్రము విషాదాచ్ఛన్నములై యుండెను. ఫలతరుసమాకీర్ణంబులగు పల్లీగృహంబు లన్నియును దారకావిలసితం బగునీలాకాశ విరాణ్మూర్తిని సందర్శించుచుఁ బ్రశాంతములై యుండెను. కాని క్షితీశున కా మనో హర చంద్రికామయనిశీథిని యవసాన సమయమువలె దుస్సహమై యుండెను.

శివమోహిని యింటిలో వెఱ్ఱికేకలు వేయుచున్న ట్లాకస్మికముగా నాతనికి వినఁబడెను. త్వరితగమనముతో నాతఁడు లోనికిఁ బోయి చూడ వలెనని బయలుదేఱెను. కాని వీథితలుపు బంధింపఁబడి యుండెను.

అప్పు డాతఁడు పెద్దగొంతుతో హరిచరణుని బిలిచెను. చాలపిలుపులకుఁ దరువాత హరిచరణుఁడు లోపలినుండి "ఎందుకు?" అనియెను.

క్షితీ — మీచెల్లెలు కేకలువైచుచున్నది. ఎందుచేతనో యొకసారి చూడవలెనని యున్నది.

హరిచరణుఁడు శయ్యపైనుండియే "ప్రతిరాత్రియు నిట్లే గోలబెట్టుచున్నది. అమ్మ యామెయొద్ద నున్నది. భయములేదు. నీవు పండుకొనుము!" అని బదులుచెప్పెను.

కటకటాలవెనుకనుండి కన్నకుమారుఁడు తనయొడిలోనికి వచ్చెదనని యేడ్చుచుండఁగా కారాబద్ధుఁడగు వ్యక్తి యేమియుఁ జేయఁజాలక యెట్లు తల్లడిల్లిపోవునో, టుపాకిదెబ్బతిన్న యాఁడులేడి యవసానకాలమున దూరమందున్న మగలేడిని జాలిచూపులు చూచుచు నెట్లు చలించిపోవునో, క్షితీశుఁ డిప్పుడావిధముగఁ హృదయవేదన ననుభవించుచుండెను. ఆతఁడు మరల నొకసారి తలుపు తీయుమని యడిగెను గాని లాభము లేకపోయెను. అతివిషణ్ణహృదయముతో నాతఁడు పడకపైఁబడి పొరలాడుచుండెను.

౨౯

శేషరాత్రియందు క్షితీశునకు నిద్ర యొక క్షణము పట్టెను గాని యంతలోనే యాతఁ డులికిపడి లేచెను. ఆతని గుండెలు కొట్టుకొనిపోవుచుండెను. మనసును శరీరమును గూడ నవసన్నము లైపోయెను. అటనుండి యాతఁ డింటికిఁ బోయి చూచెను. వీధితలుపు మూయఁబడియే యుండెను. ఇంటిలోని వా రింకను నెవ్వరును లేవలేదు. శివవాహిని కేకలుకూడ లేవు.

క్షితీశుఁడు మరలివచ్చి సేవకుని లేపి "నే నూరికిఁ బోవుచున్నాను. ప్రొద్దుపోయి వచ్చెదనని హరిచరణునితోఁ జెప్పుము. నేను దేవేంద్ర

డాక్టరుకడకుఁ బోయెదను" అనెను.

రతికాంతుఁడు సంతోషముతో "మంచిది బాబూ! దేవేంద్రడాక్టరు మంచి పేరుగలవాఁడు, చచ్చువారినిగూడ నాతఁడు బ్రదికింపఁ గలఁడు. వెళ్లి తీసికొనిరమ్ము. నేను నీ సంగతి హరిచరణబాబుతో జెప్పెదను" అని ప్రోత్సహించెను.

రాత్రి చలియగునేమో యని క్షితీశుఁడు దుప్పటి మాత్రము తెచ్చుకొని యుండెను. చెప్పులును గొడుగు నింటిలోనే యున్నవి. అవి తెచ్చుకొనుటకు లేపినచో నింటివారు విసుఁగుకొందురేమో యని యాతనికి సంశయము గలిగెను. అందుచే నాతఁడు దుప్పటి బుజముపై వైచుకొని వట్టికాళ్లతోఁ బోవలసి వచ్చెను. డాక్టరుండు నూరక్కడికి రెండుక్రోశము లుండును. ప్రొద్దెక్కినచో నాతఁ డింటనుండఁడేమో యని యాతఁడు ప్రాతఃకాలముననే బయలు దేరెను.

ఊరి వెలుపలనున్న కుమారీనదీతీర మార్గముబట్టి యాతఁడు పోవుచుండెను. అది జ్యేష్ఠమాసము - నదీజల మంతగా లేదు. ఇరువంకల నిసుకతిన్నెల నడుమనుండి క్షీణవాహిని యగు కుమారీనది వెండిగొలుసువలెఁ బ్రవహించి పోవుచుండెను. అవ్వలియొడ్డునుండి వివిధ కుసుమగ్రంధములతోఁ బ్రభాతానిలము వీతెంచుచుండెను. క్షితీశుని హృదయము విషాదకంపిత మగుచుండెను. అతఁడు లోకమునెదుట నపరాధము చేసిన వానివలె నుండెను.

ఎండ యెక్కునప్పటికి క్షితీశుఁడు డాక్టరుగారి యిల్లు చేరుకొనెను. డాక్టరు లోపలనున్నట్లు తెలిసికొని యాతఁ డొకబల్లపైఁ గూరుచుండి తన యవస్థంగూర్చి విచారించుచుండెను. క్రమక్రమముగా నచ్చటికి మందులకొఱ కనేకులు వచ్చి చేరుచుండిరి. కొంతసేపటికి డాక్టరు వచ్చి రోగులను బరీక్షించి వారికి మందులనిచ్చి పంపించుట కారంభించెను. తరువాత క్రొత్తరోగులను జూచి వారికిఁగూడ మందులిచ్చి యింకను

నిండ్లకడనున్న రోగులను జూడఁబోవుటకు సిద్ధపడుచుండెను. అప్పుడు క్షితీశుఁడు డాక్టరుచెంతకుఁ బోయి వినీతస్వరముతో "బాబూ! నేను మీ దర్శనమునకే వచ్చితిని. మీరు దయ చూపకున్నచో నాకిఁక గత్యంతరము లేదు" అని మనవి చేసెను.

డాక్ట — ఏమి? చెప్పుఁడు.

క్షితీ — బాబూ! నేను రెండునెలలనుండి యూరూరు దిరుగుచు నిన్న సాయంకాలము రఘునాథపురమున మా యత్తవారిల్లు చేరితిని. వచ్చి చూచునప్పటికి నా భార్య జబ్బుచే మంచముపట్టి యున్నది.

డాక్ట — ఏమిజబ్బు?

క్షితీ — జ్వరము. ఇరువదినాలుగుగంటలలోను ఎప్పుడో యొకప్పుడు తగ్గును. పరాకుమాట లాడును. ఇతరదోషములుకూడ నున్నవి.

డాక్ట — ఇంతవఱకు చికిత్స యెవ్వరు చేయుచున్నారు?

క్షితీ — ఆదుష్టచికిత్సకంటెఁ జికిత్స లేకయుండుటయే బాగుగ నుండును! శాలీడాక్టరు మందిచ్చుచున్నాఁడు.

డాక్ట — (నవ్వుచు) సరే! తరువాత? -

క్షితీ — ఇఁక సంపూర్ణముగా మీదయనుగోరి మీద్వారము కడకు వచ్చితిని. నేను దరిద్రుఁడను. డబ్బిచ్చుకొనుటకు నాభార్యయొడలిపై నెట్టినగలును లేవు. చికిత్స లేకున్నచో నామె జీవించునట్లు లేదు. కావున మీరీదీనులయెడలఁ గరుణించి రఘునాథపురము దయచేయు వలయును. ఒకసారికాదు. జబ్బుకుదురువఱకును వచ్చి చూచుచు మందిచ్చు చుండవలెను. రేపటిదినమున డబ్బుకొఱకుఁ బ్రయత్నించెదను. ఎక్కడ దొరకునో యేమి చేయవలెనో యింతవఱకు నిశ్చయించుకొనలేదు. సామాన్యులకడ మీరు తీసికొనుచుండు ఫీజుసొమ్మును నేను గూడ నిచ్చుకొందును — ఒకసారి యియ్యలేకున్నాను, రెండు మూఁడు సారులుగాఁ జెల్లించుకొందును. బాబూ! ఈదరిద్రునకు జీవనదానమును

శాంతిదానమును గావించినచో భగవానుఁడు మీకు శుభవిధానము నాచరింపఁగలఁడు.

డాక్టరు జాలిపడి "రఘునాథపురమున నీ మామగా రెవరు ?" అని యడిగెను.

క్షితీ — మామగారు లేరు. బావమఱఁది యున్నాఁడు. ఆయనపేరు హరిచరణఘోషు.

డాక్ట — ఆలాగా ? ఆయనకేమిలోటు ! సోదరి జబ్బుపడినప్పుడు డాక్టరుకర్చున కాయన యేల యియ్యఁగూడదు !

క్షితీ — డాక్టరుబాబూ ! ఏమని చెప్పుదును ! నాయవస్థ బాగుగ నున్నచో — నేను భాగ్యవంతుఁడ నైనచో నాభార్యజబ్బుకొఱకు నాబావ యెంతసొమ్మైనను వెచ్చపెట్టియే యుండును. చేతఁ గాసులేని వాని కెవ్వరును బిచ్చమైనఁ బెట్టరు !

ఇట్లు చెప్పుచుండఁగా క్షితీశునికన్నులనుండి జలధారలు వెలువడుచుండెను. అది హృదయవేదనచే నుద్వేలితమగు దుఃఖసముద్రమునందలి తీవ్రోచ్ఛ్వాస మని డాక్టరు గ్రహించెను. అందుచేత నాతఁడు జాలిపడి "పద ! నేను వచ్చి నీభార్యకు మందిచ్చెదను. క్రమక్రమముగా నీవు నాకు డబ్బియవచ్చును." అనెను.

క్షితీ — (గద్గదకంఠముతో) మీకు శుభ మగుఁగాక ! ఈశ్వరుఁడు మీకు మంగళకరుఁ డగుఁగాక !

డాక్ట — నీకు డబ్బుకర్చు కాకుండ నేను సైకిలునెక్కి వచ్చెదను. కాని యీమందులపెట్టెయో ?

క్షితీ — దానిని నేను పట్టుకొని వచ్చెదను.

డాక్టరు నాలుక కఱచుకొనుచు "అబ్బే ! మీవంటిపెద్దమనుష్యు లట్టిపని చేయఁగూడదు !" అనెను.

క్షితీ — డాక్టరు బాబూ ! డబ్బు లేనివానికి గొప్పతన మేమి !

ఇది తీసికొని పోవున్నచో నాభార్య బ్రదుకెట్లు ?

డాక్ట — ఒకపని చేయుఁడు ! నేఁడు కూలివానిచే సీపెట్టెను బట్టించుకొని మీరు ముందు పొండు. నేను సైకిలుపై వచ్చెదను. రేపటినుండి మందుకొఱకు మీరే వచ్చుచుండవచ్చును. ఇప్పుడు మాత్రము కూలివానికి నాలుగణాలు కూలి యగును.

క్షితీశునొద్ద మొత్తము మెనిమిదణాలడబ్బు లుండెను. అందుచే నాతఁడు డాక్టరు చెప్పినట్లు చేయుటకు సమ్మతించెను.

౩౦

డాక్టరు వచ్చి పరీక్ష చేసి, "ఈమె కేమియును భయములేదు. కాళీ డాక్టరుమందువల్లనే రోగ మింతకు వచ్చినది!" అని చెప్పి మందు నిచ్చి వెడలిపోయెను. చూడవచ్చిన పొరుగింటియామె "పాపము! క్షితీశుఁడు చేత దమ్మిడి లేకయుండియుఁ బ్రాణము పీకుటచే డాక్టరును దీసికొని వచ్చినాఁడు! వేయిమంది యున్న నేమి! భర్త భర్తయే!" అనియెను.

ఆమాట క్షితీశుని యత్తగారగు చండికకు శూలపుఁ బోటువలె నాఁటెను. ఆమె మూతి త్రిప్పుకొనుచు, "ఏమిచేయుదు మమ్మా! మాకెంత శక్తి యున్నదో యంతటివైద్యుని దెచ్చి చూపించితిమి — ఇఁక నాతనివస్తువు నాతఁడే చూచుకొనును!" అనియెను.

పొరుగింటియామె నొచ్చుకొనుచు "ఎట్లో డాక్టరును దీసికొని వచ్చినాఁడు. పాప మంతయు నాతనినే చూచుకొమ్మనిన నెట్లు! చేతఁ గాసు లేకపోయినను దానిమ్మపండొకటికూడఁ గొని తెచ్చినాఁ!" డనెను.

చండి — డబ్బు లేకపోవుట యెందుకు వచ్చినది! సంపాదించిన దంతయు సంసారముక్రింద నెవరుపెట్టుమన్నారు ? అనుకొనుట కేమున్న దమ్మా! మాదురదృష్టముచే నిట్టియల్లుఁడు దొరకినాఁడు!

ఆసమయమున వెలుపలనున్న క్షితీశుఁడు "అమ్మా! నాకోటును చెప్పులును గొడుగు నెచటనున్నవి?" అనికేక వేసెను.

చండి — ఏమో యెవరెఱుఁగుదురు! అవి యిప్పు డెందుకు?

క్షితీ — నేనూరికిఁ బోవలెను.

చండి — ఇంతప్రొద్దెక్కిన యీ? భోజన మైనతరువాతఁ బోవచ్చును.

క్షితీ — కాదు. సాయంకాలమునకుఁ దిరిగిరావలెను.

చండి — అంత, యావశ్యకమైనచోఁ బోయి రమ్ము! ఆగదిలో విరాజ యున్నది. అడుగుము!

విరాజమోహిని క్షితీశున కతని వస్తువులను జూపించి "ఇవి యిప్పు డెందుకు?" అని ప్రశ్నించెను.

క్షితీ — నేనిప్పుడు నందనగ్రామము పోవలయును.

విరా — ఇప్పుడా! తిండితిని పోవచ్చును.

క్షితీ — వదినే! చేత డబ్బులేనివానికి నిద్రాహారములకు సహ యీ సమయము లెక్కడ? ఇప్పు డక్కడకుఁ బోయినఁ గాని యీపని కానేరదు.

విరా — అంత తొందరపని యేమి!

క్షితీ — డాక్టరున కొకపైసయైన నీయలేదు. ఇయ్యకున్నచో నెట్లు? డబ్బుకొఱకే పోవుచున్నాను. అక్కడ నాస్నేహితుఁ డొకఁ డున్నాఁడు. నాకష్టము నాలకించి యాతఁ డేమైనఁ గొంత యిప్పించు నేమో యని యాశతోఁ బోవుచున్నాను.

విరా — ఇప్పుడు తిరిగి వచ్చెదవా!

క్షితీ — ఔఁ. లేకున్నచో సాయంకాలమునకు వచ్చెదను. డాక్టరు చెప్పిన వేళలకు సరిగా మందునిచ్చుచుండుము.

విరాజమోహిని సమ్మతిని సూచించెను. క్షితీశుఁడు మాసినదుస్తులను తొడిగికొని యీ జ్యేష్ఠమాసపుటెండను లక్ష్యముచేయకుండ మఱాఁడు

క్రోశములునడచి నందన గ్రామమున స్నేహితునియిల్లు చేరుకొనెను. ఘర్మసిక్తకళేబరముతో నాతఁడక్కడకుఁ బోవునప్పటి కాతనిమిత్రుఁడు భోజనము చేసి పరుండియుండెను. క్షితీశుని పిలుపు విని యాతఁడు లేచి వచ్చి కుశలప్రశ్నముగావించెను.

క్షితీశుఁడు శుష్కకంఠముతో "నే నిప్పుడు చాలఁ గష్టదశలో నున్నాను. నాభార్యకుఁ జాలజబ్బుగానున్నది!" అని చెప్పెను.

మిత్రు — అయ్యో పాపము! చికిత్స యెవరు చేయుచున్నారు?

క్షితీ — దేవేంద్రడాక్టరు.

మిత్రు — తెలివిగలవాఁడే! సరే చాలనాయాసపడి వచ్చితివి! స్నానము చేసి భోజనము చేయుము.

క్షితీశుఁ డించుక విశ్రమించి పిమ్మట స్నానభోజనములనుగావించెను. పిమ్మట మిత్రుఁ డాతని నొకగదిలోనికి దీసికొని పోయి శయ్యను జూపి పరుండుమని చెప్పెను. క్షితీశచంద్రుడు నిట్టూర్పు విడిచి "సోదరా! ఎవనిచేతఁ గాసైన లేదో, ఎవఁడు నిరాధారుఁడో, ఎవ్వఁ డాత్మీయులచే విడువఁబడియెనో ఎవ్వనిభార్య జీవితసంశయమునఁ బడి యున్నదో — అట్టివానికి నిద్రాహారములసుఖ మెక్కడిది? నేనిప్పుడు చాల జిక్కులలో నుండి నీయొద్దకు వచ్చితిని" అని దీనముగ వచించెను.

మిత్రు — నీవుచేసినపని బాగుగ లేదు. అన్నదమ్ములను త్యజించి పోవుటయే నీవు చేసిన మహాపరాధము! ఈవిషయము నేను నీకిది వఱకే చెప్పియున్నాను. ఇప్పుడుకూడ నేను చెప్పునది యిదియే — నీభార్య యారోగ్యము కలిగినతరువాత మరల నింటికిఁ బొమ్ము!

క్షితీ — ఆసంగతి తరువాతఁజూచుకొందము. ప్రస్తుతము నాకొక యేబదిరూపాయలు బుణ మీయకున్నచో నేను చావవలసినదే!

మిత్రు — దానికేమి? కాని నాయొద్దనిలువ రొక్కపైసయైన లేదు. నిన్ననే యున్నసొమ్మంతయు నొకని కప్పిచ్చి వైచితిని.

క్షితీ — ఏమో! భారమంతయు నీమీఁద బెట్టితిని. నన్నీకష్టమునుండి యుద్ధరింపవలయును. నేను నోటువ్రాసి యిచ్చెదను. నాయాస్తిసంగతి నీవేమెఱుంగుదువు. ఎట్లయినను నావాటా యిల్లును, బొలమును గలసి యైదువందలకుఁ దక్కవగావు. నీవు మఱియొకమాట చెప్పకుము! ఈవిపత్తునందు నిన్నే యాధారముగఁ జూచుకొని యాశపడి వచ్చితిని.

మిత్రు — నాయొద్ద నేమియును లేదు. నాచెల్లెలియొద్దఁ బదిపదునైదు రూపాయ లుండవచ్చును.

క్షితీ — ఎవ్వరివద్ద నున్ననేమి? ఇప్పింపుము — కాని పదియు బదునైదునుజాలవు. అధమము నలుబదిరూపాయలైన గావలెను.

మిత్రు — సరే! పరుండుము! తరువాతఁ జూతము.

క్షితీ — నాకు నిద్దుర రాదు. శ్రమ యని యెంచక నీవును నేఁడు నిద్రమానుకొని లోనికిఁబోయి తెలిసికొనిరమ్ము!

మిత్రు — ఏదో యొకవిధముగాఁ జేసెదను గాదా! పని యైనను నింత యెండలో నెట్లు పోయెదవు? కొంచెము నీవు పరుండుము.

అని చెప్పి యాతఁడు బాలీసును తలక్రిందికి లాగికొని యవ్వలి ప్రక్కకుఁ దిరిగి పరుండి యంతలోనే హాయిగా నిద్రపోయెను. క్షితీశున కు నిద్రలేదు. ఆతఁడు చింతాదారుణజ్వాలలచే మలమల మాడుచు శయ్యపైఁ బొరలాడుచుండెను. క్రమముగా సాయంసమయము గావచ్చుచుండెను. మిత్రుని లేపుట కాతనికి ధైర్యము గలుగుట లేదు. మఱి యొకప్పుడైనచో నాతఁడు మిత్రుని నిస్సంశయముగా మేల్కొలిపియే యుండును! ఇప్పు డాతనికడ సొమ్ము తీసికొనఁదలచి వచ్చెను గావున నట్లు చేయుటకు సాహసింపఁజాలకపోయెను. బాగుగఁ బ్రొద్దెక్కిన తరువాత నాతఁడు మేల్కాంచి క్షితీశునింగాంచి "నీవు నిద్ర పోలేదా?" అని ప్రశ్నించెను.

క్షితీ — ఈ పాడుగన్నులకు నిద్దుర రాలేదు.

మిత్రు — (నవ్వుచు) ఎందు కా పామరత్వము! పుట్టినవారి కెప్పటి కైన జావు లేకుండునా? భాగ్యవంతుని భార్యయుఁ జచ్చును; నిర్భాగ్యుని గుఱ్ఱమును జచ్చును! ఎందు కా విచారము! భార్య మరణించి నచో మరలఁ బెండ్లి యాడవచ్చును. పెండ్లిండ్ల బజా రిప్పుడు చాల చౌకగా నున్నది.

క్షితీ — నావంటి దరిద్రునకు భార్య లేకుండుటయే భాగ్యము! కాని యొకవ్యక్తి చికిత్స లేకుండఁ జచ్చిపోవుచుండఁగా నూరక చూచు చుండుటకంటె దుస్సహాకష్ట మేమున్నది?

మిత్రు — డబ్బు కర్చుపెట్టి దేవేంద్రడాక్టరుచేఁ జికిత్సఁ జేయించు కొననివారందఱును జచ్చిపోవుచునే యున్నారా? అదికాక యాడాక్టరు చికిత్స కంత సొ మ్మెందుకు? అతఁ డొకసారి వచ్చి చూచుటకు రెండు రూపాయల కంటెఁ దక్కువ బిల్లు చేయఁడు.

క్షితీ — గడ్డుజబ్బు - ఎన్నాళ్లు వచ్చి చూడవలెనో, మందులకు - పథ్యమునకు - డబ్బులేకఁ గాని యిన్నియు నెట్లు జరగును?

మిత్రు — పథ్యమునకుఁ గూడ నీసొమ్మే కావలెనా? ఏమి! ఆమె యిప్పు డన్నగారి యింట నున్నది. ఆతఁ డామాత్రము చూడఁడా?

క్షితీ — చూడకపోవచ్చును - దరిద్రులవంక నెవ్వరు చూతురు?

మిత్రు — అట్లయినచో నచ్చట నుండు టెందుకు? కోపపడకుము సుమా! నీవు కేవలము నాఁడుదానికి వశుఁడవు. ఆమె చెప్పినట్లు చేసితివి — అందువలనఁ గష్టము గాక మఱి యేమగును? నీవు నీయింటనే యున్నచో నింతటి కష్టమును నింతటి నిస్సహాయస్థితియును గలుగునా?

క్షితీ — ప్రస్తుతము సంసారస్థితి యింతకంటెను శోచనీయముగా నున్నది.

మిత్రు — అయిననేమి! అది నీయిల్లు!

అని చెప్పి యాతఁడు లోనికిఁబోయెను. క్షితీశుఁ డక్కడనే కూర్చుండి

యాకాశమునుండి పాతాళమువఱకును గల బ్రహ్మాండమునంతయు దన తలలోఁ దిరుగవైచుకొనుచుండెను. ఇంతలో లోపలినుండి మిత్రుఁడు వచ్చుచుండెను. అతని ప్రతిపాదవిక్షేపమునకును క్షితీశునిగుండె యదరి పోవుచుండెను. సొమ్ము లేదని వచ్చి చెప్పునేమో యని క్షితీశుని భయము — కాని మిత్రుఁడు నూఱురూపాయలు చేతఁ బట్టుకొని వచ్చి గంభీరవదనముతో "నాచేత సొమ్ము లేక యిన్నిచిక్కులఁ బడవలసి వచ్చినది. నీపని గనుక మాచెల్లెలితో నెంతయో చెప్పి నూఱురూపాయలు తెచ్చినాను. నీమూలమునఁగాని నే నీయాఁడువాండ్రగొడవలలోఁ బడువాఁడను గాను. కాని — వడ్డీ రూపాయ కాఱుపైసలు చొప్పున నీయవలయును.

క్షితీ — సరే. ఏలాగో సొమ్ముదొరకినది. అంతే చాలును. నోటు మీచెల్లెలిపేరుననే వ్రాయుమందువా?

మిత్రు — అక్కఱలేదు. ఆమె యాఁడుది! నాపేరనే వ్రాయుము.

ఆమాటతో నాతఁడు వడ్డీకొఱకే యిన్ని యెత్తులు వైచెనని క్షితీశునకుఁ దెలిసిపోయెను. తుద కాతఁడు చెప్పినట్లు నోటు వ్రాసి యిచ్చి సొమ్ము తీసికొని క్షితీశుఁడు పోయివచ్చెద ననియెను. నీభార్య యారోగ్యముంగూర్చి వ్రాయు మని చెప్పి మిత్రుఁ డాతని బంపివైచెను.

అచ్చటినుండి క్షితీశుఁడు డాక్టరుగారి యింటికిఁ బోయెను. అప్పటికి డాక్టరు పడకకుర్చీపైఁ గూర్చుండి హుక్కాను గాల్చుకొనుచుండెను. అతఁడు క్షితీశుని జూచి "దయచేయుఁడు! విశేషము లేమి?" అనియెను. క్షితీశుఁ డొకకుర్చీపైఁ గూర్చుండి "బాబూ! మీ వెనువెంటనే నేనును బ్రయాణముచేసితిని. ఇంటికబురు లింతవఱకును నాకుఁ దెలియవు" అని చెప్పెను.

డాక్ట — మీ రెక్కడకుఁ బోయితిరి?

క్షితీ — ప్రొద్దున మీతో మనవిచేసితిని గాదా? డబ్బుకొఱకే

నందనగ్రామము పోయుచిని. బాబూ! తను నీ పదిరూపాయలను దీసి కొనుడు!

డాక్ట — పది యెందుకు? నాఫీజు రెండురూపాయలే! మంచిమన కొక రూపాయ కంటె నెక్కువ కాదు.

క్షితీ — నాయవస్థ బాగుగలేదు బాబూ! మరల నియ్యఁగలనో లేదో! ఇప్పుడు శక్తి యున్నంత తెచ్చి యిచ్చితిని. తీసికొనుఁడు. ఆరోగ్యము కలిగిన తరువాత మీమేలు మఱచిపోను. సాధ్యమైనంత ప్రయత్నించి మీఋణము తీర్చుకొందును.

డాక్ట — మీరు నాకు రెండురూపాయ లిచ్చి తక్కినవి తీసికొని పొండు, ఆవశ్యకమైనప్పు డిచ్చెదరుగాని —

క్షితీ — కాదు. అవి తనయొద్ద నుండనిండు. నాకెన్నియో యిబ్బంది లుండును.

డాక్టరు సొమ్ము జేబులో నుంచుకొని "బజారునుండి కొన్ని దానిమ్మ పండ్లను దీసికొని పొండు. రోగి కప్పుడప్పుడు పాల నిచ్చుచుండుఁడు! ఆహారము చాలక రోగి చాలదుర్బలముగా నున్నది" అని చెప్పెను.

'చిత్త మట్లేచేయుదు' నని క్షితీశుఁడు సెలవు గైకొని వెడలిపోయెను.

౩౧

దేవేంద్రుఁడు మంచిశ్రద్ధతో క్షితీశునిభార్యకు వైద్యము చేసెను. పది పదునైదుదినములనాఁటికి శివమోహిని యారోగ్యవతి యయ్యెను గాని బలము చేరలేదు. డాక్టరు మంచిపథ్యమును చెప్పి బలకారక మగుమందును నిర్ణయించెను. క్షితీశుఁడు దినదినమును బోయి డాక్టరు నొద్ద మందు తెచ్చుచుండెను. పథ్యమునకుఁ గావలసిన ప్రాతబియ్యము మంచికూరలు పండ్లుమున్నగునవి పల్లెటూరియిండ్లలో సిద్ధముగ నుండవు కావున క్షితీశుఁడే ప్రత్యేకముగ వానినిగొని తీసికొని వచ్చుచుండెను.

ఇట్లు కొన్నినాళ్లు గడచినప్పటికి శివమోహిని [illegible]

ఆషాఢమాసమున జగన్నాథక్షేత్రమున జరుగు రథయాత్రకు [illegible] సని క్షితీశునియత్తగారు సంకల్పించుకొనెను. తల్లి తీర్థయాత్రకు [illegible] మోహిని పదిరూపాయల నిచ్చెను. శివమోహిని [illegible] కాలమున భర్త యగుక్షితీశు నేకాంతముగ బిలిచి "[illegible] యాత్రకు బోవును. మాయక్క యామెకు బదిరూపాయ [illegible] మీరేమిచ్చెదరు?" అని ప్రశ్నించెను.

క్షితీశు డులికిపడి శుష్కకంఠముతో "ఇప్పుడు నాచేత నొకదమ్మిడీ యైనను లేదు" అనెను.

శివమోహిని పెడమొగము పెట్టుకొని కన్నులెఱ్ఱజేసి "లేదని చెప్పిన లాభము లేదు. మా అమ్మగదా — ఈజన్మములో మన మామెకు కేమి చేసితిమి! ఏమైనను ఈసమయమునం దామె కేదియో కొంత యిచ్చి తీరవలయును" అనియెను.

క్షితీ — ఔను. ఈయవలసినదే. ఇయ్యకుండుట సిగ్గులచేటని కూడ నేనెఱుంగుదును. కాని యవకాశము లేదు. అప్పు చేసి తెచ్చినం దంతయు నీజబ్బునకే సరిపోయినది.

శివ — అయ్యో నాపాపమా! అందుకా యింత ముడిచిపెట్టుకొని కూర్చున్నారు. ఎవ్వరైన నిట్లు చేయుదురా? మీకంతకష్టముగ నున్నచో నాకొఱకు కర్చుపెట్టుట మానలేకపోయినారా? అట్లయి నచో దనశక్తికొలఁది మాయన్నయే చికిత్స చేయించును గాదా! అప్పు డాయువున్నచో బ్రదుకనే బ్రదుకుదును. నావంటి నిర్భాగ్యురాలు బ్రది కిన నేమి లాభము. కట్టుకొనుటకు మంచిబట్టయైన లేదు. పెట్టుకొనుట కొక్కనగయైన లేదు. తల్లి తీర్థయాత్రకు దమ్మిడీయైన నీయఁజాలని నేను చచ్చిన నేమి, బ్రదికిన నేమి? మీరు మాయమ్మ కేమియు నీయకున్న నేను నల్లమందుఁ దినిచచ్చెదను. ఇంతసిగ్గు — ఇంతయవమానమును

నేను భరింపలేను.

క్షితీ — లేనిది తెమ్మన్న నెక్కడఁ దెచ్చి యీయఁగలను? నాగొంతు గోసినను రెండురూపాయలు దొరకవు. నాయొద్ద నిప్పు డొకరూపాయి పండ్రెండణాలుమాత్ర మున్నవి.

శివ — అక్కఱలేదు. మాయమ్మ యంతదరిద్రురాలు గాదు. మీరు రూపాయపండ్రెండణాలు భిక్షము పెట్టుటకు మా తల్లి వైష్ణవ భిక్షుకురా లనుకొనుచున్నారా? మీయబ్బ లేనంతమాత్రమున నామె తీర్థయాత్ర యాఁగిపోదు.

క్షితీ — నేను దీనుఁడను; హీనుఁడను. ఆమెకు నాసాయ మెంతటిది?

శివ — ఔను నిజమే మీబ్రదుకునకు ధర్మబుద్ధి కూడానా?

క్షితీ — దరిద్రునకు మానవత్వమే లేదు.

శివ — ఒక్కరూపాయ యేమొగముతో నీయఁదలఁచితిరి? ఒక రూపాయ యిచ్చుటయు, నేమియు నీయకుండుటయు నొకటే.

క్షితీ — ఆమాట నిజమే. ఎప్పటికైన మంచిదినములు వచ్చినచో నందఱివలెనే మనమును దల ద్రిప్పుకొని తిరుగవచ్చును.

శివ — నాకిఁక నట్టి సౌభాగ్య యోగము లేదు. మరణమే మంగళకరమైనది.

ఆసమయమున హరిచరణుఁ డింటికి వచ్చెను. అప్పటి కతనితల్లియుఁ బొరిగింటియామెయు నరగుపైఁ గూర్చుండి యుండిరి. హరిచరణుఁడు తల్లినుద్దేశించి "క్షితీశుఁ డెక్కడ నున్నాఁడు" అని యడిగెను.

చండి — ఇంకెక్కడ? ఇంటిలోనే యున్నాఁడు.

హరిచరణుఁ డరుగుపై నెక్కి కూర్చుండి క్షితీశునిఁ బిలిచెను. క్షితీశుఁడు వచ్చెను.

హరిచరణుఁడు "రమ్ము? కూర్చుండుము? ఒకమాట యున్నది" అనెను.

క్షితీశుఁ డొకప్రక్కను గూర్చుండెను. పరిచారిక వానినుద్దేశించి "నీవిఁక నేమి చేయుటకు స్థిరపఱచుకొన్నావు?" అని ప్రశ్నించెను.

క్షితీశుఁ డేమియుఁ జెప్పకుండఁగనే పొరుగింటి యామె "ఏమిచేయును. శివమోహిని కారోగ్యము గలిగినది గదా! ఇఁక నామెను వెంటఁ బెట్టుకొని యింటికిఁ బోవును" అనియెను.

ఆమాట విని చండిక "ఇంటిసుఖము చెప్పనక్కఱ లేదు. అమ్మాయితెక్కలు ముక్కలై పోయినవి — రెండుపూటల కొకపూట యందైనఁ గడుపునిండ నన్నము లేదు!" అనెను.

హరి — నేనొకటి నిశ్చయించితిని. అందఱును వినుఁడు. ఇష్టమైనచో క్షితీశుఁ డట్లు చేయవచ్చును.

అందఱికంటె ముందుగా క్షితీశుఁడు "అదేమో చెప్పుము!" అనియెను.

హరి — రామదేవు కొట్టుపెట్టినాఁడు. అతని కిద్దఱుగుమాస్తాలు కావలెను; నేను క్షితీశునిమాట చెప్పినాను; అతఁ డొప్పుకొనెను. నెల కాఱురూపాయలు జీత మిచ్చును; క్రమముగాఁ బదివఱకు వృద్ధి గావచ్చును.

ఆమాట విని పొరుగింటియామె "ఆఱురూపాయ లిద్దఱిపొట్టలకుఁ జాలునా? ఆపని నాకంత బాగుగ నగపడుట లేదు.

హరి — ఆ జీతముతో భుక్తి గడవనిమాట నిజమే. భోజనము మాయింటనే చేయవచ్చును. నేనొంటిగాఁడను. పొలముపనులు చూచుకొనఁజాలకున్నాను. క్షితీశుఁడు కొంచెము పొలముపనికిఁగూడ సాయపడవచ్చును. అందఱితో బాటుగ వారిద్దఱికి నింటనే భోజనాదికములు జరుగుచుండును.

పొరు — అతఁ డుద్యోగమే చేయునా; పొలముపనులే చూచునా?

హరి — రెంటికి నవకాశ మున్నది. క్షితీశుఁడు పదిగంటలకు భుజించి,

[illegible] స్త్రీ కోసం పోయి, ఆ ఘోరముపోని సాయంకాలమునకు [illegible] ప్రస్తుత [illegible] పనులు చూడవచ్చును.

హరి — నాకిక రోగమియు బాగుగ నయమగుట లేదు. పని చేసి [illegible] పెద్దల నుండి తినుచుండుట యంతగౌరవము గాదు. క్రమక్రమముగా నెన్నియో మాటలు పుట్టి యెన్నియో యిబ్బందులు కలుగును.

చండి — అట్లయినచో నీదరిద్రునితో అమ్మాయి నెక్కడికి బోవుచున్నావు ?

హరి — నాచేతనైనంత ప్రయత్నించితిని. తరువాత నతనియిష్టము.

చండి — నాయనా! దుర్గాదేవి యాశీర్వాదముచేత నీవు చిరాయుష్మంతుడ వగుదువు. నీవు దారి చూపకున్నచో నీ నిర్భాగ్యురాలికి గత్యంతర మేమున్నది? నేనే చేతులార నీదరిద్రుని కిచ్చి యమ్మాయికిఁ బూసంతసుఖమైన లేకుండఁ జేసితిని.

క్షితి — బావా! నేనాపని చేయుట కంగీకరించితిని. ఎప్పటికిఁ బనిలోఁ జేరవలయును?

హరి — తొందర లేదు. రెండుమూడు దినముల తరువాతఁ బోవచ్చును.

తరువాత హరిప్రసన్నుని తమ్ముఁడగు రాధాచరణుని మాట వచ్చెను. అతఁడు తన యిరువది రెండవయేట ఎంట్రెన్సు పరీక్షయం దుత్తీర్ణుఁ డయ్యెను. అతనికి న్యాయస్థానమునందుఁ బెద్ద యుద్యోగమగునని యందఱు ననుకొనుచుండిరి. అతని యొద్దనుండి క్షితీశుఁ డెట్లో కాలక్షేపము చేసికొనవచ్చునని చండిక యనుకొనుచుండెను. ఇప్పుడు రాధాచరణున కా భారము తప్పిపోవుటచే చండిక మఱియును సంతోషించెను.

తరువాతఁ జండిక తీర్థయాత్రం గూర్చిన ప్రస్తావము వచ్చెను. నిజముగా చండికకు యాత్ర చేయవలెనని లేదు. ఆ యమ్మాయి వారు నలుగురును

బోవు [illegible]
[illegible]
జగన్నాథ [illegible] మెందుకు? [illegible]
వలె నాకు [illegible]!

ఈ రీతిగా కొంచెము విచారము [illegible] అప్పుడు [illegible] "[illegible] రాలేదు! నాకు నమస్కారము [illegible] సిద్ధము చేయుము!" అనెను. తన కుపవాసము [illegible] చుటయే కాక తన్ను [illegible] రించిన పరిచరణము కామాత్రపు [illegible] చేయకుండుట కృతఘ్నతగా నుండునేమో యని శంకించి శ్రీపతుడు "బావా! సేవ చేసి యిచ్చెదను" అని చెప్పి తంబాకు చేయుటకై వెడలిపోయెను

౩౨

రైలుబండి సరిగా తొమ్మిది గంటలకు ముజఫరపురమునకుం జేరుకొనియెను. పల్లెటూరనే పుట్టి పెరిగి యెన్నడును విదేశయాత్ర చేసి యెఱుంగని పాంచకడీ స్టేషను వెలుపలికిం బోయిచూచి మిగుల విభ్రాంతుం డయ్యెను. ఏ ప్రక్క చూచినను తన దేశీయు లగపడుట లేదు. ఎందఱు నాతనికిం గ్రొత్తవారే - అతండు నవాగనములోం గొంతదూరము నడచి పోయెను. ఎక్కడ కెట్లు పోవలయునో యాతనికిం దెలియుట లేదు. అచ్చట నదృష్టవశమున నొక స్వదేశస్థుం డగపడెను. పాంచకడీ యాతనిం గాంచి, "డాక్టరుబాబు నివాసమెక్కడ?" అని యడిగెను.

పెద్ద మనుష్యుండు నవ్వుచు, "ఈ నగరమున డాక్టరులు చాలమంది యున్నారు. నీ కేడాక్టరు గృహము కావలెను?" అని ప్రశ్నించెను.

పాంచ — జ్ఞానేశచంద్ర డాక్టరు.

పెద్ద — [illegible] నే సెలవిగనరు. అటులే [illegible] ప్రయత్నింతును, అశక్యమైనచో [illegible].

[illegible] వచ్చి [illegible] దానేశునియింటికి [illegible] చేయదొడగెను. అది [illegible] ఉండెను. దానిచుట్టును ప్రాకారమును, ఎదుట నొక [illegible] యుండెను. వైద్యశాలలోనికి [illegible] నడుచుచున్న స్థలమునందు [illegible] పంచములును, బల్లలు [illegible] పెట్టబడినవి యుండెను. అప్పుడప్పుడు [illegible] భృత్యులు తమతమ పనులను చేసికొనుచుండిరి.

పాంచజన్యుడు [illegible] భయసంశయములులేవు. ఎవ్వరిని లక్ష్యము చేయకయే [illegible] తిన్నగా డాక్టరుగృహమునకు బోయెను. పనిచేసి కొనుచున్న దానేశుడు డాకస్మికముగా బాంధవుడీని దర్శించుటచే నొక్క సారిగా నాతనిహృదయమున హర్షవిషాదములు పొంగిపొరలిపోయెను. ఆతనికొక్క హృదయమునం ప్రేమవాహిని ప్రవహింపదొడంగెను. అత్యా నందములో "తమ్ముడా! ఎక్కడినుండివచ్చితివి? ఇంట నందఱును క్షేమమా?" అని ప్రశ్నించెను.

పాంచ — ఇంతవఱ కందరును బ్రదికియే యున్నారు.

దానే — పద! ఇంటికిం బద! అక్కడ నన్నివిషయములను మాటాడుకొనవచ్చును. ప్రయాణములో నాయాస మేమియుం గలుగ లేదుగద!

అని దానేశుం డొకసేవకుని బిలిచి యాతనితో "ఈతని నింటికిం దీసికొని పొమ్ము! ఇతడు నాతమ్ముడని యింటివారందఱికిని జెప్పుము" అని యాజ్ఞాపించెను.

పాంచ — నీవింకను రావా?

దానే — నాకింకను రెండుగంటలు పని యున్నది. నీవింటికిబోయి స్నానముచేసి తేనీరు త్రాగుము.

[illegible] స్త్రము [illegible]
దెలియ [illegible]
[illegible] (సత్క్రియ) [illegible] చేయవలెను.

"ఐననా [illegible]" అని చెప్పి [illegible] భోజనము [illegible]
బోదాము. [illegible]
భోజనము [illegible]
దెలిసికొనెను. [illegible] హృదయమునం దనుతాపాగ్ని [illegible]
దొడంగెను. "[illegible] నేనింతజాముల్ల సంపాదించుచుంటిని. అంతయు దుర్వ్యయమును చేయుచుంటిని. మీరు మిక్కిలి బుణాదులకు [illegible] జేయుచుంటిని. కాని [illegible] నాయిల్లాలును, [illegible] వదినెలునుగూడ నింటం బడి యన్నము లేక యల్లాడిపోవుచున్నారు!" అని యాతఁడు మనసులో బాధపడుచుండెను.

అనుతాప మాతని కిదియే ప్రథమము కాదు. దుర్బలహృదయు లగువారు కేవల మనుతాపమాత్రమునఁ బాపలన జ్వాలలనుండి యుద్ధరింపఁబడఁజాలరు. మహాగృహమును దహించుచున్న పావక జ్వాలలపై బిందుమాత్రము జల మెట్లు నిరర్థక మైపోవునో, యట్లే చంచలహృదయుని యనుతాపము పాపవహ్నికీలల నెంతమాత్రము నడఁగింపఁజాలదు. ఇట్టియనుతాపము విషపూర్ణకుంభమునం దొక క్షీరబిందు మాత్రమే — క్రిందుమీఁదెఱుంగక పాపకార్యములం గావించుచు మదోన్మత్తుఁడగు మానవుఁ డొకప్పుడు కష్టములపాలై మరణబాధల ననుభవించుచు నవసన్నుఁడై పోవుచున్న సమయమున నాతనిహృదయాంతరాళమునఁ బశ్చాత్తాపవహ్ని దరికొని ప్రజ్వలింప నారంభించును; — పశ్చాత్తాపమనగా వివేకసంబంధమగు పవిత్రప్రతిధ్వని యన్నమాట! హృదయదార్ఢ్యముగలవా రా పుణ్యప్రతిధ్వానముల నాలకించి మేల్కాంచి యికఁ బాపపథమునకు దూరముగనిలిచి యుండఁ

గలుగు — కాని యెట్టివారికైనా పాపలోకమునందుండదగునా? అప్పుడు జాలని మనుష్యహృదయములు దీపశిఖాకర్షించిన పతంగము లంబోలి మరల బోవ సలజ్వాలలయందే పడి పొడిపొడియైపోవుచుండును; మరల పశ్చాత్తాపము ననుభవించుచుండును. ప్రస్తుతము డానేసున కట్టి యవస్థయే సంఘటిల్లెను.

పాంచకడీ కుటుంబ విషయము లన్నియు డానేసుని కెఱింగించి "నాలుగైదు దినములలో నొకసారి నీయింటికి రావలయును" అని చెప్పెను.

డానే — నాకును రావలె ననియే యున్నది; కాని సెలవు దొరకుట లేదు. ప్రస్తుత మీనగరమున ప్లేగురోగము విస్తారముగ వ్యాపించినది.

పాంచ — పాపము! చాలమంది మరణించుచున్నారు కాబోలును.

డానే — ఔను. ఈసమయమున నీవిచ్చటికి వచ్చుట మంచిపనిగాదు.

పాంచ — ఏమి? రోగభయమా? అబ్బే! నాకానంశయము లేదు. మహామారి పరమేశ్వరుని మృత్యులీల! చచ్చుటయు బ్రదుకుటయును జీవలీలలు! ఇంతే — ఇది యెటులో యగు మని భావించుట కేవలము బుద్ధి దౌర్బల్యమే కాని వేఱు గాదు.

చదు వెఱుంగని పాంచకడీ కీట్టిజ్ఞానము సహజముగనే కలిగిన దని గ్రహించి డానేసుడు సంతోషించెను.

పాంచ — అట్లయినచో బయలుదేఱి వచ్చెదవా?

డానే — నిశ్చయముగా జెప్పజాలను. సెలవు పెట్టెదను. తరువాత నేమగునో చూడవచ్చును.

పాంచ — అట్లయినచో నేడే కొంతసొమ్ము మనియార్డరు చేసి మన యింటికి బంపుము. లేకున్నచో నందఱును దిండి లేక చచ్చిపోవుదురు.

డానే — నీవింటికిఁ బోవా!

పాంచ — నేనిక్కడఁ గొన్నాళ్లుండి నగరమును జూడవలె నని

[illegible] వచ్చినంతనే యున్నది [illegible]

[illegible] సమయమున నీవిచ్చట [illegible]

[illegible] — [illegible] సమయమున [illegible]

నాకేమి [illegible] యున్నది ? నీకు భారముగా నింట [illegible]

[illegible] నిత్తునని [illegible] నందించు భాగ్య [illegible]

[illegible] లకున్నాను. నా [illegible]

[illegible] బంపిదవా ?

[illegible] - ప్రస్తుతము నాయొద్ద నిలువ యేమియును [illegible]

[illegible] పాయలుమాత్ర మున్నవి.

[illegible] — అవియే పంపుము. తరువాత మరల [illegible]

[illegible] కంగీకరించెను. పాంచకడీ [illegible]

[illegible] సునకుఁ బోయి మనియార్డరుచేసి వచ్చెను. [illegible]

[illegible] యుత్తరమునుగూడ వ్రాసి పంపించెను.

33

పాంచకడీ పోస్టాఫీసునుండి తిన్నగా నింటికి రాక యూరంతయును దిరిగి తిరిగి సాయంకాలమున కిల్లు చేరుకొనెను. అప్పు డింటియెదుట విలువగల రెండుగుఱ్ఱములబండి నిలిచి యుండెను. దానినిబట్టి యెవ్వరో పెద్దమనుష్యులు లోనికిఁ బోయియుందు రని యాతఁ డనుకొనియెను. కాని యాపెద్దమనుష్యుఁడు వచ్చువఱకును దాను వేచియుండవలె నని పాంచకడీకిఁ దోఁచలేదు. స్వతంత్రుఁ డగుపాంచకడీ యెంతవారినిగూడ లక్ష్యముచేయనిస్వభావము గలవాఁడు. అందుచే నాతఁ డెట్టిసంశయము మును బెట్టుకొనక లోపలికిఁ బోయెను.

అప్పుడు దానేశునిగదినుండి లలితమగు హార్మోనియముస్వరముతో లలితమధురమగు రమణీకంఠస్వరము గలసి లలితమధుర మోహాన

గానము వెలువడుచుండెను. అది యేమో చూతమని పాంచకడీ యాగదిలోఁ బ్రవేశించెను. ప్రవేశమాత్రముచేతనే పాంచకడీ యులికిపడియెను — అనుపమానసౌందర్యవతి యగు నొకయువతి తనయన్న యగు దానేశునిపార్శ్వమునఁ గుర్చీపైఁగూర్చుండి బల్లపై నుంచినహార్మోనియమును ప్రయోగించుచుఁ దారస్వరమున గానము చేయుచుండెను. ఆమెకట్టినయుడుపులును, దొడిగినతొడవులును విలక్షణములై యుండెను. అట్టిదుస్తులతో నున్నయాఁడువాండ్రను గాంచుట యాతని కిదియే మొదటిసారి.

పాంచకడీ గుమ్మమునొద్ద నిలువఁబడి యావిచిత్రదృశ్యమును గాంచుచుండెను. అప్పుడు పాడుచుఁ బాడుచునున్న యూధికదృష్టి ద్వారము వంకఁ బ్రసరించెను. తరుణవయస్కుఁ డగునొకపురుషుఁడు తదేకదృష్టితోఁ దనవంకఁ గాంచుచుండెను!! యూధిక చేఁ గాలున గానము నాఁపివైచి "అయ్యా! మీ రెవ్వరు?" అని ప్రశ్నించెను.

పాంచకడీ యారక వాక్యవ్యయము చేయకుండఁగనే యచ్చోటు విడిచిపోయెను. కాని యూధిక తనమనసులో "ఇతఁడు మాటాడకుండఁ బోయినాఁడు. కాని పెద్దమనుష్యునివలెనే యున్నాఁడు. పలుకరించుటకును, బరిచయము చేసికొనుటకును దగనివాఁడు కాఁడు. వయసు కూడ నంత యధికము గాదు. చిక్కని, నల్లని, చక్కని నూగు మీసములు: అవియే యాతని మొగమున కంత యందముం గూర్చుచున్నవి!" అని యనుకొనుచుండెను.

దానే — యూధికా! పాట మాని యేమాలోచించుచున్నావు?

యూధిక యొకసారి దానేశునివంకఁ జూచి యంతలో నన్యమనస్కయై యించుక యాలోచించి "ఇప్పుడు వచ్చినవాఁ డెవ్వఁడై యుండుననియే!" అనియెను.

దానే — వాఁడు మాచిన్నతమ్ముఁడు. నీవు మఱియొకలాగు

భావింప శక్యమగునా.

దానేసోదరుడు చెప్పినట్లే చెప్పినగాని పాడినపాట యూధిక హృదయమును నత్యుత్కృష్టముగా ప్రోత్సాహపరచెను. ఆమె తనమనసులో "అంతటిచక్కనికన్నులును, అంతటిచక్కని ముంగురులు, అంతటిమనోహరములగు సరళదృష్టులు తగుణవయస్కులగు పురుషులలో నెవరికున్నవి?" అని యనుకొనుచు హార్మోనియమును మూసివైచి "ఈయన యెప్పుడు వచ్చినాడు?" అని యడిగెను.

దానే — నేఁటియుదయమునసే—

యూధి — ఇచ్చట నెన్ని దినము లుండును?

దానే - చెప్పఁజాలను. వాని యిష్టము.

యూధి — ఆతఁడు కాలేజిలోఁ జదివెనా?

దానే — చిన్ననాఁటనుండు శిరోరోగము తటస్థించుటచే వైద్యుల యాదేశమువలన వానిని జదివింపలేదు. స్వభావములో నించుక వ్రాయను జదువనుమాత్రము నేర్చుకొన్నాఁడు.

యూధి — అయ్యో! ఇంతటిసుందర ప్రసూనము నిర్గంధమా?

దానే — వీనియందు గుణము లేకపోలేదు.

యూధి — ఏ మాగుణము?

దానే — హార్మోనియమును వీఁడు బాగుగ వాయింపగలఁడు.

యూధి — అట్లయినచో నొక్కసారి పిలువవచ్చునా?

దానే — వలదు. వాఁడు నాయెదుటఁ బాడుటకు సంశయించును.

యూధి — విద్యావిహీనులగు పల్లెటూరివారి మరియాదలా యివి? ఇట్టిదురాచారములు మనదేశమునం దెప్పటికి నశించిపోవునో! మనోహరమైన సంగీతమును మనసువచ్చినట్లు, తండ్రులును, బిడ్డలును, అన్నలును, దమ్ములును, అక్కలు, చెల్లెండ్రును, భార్యలు, భర్తలును, అత్తలు, అల్లుండ్రును ముఖాముఖిగ నొక్కచోఁ గూర్చుండి పరస్పర

నాకు సంస్కృతము నేర్చుకొనుచు బాధకొనుచు నవతాళము కలిగిన నన్ను డాక్టరుగారి చెప్పుటకు బాగుపడగలను?

డాసే — నీవు మరి యొకప్పు డాతని సంగీతమును వినవచ్చును.

యశోధ — నీవు రేపు వైద్యాలయమునకుఁ బోయినప్పుడు నేను వచ్చి వినెదను.

డాసే — మంచిది. అట్లేచేయుము.

౩౮

సంధ్యాకాలము గడచిపోయినది. కుందకుసుమ ధవళంబగు విమల చంద్రిక ధరణీతలంబుపై పతితమై యెల్లకడలను ప్రకాశితములుగఁ జేయు చుండెను. పాంచకడీ యప్పు డిల్లు వెడలి, నగరరాజ మార్గమును బట్టి పోవుచుండెను. ఒకచోటికిఁ బోవలయు ననిగాని, యొకపని చేయ వలయునని గాని యాతని కెట్టియుద్దేశమును లేదు. ఊరక తిరుగుటయే యాతనియుద్దేశము. అతఁ డట్లు నగరాంత్యభాగమువఱకును బోయెను. అది కేవలమును దరిద్రులగువారు నివసించు భాగము. అచ్చటి మార్గమంత విశాలముగ లేదు. కలయ బెరిగిన తరుషండములతో నిండియుండుటచే నచ్చట వెన్నెల యంతటను సమముగఁ బ్రసరించుట లేదు.

నగరమున ప్లేగుగలస్థలముల వారందఱును ఆదరిద్రులు నివసించు పల్లెభాగమునకుఁ జేరి యుండిరి. అందుచే నచ్చటనే మహామారి యధికముగా విజృంభించి యుండెను. ప్లేగుచే నాక్రమింపఁబడిన యాపల్లె యంతయును భయంకర శ్మశానమువలె నైపోయెను. దాహార్తులకు గ్రుక్కెడు మంచినీళ్ళయిన నిచ్చువారొక్కరును లేరు. చాలమంది సర్కారు వైద్యశాలలందే మరణించుచుండిరి. వైద్యాలయములకు బోవఁ జాలనివా రిండ్లలోనే చచ్చుచుండిరి. చావక యింకను బ్రతికి యున్నవా రానన్న మృత్యుభయముచేఁ గంపించుచుఁ గాలము గడపు

[illegible] నై యుండెను. [illegible] తర్వాత నెవ్వరును [illegible] కనబడుటలేదు. అప్పటికంతయును భయంకరాకారములతో ఘూర్ణిల్లుచు [illegible] యుండెను.

[illegible] ప్రయాణము పాంచకడీ యాకస్మికముగా నచటనచటి నిలువఁబడి పోయెను. అట్టి యా యావనవతి యగు నొక యువతి యా త్రోవ నెదురుగ [illegible] వెన్నెల వెలుఁగులోఁ బాంచకడీ కన్నులఁ బడియెను. చుక్కల రంగు పట్టు [illegible] గుండీనగలచే నలంకృతయై యున్న యా కాంత పుష్ప వల్లి [illegible] విగ్రహయై యుండెను. రక్తరేఖాంకితములగు నామె [illegible] నముజ్జ్వలములై యుండెను. విశాలమగు నామె ఫాలభాగము సిందూర రేఖాంకితమై మెఱయు చుండెను. ఆమె సమీపించి [illegible] కరుణ స్వరముతో నేమియో ప్రశ్నించెనుగాని పాంచకడీ కది యేమియు బోధపడలేదు. అందుచే నామె యాతని దప్పించుకొని [illegible] బోవుచుండెను.

[illegible] మాటలయర్థము పాంచకడీకిఁ దెలియలేదు గాని యామె యేదియో విపత్తునఁబడి యెవ్వరి సహాయమునో వాంఛించి పోవుచుండి యుండునని యాతఁడు గ్రహింపఁ గలిగెను. అందుచే నాతఁడు తానును వెనుకనే నడచి దూరదూరముగ నారమణి ననుసరించి పోవఁదొడంగెను. ఆమె కొంతదూరము నడచి యట నాగి యెవ్వరికొఱకో నిరీక్షించు చున్నదానివలె వెనుదిరిగి చూచెను. కొన్ని నిమిషము లట్లు చూచెను గాని యెవ్వరును రాలేదు. ఆ సమయమున పాంచకడీ యొక చెట్టు చాటున నిలిచియుండె యా కాంత మరల ముందరికిఁ బోవుచుండుటచే నామె వెన్నంటియే పోవఁ దొడంగెను.

క్రమముగా నామె పురబహిర్మార్గము ననుసరించి యరణ్యము

దూరము వఱకును బోయి యట నొక దొంగవలెనంత దిక్కులు చూచుచు నిలువఁబడిపోయెను. అంతటను జనశూన్యమై యుండెను. దూరము నుండి యుదాసీన వాయువాహినులు ప్రవహించుచు వచ్చుచుండెను. గాలికిఁ దూలు పువ్వుదీఁగవలె నెండుటాకు చప్పుడుల కులికిపడు నాఁడు లేడివలె నా రమణీమణి భయకంపిత యగుచుండెను.

ఇంతలో బలిష్ఠులగు నిరువురుయువకు లామెచెంతకు వచ్చిరి. వారిని జూచినంతనే యామెగుండె చెదరిపోయెను. తా నొంటిగా వచ్చుట మంచిది కాదని యనుకొనుచు నామె మనసునందే దేవుని స్మరించుకొనెను. ఆమె పేరు యశోద; జాతిచే బ్రాహ్మణి! ఆమె యం దొక పురుషునిం గాంచి "నేను మీ కొఱకే వచ్చుచుంటిని. నాకు హను మత్కవచ మిచ్చెదనని చెప్పితిరి. దయచేయుఁడు. ఎంతో కష్టములో నుండియు మీరు చెప్పిన ట్లీ రాత్రివేళ వచ్చియుంటిని. మా తండ్రి మర ణించెను. మా తల్లి వైద్యాలయమునందు రోగగ్రస్తయై పడియున్నది. నేనును, మా చెల్లెలును, మా చంటి తమ్ముఁడునుమాత్ర మింట నుంటిమి. హనుమత్కవచము గలవారికి ప్లేగు వచ్చుటలేదు. మహా కష్టమునఁ బడియుండుటచే నింత రాత్రివేళ నొంటిగా నీ త్రోవను రావలసి వచ్చినది. ఇంకొకరు సాయము వచ్చెద నన్నారుగాని, యాలస్యమైనచో మీ రుండరేమో యని సాహసించి యొక్కతెనే వచ్చితిని.

పురు — (నవ్వుచు) ఒంటిగా వచ్చినంతమాత్రమున నేమిలోపము! ఈ కవచ మితరులకడ దొరకదు. ఈ హనుమన్మందిరమునకు నేనే పూజారిని.

యశో — ఆసంగతి తెలిసియే మీయొద్దకు వచ్చితిని.

పురు — మంచిపని చేసితివి. కాని యమూల్యమగు నీకవచమునకు నీవు నా కేమిచ్చెదవు!

యశో — నేను దిక్కుమాలినదానను. ఏమియీయఁగలను? దయతో మీరిచ్చెదనని చెప్పుటచే వచ్చితిని. ఇచ్చుటకు నా కేమున్నది?

పురు — నీ కున్నది మహారాజ్ఞీమణులకైనను లేదు. నీ యీ నవయౌవన తను లావణ్యమును బురస్కారముగా నాకు దయచేయుము. నేను హనుమత్సేవకుఁడ నగుటచే నిన్నుఁ బ్రత్యక్షముగఁ బెండ్లియాడఁ జాలను. కాని మహారాజ్ఞీమణులకుఁ గూడ దుర్లభమగు సుఖమును నీకు గలిగింపఁగలను. నీ తండ్రి గతించెను. నీ తల్లి నెప్పుడు వైద్యాలయమునఁ బడవైచెనో యప్పుడే యామెయును జచ్చినట్లే — ఇఁక నీవెక్కడ నుండఁ గలవు? నిన్ను నేః తీవ్రయత్నముతోఁ బోషింతును. హనుమద్దేవాలయ ద్రవ్యమంతయు నీ సుఖసౌభాగ్యముల కొఱకే విని యోగించెదను.

తోఁకత్రొక్కిన త్రాచువలె యశోద కోపముతోఁ దలయెత్తి చూచెను. రోషభయావేశముచే నామెయధరము కంపితమగుచుండెను. సన్యాసియగు మహాంతుమనసునందుఁ బాపచింత లుండునని యామె యనుమానింపనైనలేదు. సాహసించి తాను తప్పుపని చేసితి నని యప్పు డామె యేడువ నారంభించెను. ఆ వెన్నెలవెలుఁగులో నామె దుఃఖాశ్రుబిందువులు ముక్తాఫలములవలె మెఱయుచు నావచ్చికనేలను జలజల రాలుచుండెను.

పురు — ఏమది? నీసౌభాగ్య చంద్రోదయ మగుచుండఁగా నీవి ట్లేడ్చెద వేమి?

యశో — ఛీ! నేనట్టి సౌభాగ్యమును వాంఛించుట లేదు. నీకవచము నాకక్కఱలేదు. నీవు మహాంతువు. హనుమంతుని యర్చకుఁడవు. కావున నాకుఁ దండ్రివంటివాఁడవు. నేనిఁకఁ బోయెదను క్షమింపుము! నేను దిక్కుమాలినదానను.

పురు — ఎక్కడకుఁబోయెదవు? ఇంతటినైపుణ్యముతో నిన్నిచ్చ

టికి దీసికొనివచ్చుట మరలఁ బంపివేయుటకేనా ?

యశో — మీరాను ధర్మాత్ములు. ధర్మమును స్మరించుకొనుచున్నాను. [illegible] పతివ్రతలగు సతులయొక్క మానమును భగవానుఁడు [illegible] విడువఁ జాలఁడు.

అనుచు యశోద పోఁబోవుచుండఁగా నా పాపండు [illegible] పట్టుకొనెను. యశోద యేడ్చుచుఁ గేకలు వేయఁదొడంగెను. [illegible] రెండవవాఁడు వచ్చి యామెనోటిని మూసివైచెను. [illegible] బలవంత ముగా నామె నెత్తుకొనియెను.

ఆసమీపమునఁ జెట్టుచాటున నుండి పాంచకడీ యన్నిసంగతులను జూచుచు నన్నిమాటలను వినుచుండెను. తుద కాదుష్టులిద్దఱు నా నిస్సహాయురాలగు బాలికకు సర్వనాశనముఁగూర్చుటకై [illegible]ను నుపయోగించుట కెప్పుడు సిద్ధపడిరో యప్పుడే పాంచకడీ సంహారవిగ్రహముతో నొక్కయుదుటున లంఘించి పోయి వారి నడ్డగించెను. భీమాకారులును, బలవంతులునగు నిరువురుపురుషులతో నేనెట్లు పోరాడఁగల నని యాతఁడించుకంతయును శంకింపలేదు. విధాయకకృత్యములను నిర్వహించుపట్టున పాంచకడీ యెన్నఁడును దనశక్తిసామర్థ్యములఁగూర్చి సంశయించి వెనుదీసినవాఁడు కాఁడు.

తమ కార్యమున కంతరాయ మగుటచే నా పురుషు లిరువురును యశోదను విడిచి పాంచకడీపైఁ దలపడిరి. ఒకసతీమణి మానసంరక్షణముకై ప్రాణముల నర్పింప సిద్ధపడి యెదిరించిన పాంచకడీ కప్పుడు దుర్జయ మగు దివ్యశక్తి యుదయించెను. ఆ మహాశక్తిమహిమవలన నా పురుషు లిరువురు నాతనిఁ దప్పించుకొని పోవఁజాలకుండిరి. అప్పుడు యశోద గొంతు తార్చుకొనిపోవునట్లు కేకలు వేయఁదొడంగెను. ఆ సమయమున మహాంతు పాంచకడీ వెంపపై బలవంతముగ నొకదెబ్బ కొట్టెను. అందుచే పాంచకడీ గిఱ్ఱునఁ దిరిగి క్రిందఁ బడిపోయెను.

అప్పు డిరువురు రక్షకభటులటకు వచ్చి యేడ్చుచున్న యశోద వలన నెల్లసంగతులను దెలిసికొని క్రూరులగు నా పురుషుల నిద్దఱను బట్టుకొని బంధించిరి. పాంచకడీ కింకను దెలివి రాలేదు. ఆతఁ డింకను స్మృతితప్పి పచ్చికనేలను బడి యుండెను. అప్పు డొక రక్షకభటుఁడు యశోదం గాంచి "ఈ పడిపోయినవాఁడు కూడ నీదొంగల సహాయ్యాచారము గావించెనా?" అని ప్రశ్నించెను.

యశోద కరుణకంఠస్వరముతో "లేదు నాయనా! ఈతఁడే నాకు రక్షకుఁ డయ్యెను. ఇతఁడు రాకున్నచో నీపాపండు లీసరికి నన్నే యాంగకార రాజ్యమునందో కూలఁద్రోసి యుందురు" అని చెప్పెను.

రక్షకభటుఁ డామాట విని పాంచకడీ ముక్కుచెంత వ్రేలుంచి చూచెను. చేయి పట్టుకొని నాడిని బరిశీలించి చూచెను. ఇట్లు కొంత సపగునప్పటికి చల్లగాలి తగులుటచే పాంచకడీకి స్మృతి కలిగెను. రక్షకభటుల సందడివలన నాతఁడు మేల్కాంచి లేచి నలుదెసలను బరికించెను. ఆ పాపండు లిద్దఱును రక్షకభటులచే బంధితు లగుటయును, ఆ రమణీమణి సతీత్వము చెడకుండ సురక్షితమై యుండుటయును గాంచి పరమానంద పడియెను. అప్పుడు పాంచకడీ రక్షకభటుల నుద్దేశించి "అయ్యా! పాప మీమెను సురక్షితముగా నింటికిఁ జేర్పుఁడు. నేను పోయెదను" అని చెప్పెను.

రక్ష — అయ్యా! మీ రీయువతి నెఱుంగుదురా?

పాంచ — ఎఱుఁగను.

రక్ష — మీ రిచ్చటి కెట్లు వచ్చితిరి?

పాంచ — నే నీనగరమునఁ దిరుగుచు నీయువతి యొంటిగాఁ బోవుచుండుటచే నెక్కడకుఁ బోవునో చూతమను కుతూహలముతో నీమెననుసరించి వచ్చితిని. ఇచ్చట నీమె కిట్టి విపత్తు తటస్థించుటచే జాలిపడి చేతనైన సాయము చేసితిని.

రక్ష — ఈయభియోగమునందు మీరు సాక్ష్యము చెప్పవలయును.

పాంచ — నే నెఱిఁగినంతవఱకు సత్యమును జెప్పుట కేమి?

రక్ష — మీరు స్టేషనునకు రావలసియున్నది. అచ్చట ఇన్‌స్పెక్టరు గారి యెదుట మీరు సమస్తవృత్తాంతమును దెలుపవలయును.

పాంచ — ఆవశ్యకమైనచో సరే —

రక్షకభటు లాయపరాధుల నిద్దఱిని, యశోదను, పాంచకడీని వెంట నిడుకొని స్టేషనునకుఁ దీసికొనిపోయిరి.

౩౫

రాత్రి పదిగంట లయ్యెను. రక్షకభటులు వారిని స్టేషనునకుఁ దీసికొని పోయి యపరాధులను భటుల కొప్పగించిరి. ఇన్‌స్పెక్టరు వచ్చి విచారణ చేయువఱకును యశోదయు, పాంచకడీయును సమీపమం దొక వకుళ వృక్షముక్రిందఁ గూర్చుండి యుండిరి. పిండిపారఁబోసినట్లు వెన్నెల యంతట నలముకొని యుండెను. ఆ వెన్నెలకాంతియందు యశోద తనుకాంతి లావణ్యశ్రీసంపన్నమై యుండెను. అంతటను నిశ్శబ్దము!

యశోద యొకొక్కసారి పాంచకడీవంకఁ జెలఁగించుచుండెను. ఆమె సకలాంగకములును బులకితము లగుచుండెను. "ఇటువంటి మహాపురుషు లీ జగమం దెంతమంది యుందురు! పరులకొఱకుఁ దన ప్రాణముల నాహుతి చేయువారు మానవులా, దేవతలా! నే నిప్పుడు నిలిచియున్న స్థలము భూమియా; స్వర్గమా!" అని యామె భావించుకొనుచుండెను.

ఇకఁ బాంచకడీ వికసించిన స్థలకమలమువలెనున్న యశోదవదన మండలమును వెన్నెలవెలుఁగున నొకొక్కసారి స్థిరనయనములతోఁ స్థిరదృష్టితోఁ గాంచుచుండెను. అప్పుడు నిత్యానందుఁ డగునాతని ప్రాణము సౌందర్యసాగరమునఁ బ్రవేశించి యొక మహత్తరమైన భావ సృష్టిని గావించుచుండెను. "ఈజగంబున సృష్టిస్థితిసంహారకారిణి యగు

మాయమ్మ దుర్గాదేవి యీసుందరరూపమున సాక్షాత్కరించు చున్నది. మాతల్లి త్రిపురసుందరి నిర్గుణమగు సౌందర్యస్వరూపిణి — ఈవిశ్వమునందలిజీవు లందఱును రూపముగ్ధులగుదురే. అందుచేతనే మాజనని భవాని జీవులను బాధించుటకై చంద్రసూర్య గ్రహతారకాపరిశోభితమగు నభస్స్థలము నుండియు, జీవజంతులతాతరుగిరి నదీనదసాగరవిలసితమగు భూతలమునుండియు నిత్యమును సౌందర్యోపకరణములను సంగ్రహించి రమణీరూపమునఁ బ్రదర్శించుచున్నది. ఆమెయే యీ జగత్తునందలి ప్రతిసుందరవస్తువు నుండియుఁ దిలతిలమాత్ర సౌందర్యమును గ్రహించి తిలోత్తమ యనునప్సర స్సుందరిని సృష్టించినది. ఆజగన్మాత యీ సౌందర్యసముద్రమునుండియే యక్కలను, చెల్లెండ్రను, తల్లులను, భార్యలను రమణీరూపమున నవతరింపఁజేయు చున్నది — ఇఁక మనమో — మోహముగ్ధులమై యీ రూపసౌందర్యమును దర్శించి, వాంఛించి దానిచుట్టును దిరిగి తిరిగి చచ్చుచున్నాము. కాని, మనయాశానయనములందలి చంచలదృష్టులచే రూపమే లేని యీ సౌందర్యతేజము నాకర్షించి హృదయకారాగారమున బంధించుట యెవ్వరికైనఁ దర మగునా ! ఆ సౌందర్యప్రతిబింబము మనహృదయముకురమునఁ బ్రతిబింబించుట మాత్రము సత్యమే; కాని దానిని బట్టుకొనుట యెవ్వరికైన సాధ్య మగునా ! ఈ రూపమగు నా సౌందర్యభావమును బ్రదర్శించు పట్టునఁ జిత్రకారునితూలిక నిస్సత్త్వమైపోవును ! మహాకవుల మధుర భాష మూకత్వముం గాంచును !! పండితప్రవరుల వ్యాఖ్యానములు పదములు లభింపక యవాక్కులైపోవును !! ఆ సౌందర్యభావమూర్తి మన జ్ఞానేంద్రియములకు దూరదూరముననే విహరించుచు నాసలు గొలుపుచుండును. పట్టినఁ జేతికిదొరకదు పిలిచినఁ జెంతకుఁ జేరదు !" అని పాంచకడీ భావించుకొనుచుండెను. అప్పు డాతనికన్నుల నీరు నిండిపోయెను. ఆతఁడు గద్గదభిన్నకంఠముతో "అమ్మా !" యనిపిలుచునఁ

బోవుచుండఁగా రక్షకభటుఁడు వచ్చి యశోదను, పాంచకడీని బిలిచి తీసికొనిపోయెను.

స్టేషనుసందొరకు పడుకకుర్చీపై ఇన్‌స్పెక్టరు కూర్చుండి యుండెను. ఆతనియెదుట నున్న బల్లపై దీపము వెలుఁగుచుండెను. ఆబల్లచెంత నతి సుందర యువతీయువకులగు యశోదయు, పాంచకడీయును నిలిచి యుండిరి. ఇన్‌స్పెక్టరు వారిరువురను బ్రశ్నించి సమస్తవృత్తాంతమును దెలిసికొని తరువాత పాంచకడీ నుద్దేశించి "నీవు విదేశీయుఁడవుగదా! ఈమెతో నీకెట్లు సంబంధము గలిగినది?" అని ప్రశ్నించెను.

పాంచ — నేనంతయును దమకు మనవి చేసియే యుంటిని గాదా?

ఇన్ — నే నా మాటలు విశ్వసింపఁ జాలను.

పాంచ — అట్లయినచో నీ విషయమున నేమనుకొనుచున్నారు?

ఇన్ — అనుకొనుటయే కాదు. ప్రమాణముకూడ నున్నది. మీరిరువురు నెక్కడకో పారిపోవుచున్నారు. మహాంతు తన స్నేహితునితోఁ గలసి వచ్చుచు మిమ్మిద్దఱిని గాంచి పట్టుకొన్నాఁడు!

పాంచ — మేము పాఱిపోవుటకుఁ గారణమేమున్నది!

ఇన్ — మీకుఁ గల దురభిలాషమును దీర్చుకొనుటకు!

పాంచ — దురభిలాషమును మాయోపాయముచేఁ దీర్చుకొనుటకనియా మీ యుద్దేశ్యము? అయ్యయ్యో! ఈమె మా అమ్మ!

ఇన్‌స్పెక్ట రామాట విని యులికిపడియెను. యశోద తలవంచుకొనియెను. అప్పు డిన్‌స్పెక్టరు పాంచకడీని గాంచి "నీ వీ నగరమున నేమిపని చేయుచున్నావు?" అని ప్రశ్నించెను.

పాంచ — ఏపనియును లేదు. మా యన్నగారిని జూచుటకై యిటకు వచ్చితిని.

ఇన్ — మీ యన్నగా రిక్కడ నేమిపని చేయుచున్నారు?

పాంచ — ఆయన సర్కారువారి డాక్టరు!

ఇన్ — దానేశబాబా?

పాంచ — ఔను.

ఇన్‌స్పెక్టరు దానేశబాబు నెఱుఁగును. దానేశునకును బోలీసు దొర గారికిని జాలస్నేహము. అందుచే నాతఁడు బాగుగ నాలోచించుకొని "అయ్యా! మీరు మఱియొకలా గనుకొన వలదు. వ్యవహారములోని సత్యమును గ్రహించుటకై యనేక విషయముల నడుగు చుందుము. ఏమైననేమి! నేనొక మాటచెప్పెదను వినుము!" అనియెను.

పాంచ — సెలవిండు!

ఇన్ — ఈ వ్యవహారముం గూర్చి పూర్తిగ విచారణ సాగినచోఁ బాప మీ యాడుబిడ్డకు నష్టము గలుగును.

పాంచ — ఎందుచేత?

ఇన్ — అందువలన ననేకు లనేకవిధముల ననుమానించుటయుఁ దుద కీమె భర్త యీయామెను మరలఁ బరిగ్రహింప లేకపోవుటయు, దట స్థింప వచ్చును.

పాంచ — మీరు వయోవృద్ధులు! ఎట్లుచేసిన బాగుగ నుండునో అట్లే చేయుఁడు!

దేవాలయముల యందలి దేవదేవులకు భక్తులు సమర్పించుకొను చుండు ముడుపుల నన్నిఁటిని మహాంతుమహారాజులు కైంకర్యము చేసి యీ ధనము నంతను నెట్లు దుర్వ్యయము చేయుచుందురో, యట్లే యీ వ్యవహారమునందు మహాంతుగారి ధనము కొంత ఇన్‌స్పెక్టరుగారి జేబు లోనికిఁ జేరి యుండునని లోకులనేకు లనుమానించిరి. ఇంకను గొంత చేరవలసినదానిని వదలుకొని యప్పుడు ఇన్‌స్పెక్టరు పాంచకడీకి మంచి మాటలు చెప్పి మీ యన్నతో నీ విషయ మేమియుఁ జెప్పవలదని సమ్మతింపఁజేసి యాతనికి సెలవొసంగెను. పాంచకడీ యొక్క రక్షకభట సాహాయ్యమున యశోద సామె యింటికిఁ దీసికొనిపోయెను. పాంచకడీ

యామెకడ సెలవుదీసుకొని పోవునప్పుడు యశోద యవ్యక్త భావావేశ తరళ నయనములతో నాతని దర్శించెను. పాంచకడీ నిశ్చలచిత్తముతో నటనుండి వెడలిపోయెను.

ఆతఁ డింటికిఁ జేరునప్పటికి రాత్రి రెండుజాములు గడచెను. అప్పుడు వంటవాఁడు "ఇంతరాత్రివఱకు నెందుంటివి?" అని యడిగెను.

పాంచ — నగర మంతయును దిరుగుచున్నాను.

వంట — విదేశమునం దెఱుఁగని-చోట నిట్లు సంచరింపవచ్చునా?

పాంచ — అన్న యేమైన నన్నాఁడా యేమి?

వంట — లేదు. ఆయన సాయంకాల మైనంతనే భోజనము చేసి పోయినాఁడు. ప్రతిదినము నిట్లే —

అని, వంటవాఁడు తనలో. "మీ యన్నయా! నీవు వచ్చునప్పటికి రెండుజాము లైనదిగదా! మీయన్న యీ రాత్రియంతయు గడచి తెల్లవాఱువఱకును నీకుఁ గనఁబడఁడు!" అని యనుకొనెను.

౩౬

మఱునాఁటి యుదయకాలమునందే దానేశుఁడు చెప్పినట్లు యూథిక వచ్చి పాంచకడీ గానమును వినవలసి యుండెను. కాని ప్రాతఃకాలమున సంగీతమాధుర్యము సమగ్రవికాసముగ నుండదని యెంచి యామె సాయంకాలమున వచ్చెను. ఆనాఁ డాకసము నిర్మలముగా నుండెను. చంద్రకిరణములు దిగ్దిగంతము వ్యాపించి మెఱయుచుండెను. అనుకొన్న ప్రకారము దానేశుఁడు యూథిక వచ్చునప్పటి కింట లేకుండఁ బోయెను. యూథిక విద్యావతి యనియు, తన్నే ప్రేమించిన దనియు, కేవలము గానాకర్ణనమే యామె ప్రధానోద్దేశ మనియు నాతఁడు విశ్వసించి యుండెను.

యూథిక దానేశుని గదియందుఁ గుర్చీపైఁ గూర్చుండి సేవకుని

బిలిచి "బాబెక్కడ నున్నారు?" అని ప్రశ్నించెను.

సేవ — వీధిలోనికిఁ బోయినారు.

యూధి — చిన్నబాబు నొకసారి పిలిచికొని రమ్ము.

పాంచకడీ యప్పుడే సంధ్యాకాల ప్రాణాయామమును ముగించి ఫలాహారము చేయుచుండెను. అప్పుడు సేవకుఁడు పోయి యూథిక సమాచారము నాతని కెఱిఁగించెను. పాంచకడీ వంటవానిం గాంచి "ఆమె యెవరు?" అని యడిగెను.

వంట — ఆమె యిక్కడ కిరస్తానీయాడుబడిలోఁ బ్రధానోపాధ్యాయిని.

పాంచ — ఇక్కడి కెందుకు వచ్చినది?

వంట — ఏమో! నాకెట్లు తెలియును? ఇంగ్లీషుచదువు చదివిన స్త్రీలును బురుషులును గూడ నేకమై స్నేహము చేయుచుండురని విని యుంటిని. ఈ యమ్మగారుగూడ నట్లే తఱచుగ వచ్చి బాబుతో మాటాడి పోవుచుండును. అంతకుఁ దప్పేమియును లేదు.

పాంచ — ఆమె నడవడి మంచిదేనా?

వంట — ఏడురూపాయల జీతమునకు వంటచేయ వచ్చినవాని కంత పెద్దవారి విషయము లెట్లు తెలియును బాబూ?

పాంచకడీ కామెయొద్దకుఁ బోవుట యిష్టము లేకపోయినను నిక్కడి దేశాచారమునుబట్టి పోకుండుట మర్యాద గాదేమో యను సంశయముతోఁ జటాలున లేచి యూథిక కూరుచున్న గదిలోనికిఁ బోయెను.

యూథిక యాతనిం గాంచి మందహాసము చేయుచు మోహన స్వరముతో "దయచేయుఁడు! నేను చాలసేపై వచ్చి మీ యాగమనమునకై నిరీక్షించుచున్నాను" అనియెను.

ఆమాటకేమని బదులుచెప్పవలయునో పాంచకడీకిఁ దోఁచుటలేదు. అనుదలఁచినమాట యప్పుడే మనసులో మరుఁగుపడిపోయి యెంత వెదకినను మరలఁ దోఁచుట లేదు. అందుచే నాతఁ డేమియు మాటాడఁ

బాలిక యొక చిన్న నవ్వు నవ్వుచు నొక కుర్చీపై నాసీనురాలయ్యెను.

యూథి — మీరు బాగుగఁ బాడఁగలరఁట గాదా? మీపాట విన వలయు నని కుతూహలముతో వచ్చితిని. ఈ హార్మోనియము వాయించుచు నొకపాట పాడుఁడు!

పాంచకడీ యీసారి మాటాడెను "నేను పాడఁగల నని మీ కెవ్వరు చెప్పినారు?" అని ప్రశ్నించెను.

యూథి — ఏమి? మీయన్నగారే — డాక్టరుబాబు!

పాంచకడీ నివ్వెఱపడియెను. యూథిక నవ్వుచు "మీరు సిగ్గుపడు టెందుకు! ఇదియే పల్లెటూరియం దున్నందుకు ఫలము. గాన మతి పవిత్రమైనది; అది స్వర్గసంబంధ మగువస్తువు. ఎవ్వరికడ నైనను బాడుటకు సిగ్గుపడఁ గూడదు" అనియెను. పాంచకడీ "అట్లయినచో నరే!" అని హార్మోనియమును వాయించుచు దారస్వరమున నీక్రింది కీతిని బాడ నారంభించెను—

"కరుణాసాగర రారా! — నాపూజ లాదరమున గయికోరా!

1. పరువంపుబండ్లు క్రొ | వ్విరులు, పత్తిరులు, మ
ధురపానీయములు, క | ప్పురగందపొడు లివె॥
సరిగ నివి యన్నియును నీవని | యెఱింగియుండియుఁ బ్రభుధనంబును
నెఱపి విందొనరించు భృత్యుని | కరణి నీకర్పణము చేసితి ॥కరు॥

2. అరటాకునందు నో | గిరము నుంచితినని
చరణములను ద్రోసి | చనుట న్యాయముగాదు
పరమణీమయహేమపాత్రాం | తరసుభక్ష్యము లారగించెడి
గురువిభవులకుఁ బత్రసంస్థిత | సురుచిరాన్నము లరుగకుందువె ॥కరు॥

3. పరమేశ! నీసృష్టి — పరిపరివిధముల
పరమాణుకలవన — పరిఢవిల్లుట లేదె?
అరయ సృష్టికి మూల మాత్మయె | యనెడిశ్రుతి నిజమైన, జీవుఁడు
పరమపదమునిళనంబు గాంచక | బద్ధుఁ డగుటకు నేమిహేతువు? ॥కరు॥

హార్మోనియము స్వరముతోఁ గంఠస్వరమును [illegible] పాలు సేపు పాడి ముగించెను. అప్పుడు యామాధిక [illegible] సుఖకరమైనదే - మఱియు మీ హార్మోనియపు వాద్య [illegible] మిగులఁ బ్రశంసనీయ మైనది. కాని మీరిప్పుడు పాడిన [illegible] విరసముగా నున్నది. ఇప్పటివిద్యార్థికు లెవ్వరు నిట్టి పాటలు [illegible]

పరమేశ్వరుని మీఁదిగాన మేల రసవంతముగ [illegible] కడకి బోధపడ లేదు. ఆతఁడేమియు ననక యామాధిక వంక [illegible] జూడఁదొడంగెను. యామాధిక కంపితకంఠస్వరముతో "సంగీత [illegible] భావము మీరు గ్రహింపలే దనుకొనెదను. ఇందలి పాట [illegible] చెవులఁ బడినంతనే యా బృందావనము, ఆ యమునాతటము [illegible] వృక్షము - క్షమింపుము ! ఇఁక నేఁ జెప్పఁజాలను! ఆ సకలసీన పృష్టికలును మనసునకుఁ దగులును — ఇదికాక యీపాట యింకను సరసమ్ముగ నున్నది. పూజకు వస్తువులను గూర్చుట, పరమేశ్వరునకు భోజన పాత్రము - ఆయనకు మంచిభోజనము - అయ్యో! ఒక విద్యార్థికుఁడగు పెద్దమనుష్యునియింట నొకవిద్యార్థికురాలి యెదుట నిట్టిపాట యెవ్వరైన నింకొకరు పాడినచో నేనీపాటకి నిద్రించియే — [illegible] మూర్ఛిల్లియే పడి యుందును. కాని నీయందలి ప్రేమచేతనే నేను [illegible]కను గూర్చుండి యుంటిని. పాంచకడీబాబూ! విధేయురాల నగు నేను నీకొక ప్రార్థన గావించుచున్నాను. నీ విఁక నిటువంటిపాట లెన్నఁడును బాడకుము! ఇంకొకపాట పాడుము; నేనెంతయో యాశపడి నీ గృహద్వారమునొద్దకు వచ్చితిని. ఇంకొక మంచిపాట పాడి నాయాత్మాతప్తహృదయమునకు శాంతిని గలిగింపుము" అనియెను.

పాంచకడీ యామాటల యర్థమును సమగ్రముగ దెలిసికొనఁ జాలక "అట్లయినచో నెట్టిపాట పాడు మనియెదవు?" అని ప్రశ్నించెను.

యామాధికతరళకటాక్షములనుండి మెఱపుల మెఱయించుచు "ఏమి!

ప్రేమసంగీతము! ప్రేమయే యీవిశ్వము నంతను బంధించిన దను సంగతి నీకుఁ దెలియదా! ప్రేమ – ప్రేమ – పవిత్రప్రేమకంటె నీజగత్తునందు మఱిదేనికిని నిలుకడయే లేదు'' అనియెను.

పాంచకడీ తనలో "ఇంగ్లీషు చదివిన మానవుఁ డింతనుమానుఁ డగునాయేమి! తాను చెప్పెడిమాట తనకే తెలియదు! ఇక స్వభావమో! చరిత్రమో! కేవలము పిచ్చియే'' అని భావించుకొని విసుగుఁ జెందెఁ గాని, యాగొప్పయింటి యామెమాట వినఁ దలంపఁ డాయెను మరల హార్మోనియము ప్రయోగించుచు నీక్రిందిగీతిని గానము చేయఁదొడంగెను–

"ఓమనోనాథ! నీమంది ♦ రోపకంఠ
సీమఁ జేరితి నిన్ను ద ♦ ర్శింపఁగోరి
నిదురబ్రదుకునఁ దెలివంది ♦ నీవియోగ
జలధి నీఁదితి నెట్లో నీ ♦ చరణచింత –
నగశిరములందొ వననదీ ♦ నదములందొ
యెందు దాఁగి నీవుంటివో ♦ యేమొకాని
సామి! యిన్నాళ్లదాఁక నీ ♦ చరణసేవ
గాంచు భాగ్యము నాకింత ♦ గలుగదయ్యె! –
నీలగగనాంతరమున జ్యో ♦ త్స్నలహరుల
లోన నరవిచ్చుకమ్మపూ ♦ వోనెల దిగి
వచ్చి యచ్చరపూఁబోండ్లు ♦ వలపు గొలిపి
నన్ను మఱపించి కొనిపోవు ♦ చున్నవారు.
దేవ! భవవార్ధి లంఘించి ♦ పోవుకొఱకు
నభయుదాయి నీచేయి నా ♦ కంది యిచ్చి
నీనిలయమైన ముక్తిని ♦ ధానమైన
ప్రేమధామంబుదారిఁ జూ ♦ పింపుమయ్య!''

గదిలోనిశాఖదీప మత్యుజ్జ్వలముగఁ బ్రకాశించు చుండెను.

[illegible]ల్లో పాంచకడీయొక్క [illegible] నుండెను. అతని చెక్కుల
ని [illegible] అశ్రు[illegible] ఆ దీపప్రకాశ
మున శోభాయమాన[illegible] [illegible] మధురస్వర
వాహిని తరంగోచ్ఛ్వాసములలో ప్రవహించి పోవుచుండెను. వాసనా
లావణ్యము, [illegible] నగుయూథిక స్థిరనయనములతో
నాతని దర్శించుచుండెను. నిశ్చలచిత్తముతో నాతనిగానమును విను
చుండెను. అప్పుడామెహృదయమునం దడఁగింపరాని మోహావేశము
విజృంభించుటచే నామెసర్వాంగకములును గంపింపఁదొడంగెను. పాంచ
కడీ సంగీతము సమాప్త మయ్యెను. యూథిక కంపితస్వరముతో
"మీగానము స్వర్గమునుండివినవచ్చుశుభవార్తవలె మనోహరమై
యున్నది. మీరిట్టిదివ్యసంగీతమును గానముచేయుచు సౌందర్యదేవ
తామూర్తిం దాల్చి నామనఃప్రాణములను హరించుచున్నట్లు నాకనుభవ
మగుచున్నది" అనియెను.

పాంచకడీ నవ్వుచు "మీరిట్లు సంతోషించుటచే నాకుఁ బరమా
నందముగా నున్నది" అనెను.

యూథి — నాకొక కోరికయున్నది చెల్లించెదరా?

పాంచ — చెప్పుడు!

యూథి — మీరిచ్చట నుండుదినములలోఁ బ్రత్యహము నొకసారి
మాయింటికి దయచేయుచుండవలయును.

పాంచ — ఎందుకు?

యూథి — మీగానము నన్ను పిచ్చిదానిఁగా జేసివైచినది.

పాంచ — మీహృదయము నింతగాఁ గలఁచివైచిన యీగానము
నిఁక మీరు వినకుండ నుండుటయే మంచిది.

యూథి — కాదు కాదు! ఇట్లు చెప్పుటచే మీహృదయము చాల
కఠినమైనదని భావించుచున్నాను.

ఆగసుందనసమున వెలుపలనుండి యేదియో గంజరగోళము వినఁబడెను. సేవకుని కేకలతో నిల్లంతయును గంపించి పోవుచుండెను. పాంచకడీ విస్మయముతో "అదేమి ?" అని కేకవైచెను.

యూథి — ఇంటిలోనిపనివాండ్రు తమలోఁ దెబ్బలాడుకొను చున్నారు. అగోడవలు మన కెందుకు !

పాంచకడీ యూథికమాట వినిపించుకొనలేదు. ఆతఁడు త్వర ముతో లేచి వెలుపలికిఁ బోయెను. అది యేమో తెలిసికొనవలయు నని యూథికయు ను ద్వారముకడకుఁ బోయి నిలువఁబడెను. నాకిట బాగుగ వెన్నెలగాయుచుండెను. అపరితుఁ డగునొకవృద్ధుఁడు లోపలఁ బ్రవేశించియుండెను. అతని దేహమునం దెముకలుదక్క రక్తమాంసము లెంతమాత్రము నున్నట్లగుపడుట లేదు. సేవకుఁ డాతని నావ లకుఁ బొమ్మని కేకలు వైచుచుండెను. కాని యాతఁడు పోక "బాబూ ! నేను చాలజబ్బునఁ బడిపోయితిని. వైద్యాలయమునందుఁ బదిదినము లుంటిని. రోగము కుదురుటచే వారు నన్నుఁ బంపివైచిరి. బాబూ ! నేను దిక్కుమాలిన వాఁడను ! ఎక్కడకుఁ బోలేక యున్నాను" అని ప్రార్థించుచుండెను.

రోగముచేఁ గృశించి యాఁకలిచే దపించుచున్న యావృద్ధునిచెంతకుఁ బోయి పాంచకడీ మృదుస్వరముతో "నీవిక్కడ కెందుకు వచ్చితివి ?" అని యడిగెను.

"మీరాతనికి దగ్గఱగఁ బోకుఁడు. వాని కేమిజబ్బో తెలియుట లేదు. ఇంకను వాఁడు రోగముకుదిరిన ట్లగుపడుట లేదు. రండు ! రండు ! అది యేదైన నంటురోగ మేమో ! నాకు చాల భయముగా నున్నది. రండు !" అని యూథిక పాంచకడీని బిలుచుచుండెను.

పాంచకడీ యామాటలు వినిపించుకొనుటలేదు. అప్పు డావృద్ధుఁడు "బాబూ ! నేనీదిన మంతయు నొక్కమెతుకైనను దినలేదు !" అనెను

[illegible] — తా! ఇక్కడ నీకొఱకైన [illegible] పెన సిద్ధముగా నుంచి యను [illegible]! పొమ్ము! పోకున్నచో పోలీసువారిని పిలిచెదను.

[illegible] — బాబూ! నాకిటనుండి లేచుటకైన శక్తి లేదు. కడుపు [illegible] పోవుచున్నది. నాకేమైనఁ బెట్టుము.

సేవ — పెట్టుట కేమున్నది? చెంపపెట్టు!

పాంచకడీ సేవకుని గోపపడ వలదని మందలించి వంటవానిని బిలిచి "ఈ ముసలివానికిఁ బెట్టుట కేమైన నున్నదా?" అని యడిగెను.

వంట — ఏమున్నది? ఇట్టివాం డ్రెందఱో వచ్చుచునే యుందురు. ఇఁక నూరితని లోనికి రానీయకుఁడు! బాబు వచ్చి చూచినచోఁ జాల కోపపడును.

"కోపపడఁడా మఱి! ఇటువంటివాం డ్ర కాశ్రయ మిచ్చుటను దేవుఁడుఁగూడ సహింపఁడు! పాంచకడీబాబూ! వానితో నేమి? రండు" అని యూధిక కేకవైచెను.

"మా దేవుఁ డిట్టిదీనులకు సాయపడనిచోఁ గోపపడును" అనుచుఁ బాంచకడీ తనగదిలోనికిఁ బోయి తనజేబును బరిశీలించెను. ఇంటి యొద్దనుండి తెచ్చినసొమ్ములో కర్చులుపోఁగా నేడణాలు మిగిలి యుండెను. అతఁ డాసొమ్ము తీసికొని వృద్ధునికడకు వచ్చి "ఓయీ! నాతో హోటలునకు రమ్ము! నీకేమైనఁ బెట్టించెదను." అని చెప్పెను.

వృద్ధు — బాబూ! ఎట్లో శ్రమపడి నడచి యిక్కడకు వచ్చిపడితిని. ఇఁక లేచుటకు శక్తి లేదు. ఒడ లంతయును వడఁకిపోవుచున్నది.

పాంచకడీ వాని చేయిపట్టుకొని మెల్లగా నడపించుకొనుచు వీథిలోనికిఁ దీసికొనిపోయి యొకచోఁ గూర్చుండఁబెట్టి తాను హోటలునకుఁ బోయి రెండుపూరీలను, రెండులడ్డులను ఒకపాత్రతో మంచినీళ్ళను దెచ్చి యాతని కిచ్చెను. పాప మావృద్ధుఁడు వానిని దిని యామంచినీటిని త్రాగి హాయిగఁ గూర్చుండెను. పాంచకడీ యాజలపాత్రను మరల

పసాటిబలివా [illegible] డబ్బులు నావృద్ధాప్యమునకై కట్టి పెట్టినాను [illegible] గొనుకొని తినుము ! ఇప్పుడు కేకలు [illegible] నామెడపట్టి [illegible] గెంటివేసెను.

వృద్ధు — అయ్యో ! నన్ను బ్రదికించితివి. పరమేశ్వరుడు నిన్ను దీర్ఘాయుష్మంతునిఁ జేసి రక్షించుఁగాక ! నాయనా ! ఇఁక నీవింటికిఁ బొమ్ము ! నాకా చెట్టునీడ యున్నది.

పాంచకడి ఇంటికి వచ్చునప్పటికి దాసేశుఁడు వచ్చి యూనికతో మాటలాడుచుండెను. అందువలన నాతఁ డక్కడకుఁ బోక భోజనమునకై వంటయింటికిఁ బోయెను.

౩౨

వర్షావశిష్టలతవలె యూనికహృద్వాంఛ యానిహితవలెగ వర్ధిల్లుచుండెను. పాంచకడీనిగూర్చియే యామెకోరిక ! — పాంచకడీనిగూర్చియే యామె ధ్యానము ! కాని యాహారముకొఱకు వెదకులాడు పెద్దపులిం గాంచి దూరదూరమునకు దాఁటుకొనిపోవు లేడిపిల్లవలెఁ బాంచకడీ యామెను దప్పించుకొని పోవుచుండెను. ఆతనిహృదయము విశ్వజననిస్తన్యసుధాధారలచే నభిషిక్తమైనది ! రమణు లందఱు నామహాత్మ దేవి మూర్తులేయని యాతనివిశ్వాసము! స్త్రీసౌందర్య మెన్నఁడు నాతనిహృదయమునం దెట్టికళంకచ్ఛాయను గల్పింపక నిర్మలభక్తిభావమునే విజృంభింపఁ జేయుచుండెను.

ఒకనెలదినములు గడచి పోయెను. యూనికలాలసత్వము ప్రజ్వలించుచున్నకొలఁది — ఆమె దుష్ప్రయత్నములు వర్ధిల్లుచున్నకొలఁది — పాంచకడీ వెనుక వెనుకకుఁ బోవుచుండెను. పుట్టుమొదట నాతఁడు యూనిక పిలిచినంతనే యామెయింటికిఁ బోవుచుండెను. ఆమెదురుద్దేశము గ్రహించినప్పటినుండియు నాతఁ డామెను దప్పించుకొనుటకుఁ బ్రయత్నింప నారంభ

[illegible] నం
[illegible]
[illegible]

[illegible] సృష్టి [illegible] సౌరభములు దిగంతములనిండి ఘూర్ణిల్లుచుండెను.

పాంచకడీ [illegible] అతిమధురముగ [illegible] యామిక మదిరారుణ [illegible] పాంచకడీ [illegible] లక్ష్యించి యుండెను. అతను నీలగగన [illegible] చిరునామ [illegible] చూచుచుండెను. [illegible] యామిక [illegible] కంపిత కంఠస్వర [illegible] "ఒక మంచిపాట పాడుము!" అని యర్థించెను. పాంచకడీని "నీవు" అని పిలుచుట [illegible] తన్నుఁగూడ నట్లే సంబోధించుచుండ వలెనని యామె పాంచకడీని ప్రార్థించెను. ఆకస్మికముగా చూత శాఖాగ్రమునుండి కోకిల కూసినట్లు పాంచకడీ యా క్రింది కృతిని గానమునారంభించెను.

"[illegible] వెన్నెల [illegible] విరియుచున్న
కాముని [illegible] యంద మెక్కడిదె నీకు?
అలగు [illegible] మలయ పవన
సురభిళ శ్వాసములతోడ సొబగు మించి

భువన మోహినియగు పువ్వు ◆ బోణివోలి
కలఁచుచున్నావు జీవ లో ◆ కంబు నెల్ల !
విశ్వమం దెల్లెడల వెల్లి ◆ విరియుచున్న
కౌముదీ! యింత యంద మె ◆ క్కడిదె నీకు ?
వలచి నిలుపోపలేక నిన్ ◆ బిలిచి పిలిచి
నలఁగి కలఁగుచు నున్నది ◆ నా యెడంద
యకట ! యీ మోహదవకీల ◆ లారుదాఁకఁ
గలసి పాడవె జేహొగు ◆ కరుణ గీతి —
విశ్వమం దెల్లెడల వెల్లి ◆ విరియుచున్న
కౌముదీ! యింత యంద మె ◆ క్కడిదె నీకు ? ”

యూథిక మోహావేశనయనములు వెన్నెల వెలుఁగునఁ గలకల లాడుచున్న పాంచకడీ సుందరవదన మండలముం గూర్చి యాశా వీక్షణములను బరగించుచుండెను. తాంబూలరాగ రంజితమగు నాతని కోమలాధరమును స్పృశింపవలెనని ప్రతినిమిషమునకు నామె యుత్సాహము ప్రబల మగుచుండెను. పాంచకడీ పాట ముగించినంతనే యూథిక వాఁగ హాసము చేయుచు, బాహువులు సాచి పాంచకడీ కంఠమును గౌఁగిలించు కొనియెను. శరాహతంబగు సింహము గర్జించుచు నెట్లు లంఘించునో యట్లే పాంచకడీ యటనుండి యులికిపడి “ ఏమమ్మా! నా యెడల నీ కింత నిర్దయ యేల ? నేను నీ బిడ్డను గానా!” అనెను.

యూథిక యున్మాదినివలె లేచి నిలువఁబడెను. ఆమె సర్వాంగకము లును విశృతముగఁ గంపించి పోవుచుండెను. అప్పు డామె “ప్రాణాధిక ప్రియతమా! ప్రాణములతో నుండఁగా నాకు మరణబాధ కల్పింపకుము! నేను నీ దానను! మీ యన్నను నేను ప్రేమించుచుంటినని నీ వనుకొను చుంటివి కాఁబోలును! కాని యది యెంతమాత్రమును నిజము గాదు. నీ యూథిక యింతవఱకు జగమం దెవ్వరినిగూడఁ బ్రేమించి యుండలేదు.

అందఱిని మోహముగ్ధులఁ గావించి యాకర్షించుకొనుటయే యీమె పని. అట్టి యత్యధిక సౌందర్యగర్వమును నీవు సర్వనాశనము గావించితివి. ఓ నా ప్రాణజ్యోతీ! నన్ను రక్షింపుము! నీవు డబ్బు సంపాదింపఁ జాల నంత మాత్రమున నేమిలోపము? నేను ప్రతిదినలకును గానలసినంత ధన మార్జించుచున్నాను. దానితో మన యిద్దఱి జీవితములును సుఖముగాఁ గడపుకొనఁగలము. నేనింతవఱకుఁ గూడఁబెట్టిన ధనము కూడఁ జాలఁగ నున్నది. దాని నంతను నీ పాదపీఠమునకు సమర్పించెదను. నీవు నా వాఁడవగుము! నేను నీ దాసినై పరమానందముతో సుఖ ముగాఁ గాలక్షేపము చేసెదను" అని ప్రార్థించెను.

గభీరాంధకార పూరితమగు నమావాస్యా నిశీథమునందుఁ బ్రేత మూర్తిని దర్శించిన పథికుఁ డెట్లు భయభ్రాంతుఁడై యూర్ధ్వశ్వాసము లతోఁ బరుగులెత్తునో యట్లే పాంచకడీ దిగ్భ్రాంతుఁడై లేచి గేటు దాఁటి వీథిలోఁ బడి యొక్కటే యుదుటునఁ బలాయితుఁడై పోయెను.

౩౮

ఒకనాటిరాత్రి భోజన మైనతరువాత దానేశుఁడు పాంచకడీని బిలిచి కర్కశస్వరముతో "నీ విక్కడ కేయుద్దేశముతో వచ్చితివి?" అని ప్రశ్నించెను.

పాంచకడీ వినయ మృదుస్వరముతో "ఇంటియొద్ద శాంతి లేదు; సుఖము లేదు. అందుచేత నే నిక్కడకు వచ్చితిని. నీ వింటి కేమియును బంపుటలేదు. ఆ సంగతి చెప్పుటకును—" అనెను.

దానే — నీ విఁక నిచ్చట నుండఁగూడదు. ఇంటికిఁ బొమ్ము!

పాంచ — అచ్చట శాంతి సుఖములు లేవని చెప్పితిని గాదా! వదిన శచీశుని గూడ నాయొద్దకు రానీయకుండఁ జేసినది.

దానే — నీవంటి గుణవంతునకుఁ దగినట్లే చేసినది.

ఆమాటకు పాంచకడీ యదరిపడెను. సదానందుఁ డగు నాతని మందస్మితవదనము వాఁడిపోయెను. తాను చేసిన తప్పేమో యాతఁడు తెలిసికొనఁజాలకపోయెను. ఏ తప్పును లేకుండఁ దనయన్న యిట్లు కోపపడఁడని గ్రహించిన వాఁ డగుటచే తా నేదో తప్పు చేసియుండు ననియే యాతఁ డనుకొనెను. ఆ యపరాధ మేమియో యన్న నడిగి తెలిసికొనవలెనని వాంఛించెను గాని, యట్లు సాహసించి ప్రశ్నింపఁజాలక నిశ్శబ్దముగ నన్న మొగమువంకఁ జూచుచు నిలువఁబడిపోయెను.

ప్రత్యుత్తర మేదియు లేకుండుటం గాంచి దానేశుఁడు "బుద్ధిహీనుఁడా! ఒకదమ్మిడీనైన సంపాదింపలేక పరులమెడలకు గుదిబండవై జీవనము చేయుచున్న నీకిటువంటి కొంటెచేష్టలా?" అని యదలించెను.

ఈసారి పాంచకడీ యూరకుండఁజాలక "నేనేమి చేసితిని?" అనెను. దానేశు డతి కఠోరస్వరముతో "ఏమి చేయవలయును! మూర్ఖుఁడు చేయున వన్నియు నపచారములే – నీ గుణగౌరవములనుగూర్చి పోలీసు ఇన్‌స్పెక్టరు స్పష్టముగాఁ జెప్పియే యున్నాఁడు" అనెను.

పాంచకడీ నిలువునఁ గూలఁబడిపోయెను. ఇన్‌స్పెక్ట రా రాత్రి వృత్తాంత మంతయు విపరీతముగ నన్నకుఁ దెలిపియుండు నని పాంచకడీ గ్రహించి యేమో చెప్పఁబోవుచుండఁగా దానేశుఁ డడ్డగించి "నీ బ్రదుకున కింత సాహసమా? నీవు నా తమ్ముఁడ వని యెఱింగి క్షమించి విడిచిరి గాని లేకున్నచో నప్పుడు నీకుఁ దగినశిక్ష కావలసినదే. మహాంతుమహారాజుపై దొంగనేరము కల్పించి పోలీసువారి కప్పగించుటా? ఏమైనను నీవిట నుండఁగూడదు. నాకిది ప్రాణసంకటముగా నున్నది. నీ వీరాత్రియే బయలుదేఱి యింటికిఁ బొమ్ము!" అనియెను.

పాంచకడీ యొక్క నిట్టూర్పు విడిచెను. ఎవ్వ రేమనినను నెదురాడకుండుట యాతని స్వభావము. ఆతఁడు పోవుట కంగీకరించి కన్నీటితో నన్న వంకఁ జూచుచు దీనకరుణస్వరముతో "చిన్నవదిన నిన్నొకసారి

యింటికి రమ్మని ప్రార్థించినది” అని చెప్పెను.

దానేశుఁడు తిరస్కారసూచకముగ నవ్వుచు “నరే! ఇట్టిమాటలు మన కావ్యములలోఁ గావలసినన్ని యున్నవి. అమ్మమాట లేదు; అన్నలమాట లేదు; వదినెలమాట లేదు; — కేవలము పెండ్లాము మాట ముఖ్యముగాఁ జెప్పితివా? వహవా!” అనియెను.

పాంచకడీ తెల్లపోయెను. అయినను నాతఁ డూరకుండక “ఇంటి కర్చున కేమైన నిచ్చెదవా?” అని యడిగెను.

పంపవలసి యున్నచోఁ బంపెదను. అప్పుడే పదిగంటలు కావచ్చెను. ఆలస్యము చేసినచో నీకు బండి దొరకదు” అనెను.

పాంచకడీ మఱి మాటాడలేదు. ఆతఁడు తన బట్టలు మొదలగునవి సరుదుకొని సిద్ధమయ్యెను. నాఁడు కృష్ణపక్షైకాదశి. విశ్వమంతయు నంధకారము వ్యాపించియుండెను. రాజమార్గమునందలి నూనె దీపస్తంభము లాచీఁకటి నడఁగించుటకై వృథాప్రయాస పడుచుండెను. మార్గమున నంతగా జనసంచారము లేదు. ఒకటిరెండు బండ్లుమాత్రము స్టేషను వైపునకుఁ బోవుచుండెను. పాంచకడీ తన చేతిపెట్టెను బట్టుకొని యా చీఁకటిలో బయలుదేఱి స్టేషనునకుఁ బోయెను.

అప్పటి కింకను బండి రాలేదు. పాంచకడీ టిక్కెట్టు కొని లోనికిఁ బోవుచుండఁగా గేటునొద్ద నొకవృద్ధుఁడు కూలఁబడి యేడ్చుచుండెను. పాంచకడీ యాతనిం గాంచి “అట్లేడ్చుచున్నా వేమి?” అని సకరుణముగఁ బ్రశ్నించెను.

వృద్ధు — బాబూ! నాకొంప మునిఁగిపోయినది.

పాంచ — ఏమి జరిగినదో చెప్పుము. బండి వచ్చు వేళ యైనది.

వృద్ధు — నాకూఁతు రీయూరిలో నొకరియింట బని చేయుచున్నది. ఆమెకు ప్లేగు వచ్చినదనియు, వైద్యాలయమునకుఁ దీసికొనిపోయిరనియు నింటియజమాని నాకు జాబువ్రాసెను. నేను బయలు దేఱి

యిచ్చట కీ యుదయమున నే వచ్చితిని. వచ్చునప్పటికే నా తనయ మృత్యుముఖమునఁ బడిపోయినది. బాబూ! నావంటిమందభాగ్యు డెవఁడైన నుండునా! ఈముసలితనములో నాకిఁక దిక్కెవ్వరున్నారు?

పాంచ — ఈశ్వరేచ్ఛ యట్లున్నది. ఎవ్వరేమిచేయఁగలరు. ఇక్కడఁ గూర్చుండి యేడ్చిన నేమిలాభము. అదిగో బండి వచ్చుచున్నది. తెమ్ము నీవెక్కడకుఁబోయెదవు?

వృద్ధు - బాబూ! నేను కలకత్తా పోవలయును. కాని యాధారము లేదు. నాకుఁ గష్టములోఁ గష్టము సంభవించినది. బిడ్డ మరణించిన దని యేడ్చుచు నొక పెద్దమనుష్యుని టిక్కెట్టు కొని పెట్టుమని సొమ్ము నిచ్చితిని. ఇంతవఱకు నాతఁడు నాకంటికగపడుటలేదు. స్టేషనుమేష్టరు గారితో మనవిచేసితిసి "వాడెవ్వఁడో దొంగముండకొడుకు" అని యాతఁడు చెప్పినాఁడు ఆమాట విని నేను నిలువున గూలఁబడి యి ట్లేడ్చుచున్నాను. ఈపగలంతయును నాకుఁ దిండిలేదు. చేత నింకొక దమ్మిడీయైన లేదు. ఇఁక నాగతిచెప్పుట కేమున్నది బాబూ!

ఆవృద్ధుని దుఃఖము మరింతవృద్ధియయ్యెను. అంతలో బండి స్టేషనునకు వచ్చెను. అదిచూచి వృద్ధుఁడు గుండెలు బాదుకొని యేడ్చుచుండెను. పాంచకడీ యాతనిదురవస్థం గాంచి జాలిపడి తాను గొన్నటిక్కెట్టు నాతని చేతిలో బెట్టి "సొమ్ము శీఘ్రముగఁ బొమ్ము బండి కదలువేళయైనది" అనిచెప్పెను.

వృద్ధు — బాబూ! టిక్కెట్టు కొనిపెట్టెద నని సొమ్ము తీసికొన్న వాఁడవు నీవేనా బాబూ! నిన్నుఁగూర్చి యెంతమంది యెన్నిమాటు లన్నారు బాబూ! అందఱు నట్టివారే యగుదురా! పెద్దమనుష్యులబిడ్డల కీ వివరానివ్వాల్పథవమేమిలెక్క! బాబూ! నీదయచే బ్రదికితిని. ఈ టిక్కెట్టులేకపోయినచో నేనిక్కడఁబడి చావవలసివచ్చును.

పాంచకడీ యావిషయమున నేమియు మాటాడక "బండి కదలు

చున్నది. త్వరగా బొమ్ము" అనియెను. వృద్ధుఁడు తత్తరముతో లేచి పోయి బండి నెక్కెను. ఆక్షణమందే బండికదలిపోయెను.

పాంచకడీప్రయాణ మాగిపోయెను. అతనికి టిక్కెట్టునకు సరిపడిన సొమ్ముమాత్రమే యన్నగా రిచ్చియుండెను. ఇఁకఁ గొంచెము చిల్లరడబ్బులుమాత్రమే యాతనికడ మిగిలెను. మరల నాతఁడు టిక్కెట్టు కొనుటకు సొమ్మేది? కాని యందు కొఱకు పాంచకడీయెంతమాత్రమును విచారింపలేదు. ఆతఁడు పెట్టె చేతంబట్టుకొని యటనుండి వెడలిపోయెను. ఆసమీపమందే యొకహోటలుండెను. రైలుప్రయాణికు లందఱు నటకుఁ జేరి యుపాహారములను దీసికొనుచుందురు. అచ్చట నివసించుటకును శయనించుటకునుగూడ సదుపాయము లుండెను. ఆహోటలు రేయుం బవళ్లు తెరవఁబడియే యుండును. పాంచకడీ యటకుఁ బోయి యొక బల్లపైఁ బరుండి నిద్రించెను. నిమిషములో నాతనికి గాఢనిద్ర కలిగెను.

తెల్లవారుజామునఁ గలకత్తాకుఁ బోవు నింకొకరైలుబండి వచ్చెను. అంతకుఁ గొంచెము ముందుగాఁ గొందఱుయువకు లొకగుఱ్ఱపుబండి నెక్కి యాహోటలునకు వచ్చి బండి దిగి పాంచకడీ నిదురించుచున్న బల్లప్రక్క నింకొకబల్లపైఁ గూర్చుండి వినోదాలాపములను గావించు చుండిరి. వారినవ్వులవలనను, మాటలవలనను పాంచకడికి మెలఁకువ కలిగెను. ఆ యువకులలో నొకఁ డాతనిం గాంచి "అయ్యా! మీరీ దేశపు వారుగా నగపడుట లేదు. ఏ పనిమీఁద మీరిటకు వచ్చితిరి" అని ప్రశ్నించెను.

పాంచ — మాయన్నగా రిక్కడ డాక్టరు! నేనాయనను జూచుటకై వచ్చితిని.

యువ — ఇప్పు డెక్కడకుఁ బోయెదరు.

పాంచ — కలకత్తాకుఁ బోయెదను. మీ రెక్కడకుఁ బోయెదరు?

యువ — స్నేహితుల మగుమేము నలుగురమును గలకత్తాకే పోవు

చున్నాము.

బండి వచ్చుటకింకను నొకయరగంటవ్యవధి యున్నది. అంతవఱకు నాయువకులు హార్మోనియమును బైకిఁదీసి పాడుకొనవలయు నని యాలోచించిరి. కాని "నీవుపాడుము, నీవుపాడుము!" అని యొకరి నొకరు ప్రార్థించుటయే కాని యందొక్కరును బాడుట కారంభించిన వారు లేకపోయిరి. అందొకయువకుఁడు పాంచకడీం గాంచి "అయ్యా! మిమ్మిట్లు వేడుకొనుటకు మాకర్హత లేదుగాని, దయయుంచి మీ రేమైన నొకపాట పాడినచో మాయీ విదేశాయాసముశాంతించి మే మందఱము నానందింపఁ గలము!" అని ప్రార్థించెను.

పాంచకడీ యెట్టియభ్యంతరమును జెప్పక వారికడనున్న హార్మోని యము నందుకొని గానము చేయుట కారంభించెను. ఆమధురగానము నాలకించి యువకులందఱు నానందపరవశులైపోయిరి. ఇంతలో టిక్కెట్లు నిచ్చుటకు గంట కొట్టఁబడియెను. అప్పు డొకయువకుఁడు "మనలో నెవ్వఁడో యొకఁడు పోయి టిక్కెట్లను గొని తేవలసినదే కాని సంగీత మాపఁగూడదు. బండిలోఁ గూడ మనము పాడుకొనుచునే పోవల యును" అని పాంచకడీని గాంచి "బాబూ! మీరుకూడ మాతోఁ గలకత్తా వచ్చెదరా?" అని యడిగెను.

పాంచకడీ నవ్వుచు "మీరును నేనును గలకత్తాయే పోవలసియున్న ప్పుడు మీతోఁ గలసివచ్చుట నాకు సంతోషము గాదా! హాయిగ బాడుకొనుచుఁ గలసిపోయిన బాగుగనే యుండును. కాని టిక్కెట్టు కొనుటకు నాయొద్ద నిప్పుడు సొమ్ము లేదు. అందుచేత నేనీబండిలో వచ్చుట కవకాశము లేదు" అనెను.

యువ — దాని కేమిలెండు! ఆమాత్రపుదాని కాఁగిపోవుటయెందుకు అని చెప్పి యొకఁడు పోయి యందఱకును టిక్కెట్లను గొని తీసికొని వచ్చెను. తరువాత యథాపమయమునకు వారు బండినెక్కి పాంచ

సహితులై యానందముతో వెడలిపోయిరి. పాంచకడీకిఁ బ్రయాణపు ఖర్చుల కెట్టిలోపమును గలుగలేదు.

౩౯

యూథికకడనుండి పాంచకడీ పలాయితుఁడైననాఁటినుండియు నామె హృదయమునందు నిరాశాప్రేమదావానలము ప్రజ్వలించుచుండెను. విలాసిని యగుయూథిక యింతకాలమువఱకు నట్టితీవ్రజ్వాలల నెఱుంగనే యెఱుఁగదు. ఆమెమనసునకు నచ్చినస్థానము లన్నియుఁ దరళకటాక్ష లేశమాత్రముచేతనే యామెకుఁ గరగతము లగుచుండెను. ఆశాభంగముచేఁ గలిగిన విషమవిషాద మామె యెన్నఁడు ననుభవింపలేదు. అందుచే నిప్పుడామె పరితపించి పోవుచుండెను. పాంచకడీనిదక్క నింతవఱ కామె యెవ్వరినిఁ బ్రేమించి యెఱుఁగదు. చిరకాలమునుండి యామె యంతరంగమునం దుచ్ఛ్వసిత మగుచున్న సుఖసౌందర్యమదముచే నామె యున్మాదినియై యుండెను. ఆమె రేయుంబవలు పాంచకడీని గూర్చియే తలపోయుచుండెను. తనకంటఁ బడిన మేకపిల్లను దప్పించిన కోయవానియెడల నాకలిగొన్న పెద్దపులి క్రోధక్షోభములతో నెట్లు విజృంభించునో యట్లే పాంచకడీ నింటికిఁ బంపివైచిన దానేశునియెడల యూథిక తీవ్రక్రోధమును వహించి యుండెను.

పురుషులైనను, స్త్రీలయినను, విద్యాధికులైనను, విద్యావిహీనులైనను సరే నీతినియమ శిక్షలు లేనివారి హృదయమున మోహాచ్ఛాయ యావరించినచో నది యెట్లును నివృత్తము గాఁజాలదు. కేవలము క్షణక్షణమును వర్ధిల్లుచుఁ గ్రమముగా నతిభీషణం బగునాకృతిని విజృంభించుచుండును. కేవలమును బై చదువువలనమాత్రము మానవుఁ డున్నతి నందఁజాలఁడు. తల్లిదండ్రుల చెప్పునేతలవలనను, ఆదర్శములవలనను నియమశిక్షణమును బడయఁజాలకున్నచో మానవుఁ డెన్న

బకునుకంటె నున్నతుఁడు గానేరఁడు. యూధిక కట్టిశిక్ష లేకపోయినది. అందుచేతనే యామె యింద్రియవాంఛలను మరలించుకొనఁజాలకుం డెను. అందుచేతనే యామె పాంచకడీవిరహమును సహింపఁజాలకుండెను.

ఆమె యొకనాటి మధ్యాహ్నమునందు దానేశునితో నొక విషయమును గూర్చి యాలోచింపఁ దొడంగెను. అప్పటి యామె దురుద్దేశమును దానేశుఁడు గ్రహింపలేదు. ఆ శలభము భస్మమైపోవుటకింకను నా ప్రదీపజ్వాలను సమీపించు చుండెను. వారిరువురును సంభాషించుకొనుచుండిరి. ఇంతలో యూధిక పడకకుర్చీపై వ్రాలి యొక్క నిట్టూర్పు విడిచి "ఇఁక సహింపఁ జాలను. డాక్టరుబాబూ! ఈ దుస్సహావేదన నీ విధముగ నెంత కాల మనుభవింపఁ గల!" ననెను.

దానే — అదేమి యూధికా! నీ కిప్పుడు గలిగిన కష్టమేమి?

యూధి — డాక్టరుబాబూ! నీవును నేనును భిన్నగృహముల యందుండుట నేను సహింపఁజాలను. నిన్నొక నిమిషమైనను విడిచియుండుట నాకుఁ బ్రాణసంకటముగా నున్నది.

దానే — ప్రాణాధికా! యూధికా! అట్లయినచో నన్నీయిల్లు విడిచిపెట్టి నీ యింటనే యుండుమందువా? కాక నీవే వచ్చి నా యింట నుందువా?

యూధి — మంచిమాట చెప్పితివి! మీ తమ్ముని పేరేమి? ఆఁ! జ్ఞప్తికి వచ్చినది. పాంచకడీ కాదా? అతని నీ వింటి కేల బంపివైచితివి?

దానే — వాఁడంత చదివినవాఁడు కాదు. వానికే యుద్యోగమును దొరకదు. ఇంటనుండి గృహకృత్యములకైనఁ దోడుపడుచుండునని వానిని బంపివైచితిని.

యూధి — చదువు లేకపోయిన నేమి? మంచి బుద్ధిమంతుఁడు! వివేకవంతుఁడు! అట్టివాని నల్పకార్యములకు వినియోగింపక యెట్లో తలనిమిషములలో నాతనిఁ బ్రవేశపెట్టుట యుచితముగా నుండును. అతని

జూచినప్పటి నుండియు నా కెంతో సంతోషముగా నున్నది. ... నీ తమ్ముండనియూ, కాక యాతఁడు గుణవంతుఁడని ... నా కాతనియెడల నెంతో యిష్టము గలుగుటచే ... డాక్టరుబాబూ! నేను నీకు వశురాల నైపోయితిని. నా ... నీ కర్పిత మైపోయినది! నేనొకమాట చెప్పెదను వినెదవా?

దానే — అదేమి యూధికా! నీ మాట నేను ...

యూధి — అవును. నా కాసంగతి తెలియును. ... యింతగాఁ బడి చచ్చిపోవుచున్నాను. డాక్టరుబాబూ! ఇక్కడ ... మిరుపురము నొక యింటనే యున్నచో బాగుగ నుండదు. అనేక ... విధములఁ జెప్పుకొనుచుందురు. మన మిరుపురము ... వదలుకొని యీ యూరువిడిచి కలకత్తాకుఁ బోవలయునని ...

దానే — సరిసరి! పోయి యేమి చేయుదుము?

యూధి — అక్కడ నేమనః కష్టమును లేకుండ నిద్దఱము నొక్క యింట నుండవచ్చును. ఇఁక సంసారవుమాటయా? దాని కొఱకుఁ జింత యెందుకు? నా కడ నైదువేల రూపాయిలున్నవి. ఆ సొమ్ముతో మన మొక వైద్యశాలను నిర్మించుకొనలేమా? ఇఁక మన సంసారము గడచుట కేమి లోపము?

దానేశుఁడు తనలో "ఆహా! యూధిక యెంతటి ప్రేమమూర్తి! నాకొఱకు సర్వస్వము నర్పించుచున్నది!" అని యనుకొని ప్రకాశముగా "యూధికా! ప్రేమమూర్తి వగు నీయిష్టప్రకారము చేయుట కంటె నాకుఁ గావలసిన దేమున్నది? అట్లే చేయవచ్చును" అనెను.

యూధి — చేయవచ్చును గాదు! డాక్టరుబాబూ! ఈ నెలలోనే నోటీ సీయవలెను. ముందునెలలో మన మిరుపురమును బోయి కలకత్తా యం దుండవలెను.

దానేశుని ప్రాణము పులకించిపోయెను. అతఁడు సమ్మతించెను. కల

కొత్త వివాహమునుగూర్చి నానేక విషయములను చర్చించుకొనిరి. ఆ చర్చలో యూథిక హైద్రాబాదునందలి శాస్త్రజ్ఞులను జాగ్రత్తగాఁ జూచుకొనుచుండుటకుఁ బాంచకడీ సచ్ఛిద్రి కావింపవలసియుండు నని కూడఁ జెప్పెను. తనతమ్ముఁడు గావున నాతనియం దామె కంతయిష్టము గలిగిన దని దానేశుఁ డనుకొనియెను. “అక్కా తీసికొని రావచ్చును” అని చెప్పి యాతఁడు వెడలిపోయెను

యూథిక లేచి కూర్చుండి చాలసే పేమియో యాలోచించు కొనియెను. పిమ్మట దీర్ఘశ్వాసమును విడిచి మెల్లమెల్లగా “పాంచకడీ! ప్రాణప్రియా! నిన్ను వశపఱచుకొనుటకే మఱియొక క్రొత్తయెత్తు వైచితిని. కష్టార్జిత మగు నాధనరాశియందలి లోభముకూడఁ బరిత్యజించితిని. నీవు — నీవే చిరశాంతమగు నా హృదయాంతరాళమున మోహానలమును జ్వలింపఁజేసితివి. దానిని జల్లార్చుట నీకంటె నితరులెవ్వరికిని సాధ్యము గాదు. నిన్ను నాయింట నిలుపుకొందును. ఎట్లయిన నేమి నిన్ను నావానిగాఁ జేసికొందును. తుదకు దానేశుని దూరముగఁ ద్రోసివైచెదను. అందుకొఱకె కొట్టికష్టమునైన బడఁదలచితిని. నీ యనుగ్రహము సంపూర్ణముగ బడయుటకొఱకే కలకత్తాకుఁ బోవుచున్నాను. కఠినుఁడా! నిర్దయుఁడా! పాషాణహృదయా! ఇక నీవు నన్ను బరిత్యజించి యెట్లు పోఁగలవు?” అని యనుకొనుచు నామె నిశ్చింతపడి యొక సారి గడియారమువంక దిలకించెను. గోడనంటిపెట్టుకొని యున్న యా గడియారము కేవలము టిక్కు-టిక్కుమని ధ్వనిచేయుచుండెను.

ఆ గడియార మామెకుఁ దెలియని భాషతో “ఓ హతభాగినీ! గొప్పవిద్యావతి వైతివి. ఆ విద్యాలాభమువలన నేమిఫలము గలిగినది? [illegible] నింతటి స్వేచ్ఛావిహారిణివి గాకుంటివేని — లేదా [illegible] నీతినియమోపదేశములచేఁ బ్రసన్నహృదయారాలవు [illegible] — [illegible] కాలమున నొకపురుషుని పెండ్లియాడి

యాతనిచరాచరములయందు సాక్షాత్కారము గావించుకొంటివేని — నీ కింతటి దుస్సహమైన పరితాపానలజ్వాలాముఖములం బడి పొడి యగు మరణకష్టక్లేశంబు ప్రాప్తించునా? మైన జన్మ భాగ్యములలో నొక్కటి యును నీకు సంభవించునా? ఎప్పుడుటవేళ నీకింతటి దుర్దశ! ఇంతటిపిపాస! పిపాసయే పాపము — పిపాసయే నరకము! —" అనిబోధించుచుండె ననుకొందుము!

౪౦

పాంచకడీని మజఫరుపురమునుండి కలకత్తాకుఁ దిసికొనివచ్చిన యువకు లందఱును గష్టసుఖములను దెలిసిన యనుభవజ్ఞులగు వారి బిడ్డలు. వారు పాంచకడీ గానమునకును, ఆతని సుగుణములకును జాల నానం దించి యతని దమయిండ్లలో గొన్నాళ్ళుంచుకొని దారి ఖర్చులకై యిరువది రూపాయల నిచ్చి యాతని నింటికిఁ బంపించిరి. పాంచకడీ రైలుమీఁద బ్రయాణము చేసి తనయూరుచేరుకొని బండి దిగి దారిలో నగపడినవారివలన శచీశుని క్షేమమును దెలిసికొని యింటికి వచ్చుచుండెను.

ఆతఁ డెచ్చటను నిలువ లేదు. నిమిషమైన నాలస్యము చేయుటలేదు. వగర్చుకొనుచు చెమటలు గ్రక్కుకొనుచు నింటికివచ్చెను. చాల దిన ములనుండి యాతఁడు శచీశుని దర్శించుట లేదు. వెడలిపోవునప్పుడు గూడ నాతనికి శచీశు నెత్తుకొను భాగ్యము లభింపలేదు. పోవు నప్పు డాతని ప్రాణమెంతో కొట్టుకొని పోయెను. శచీశుఁడే యాతని ప్రాణబంధము. శచీశుఁడే యాతని సర్వస్వమును! వినవేమి లాభము! వదినె యాబిడ్డను దనకడకు రానిచ్చుట లేదు. మానవునకుఁ గోపము వచ్చును. కాని యది యింతకాలముండునా! ఆతఁడు నాయన్నబిడ్డ! మాపంశాంకురము! నాప్రాణధనము! ఆతని నేనెత్తికొని ముద్దాడక

డిగనా? అని పాంచకడీ భావించుకొనుచుండెను.

ఆతఁడు వడివడిగ నింటికిఁ బోయి ముంగిట నిలువబడి బిగ్గఱగా "శచీ!" అని పిలిచెను.

శచీశుఁడు పలుకలేదు. పాంచకడీ మరలఁ బిలిచెను. ఇంతలో దాసి వెలుపలికి వచ్చి "చిన్నబాబూ! వచ్చితివా? శచి నిద్రించుచున్నాఁడు. పద! అమ్మ నీమాటయే చెప్పుకొనుచున్నది!" అనెను.

పాంచ — పెద్దవదినె యెచ్చట నున్నది?

దాసి — (మెల్లగా) ఆమెమాట నీకెందుకు? అమ్మగారియొద్దకుఁ బొమ్ము! అన్ని సంగతులు తెలియును.

పాంచకడీ మరి మాటాడక తల్లిచెంతకుఁ బోయెను. ఆ గదిలో రమాదేవియు, జయంతియు, శాంతియు నుండిరి. అందఱును ముందుగా దానేశుని క్షేమముంగూర్చి ప్రశ్నించిరి. పాంచకడీ యన్నిసంగతులను వారికిఁ దెలియఁజేసెను. అది విని తల్లి రమాదేవి నిట్టూర్పు విడిచెను. శాంతి నిలువునఁ గూలఁబడిపోయెను. పాంచకడీ తాను పడిన పాటు లన్నియును దెలిపి రొక్కమూటను విచ్చి దానినుండి ముగ్గురువదినెలకును దల్లికిని నాలుగు నూతనవస్త్రములను బైకిఁ దీసెను. రమాదేవి పైట చెంగుతోఁ గన్నీరుతుడిచికొనుచు "బాబూ! ఎంతజ్వాలయో యంత నీరు పోసి శాంతిని గూర్చితివి. కట్టుకొనుటకు బట్ట లేక యల్లాడిపోవుచున్నాము! డబ్బుకూడ నేమైనఁ దెచ్చితివా?" అనెను.

పాంచ — నా పాడుబ్రదుకునకు డబ్బుకూడనా? దారిలో కొందఱు స్నేహితులు రైలుకర్చు లిచ్చి కలకత్తా తీసికొని వచ్చినారు. వారే కర్చులకొఱకు ఇరువదిరూపాయలుకూడ నిచ్చినారు. దానితో నీ వస్త్రములను, రైలుకర్చులకును పోఁగా నెనిమిదిరూపాయల తొమ్మిదణాలు మిగిలినవి. ఇదిగో తీసికొనుము.

అని చెప్పి యామొత్తమును దల్లిచేతి కిచ్చి "వదిన శచీశుని నా దగ్గ

ఱకు రానిచ్చునా? రానియకున్నచో నే నూరకుండువాఁడను గాను. వాని నెత్తుకొని యెన్నాళ్ళయినది!” అనెను.

రమా — ఏమో బాబూ! మీ వదినెసంగతి నాకెట్లు తెలియును? ఆమె వేఱుగ వంట చేసికొనుచున్నది. మీ యన్న వచ్చినాఁడు!

పాంచ — ఆతఁడు వచ్చి యింటిగొడవలను దీర్పలేదా?

రమా — తీర్పలేదు సరిగదా! మఱింతగాఁ బెంచినాఁడు!

పాంచ — నీవేమియు ననలేదా?

రమా — అన కేమి? వాఁడు వినలేదు. “ఒక్క ప్రాణమును మీ రందఱును కలసి లాగివైచుచున్నారు. ఇఁక నే నేమి చేయఁగలను? ఎంతకాల మీబాధ పడఁగలను? వేఱుగనుండి యిఁకనైన సుఖ పడుదును!” అని చెప్పివైచినాఁడు.

పాంచ — ఇంటికర్చుల కేమైన నిచ్చుచున్నాఁడా?

రమా — నాతిండికిమాత్రము నెల కైదురూపాయ లిచ్చుచున్నాఁడు!

పాంచ — ఇఁక వదినెలగతి యేమి?

రమా — దేవుఁడు!

పాంచ — పోనిమ్ము! ఈ గొడవ లన్నియుఁ దడవికొనుచు మతి పోఁగొట్టుకొనుట యెందుకు? శచి నిద్ర లేచినచో నొక్కసారి యెత్తుకొని ప్రాణము చల్లఁబరచుకొందును. ఈ దుస్తులును, జోళ్లును వానికిఁ దొడిగి యీ బూరా వాని కిచ్చి యీ రుమాలు వానిబుజమున వైచినచో వాఁ డెంతయో యానందముతో గంతులు వైచును!

రమా — అవును నిజమే - మీ వదినె వానిని నీదగ్గఱకు రానిచ్చినప్పుడు గద యీ సంబరా లన్నియును!

పాంచ — రానీయదా? రానీయ కేమి! నేను వాని పినతండ్రిని! వాఁడు నా సర్వస్వమును. వానిని నాచెంత కేల రానీయదు? నేనామె యెడల నపచారము చేసినచో నామె నన్ను దిట్టి కొట్టి మందలింప

వచ్చెను. శచీశుఁడు [illegible] ఏమి? శచి కేవల [illegible]

[illegible] దూరమునుండి [illegible] శచీశుఁడు [illegible] బాహువులను [illegible] పినతండ్రిని జూచి [illegible] యునటువచ్చి చిన్ని చేతులతో [illegible] కౌఁగిలించుకొనెను. పాంచకడీ యాతనిఁ ముద్దుపెట్టుకొని [illegible] నా మాను లున్న గదిలోనికిఁ దీసికొని [illegible] గాని యంతలోనే లోపలనుండి మంచముచున్న గౌరాంగి [illegible] వచ్చి నోటికివచ్చినట్లు దాసిని దిట్టుచు "పిల్లవానిని దీసికొనిరమ్ము!" అని యాజ్ఞాపించెను.

దాసి [illegible] "తేబాబూ! అబ్బాయిని విడిచిపెట్టుము. [illegible] బిడ్డను పినతండ్రిచేతి కిచ్చితి గాని పెద్దపులి కీయలేదుగదా!"

పాంచకడీ పోవుచుండెను. గౌరాంగి కోపముతో దాసినుద్దేశించి "ఏమే! నీకుఁ గాదా చెప్పుట? బిడ్డను దీసికొనిరమ్మని చెప్పుచున్నాను! [illegible] వచ్చును! నాకీయవకతవకపనులు నచ్చవు. తీసి కొనిరమ్ము!" అని యదలించెను.

దాసి పోయి పాంచకడీచేతిబిడ్డను లాగికొనఁబోయెను. శచీశుఁడు పినతండ్రిచేతిని వదలఁడయ్యెను. దాసి వదలుటలేదు. ఆమె యాబిడ్డను బలవంతముగ లాగికొనెను. పాంచకడీ హతాశుఁడై తల్లిగదిలోనికిఁ బోయెను. శచీశుఁడు దాసిచేతి [illegible] గోలుగోలున నేడువఁ దొడంగెను.

౪౧

[illegible] విష్ణుచంద్రుఁడు వచ్చెను. విష్ణుచంద్రుఁ [illegible] కుమారుఁడు యతీశుఁడాతని [illegible]

లోనికిఁ దీసికొనిపోయి [illegible]

గాంచి "ఇంకను నీ వింట [illegible]

యతీ — రేపే వెళ్ళవలసి యున్నది.

విష్ణు — అచ్చటఁ [illegible]

యతీ — ఔను. [illegible]

కలిగినవి. భూములు [illegible]

విష్ణు — ఈసారి సీతను [illegible]

యతీ — సాధారణముగా —

విష్ణు — నీతో నా టాడ వలెనని వచ్చితిని. [illegible] మన్నారు?

యతీశుఁడు "అమ్మా! నాన్నగారు వచ్చినారు" [illegible]

రమాదేవి మేలిముసుగు సవరించుకొనుచు వచ్చి "మామగారూ! [illegible] దిగా రెప్పుడు వచ్చినారు? అందఱును క్షేమముగా?" అని ప్రశ్నించెను.

విష్ణు — ఆఁ. చాలదినములనుండి మీ క్షేమసమాచారములు తెలియుట లేదు. మీకుటుంబమును చూచి యథాశక్తి [illegible] కొనుచున్నారు. వ్యయముగా నొకసారి చూచి పోవలెనని వచ్చితిని.

రమా — మాక్షేమము తెలిసికొనుటకు మీ రెంతో [illegible] రున్నారు? మా కుటుంబపుగొడవలు విని మీ రు[illegible] గాని యేమి చేయుదురు? ఈస్థితిలో నేనింకను బ్రతికి యుండుట నా దురదృష్టము!

రమాదేవి కన్నుల నీరు నింపికొనెను. విష్ణువర్ధనుఁడు యతీశుని మొగము వంకఁ జూచి "దానేశునిసమాచార మేమైనఁ దెలిసినదా?" అనెను.

యతీ — నా కెట్లు తెలియును? పాంచకడి వానియొద్దకుఁ బోయి నిన్ననే వచ్చినాఁడు. అతనిసంగతి నాకింకను తెలియదు.

విష్ణు — ఏమి? ఆతఁడు నీతమ్ముఁడు! ఆతనికడకు నీ యింకొక తమ్ముఁడు పోయి వచ్చినాఁడు. నీ వేవర్తమానమును దెలిసికొననేలేదా?

యతీ — నేనిప్పు డాగోడవలలో లేను.

విష్ణు — ఏమి? యోగిధర్మ మవలంబించి సంసారబంధములఁ ద్రెంచి వైచుకొంటివా?

యతీ — చాల పఱకట్లే - ఎన్నాళ్ళకో వచ్చి యింట నొకటి రెండు దినము లుండుట - రెండు పూటలను దినుట - మరల నుద్యోగస్థలము నకుఁ బోయి శానిసగనము చేయుట — ఇంతే నా పని.

విష్ణు — నీ భోజనమెక్కడ? మీ యమ్మయొద్దనేనా?

యతీ — కాదు.

విష్ణు — అట్లయినచో నీ భార్యచే వండించుకొనుచుంటివా?

యతీ — ఔను.

విష్ణు — అదేమి? నీ భార్య నీ తల్లితోఁ గలసియుండుట కిష్టపడ కున్నచో నామెను నెలకుఁ గొంత యిచ్చి వేఱు పెట్టవలసినది! నీవు నీ తల్లిబిడ్డవు గావునఁ దల్లియొద్దనే యుండవలయును.

యతీశుఁ డేమియును మాటాడలేదు. విష్ణుచంద్రుఁ డాతనిఁ గాంచి "మీ యమ్మ కెట్లు జరుగుచున్నది?"

యతీ — నేను నెలకైదు రూపాయల నిచ్చుచున్నాను.

విష్ణు — తల్లికి భరణమా? మంచిది! నీ తమ్ములును దక్కినవారు నెట్లు బ్రదుకుచున్నారు?

యతీ — నా కెట్లు తెలియును? ఎల్లకాలము నందఱిని బోషించుటకు నాకుమాత్ర మవకాశ మేమున్నది!

విష్ణు — ఛీ! ఛీ! యతీశా! ఇట్లు మాటాడుటకు నీకు సిగ్గుగ లేదా! నీ కవకాశము లేకుండుటచే వారందఱును మాడి చావవలసిన దేనా! నీవును, నీ భార్యయు, స్వేచ్ఛగా సుఖముగాఁ దిని కూరుచుండుటా!

లభించినదాని నందఱను గలసి యనుభవింపవలయును. అందఱను గలసి యొకపూటఁ దిని చాలకున్నచో నొకపూటఁ బస్తుండవలయును. ఇదియే భారత కుటుంబధర్మము! ఇదియే భారతపుత్రులు నిర్వహింప వలసిన విధాయకకృత్యము! తెలిసినదా?

యతీ — ఇంతవఱ కట్లే జరుగుచున్నది.

విష్ణు — ఇప్పుడేమి యడ్డము వచ్చినది?

యతీ — ఒక్కదానిమీఁద నింటివా రందఱికిని గోపమే - కొంచె మోర్చుకొని యున్నచో నేగొడవలును లేకయే యుండును!

విష్ణు — ఒక్కదానిమీఁద ననఁగా నీ భార్యమీఁదనా! కొంచె మోర్చుకొన వలెనన్న యుపదేశము నితరులకుఁ జేయుటకంటె నీ భార్యకే చేయఁజాలక పోయితివా! ఆమె నీ భార్య! అందఱి యెడల కంటె నీ భార్యపై నీ కెక్కువ యధికార మున్నది గాదా!

యతీశుఁడు మాటాడ లేదు. విష్ణుచంద్రుఁడు మరల "నీ తమ్ముఁడు నీ కొడుకు నెత్తుకొనుచుండఁగా నీ భార్య యాతనికడనుండి బిడ్డను బల వంతముగఁ దెప్పించుకొన్నదని నేను వినియుంటిని. మన కుటుంబమునం దిట్టి యకార్యము లెన్నఁడైన జరిగెనా? పాంచకడీ యాబిడ్డను బ్రాణముకంటె నధికముగఁ బ్రేమించు చుండెను. ఇట్టి స్థితిలో వాని కెంత కష్టముగా నుండును?

యతీ — నిజమే - ఆమె కిష్టము లేనప్పుడు వాఁడుమాత్ర మా బిడ్డను బలవంతముగ నెత్తుకొను టెందుకు!

విష్ణుచంద్రుఁడు నిందా సూచకముగ నవ్వుచు వికారస్వరముతోఁ "యతీశా! నేను నిన్నింతవఱకును బెద్దమనుష్యుఁడవని విశ్వసించి యుంటిని. కాని యిప్పుడు నిన్నుఁ గ్రూరజంతువో, వికృతవానర మో యనుకొనవలసి వచ్చుచున్నది. ఆహా! రమణీలాంపట్య మెంత భీకర మైనది! — ఏమైన నేమి! నేను నీతోఁ గొన్నిమాటలు చెప్పదల

వచ్చితిని. వినుము.''

యతీ — సెలవిండు!

విష్ణు — మీ జమీందారీ వ్యవహారములలో నీకు రెండు మూఁడు వేల రూపాయల రాఁబడి యుండునని వినియుంటిని! నిజమేనా?

యతీ — అబ్బే! లేదు. లోకులు కాసంతయున్న గంపంతగాఁ జెప్పుకొందురు.

విష్ణు — అంత గాకున్నఁ గొంతతగ్గియుండును. దాని కేమి? అందులో నైదువందలరూపాయలు మీయమ్మ కిమ్ము. ఆసొమ్ముతో పాంచకడీ చేత వ్యవసాయము చేయించుకొని యెట్లో సంసారము గడపు కొనును.

యతీ — అబ్బా! అంతసామ్మా!

విష్ణు — ఔను. అంతవఱకు నీవిచ్చితీరవలయును.

యతీ — మీ కీవిషయమై రేపు ప్రత్యుత్తరము చెప్పెదను.

విష్ణు — మంచిది. అట్లే చెప్పుము. నాకు బ్రత్యుత్తరమును, అమ్మకు సొమ్మును నీయకుండ నీవు రేపూరికిఁ బోవలదు.

అని యాతఁడు వీధిలోనికిఁ బోయెను. రమాదేవి వంట యింటిలోనికిఁ బోయెను.

౪౨

యతీశుఁడు తనగదిలోనికిఁ బోయెను. గౌరాంగి యాతని వెనువెంటనే పోయి తర్జనగర్జనములతోఁ గన్నులు త్రిప్పుకొనుచు "ఆహా! ఎంత యభిమానము! వారికింతైన నిమ్మని చెప్పుట కందఱును పెద్దమను ష్యులే — కాని రూపాయ లవిప గోదావరినీరు గాదు!'' అనియెను.

యతీశుఁడు వెనుకకుఁ దిరిగిచూచి "ఓహో! నీవన్ని మాటలంత [illegible] [illegible]?'' అనెను.

[illegible] సొగసు [illegible], ముక్కు [illegible] కంపింప, కన్ను [illegible]

వడఁ, జాలుకుచుజాలుకునఁ జూచుచు నిశ్చితిస్వరముతో "ఏమీకేమి? ఎటు వంటి యూరి కటువంటి పెద్దమనుష్యులు! అటువంటి శిష్యులు!" అనెను.

యతీ — ఆమాట నిజమే — నాకు యిప్పుడు తెలిసెగా రూపాయ లిమ్మని చెప్పినాఁడు. ఆయన కేమిష్టము?

గౌరాం — నాయొద్ద నొకదమ్మిడీయైన లేదు. నేనియ్యఁజాలను — అని చెప్పలేక పోయినారా! ఇయ్యనిచో నాయన యేమి చేయఁగలరు!

యతీ — చేయుట కేమున్నది! కాని —

గౌరాం — కానియేమి? యిచ్చెదరా! అట్లయినచో నమర్పింపుఁడు! కన్నబిడ్డచేతికి భిక్షాపాత్రమును జేయించి యిచ్చెదరా? ఆ నోరెఱుగని కుఱ్ఱవానినిగూర్చి మీరొకసారియైన నాలోచించుకొనుచున్నారా? వాఁ డేమితిని యింతవాఁ డెంతవాఁడో గావలయును? నేనొకపైసయైననీయను. ఈయను — ఈయనీయను!

యతీ — ఒక్కమాట చెప్పెదను వినుము! లోకనిందకు వెఱవ వలయును. ధర్మముకూడ నాలోచింపవలయును. నేనీసారి మూఁడు వేలు తెచ్చితిని గదా! అందు మూఁడువందలైన నిమ్ము! దానితో పాంచకడీ వ్యవసాయము చేసికొనును.

గౌరాం — నేనొకదమ్మిడీయైన నీయను.

యతీ — అమ్మయు నందఱును జాల కష్టపడుచున్నారు. పాంచకడీ చెప్పిన మాటలు విన్నప్పటినుండియు ప్రాణము చలించి పోవుచున్నది.

గౌరాం — ఎంత దయాసాగరులు! మనబిడ్డకొక పట్టెడన్నము పెట్టు వా రొక్కరును లేరు. ఇప్పుడు వారందఱును రాజులవలె నున్నారు. కూర్చుండి హాయిగఁ దినుచున్నారు. ముందు ముందు మనకేగతి యేమి కావలయును? మీరిక నొకదమ్మిడీయైన వృథావ్యయము చేయు టకు నేనంగీకరింపను.

యతీశుఁడు కొయ్యబొమ్మవలె నిశ్చేష్టుఁడై నిలువఁబడి యుండా

"ఔను. ఈమెచెప్పినమాట నిజమే — నేనొకవేళ మరణించినను, జబ్బు పడినను, నప్పుడు శచీశునకు దిక్కెవ రున్నారు? — అప్పుడు నాభార్యయు, బిడ్డయు గష్టములపాలై పోవుదురు. ఇప్పుడు నాపెట్టెనిండ ధన మున్నది. అమ్మయు, సోదరుఁడును, మఱఁదలును, వదినెయు నన్నము లేక మాడిపోవుచున్నారు. ఏమి చేయుదును! నాభార్య చెప్పినమాట త్రోసివేయఁ దగినదికాదు. ఈడబ్బు వెచ్చపెట్టినచో నాబిడ్డ బ్రదుకున కాధార మేమున్నది!" అని యనేకవిధముల భావించుకొనుచుండెను.

ఆప్రక్కను మంచముపై బరుండి నిద్రించుచున్న శచీశుఁడు కెవ్వ మని కేక వైచి లేచి గోలుగోలున నేడువఁ దొడంగెను. తల్లిదండ్రు లిరువురు నదరిపడి వానిచెంతకుఁ బోయి "ఏమి నాయనా! ఏమితండ్రీ!" అని బుజ్జగించుచుండిరి. కాని శచీశుఁడు గ్రుక్కతిప్ప కుండ నేడ్చుచుండెను. ఆరోదనధ్వని యిల్లంతటను బ్రతిధ్వనించుచుండెను. యతీశుఁ డాతని నెత్తుకొని దీపముచెంతకుఁ దీసికొనిపోయి పరీక్షించెను. ఆ బిడ్డకాలిబొటన వ్రేలిపై గాయము పడి నెత్తురు ప్రవహించు చుండెను. పిల్లవాఁడు క్రమముగా వశము దప్పిపోవుచుండెను. కన్ను లును మొగమును నల్లబడిపోవుచుండెను. యతీశుఁడు తత్తరముతో "మంచముపై నేమైన నున్న దేమో చూడుము!" అనెను.

గౌరాంగి హృదయావేగముతోఁ బ్రక్కయంతయును బరిశీలించెను. ఏమియు నగపడలేదు. ఆమె యించుక వంగి మంచముక్రిందికి జూచి "బాబో!" అని యొక్కగంతు వైచెను. ఆ మంచపుఁగోటి నానుకొని యొకభయంకర విషసర్పము బుస్సుబుస్సు మని బుసకొట్టుచుండెను. యతీశుఁడు కూడ నాపామును గాంచి కొంప మునిఁగిపోయిన దని యార్తనాదము చేయుచు బిడ్డనెత్తుకొని యతిత్వరితముగ వీధిలోనికిఁ బోయి దుఃఖగద్గదస్వరముతో "బాబూ! [illegible]! శచీని పాము గఱచినది. సర్వనాశన మైపోయినది!" అని కేకవైచెను.

పాంచకడీ పరుగెత్తి వచ్చి యంతయును విని దుఃఖముతో గుండెలు బాదుకొనుచుఁ బోయి యొకటి రెండునిమిషములలోనే మంచి మంత్రగాఁడగు పాములవానిని దీసికొని వచ్చెను. అప్పటి కప్పుడే శచీశుని దేహమునఁ బ్రాణము లెగసిపోయెను. ఆ పక్షి పంజరమును విడిచి యజ్ఞాతదేశాభిముఖముగఁ బ్రయాణమై పోయెను. ఇంటివా రందఱును బిల్లవాని ప్రక్కను బడి గోలుగోలున నేడ్చుచుండిరి. కాని యేమి లాభము! వేయిమంది వేయివిధముల నెంత యేడ్చినను బోయినవాఁడు తిరిగి రాఁడుగదా!

అప్పు డిరుగుపొరుగువా రందఱును వచ్చి వారి ననేకవైరాగ్యబోధకములగు మాటలచే నోదార్చుచు కుటుంబమున కంతకును బ్రేమాధారమైయున్న యా శిశు కళేబరమును యతీశునివక్షమునుండి తెరలించి తీసికొని శ్మశానమునకుఁ గొనిపోయిరి. అప్పు డాకస్మికముగా వర్షము కురియుటచే శవమునట విడిచి వారొక పొలముపాకలోనికిఁ బోయి తలదాఁచుకొనిరి. చాలసేపటికి వాన వెలిసెను. తరువాత వారు శ్మశానమునకుఁ బోయి చూచిరి. కాని శిశుకళేబరము వారి కగపడలేదు. అది వర్షధారలలోఁ దేలి నదీప్రవాహమునఁ గొట్టుకొనిపోయెనని నిశ్చయించుకొనిరి. ఏమైన నేమి? నిర్జీవకళేబరమునకు ఖననమైనను, దహనమైనను, ప్రవాహపతనమైనను నొక్కటే-అని వారు మనస్సమాధానము చేసికొనిరి.

౪౩

అప్పటి కింకను నైశాంధకారము పృథ్వీతలమును బరిత్యజించి పోలేదు. ఆకాశప్రాంతభాగముల నొకటిరెండు నక్షత్రములు క్షీణప్రభలతో గోచరించుచునే యున్నవి. ఇంకను నిశాచరములగు వనజంతువు లిటు నటుఁ దిరుగాడుచునే యుండెను. ప్రభాతవాతములు, మెల్లమెల్లగ

వీచుచు సుప్రసన్నసమాగమమును వాంఛించుచుండెను. అట్టిసమయమున పాంచకడీ విషాదవిదీర్ణహృదయముతో శ్మశానప్రదేశమునకు వచ్చి నిలువఁబడియెను. రాత్రి యీస్థలమునఁ బడవైచిన శచీశుని కళేబరమును వెదకుటకే యాతఁడు వచ్చియుండును. కాని యిప్పు డది యెచ్చట నున్నది! ఆప్రదేశ మంతయు శూన్యమై యుండెను.

శ్మశానతటము నొరయుచు నదీప్రవాహము సాగరాభిముఖముగఁ బోవుచుండెను. శూన్యవాయువులు జివ్వుజివ్వున విసరుచుండెను. దూర దూరమున శవభుక్కులగు కుక్కలు, నక్కలును గూఁత లిడుచుండెను. "శచీ! ప్రాణాధికా! శచీ! ఎంతకాలము నిన్నెత్తుకొనకుండ నుండఁగలను తండ్రీ! - ఒక్కసారి నాచెంతకు రావా?" అని పాంచకడీశూన్యహృదయమునుండి యీ నిశ్శబ్దభాషణములు వెలువడి శూన్యరంగమున నెగసి దిగంతములఁ గలసిపోయెను. ఆమాటల కెవ్వరును బ్రత్యుత్తర మీయలేదు! వానినొక్కరును జెవి యొగ్గి యాలకింపను లేదు.

పాంచకడీ యెంత పిలిచినను "ఓ" యనువారు లేకుండిరి. "శచీశుఁడు లేని యీ జగంబున జీవించి యుండుటవలన నేమిప్రయోజనము? ఆతఁ డీసంసారమును ద్యజించిపోయెను. నేనట్లు చేయఁజాలనా? ఇదిగో పుణ్యజలవాహిని! దీనిపై శయనించినచో సకలహృదయ జ్వాలలును జల్లారిపోవా? — ఆత్మహత్యాపాపము వచ్చునా? పాపమా? పాప మనఁగా జ్వాలయేనా? అది నాలోనిదుస్సహ జ్వాలకంటెను దుర్భర మైనదా? ఈ హృదయమునం దెంతదావానలము ప్రజ్వలించి పోవుచున్నదో దీని నెవ్వరైన మనసునందు భావించియైన నిలువఁగలరా? హా! పరమేశ్వరా! నీవు మంగళమయుఁడవు కావు — అయినచో నీరాజ్యమునం దిట్టి యమంగళము లేల? నాశచీశుని నేనేల పోఁగొట్టుకొందును?

[illegible] ప్రశ్నమున కుత్తరము వచ్చెను. నదియావలియొడ్డునుండి [illegible] గంభీరస్వరముతో "ఈ విధ్వంసకృత్యమునకు [illegible]

ముతోఁ బని లేదు. ఈ సంసారప్రవాహమునందు దయాప్రేమలుఁ దేలిపోవుచున్నవి - హాహాకారములును గొట్టుకొని పోవుచున్నవి. ధ్వంసము లేనిసృష్టి లేనేలేదు!" అని ప్రత్యుత్తరము వచ్చెను.

పాంచకడీ కాతరకంఠస్వరముతో "నా ప్రాణకుసుమమును దునిమి వైచుటవలనను, నా మధురస్వరవల్లకిని బగులగొట్టుటవలనను నేమి లాభము గలిగినది?" అని ప్రశ్నించెను.

ఉత్తరము — ఓయీ! నీవెవ్వరు? నేనెవ్వరు? చేతనాచేతనములు రెండును సర్వత్రసమానముగనే తమధర్మమును నిర్వహించుచున్నవి. అందుకొఱ కింత దుఃఖమెందుకు? వచ్చినవాఁ డెవ్వఁడు? పోయినవాఁ డెవ్వఁడు? ఇది యంతయును వట్టిభ్రాంతి!— మఱచి పొమ్ము!

ప్రశ్న — ఎవ్వరిని మఱచిపోవుట? మా శచీశునేనా? అయ్యో! నా సర్వస్వమును నేనెట్లు మఱవఁగలను?

ఉత్త — అదియే మూఢత్వము! అతఁ డెప్పుడు వచ్చెను? అప్పు డాతని నెవ్వరైనఁ బిలిచినారా? ఒకవేళఁ బిలిచినంత మాత్రమున నాతఁడు వచ్చునా? ఇప్పుడు పోయినాఁడు — ఎవ్వరైన నాతనిఁ బొమ్మనినారా? ఉండు మని యెంతఁ బ్రార్థించినను నాతఁ డుండునా? ఈ రాకపోకలు — కేవలము భ్రాంతియే—

పాంచకడీ దీర్ఘధ్యానము విడిచి "ఏమైనను — శచీ! ప్రాణాధిక ప్రియా! ఒక్కసారి నాకన్నులఁబడి పొమ్ము! ఆమె నాయొడినుండి నిన్నుఁ దీసికొనిపోయినది! నిన్ను మనసుదీర నెత్తుకొన నిచ్చినది గాదు!" అని యేడువఁ దొడంగెను.

ఆ సమయమునకు సరిగా పాంచకడీవెనుక నొకవ్యక్తి వచ్చి నిలువఁ బడెను. ఆ చీకటిలో మొట్టమొదట పాంచకడీ యాతని గుర్తుపట్టలేక పోయెను. తరువాతఁ దెలిసికొనెను. అతఁడు తనయన్నయగు యతీశ చంద్రుఁడు! యతీశుఁడు పాంచకడీచేయి పట్టుకొని దుఃఖ గద్గదస్వర

ముతో "తమ్ముఁడా! రమ్ము! ఇప్పుడు మన మిద్దరము నేక తీర్థయాత్రికులము!— ఏక దేవతాదర్శనార్థులము! — ఇఁక వానిమాట నెత్తవలదు" అనుచుఁ దమ్ముని గౌఁగిలించుకొని వెఱ్ఱివానివలె నేడువఁ దొడఁగెను. పాంచకడీయు దుఃఖవిహ్వలుఁ డయ్యెను. తరువాత నిరువు రన్నదమ్ములు నింటికిఁ బోయిరి.

యతీశుఁడు తల్లిచెంతకుఁ బోయి యామె పాదములపైఁ బడి "అమ్మా! నేనెవ్వనికొఱకు ధనము సంపాదించి యుంచితినో వాఁడు నన్ను విడిచి తన దారిని బోయెను. వాని పినతండ్రులను, పినతల్లులను మోసగించితిని — వాఁడొక్కఁడే యనుభవింపవలె నని నేను కుటుంబముతో వేఱుపడితిని. అందుచేతనే మనవంశతిలకుఁడు మన యందఱి సర్వస్వము నాయొక్కనివాఁడై యుండక, నాపాపకర్మము వలన నన్నుఁ ద్యజించి పోయినాఁడు! అమ్మా! వాఁడిఁక లేఁడు! ఇఁక నాకును దమ్మునకు నొకయింటనే యన్నము పెట్టుము! అయ్యన్నము తిని పోయెదను. నేనెక్కడ చాకిరి చేయుచుంటినో యక్కడకుఁ బోయి బ్రదికి యున్నంతవఱకును బని చేయుచు సంపాదించినదానిని నెలనెలకు నింటికిఁ బంపుచుందును. శచీశుఁడు లేని యీయింటికి నేనిఁక రాఁజాలను!" అని దుఃఖముతోఁ బ్రార్థించెను.

౪౪

యతీశుండు పుత్రశోకముచేఁ గేవలమును వికలహృదయుఁడై పోయెను. అతని తల్లి యాతని నూఱడించుచు నాలుగైదుదినములవఱకు నుద్యోగస్థలమునకుఁ బోనీయలేదు. ఈ కొలఁదిదినములలోనే యాకుటుంబమునం దనేకపరివర్తనములు గలిగెను. యతీశుఁ డిఁక వేఱుగ నుండుట కంగీకరించలేదు. గౌరాంగి వెఱ్ఱిదానివలె నై పోయెను. ఆమె మగనిమాట లక్ష్యము చేయలేదు. కుటుంబ మంతయు మానుపటివలె నేక [illegible]

గావించుచుండెను. చిన్నకోడలు శాంతిదేవి తనశక్తి నంతను వినియోగించి పుత్రశోకార్త యగు గౌరాంగికిఁ దగిన యుపచారములు గావించుచు నూరడించు చుండెను.

శచీశునిమరణవార్త విని గౌరాంగి యన్నభార్యయు, విధవయు నగు దుర్గాంబ తనకుమారుఁడగు రామసేవకుని వెంటఁబెట్టుకొని యాఁడు బిడ్డను బరామర్శింప వచ్చెను.

యతీశుఁ డనేకవైరాగ్యసూచక వచనములతో గౌరాంగికి దుఃఖోపశమనము గావింపఁ బ్రయత్నించుచుండెను. అప్పుడు దుర్గాంబయు నిరువదియేండ్ల యామెతనయుఁడును లోపలఁ బ్రవేశించిరి. వారిని జూచి గౌరాంగి గోలుగోలున నేడువఁదొడంగెను. దుర్గాంబ యామె కన్నులను దుడుచుచుండెను. గౌరాంగి యక్లేడ్చుచునే "వదినే! సర్వనాశనమైపోయినది! నాయిల్లు శూన్య మైపోయినది! నాయొడి శూన్యమైపోయినది! నాహృదయము శూన్యమైపోయినది" అని విలపింపఁదొడంగెను.

దుర్గాంబ యేవేవియో యనేక పురాణగాథలను దెలిపి యామె నూఱడించుచుఁ దుదకు రామసేవకునిచేయి యామెచేతియం దుంచి "అమ్మా! వీఁడు నీయన్నకొమరుఁడు! అన్నబిడ్డకును, గన్నబిడ్డకును భేద మేముండును? వీనిని నీబిడ్డగనే భావించుకొనుము. నేఁటినుండి వీఁడు నీవాఁడే కాని నావాఁడు గాఁడు!" అని చెప్పెను.

గౌరాంగి యామాటకేమియు బదులుచెప్పలేదు. యతీశుఁ డట నుండి వెలుపలికి వచ్చెను. దాసి వచ్చి రామసేవకుని దుర్గాంబను వంటయింటికిఁ దీసికొని పోయెను.

భోజన సమయమునందు యతీశుఁడు తల్లినుద్దేశించి "అమ్మా! అదృష్ట మెట్లున్నదో యట్లు జరిగిపోయినది. పుత్రశూన్యమగు నీ యింట నేనిఁక నుండఁ జాలను. ఇంతే కాక నాయుద్యోగపు బనులు

చాలగ నున్నవి. తెల్లవారుజామున బయలు వేరక పోయెదను. తప్పక పోవలయును” అని చెప్పెను.

తల్లి దుఃఖముతో “బాబూ! మరల నెప్పుడు వచ్చెదవు?” వనెను.

యతి — ఇప్పుడు చెప్పజాలను. ఋషీకేశ గంగాతీరమున నుండ యెంచు కొనుచున్నాను.

రమా — అబ్బాయీ! ఇట్లనవలదు.

యతి — పంగుగలోపల వచ్చుట జరుగదు. ఎవ్వరికొఱకు వచ్చుట? వాడు లేనే లేడుగదా! — ఇప్పు డొకమాట చెప్పెదను వినుము! పాంచ కడి కెట్టైనన వివాహసంబంధము చూడుము! నాగుండె చెదరిపోయినది. నేనేమో చేయుదు నని యాశ పెట్టుకొనకుము! క్షితీశుని మరల నింటికి రప్పించుటకు ప్రయత్నింపుము. రామసేవకుడు నాతనితల్లియును వచ్చి యున్నారుగదా! వారింతలో బోవునట్లు లేదు. వారి విషయ మున మీరెవ్వరు నేమియు ననుకొనవలదు.

రమా — నాయనా! నీవు బాగుగ నాలోచించి యెట్లు చేయు మన్న నట్లు చేయవచ్చును — కాని నీవెంతమాత్రమును మనసు పాడు చేసికొనవలదు. పరమేశ్వరసంకల్ప మిట్లున్నది!

యతి — పరమేశ్వరుని దోషమిందేమున్నది? అంతయును జీవులకర్మ ఫలమును బట్టియే యగుచుండును.

ఈవిశ్వమంతయును జగన్మయి యగు మహామాయ కుటుంబము! ఈ బ్రహ్మాండసంబంధ మెటువంటిదో యెఱింగినవారు లేరు. కాని [illegible] వ్యాపించియున్న లోకదృష్టిలో విశ్వేశ్వరుని మంగళమయ [illegible] మజ్ఞాతముగ దాగి యున్న దనిమాత్రము బోధ యగుచున్నది. [illegible] దహన్యమును, దుర్భేద్యమును నగు మాయామాయవని [illegible] తెలిసికొన జాలవు.

[illegible] పుత్రశోకసంతప్తయగు భార్యను జూచి “[illegible]

కేవల నాల్గుదినములు మనము మావశమునం దుండెను [illegible] ప్రేమా
స్పదుడును, కులతిలకుడును, [illegible] మన
వారందఱి ప్రేమను దూరముగఁ జేసి వైచినాడు — అందుచేతనే వాఁడు
చాల దుఃఖించెను — అందుచేతనే వాఁడు విరక్తుఁడై మనప్రత్యేక ప్రేమ
బంధమును బరిత్యజించి పాఱిపోయినాఁడు. ఇఁక మనక కేమున్నది?
కావున నిప్పటికైన మనము మనవారందఱితోడను గలసి మెలసి జీవిత
శేషమును శాంతముగా గడపుకొనుట యుచితము. నీ వేమందువు?"
అని యడిగెను.

గౌరాంగి యామాట కనుమ్మతిని సూచింపలేదు. మఱునాఁడు తెల్ల
వారుజామున లేచి యతీశుఁడు పాంచకడిని లేపి "తమ్ముఁడా! వెలుఁగు
వచ్చువఱకును నీవు నాకుఁ దోడుగా రమ్ము! తెల్లవారినంతనే నీవు తిరిగి
యింటికి రావచ్చును. కొంచెము చీకటి యుండఁగనే ప్రయాణము
సాగింపనిచో నేను మిగుల నెండఁబడిపోవలసి వచ్చును!" అని చెప్పెను.
పాంచకడీ లాంతరుకఱ్ఱ చేతఁ బట్టుకొని యన్నవెనువెంటనే బయలు
దేఱెను. అన్నదమ్ము లిద్దఱును నిశ్శబ్దముగ నడచి పోవుచుండిరి.
ఇరువురి హృదయములును దుర్భరవిషాద వేదనచే దపించి పోవు
చుండెను. వారుపోవుచున్న యాగ్రామ్యపథ మెన్నియో యుగయుగాంత
రముల యతీతస్మృతిని విస్పష్టముగఁ బ్రదర్శించుచుండెను. ఆ గ్రామోపాం
తమునందలి వృక్షములు మింటివంకఁ దల లెత్తుకొని మూకీభావ
ముతో నిలిచియుండి పురాతనవ్యక్తుల యతీతజీవిత చరిత్రములకు
సాక్ష్య మిచ్చుచుండెను. ఆ మార్గమును, ఆ వృక్షములు, సర్వము నిప్పటి
యట్లే యుండెను. కేవలము వారి హృదయములందు సుఖశాంతులు
లేవు. ఆ వికాసమును లేదు. అంతయును శూన్యము! సంపూర్ణముగ
విషన్నము!

క్రమముగా వారు గ్రామమును విడిచి సస్యక్షేత్రమును బ్రవేశించిరి.

ఆ పొలములను దాఁటి నదీతీరపథమునఁ బ్రయాణము చే[illegible]రి. అప్పటికిఁ బ్రభాతపూర్వ లక్షణములు గోచరించుచుండెను. చంద్రకిరణములు కళావిహీనము లగుచుండెను. నైశాంధకార ముషస్సంధ్యాదేవి రక్తచేలాంచలము ముసుఁగువైచికొని సూర్యాలోకన భయముచే మెల్ల మెల్లగ లోలోననే యంతర్హితమై పోవుచుండెను. పైని నీలాకాశమున నిస్తేజ మగుచున్న వేగుఁజుక్క తనమలిన దృష్టిని భూమండలమునకుఁ బ్రసరింపఁ జేయుచుండెను.

యతీశుఁడు బాష్పగద్గదస్వరముతో "పాంచకడీ! ఇఁక నీవింటికిఁ బొమ్ము! తెల్లవాఱుచున్నది. నేను పోయెదను. సంసారము చూచుకొనుచుండుము! నాకు లభించినది బ్రతిమాసమును బంపుచుందును!" అని చెప్పెను.

పాంచకడీ రుద్ధకంఠముతో "నేనా? సంసారభారమును వహించు సామర్థ్యము నాకు లేదు. నేను మునుపటి పాంచకడీని గాను. ఈ దీనుని ప్రాణబంధన మగుశచీశుఁడు మోసగించి పోయెను. శచీశవిరహిత మగు నింటియందు నేనుండఁజాలను. నన్ను నిర్బంధింపకుము! సర్వమునకు నీవే కర్తవు. ఎట్లు చేయవలెనో నీవే చేయుము. నేను త్వరలోనే ఇల్లు విడిచి పోయెదను" అనెను.

పుత్రశోకసంతప్త మగు యతీశుని హృదయము పశ్చాత్తాపోష్ణ బాష్పములచే నుడికిపోవుచుండెను. అతఁడు మెల్లమెల్లగా "బాబూ! పాంచకడీ! ఇన్నాళ్ళవఱకు నేకవిధములగు భ్రాంతివలనఁ గలిగిన మహాంధకారముచే నాకన్నులు మూసికొని పోయినవి. మానవుని దుర్బలశక్తికి వెనువెంటనే మహత్తర మగు ప్రకృతిశక్తి విహరించుచున్నదనియు, కల్యాణమయి యగుప్రకృతిదేవి తర్జనిచాలన మాత్రమున [illegible] మానవుని [illegible] దాగిన [illegible]మైపోవలసియుండు ననియు [illegible] లేదు. [illegible] [illegible] ప్రకృతి[illegible]

వలన మానవుని సకలప్రయత్నములును వ్యర్థములై పోవును. ఆ సంద ర్భమున మానవుని దురాలోచన లన్నియును శూన్యమున గలసి పోవును. పరమేశ్వరుఁడు శచీశుని దీసికొనిపోయి నా జ్ఞాననేత్రమును వికసింపఁజేసినాఁడు! ఇఁక నాకు బుద్ధివచ్చినది! అంతదుర్బుద్ధి యేమి? స్వార్థాంధుఁడనై యొక్కనికొఱకు ప్రేమాస్పదులగు సర్వాత్మీయుల ప్రేమను త్యజించివైచుటయెందుకు? గడియక్రిందటివాఁ డిప్పుడు లేకుండఁ బోవుచున్నాఁ డనుమాట మఱచి గర్వించుట యెందుకు? విధాయక కృత్యమును దీర్చుటకై యెన్నఁడును మఱచి యుండఁగూడదు. మఱ చినచోఁ బ్రత్యవాయము ఘటిల్లకమానదు. తమ్ముఁడా! నీ వెక్కడకును బోవలదు! నేను నీయెడల నిష్ఠుర మగునపచారము గావించితిని. శచీ శుని నీచెంతకు రానిచ్చుట లేదని తెలిసియుండియు వారింపక యుపేక్షిం చితిని. అంతేకాక నేను నామెమతమునే యంగీకరించితిని. అది నిశ్చయముగ నా యపరాధము! బాబూ! ఈ మహాపరాధమును క్షమింపుము" అని యతీశుఁడు కన్నీరు మున్నీరుగ నేడువఁ దొడంగెను.

పాంచకడీ శోకకంపితస్వరముతో "అన్నా! క్షమించుట యేమి? నేను నీచిన్నతమ్ముఁడను—" అని యాతఁడిక మాటాడఁజాలక పోయెను. కంపించిపోవుచున్నయాతని గాఁగిలించుకొని యతీశుఁ డాతనిశిరస్సును జుంబించెను.

ఆహా! అది యెంతటిప్రేమపూర్ణమగు నపూర్వదృశ్యము! విశ్వ వ్యాప్తమును, అనంతమును, నిరవధికమును నగు నా భూమ్యాకాశాంత రమునం దామనోజ్ఞదృశ్యము మధురమై యుండెను. అద్భుతమగు నీ భ్రాతృప్రేమసంబంధమగు ననంతభాండారమునందలి యపూర్వచిత్ర మొకవిచిత్రచిత్రము!

తరువాత నశ్రుభారాక్రాంతనయనములతో నన్నదమ్ము లిరువురు నిరువైపులకును వెడలిపోయిరి.

దీనితరువాయి
రెండవభాగమున కలదు.

వెల 1-8-0